238
40.

1075
4

గౌతముని జీవకారుణ్యము

చిత్రకారుడు: శ్రీ ఇ. జగన్నాథరావుగారు, రాజమండ్రి.



2238 / 4A

చెన్నపట్టణము, జూలై ౧౯౨౯

1929 2238 / 4A

సంపుటము ౬ — శుక్ల సంవత్సరము ఆషాఢమాసము — సంఖ్య

1075/4

నిరీక్షణము

కొడాలి ఆంజనేయు

ప్రేమకిశోరమూర్తి చిగురించిన కోమలకల్పకద్రుమా
రామములన్ నిసర్గ మధురంబగు వేణురవ ప్రసక్తికిన్
మైమఱచి పొందెనేమొ మధుమాసపువెన్నెల, వాని నేలతా
కోమలి వాలుఁజూపు నునుకుంకుమపూవుల కందువార్చెనో!

కానఁగ రాఁడు వానికయి కన్నులు కాయలుకాచె నందనో
ద్యాన లతాంత నూత్న మలయానిలముల్ ఘనసారవాసనల్
పూని యొసంగు స్వాగతము పొందుట మమ్ముల విస్మరించెనో
గానకుమారశేఖరుఁడు కానఁడుగా వలవంత వంతలన్.

నడచెద నీ మనోజ్ఞయమునాసికతాతలశయ్యలందు నీ
యడుగులజాడ వెన్నెలల యగ్గికి తెల్లనిమబ్బునీడలం
బడి, మురళీరవంబు వినవచ్చెడు త్రోవల కీ నిశాంతపుం
గడియలలో ననుం గరుణఁ గావఁగ దే భువనైకమోహనా!

డి-కావ్యాదర్శము

మానవల్లి రామకృష్ణకవి గారు, యం. ఏ.

(అవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రిగారాంధ్రీకరించిన కావ్యాదర్శమునందలిపీఠిక దీనికి మాతృక)

కావ్యాదర్శ మను నలంకారశాస్త్రము ప్రాచీన ములలోఁ బ్రసిద్ధి వడసినది. దీని రచించిన కవి ...ఖ్యాతుఁడగు దండి "కవిర్దండీ కవిర్దండీ కవిర్దండీ ...యః" అని భోజుని సభలోఁ బ్రశంస గన్నవాఁడని ...ర్యము కలదు.

...యోఽగ్నయ స్త్రయో వేదా
స్త్రయో దేవా స్త్రయో గుణాః,
...యో దండి ప్రబంధాశ్చ
త్రిషు లోకేషు విశ్రుతాః."

...ప్రఖ్యాతికలదు. 'కావ్యాదర్శము, దశకుమారచరి దండికృతములుగా నెగడుచున్నవి. మూఁడవకృతి ...యని శంకించి కొందఱు ఛందోవిచితియనియు, ...ర" అను పాశ్చాత్యమహాశయుఁడు మృచ్ఛకటికమే ...కృతమనియు వ్రాసిరి. ఇతనిదేశకాలము లేవి? ...వాలంకారమునకంటెఁ గావ్యాదర్శము ప్రాచీన ... అను సందియములు కలుగును. ఇటీవలఁ గొన్ని ...ములు కేరళదేశమునఁ దాళపత్రముల లభింపఁగా, ...పరిశోధనమునఁ బై యంశములు కొంతవఱకుఁ బరి ...తి చెందె. కావ్యాదర్శ మను పేర మఱియొక ...ంకారగ్రంథము కలదు. దానిలో క్షేమేంద్రుని మత ...ృతిపులచే నది యర్వాచీన మనుటకు సందేహము ... మన గ్రంథము దండికృతమే యనుటకు నభినవ ...ములగు ప్రామాణికులు "యథాహ దండీ", "యథా ...తినా!" యని యుదాహరించిన శ్లోకము లిందుఁ ...చ్చు చుండుటయే నిదర్శనము. భట్టగోపాలుఁడు ...ప్రకాశవ్యాఖ్యారంభమున:

...క్షయ న్నద్భుతాం రేఖాం కావ్యాదర్శలిపిక్రమే,
...ధ్యే మధ్యే మహాచార్యో దణ్డీ ఖేల యతే కవిః.

చెప్పెను. కావున నిది దండిప్రోక్త మనుట నిస్సం ...ము.

దీనిపైఁ బెక్కులు వ్యాఖ్యలు కలవు. అతిప్రాచీన మయినది వాదిఘంఘాలదేవుని శ్రుతానుపాలిని. అతఁడు క్రీ. శ. ౯౫౧ లో నుండెడి గంగరాజు నాస్థానకవి. తరుణవాచస్పతి, యామునేయుఁడు, మఱికొందఱును వ్యాఖ్యాతలై రి. తరుణవాచస్పతి "పంచవర్ణాహ్వయపురే-అష్టవర్ణాహ్వయో నృపః" అన్న శ్లోక వ్యాఖ్యలో కాంచీపురమనియుఁ, బల్లవరాజు లనియుఁ బ్రహేళిక కర్థము చెప్పెను. వాది ఘంఘాలుఁడు నట్లే వివరించెను. దండి కాంచీపురవాసి యనియుఁ బల్లవరాజాశ్రితుఁ డనియు నూహింపవచ్చును.

శ్రవణబెళగుళ మను జైనమఠములోని శిలాశాసన ముల శ్రీవర్ధదేవుండను జైనాచార్యుని ప్రశస్తిలో [శాసనము సంఖ్య ౫౪-క్రీ. శ. ౧౧౨౮] ఈ యీవ ముపశ్లోకితో దండినా—

"జహ్నోః కన్యాం జటాగ్రేణ బభార పరమేశ్వరః,
శ్రీవర్ధదేవ సన్ధత్సే జిహ్వాగ్రేణ సరస్వతీమ్."

అని లిఖింపఁబడి యున్నది. శ్రీవర్ధదేవుఁడే వైద్య వ్యాకరణాదులఁ బ్రసిద్ధిగాంచిన పూజ్యపాదుఁడు. అతఁడు క్రీ. శ. ౬౫౦ కాలమున నుండెను. దండియు నప్పటి వాఁడని తెలియు. భోజదేవుఁడు శృంగారప్రకాశమునఁ దొమ్మిదవప్రకాశమున "దండినో ధనంజయస్య నా ద్విసంధానం" అని కథాన్వయసంవిధానమున కుదాహరణముగాఁ జెప్పి "ద్విసంధానే".

"ఉదారమహిమా రామః ప్రజానాం హర్షవర్ధనః,
ధర్మప్రభవ ఇత్యాసీత్ ఖ్యాతో భరత పూర్వజః."

అని యుదాహరించెను. అది ధనంజయ ద్విసంధాన మునఁ గానరాకుండుటచే దండికృతమగుద్విసంధాన మున నుండునేమో యని సందేహము కలుగుచున్నది. ఈశ్లోకమున ముద్రాలంకారలక్షితముగా హర్షవర్ధనుని పేరు గలదు. దండి యుత్తరదేశాస్థానమునకుఁ బోయియుం...

వచ్చునో. దండియాఁడవ గ్రంథము ద్విసంధాన మనురాఘవ పాండవీయమని యూహింపఁబడు. అతని దశకుమార చరిత్రము పూర్వపీఠిక యనియు, నుత్తరపీఠిక యనియు రెండుభాగములై, యొక్కొక్కటియు నాశ్వాసవిభాగము కలదై వచనరూపముగా నున్నది. ప్రాచీనవ్యాఖ్యలన్నియు నుత్తరపీఠికపై మాత్రమే కలవు. పూర్వపీఠికలు పెక్కు తెఱఁగుల నాశ్వాససంఖ్య మాత్రమే కాక కథాసరణియు భేదించుచు బహు కవికృతములగు భిన్నగ్రంథములవలెఁ గానవచ్చుచున్నవి. కేతన యను నాంధ్రకవి తెనిఁగించిన దశకుమారచరిత్రమును సంస్కృతముతోఁ బోల్పఁ బూర్వపీఠికలలో నొక్క పాఠము మూఁడాశ్వాసముల వఱకు మక్కికి మక్కి యనువాద మగుచున్నది. ఉత్తరపీఠికలోఁ గథామాత్రస్వీకార ప్రధానముగాఁ దెనిఁగింపఁబడెను. కర్ణాటకానువాదమునఁ బూర్వపీఠికాకథ లబ్ధగ్రంథభాగములకు భిన్నముగా నున్నది. ఉత్తరపీఠిక మూలమునకు సరియైనదే. మఱియుఁ బూర్వోత్తరపీఠికలలో శైలి భేదిల్లుచున్నది. ఉత్తరపీఠిక ప్రౌఢతరము. కావునఁ బూర్వభాగము దండికృతము కాదు. ఒకపాఠము కేతన దశకుమార చరిత్రమును జూచి పూర్వపీఠిక యెవ్వరో సంస్కృతమున లిఖియించిరని తోఁచును. లాక్షణికు లెవ్వరు దీనిలోనుండి యుదాహరింపరైరి.

ఇటీవల నవంతి సుందరీకథ యనియు, నవంతిసుందరీకథాసార మనియు రెండుగ్రంథములు కేరళదేశమున లభించినవి. వానిఁ బరిశోధింపఁగా నవంతీసుందరీకథయే దండిప్రోక్తమగు నాఖ్యాయిక యనియు, దానికి సంక్షేపరూపముగాఁ దత్సారము నెవ్వరో రచించిరనియు, దండి కాంచీపురాధీశ్వరులగు పల్లవరాజులయొద్ద నుండెననియుఁ దేలినది.

"అస్త్యవన్ధపురం నామ ప్రదేశే పశ్చిమోత్తరే,
ఆర్యదేశశిఖారత్నం తత్రాసన్ బహవో ద్విజాః.
తతో వినిస్సృతా కాచి కౌశిక బ్రహ్మసంతతిః,
బ్రహ్మలోకా దివాయాంతీ పుణ్యతీర్థా సరస్వతీ.
నాసిక్యభూమా వౌత్సుక్యా న్మూలదేవ నివేశితామ్,
ప్రాప్యానలపురం నామ పురీ మధివసత్యసౌ.

తస్యాం నారాయణస్వామినామ్నో నారా
దామోదర ఇతి శ్రీమా నాదిదేవ ఇవాభవత్.
స మేధావీ కవి ర్విద్వా న్భారవిః ప్రభవో గి
అనురుద్ధ్యాకరో మైత్రీం పరోక్తి విష్ణువర్ధనే
ఇతి శ్రుత్వా మహీపాల స్తదాలోకనలోలు
అనేకశ్రీముఖాకృష్ట మకరోదము మాత్మసా
నృపనిర్బంధనిర్దిష్టే ప్రకృష్టవిభవే గృహే,
మహతః పైతృకీం వృత్తిం తస్యాపి తనయత్రం
మనోరథాహ్వయ స్తేషాం మధ్యమో వంశవర్ధ
తత స్తమాలా శ్చత్వారః ప్రసృష్టా ర్వేదా ఇవ
శ్రీ వీరదత్త ఇత్యేషాం ముత్తమ స్తత్త్వవేదిన
యవీయా నస్యన శ్లాఘ్యా గౌరీ నామాభవత్ప్రి
తతః కథంచి త్సా గౌరీ ద్విజాధిపశిఖామణేః
కుమారం దణ్డి నామానం వ్యక్త శక్తి మజీజన
సబాల ఏవ మాత్రా చ పిత్రా చాపి వ్యయుజ
అయుజ్యత గరీయస్యా సరస్వత్యా శ్రుతేన చ
స విక్రియే పురే తస్మిన్ పరచక్రోపరోధతః,
స చచార శుభాచారః సర్వా ముర్వీ ముదార
అథాశ్రమే వ్యధీయానః శాస్త్రేషు చ కృత
పశ్యన్ పుణ్యాన్యరణ్యాని వ్యసనద్విపసాన్ బహ
మిత్రాణిమాతృదత్తాద్యాః కేరళేభ్యో ద్విజో త

భారవిని పిలిపించినవాఁడు కాంచీపురా
సింహవిష్ణువు. పైశ్లోకములవలన దండి భారవికి ము
మఁడనియూ, నతఁడు సింహవిష్ణువు నాస్థానమున ను
యూ, నందుచే దండి నరసింహవర్మకాలమున నుం
డుట యసంభవము కాదనియు స్ఫురించుచున్నది.
సుందరీకథలోని కథాంశము దశకుమార చరిత్ర
కథాభాగమే. శైలి యతి రమణీయమై, ప్రౌఢ
ణాదికవుల రచనాగాంభీర్యము ననుకరించియు
కావున దశకుమారచరిత్రకుఁ గవికృతనామధేయ
సుందరీకథ యనియుఁ, బ్రసిద్ధదశకుమారచరిత్ర
పీఠికయే యిప్పుడు లబ్ధమగు నవంతీసుందరీ
భాగము కానోపుననియుఁ దద్గ్రంథపఠనమువల

ంది తండ్రి వీరదత్తుఁడు, తల్లి గౌరి, మిత్రులు త్రి, మాతృదత్తుఁడు, భీమనామకుఁడు మొదలగు కాంచీపురము చాళుక్యరాజగు విక్రమాదిత్యునిచేఁ డు పల్లవత్యాగములు ముట్టడింపఁబడఁగా, దండి యమునఁ గేరళాది నానా దేశములు సంచరించి, కాంచీ ధముగఁ దచ్చినపిదప మగిడివచ్చెననియు దానిలోనే కావున నితఁడు క్రీ. శ. ౬౩౦—౮౦ ప్రాంత కాంచీపురమున నుండెననుట నిక్కము. ఇతని లుత్తరదేశమున నానందపురవాసులయ్యుఁ, గ్రమ దక్షిణదేశవాసము వీరి కలవడెను. దండి రచించిన గ్రంథములు దశకుమార చరిత మను నవంతిసుందరీ ఁ, కావ్యాదర్శము, ద్విసంధానమునుగాఁ బర్క్యవ చేలను. అనామయస్తోత్ర మను శివస్తుతి యితఁడు ను. వైయాకరణు లితని స్మరించుటచే నితఁడు భాష్యమునకు వ్యాఖ్య వ్రాసియుండు నేమో యని ంపవలసి యున్నది.

చిరంతనాలంకారికులలో దండియు నొక్కఁడను వాదము లేదు. భామహుఁ డను గ్రంథకారుఁ డితని ప్రాచీనుఁడో, లేక సమకాలికుఁడో, సుప్రసిద్ధుఁ డున్నవాఁడు. అతఁడు కావ్యాలంకార మను నొక ము రచించెను. దానిలోని కొన్ని యంశముల కిందు ము కలదు. అతిప్రాచీన వ్యాఖ్యాత యగు వాది లదేవుఁడును దండియాఖ్యాయికాశబ్ద నిర్వచన కల తారిక వ్రాయుచు, 'భామహామతేమాక్షిపతి' భామహునిఁ బూర్వునిగా నూహించెను. భామ ను రామశర్మకృతమగు నచ్యుతోత్తరములోనుండి ము లుద్ధాటించెను. రామశర్మ దండిమిత్రుఁడగు మహేశ్వరుఁ డగునేమో యని శంకింపవలసి యున్నది. సూత్ర భాష్యకారుఁడగు మల్లరి తాను భామ శిష్యుఁడని చెప్పుకొనెను. భామహుని కావ్యా రమునఁ జతుర్థపరిచ్ఛేదమునఁ దిఙ్నాగధర్మకీర్తుల ములు నిరసింపఁబడుటచే భామహుఁడు ధర్మకీర్తితో కాలికుఁడైనఁ గావలయును. ధర్మకీర్తి క్రీ. శ. ౬౫౦ ండినందున ధర్మకీర్తి భామహ దండి బాణభట్ట యభాదులు సమకాలికులని యూహింపఁదగు.

దండి పూర్వాచార్యుల గ్రంథముల సంగ్రహించె నని చెప్పుచున్నాఁడు. వ్యాఖ్యాతలు వారు కాశ్యప బ్రహ్మనంది బ్రహ్మదత్తప్రభృతు లని వివరించిరి. కాశ్యపుఁ డెవ్వఁడో శిల్ప సంగీత నాట్య వైద్య జ్యోతిష ఛందః కావ్యాలంకారాదుల గ్రంథములు రచించెను. వానిలో శిల్పము మాత్రమే కానవచ్చుచున్నది. దానికే యంశుమద్భేదమని నామాంతరము. బ్రహ్మనంది వ్యాసుల బ్రహ్మసూత్రములకు వ్యాఖ్యాత. ఆవ్యాఖ్యాన మిప్పుడు లభింపదయ్యె. బ్రహ్మదత్తుఁడును మీమాంసా వేదాంత గ్రంథకారుఁడు. వీరల కృతు లలభ్యము లగుటచేఁ గావ్యాలంకారమున వీరిమతము లేవో కనుఁగొన సాధ్యము కాదు.

మనకు లభించు కావ్యాలంకారగ్రంథములలో వహ్నిపురాణభాగము కావ్యాదర్శముకంటెఁ 'బ్రాచీనతరము'. భరతుని నాట్యశాస్త్రమున నలంకారశాస్త్రములోని యంశములు పెక్కులు గలవు.

అలంకారశాస్త్రమున సామాన్యముగా 1. కావ్యస్వరూపము, 2. వృత్తిలక్షణము, 3. గుణదోషప్రకరణము, ౪. శబ్దార్థాలంకార వివేచనము, ౫. రసభావనిరూపణము, ౬. నాయక నాయికా గుణావస్థానిర్ణయము, ౭. దృశ్యశ్రవ్య కావ్య భేదము, ౮. రూపకపరిభాషాంగ ప్రశంస, ౯. కథాశరీర సంవిధానము, ౧౦. కవిప్రేక్షక పటుధర్మసముదాయాది ప్రకీర్ణకవిమర్శము, అనునంశములు విశదీకరింపఁబడు. అలంకార శాస్త్రములు సాధారణముగా రెండుతెగల వొప్పారు. మొదటి నాలుగువిషయములు నొక్కతెగగాను, తక్కినవి రెండవతెగగాను శాస్త్రకారులు గ్రహించిరి. భామహాలంకారము (౬౭౦ క్రీ.శ.), దండికావ్యాదర్శము (౬౮౦ క్రీ.శ.), రుద్రటుని కావ్యాలంకారము (౭౦౦), వామనుని కావ్యాలంకార సూత్రవృత్తి (౮౦౦), ఆనందవర్ధనుని ధ్వన్యాలోకము (౮౫౦), ఉద్భటుని కావ్యాలంకారసంగ్రహము (౮౭౦), వాగ్భటుని కావ్యాలంకారము (౯౦౧), రాజశేఖరుని కావ్యమీమాంస (౮౩౦), మహిమభట్టు వ్యక్తివివేకము (౧౦౦౦), భట్టనాయకుని హృదయదర్పణము (౯౫౦), కుంతలకుని వక్రోక్తిజీవితము (౯౬౧), భోజదేవుని

సరస్వతీకంఠాభరణము (౧౦౫౦), మమ్మటుని కావ్య ప్రకాశము (౧౧౫౧), రుయ్యకుని సహృదయలీలయు, అలంకారసూత్రములు (౧౧౭౦)ను, మంఖుకుని యలం కారసర్వస్వమును, సాహిత్యమీమాంసయు (౧౧౭౧), హేమచంద్రుని కావ్యానుశాసనము (౧౧౪౦), విద్యా నాథుని ప్రతాపరుద్రీయము (౧౩౨౦), విద్యాధరుని యేకావళియు (౧౩౫౦), విశ్వనాథుని సాహిత్యదర్పణ మును (౧౩౫౦), అలంకారసుధానిధి (౧౩౭౦), చమ త్కారచంద్రిక (౧౩౫౦) మొదలుగాఁగలవి మొదటి తెగకుఁ జేరినవి. రెండవతెగయగు రసభావనిరూపణ ప్రముఖగ్రంథజాలములో భరతుని నాట్యశాస్త్రము అధ్యాయములు [౬, ౭, ౧౭, ౧౮, ౨౦, ౨౧, ౨౨, ౨౩, ౨౪], రుద్రుని శృంగారతిలకము (౭౦౧), తోతా చార్యుని కావ్యకౌతుకము (౯౭౮), అభినవగుప్తుని యభి నవభారతియు, నాట్యలోచనము (౧౧౦౦), భోజదేవుని శృంగారప్రకాశము (౧౦౬౦), శారదాతనయుని భావ ప్రకాశము (౧౧౫౦), ధనంజయుని దశరూపకము (౧౦౧౮), జగద్ధరుని నాట్యసర్వస్వము, రామచంద్రుని నాట్యదర్పణము (౧౧౭౦), త్రిలోచనుని నాట్యలోచ నము, రసార్ణవసుధాకరము (౧౩౫౦), కుంభకర్ణునిసంగీత మీమాంస, రసపరిచ్ఛేదము (౧౧౫౦), రసవివేకము, రాజరాజీయము, రసమీమాంస, రసకల్పద్రుమము, శృంగార మంజరి మొదలగునవి చేరియున్నవి.

వీనిలో భామహదండ్యుద్భటవామనరుద్రటభట్టనాయక కుంతలకమహిమభట్టభోజులు మొదటితెగలోను, భరత నందికేశ్వరాభినవగుప్తభోజాదులు రెండవతెగలోను మూలస్తంభ ప్రస్థానములు స్థాపించి తక్కినవారికి మార్గదర్శులైరి. పై విభాగమునఁ గొందఱు గ్రంథముల రెండుతెగల యంశములును గలపిరో, యానుషంగికముగ సూచింపఁ బడిరో యుండును. కావ్యస్వరూప మునను, నలంకారవివేచనమునను దండి చాల శ్రమించి సూక్ష్మభేదముల వెలికొల్పె. అయినను దిద్దలంకారభేద జాతమంతయుఁ దర్కశాస్త్రపరిష్కృతము గాక చాల కాలముండఁగా, విద్యానాథాదులకాలమున కవఁగా శిరో మణి భట్టాదుల మణిదీధితి విజృంభణము నకుఁ బిదప, సకల

శాస్త్రములవలెనే దీనికిని న్యాయశాస్త్రనిక షమున నొరయిక తగిలి ప్రాచీనుల నిర్వచనములని యుఁ బరిశోధితములై, రసగంగాధర సాహిత్యర కావ్యదర్పణ సాహిత్యసారాది నవీనగ్రంథముఖము జితములై వెలుఁగుచున్నవి. అయినను మాయభి మున నర్వాచీనగ్రంథములు నిరుక్తిపరిష్కారసమ సూక్ష్మాంశపరిబోధకములగుట సత్యమైనను, సు ప్రౌఢిమమునఁ బ్రాచీనకృతులకు సరిగావేరవు. దర్శ్యాదులు కావ్యప్రకాశ రసగంగాధరాదులక పోవచ్చును; కాని ప్రౌఢిమ గాంభీర్యముల మి డును. ఈయంశము కావ్యప్రకాశకారాదులకుఁ దఱ వాదిసంఘాలని కావ్యాదర్శవ్యాఖ్యచే విశ

ఈగ్రంథము ప్రౌఢగంభీరార్థకమగుటచేత గుణ నలంకారశాస్త్రమున నిర్దుష్టగ్రంథములు చేతను జనిఁగించుట మిక్కిలి కష్టము. కావ్య చూడామణిలో దండి లక్షణశ్లోకములు పెక్కు కరింపఁబడియె. వానిఁ బరిశీలించినచో విన్నకొ న్నకు సంస్కృతభాషాపరిచయము లేదని కా యలంకారశాస్త్రగ్రంథ మతిఁ దెలియఁగఁడని కా వలసివచ్చును. భట్టుమూర్తి నరసభూపాలీయము తర్కశాస్త్రవాసన లేనివీరు మహాగ్రంథములఁ ర నొరఁకొనుట హాస్యభాజన మగుటయే కాక, నగౌరవము ప్రతిపాదించిరి. ధ్వనితత్త్వమును గవి నకు మొదట ప్రసాదించిన యానందవర్ధను నట్టివాని జయంతుఁడు న్యాయవార్తికమున,

యం మన్యే పండితమ్మన్యః ప్రపేదే కంచన
విధే ర్ని షేధాద్గతి ర్వ్యధి బుద్ధి ర్ని షేధతః.
మానాంతరపరిచ్ఛేద్య వస్తురూపోపదేశినామ్,
శబ్దానా మేవ సామర్థ్యం తత్రతత్ర తథాతథ
అథవా నేదృశీ చర్చా కవిభిః సహ శోభతే,
విద్వాంసో౽పి విముహ్యంతి వాక్యార్థగహనే

అని పండితమ్మన్యుఁడనియును, నశాస్త్రజ్ఞుఁ దూషించెను. ఈవాక్ప్రహారము కేవల మానందవ కాక ధ్వనివాదమునకుఁ బరమాచార్యుఁడగు భర్తృ

దగులుచున్నది. ఇట్లుండ భట్టుమూర్తి ప్రభృతు లరుదే! ఈ గ్రంథమును యథామూలముగాఁ దెనిఁ పరిభాషలకును, వాక్యార్థవివేచనములకును విపుల వ్యాఖ్య వ్రాయుటచే నాంధ్రులకు మూలగ్రంథము తెలియునగుఁ గాని స్వతంత్రప్రవృత్తికిఁ దగి తెనిఁగించుట యంత లోకోపకారము కానేరదు. శ్రీ అవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రిలవారు దీని నతి సి యథామూలముగాఁ దెనిఁగించిరనుట నిస్సంశ తెనిఁగింప నసాధ్యములగు శబ్దశ్లేషముల వీరు శ్రమించి తత్తుల్యములగా నాంధ్రమున వాక్యజాలము కల్పించి లక్షణములకుదాహరణము లిచ్చిరి. అట్టి చోటులు వీరి పాండిత్యప్రకర్షమును జాటుచున్నవి. భాషలో నలంకారగ్రంథములు లేమిన్యూనత వీరు కొంతవఱకుఁ దొలఁగించినందులకు నెల్లరు కృతజ్ఞులు గాఁదగు. ఇది శాస్త్రగ్రంథము కావున వ్యాఖ్యానసాపేక్ష మనుట యచ్చెరువు కాదు. ఇది పాఠ్యగ్రంథకోటిలో నిర్ణీత మగు నేని, కాలక్రమమున సువ్యాఖ్యలు దీనిపై వెడలు ననుట దురభిలాషము కాఁజాలదు.

నా పదము

కొంపెల్ల జనార్దనరావు గారు

దీని కనుపేక్ష్యయాత్ర కాదియని లేదు,
అంతమనిలేదుఁ గాఁ బోలు! అరిగి యరిగి
చూడఁ, దొలఁగన్ను విచ్చిన చోటు చుట్టి
తిరుగుచుండునొ నాపద మెఱుఁగుచుండు!

దీన నిఁకముందు నడక లేదేని, ఒకట
నిలుకడకుఁ బూని సాధింప నేరదేల
నాపదము? రిత్తలైన, యత్నములు నలుప
కోరికలు లోఁ దరంగించు కొనునొ యేమొ!

తన పరాధీనతకు నాపదము సహించి
వలవదంచును నెదురాడ వలవదింత
ఎటు లభించెనొ అరయదు; ఇంతమధుర
మొ యిది! తలంప దానికే యొదవు వింత.

ఉన్న వెలుతురు కాంచదు; కన్నుమూసి
అడుగులిడు నాపదము. కత మడుగఁ బడిన
'అపరాధీనతా సూత్రమందె కలవు
వెలుఁగు పెన్నిధు, లో, నవి విరియు' ననును.

ఉత్తరరామచరిత నాటక రసవిచారము

కొంపెల్ల సుబ్బారాయశాస్త్రి

ఇదం కవిభ్యః పూర్వేభ్యో నమోవాకం ప్రశాస్మహే,
వన్దేమహిచ తాం వాణీ మమృతా మాత్మనః కలామ్.

సంస్కృతనాటక కవులలో సుప్రసిద్ధుఁడగు మహాకవి భవభూతిచే రచియింపఁబడి "ఉత్తరే రామచరితే భవభూతి ర్విశిష్యతే" యను ప్రఖ్యాతిం గలిగించిన యుత్తర రామచరిత మనునాటకము భారతీయ సంస్కృత సారస్వతసారగ్రాహు లగు సహృదయాగ్రగణ్యు లెల్లరు నెఱింగినదియే. దానియందుం బ్రధానరస మెద్ది యను విచారమున ననేకు లనేకమార్గముల ననుగమించుచున్నారు. పలువు రిందుం బ్రధానమైనది కేవల కరుణరస మని చెప్పుచున్నారు. మఱికొంద ఱీ నాటకమునం బ్రధానరసము విప్రలంభశృంగారమని వాదించుచున్నారు. ఇ ట్లీకరుణ విప్రలంభ వాదుల వాదములే పరస్పరవిజిగీషతో బయలుదేఱి యెల్లెడం బ్రవర్తిల్లుచున్నయవి. ఇవి యిట్లుండ నింకఁ గొంద ఱీనాటకము వీరరసప్రధానమైన దని తలంచుచున్నారు. కాని వీరివాద మంతగా రచ్చకువచ్చుట లేదు. ఇట్లు బహువిధ వాదభూయిష్ఠ మగుటవలన నిందు నిశ్చిత మెల్లరకుం గోచరమగుట లేదు. సామాన్యముగా రసస్వరూపముం దెలియుట బ్రహ్మ స్వరూపముం దెలియుట యనవచ్చును. కావుననే "రసోవై సః" అని శ్రుతి చెప్పుచున్నది. మన

ప్రాచీనసాహిత్య మీమాంసా శాస్త్రక
"బ్రహ్మానన్ద సబ్రహ్మచారీ విగళిత వేద్యా
భగ్నావరణతయా చర్వ్యమాణో
అని రసలక్షణముం జెప్పియున్నారు.

"ఫలానాఞ్చ దళానాఞ్చ
సన్తు తే తే వివేచకాః,
మకరన్ద విశేషజ్ఞో
మిళింద మపహాయ కః."

అనినట్లు లోకమున శబ్దార్థాది విమర్శకు
కు లుండుదురుగాక, రసభావాది విమర్శకు
డుగా నుండును. ఇట్లుండ నతిసూక్ష్మము
తదవాంతర విశేషంబులం దెలియుట
దాది కించిజ్జ్ఞకోటికి దుశ్శకమని నే నెఱు
దును. అయినను నే నేఁబదివత్సరములకా
దాదాపునుండియు నీనాటకమును నా కొ
బుద్ధితో నప్పుడప్పుడు విచారించు చున్న
"మహాజనో యేన గత స్సపన్థాః" అను
నోక్తికి లోఁబడి నడుచు స్వభావము గలా
నైనను, బహుజన సమ్మతమగు కరుణర
ధాన్యము నంగీకరించుట కెంత మాత్ర
నాయంతరాత్మ సమ్మతించుటలేదు. వీర
ప్రాధాన్య వాద మత్యల్ప సంఖ్యాక స

హితమైనను ధర్మోత్కర్షా పాదక
బవలన నత్యంతాదరణీయమని తలంచి,
వేశము నొంది సహాయదౌర్బల్యమునకు
షక నాశక్తికొలఁదిం బ్రయత్నించి చూ
ం సాహిత్యమీమాంసా పద్ధతిని సహృ
హృదయరంజనముగా సాధించు సదుపా
ములు సంతృప్తికరముగా నిప్పటికిం జిక్క
ున నావిషయమున మందోత్సాహుండ
దుంటిని. కావున నీకఁ బరిశిష్టమగు కరు
పలంభశృంగారరసమే యిప్పటికిఁ బ్రబల
ా నాకుఁ గనఁబడుచున్నది. దుర్దైవవశ
నింతవఱకు నిదమిత్థమని నా కుపదే
ం సద్గురున్ను లెవ్వరును లభింపలేదు.
డు రసభావాది విమర్శకు లనేకులు
లు దేశీ కావ్యాదిరహస్యముల వెల్లడింపఁ
నుచున్నారు కావున నీనాటకరసప్రాధా
షయమున నాకుఁ దోఁచిన వికల్పములం
టించినచో దయాళుహృదయులగు సహృ
ు లెవ్వరైనఁ గటాక్షించి నన్నుఁ గృతా
జేయఁ గలరని తలంచి యిందుఁ బొందుప
ుచున్నాఁడను. చిత్తగించి ప్రమాణముగా
త్తరముల నీయఁ బ్రార్థించుచున్నాఁడను.
కరుణరసప్రాధాన్యవాదులు తమవాద
ర కుపష్టంభకముగాఁ జూపు ప్రమాణము
ు, యుక్తులును నెవ్వి యనిన:—

౧. ఈనాటకమున మొదటఁ బ్రస్తావన
నటుఁడు

"అతిదుర్జన ఇతి వక్తవ్యమ్.
దేవ్యా అపిహి వైదేహ్యా
సాపవాదో యతో జనః,
రక్షోగృహస్థితి ర్మూల
మగ్నిశుద్ధా త్వనిశ్చయః."౧.అం. ౬.

అని పలుకఁగా, సూత్రధారుఁడు "యది పున
రియం కింవదన్తీ మహారాజం ప్రతి స్యన్దేత తతః
కష్టం స్యాత్." అనెను. ఇందువలన భావివిప
త్ప్రయోజనము సూచింపఁబడుచున్నది.

౨. మఱియుఁ జిత్రదర్శనమున లక్ష్మ
ణుఁడు

"సోయం శైలః కకుభసురభి
ర్మాల్యవా న్నామ యస్మి
న్నీలస్నిగ్ధ శ్శ్రయతి శిఖరం
నూతన స్తోయవాహః,
ఆర్యే ణాస్మిన్......"

అని రాముని దుఃఖావస్థం జూపఁబోఁగా, రా
ముఁడు

"...విరమ విరమా
తఃపరం నక్షమోఽస్మి
ప్రత్యావృత్త స్స పునరివ మే
జానకీ విప్రయోగః." —౧.అం.౩౩.

అనెను. ఇది భావి జానకీవియోగమున కుప
శ్రుతిగా నున్నది.

౩. దుర్ముఖదుర్వచశ్శ్రవణానంతరమున
రాముఁడు లోకాపవాదమునకు జడిసి యెద్ది
యో చేయఁదలంచి,

"హా దేవి, దేవయజనసమ్భవే, హా స్వ
జన్మానుగ్రహపవిత్రితవసున్ధరే, హా నిమిజనక
నన్దిని, హా పావకవసిష్ఠారున్ధతీప్రశస్త శీలశాలి

ని, హా రామమయజీవితే, హా మహారణ్యవాసప్రియసఖి, హా తాతప్రియే, హా స్తోకవాదిని, కథ మేవం విధాయా స్త వాయ మీదృశః పరిణామః!

త్వయా జగన్తి పుణ్యాని
త్వ య్యపుణ్యా జనోక్తయః,
నాథవన్త స్త్వయా లోకా
స్త్వ మనాథా విపత్స్యసే."

—౧. అం. ౪౩.

అనెను. ఇందువలన సీతకు మహోపద్రవము సిద్ధముగ నున్నదని రాముని యభిప్రాయము తెలియుచున్నది.

౪. రాముఁడు "హా కష్టమ్. అతి బీభత్స కర్మా నృశంసోఽస్మి సంవృత్తః.
శైశవా త్ప్రభృతి పోషితాం ప్రియాం
సౌహృదా దపృథగాశయా మిమామ్,
ఛద్మనా పరిదదామి మృత్యవే
సౌనికో గృహశకున్తికా మివ.

—౧. అం. ౪౫.

త త్కి మస్పృశ్యః పాతకీ దేవీం దూషయామి."

అని సీత తలక్రిందిచేయి తీసికొని,

"అపూర్వకర్మచణ్డాల
మయి ముగ్ధే విముఞ్చ మామ్,
శ్రితాసి చన్దనభ్రాన్త్యా
దుర్విపాకం విషద్రుమమ్."

—౧. అం. ౪౬.

అని లేచి,

"హన్త హన్త సర్వథా విపర్యస్తో
లోకః; అద్యావసితం జీవిత ప్రయో
రామస్య శూన్య మధునా జీర్ణారణ్యం జ
అసార స్సంసారః; కాష్ఠప్రాయం శరీ
అశరణోఽస్మి; కిం కరోమి? కా గతిః? అ

దుఃఖసంవేదనాయైవ
రామే చైతన్య మాహితమ్,
మర్మోపఘాతిభిః ప్రాణై
ర్వజ్రకీలాయితం హృది.

—౧. అం.

హా అంబ అరున్ధతి, భగవన్తౌ వసిష్ఠ వి
మిత్రౌ, హా భగవ న్పావక, హా దేవి భ
ధాత్రి, హా తాత జనక, హా తాత, హా
తరః, హా ప్రియసఖ మహారాజ సుగ్రీవ,
సౌమ్య హనూమన్, హా మహోపకారిన్ ల
ధిపతే విభీషణ, హా సఖి త్రిజటే! పరిముషి
స్థ, పరిభూతా స్థ రామహతకేన. అ
కో నామ తేషా మహ మిదానీ మాహ్వా

తేహి మన్యే మహాత్మానః
కృతఘ్నేన దురాత్మనా,
మయా గృహీతనామానః
స్పృశ్యన్త ఇవ పాప్మనా.

—౧. అం.

యోఽహమ్
విస్రమ్భా దురసి నిపత్యజాతనిద్రా మున్ము
చ్య ప్రియగృహిణీం గృహస్య లక్ష్మీమ్,
ఆతఙ్క-స్ఫురితకఠోరగర్భగుర్వీం
క్రవ్యాద్భ్యో బలి మివ దారుణః క్షిపామి

—౧. అం.

సీత పాదములను శిరంబున నునిచికొని, ణం పశ్చిమ స్తే రామశిరసి పాదపఙ్కజ స్య." అని యేడ్చుచున్నాఁడు. దీనివలన ముఁడు సీతావిషయమునఁ గేవల నిరాశఁ నె యిదియే కడసారిగా భావించుచున్నట్లు ష్ట మగుచుండఁ, బిమ్మట రాముని హృదయ వ శోకమే కాక శృంగారరసస్థాయిభావ ఁ రతి యంకురించుటకైన నవకాశము దా?

౫. "హా వత్సే జానకి!
స ఏష తే వల్లభశాఖివర్గః
ప్రాసంగికీనాం విషయః కథానామ్,
త్వాం నామ శేషామపి దృశ్యమానః
ప్రత్యక్షదృష్టామివ నః కరోతి."
—౩. అం. ౬.

ను నాత్రేయి వచనమున సీత కిడిన నామ షురాలనువిశేషణమును విని వాసంతి భయ ుతోఁ దనలో "కథం నామ శేషే త్యాహ" ుకొని, "కి మత్యాహితం సీతా దేవ్యాః" అని ుడుగును. ఆత్రేయి "న కేవల మత్యాహితం, పవాదమపి" అని చెవిలో నేమో చెప్పును. ది విని వాసంతి "హా దారుణో దైవ నిర్ఘాతః" ని మూర్ఛిల్లును. అప్పుడు తమసచే నూఱడిం బడి వాసంతి "హా ప్రియసఖి, ఈ దృశ స్తే ర్వాణభాగః! హా రామభద్ర, అథవా అలం ్వయా" అనెను. ఇందువలన సీతాజీవితాశ ుగుట కవకాశ మున్నదా?

౬. రాముఁడు శంబూకుని సంహరించు ను సదయోద్యతఖడ్గుఁడై,

"రే హస్త, దక్షిణ, మృతస్య శిశో ర్ద్విజస్య
జీవాతవే విసృజ శూద్రమునౌ కృపాణమ్,
రామస్య బాహు రసి నిర్భరగర్భఖిన్న
సీతావివాసనపటోః కరుణా కుత స్తే."
—౨. అం. ౧౦.

అని యెట్టకేలకు వ్రేటిడి, "కృతం రామసదృశం కర్మ" అనును. దీనివలన సీతవిషయమునను, శంబూకుని విషయమునను దాను చేసినది తుల్యమగు నిర్దయఘోరకృత్యమనియును, దన బ్రతుకే యట్టిదయ్యె ననియు రాముని యభి ప్రాయము తెలియుచున్నది. కావున సీతా జీవితాశ రామునకుఁ గలదనుట కవకాశము లేదు.

౭. మఱియు రాముఁడు "అత్రైవ సా పంచవటీ యత్ర చిరనివాసేన వివిధవిస్రంభాతిప్రసంగసాక్షిణః ప్రదేశాః ప్రియాయాః ప్రియసఖీచ వాసన్తీ నామ వనదేవతా కిమిదమాపతిత మద్య రామస్య సమ్ప్రతిహి.
చిరా ద్వేగారంభీ ప్రసృతఇవ తీవ్రో విషరసః
కుతశ్చి త్సంవేగా త్ప్రచలఇవ శల్యస్య శకలః,
వ్రణో రూఢగ్రంథిః స్ఫుటితఇవహృన్మర్మణిపునః
పురాభూతశ్శోకో వికలయతి మాంనూతనఇవ.
—౨. అం. ౨౬.
హా స్తహా న్త పరిహార స్త మపి మాం పఞ్చవటీ స్నేహా దాకర్షతీవ"

అని సకరుణముగా—

"యస్యాం తే దివసా స్తయా సహ మయా
సీతా యథా స్వే గృహే

యస్సంబద్ధకథాభి రేవ సతతం
దీర్ఘాభి రాస్థీయత,
ఏక స్సంప్రతి నాశితప్రియతమ
స్తా మేవ రామః కథం
ప్రాపః పఞ్చవటీం విలోకయతు వా
గచ్ఛత్వసంభావ్య వా."

—౨. అం. ౨౮.

అనును. ఇందు రాముని నిరాశా ప్రయుక్త కేవలశోకము స్పష్టమగుచున్నది.

౮. "సఖి తమసే, ప్రేషితాస్మి భగవతో౽గస్త్యస్య పత్న్యా లోపాముద్రయా సరిద్వరాం గోదావరీ మభిధాతుమ్: 'జానా స్యేవ యథా వధూపరిత్యాగా త్ప్రభృతి,

అనిర్భిన్నో గభీరత్వా
దన్తర్గూఢఘనవ్యథః,
పుటపాకప్రతీకాశో
రామస్య కరుణో రసః. —3.అం.౧.

తేనచ తథా విధేష్ట జనకష్టవినిపాతజన్మనా ప్రకృష్టగద్గదేన దీర్ఘశోకసంతానేన సంప్రతి పరిక్షీణో రామభద్రః. త మవలోక్య కంపిత మివ కుసుమసమబన్ధనం మే హృదయమ్. అధునాచ రామభద్రేణ ప్రతినివృత్తమానేన నియతమేవ పంచవటీవనే వధూసహనివాస విస్రమ్భసాక్షిణః ప్రదేశా ద్రష్టవ్యాః. తత్రచ నిసర్గధీర స్యాప్యేవం విధాయా మతిగంభీరాభోగశోకక్షోభసంవేగా త్పదేపదే మహాప్రమాదాని శోకస్థానాని శంకనీయాని. తద్భగవతి గోదావరి, త్వయా తత్రభవత్యా సావధానయా భవితవ్యమ్—

వీచీవాతై శ్శీకరక్షోదశీతై
రాకర్షద్భిః పద్మకిఞ్జల్కగంధాన్,
మోహే మోహే రామభద్రస్య జీవం
స్వైరం స్వైరం ప్రేరితై స్తర్పయేతి.

—3. అం.

అను మురలావాక్యమువలన రాముఁడు సీ వియోగజనితశోకాతిరేకమునం బ్రాణావశి డుగా నున్నాఁడనియును, లోపాముద్ర లకుఁ గూడ సీతా జీవితాశ లేదనియు దెలియనగును.

౯. వాసంతి

"అయి కఠోర, యశః కిల తే ప్రియం
కి మయశో నను ఘోర మతః పరమ్
కి మభవ ద్విపినే హరిణీదృశః
కథయ నాథ, కథం బత మన్యసే."

—3. అం.

అరణ్యమున సీతగతి యేమయ్యె నని తల వని రాము నడుగఁగా రాముఁడు

"సఖి కిమత్ర మన్తవ్యమ్.
త్రస్తైకహాయనకురఙ్గవిలోల దృష్టే
స్తస్యాః పరిస్ఫురిత గర్భభరాలసాయాః,
జ్యోత్స్నామయీవ మృదుబాలమృణాలక
క్రవ్యాద్భి రఙ్గలతికా నియతం విలుప్తా."

—3. అం.

అని చెప్పెను. ఇందు మాంసభక్షకజంతువు సీత కడతేర్పఁబడినదనియే రాముని నిశ్చ మని తెలియుచున్నది.

రాముఁడు

"...స్యా శూన్యస్య జగతో
...ద్వాదశః పరివత్సరః,
...ష్టమివ నామాపి
...చ రామో న జీవతి."

—3. అం. 33.

...ను. 'ఈలోకము సీతాశూన్యమయి యిప్ప... బండ్రెండవ సంవత్సరము. ఆమె పేరు ... నశించిన ట్లున్నది. నేను బ్రతికియే ...న్నాను.' అనుటవలన సీత మృతి నొందె ...నే రాముని తాత్పర్య మని గ్రహింపనగును.

౧౧. "అన్య ఏ వాయ మధునా విపర్య... వర్తతే.

...యానాం భావా
...దవిరలవినోదవ్యతికరై
...ద్రై ర్వ్యాపారాణాం
...జనితజగదత్యద్భుతరసః,
...రాగో ముగ్ధాత్మ్య
...స్సఖిలురిపుఘాతావధి రభూ
...టు స్తూష్ణీం సహాస్య
...నిరవధి రయ స్తత్ప్రతివిధిః."

—3. అం. ౪౪.

... విలపింపఁగాఁ బ్రచ్ఛన్నముగా నున్న సీత ...హుమానితాస్మి పువ్వవిరహే జీరవధి త్తి హా ...దాస్మి (బహుమానితాస్మి పూర్వ విరహే ...వధిరితి హా హతాస్మి.) అనును. మఱియు ...ముఁడు

"కష్టంభోః.

వ్యర్థం యత్ర కపీన్ద్రసఖ్యమపి మే
వీర్యం హరీణాం వృథా
ప్రజ్ఞా జామ్బవతో న యత్ర న గతిః
పుత్రస్య వాయో రపి,
మార్గం యత్ర న విశ్వకర్మ తనయః
కర్తుం నలోఽపి క్షమ
స్సౌమిత్రే రపి పత్రిణా మవిషయే
తత్ర ప్రియే క్వాసి మే."

—3. అం. ౪౫.

అనెను. ఇందు సీత లోకాంతరము నొందె ననియు, నిఁక నేయుపాయమునుఁ బనికి రా దనియు, సీవిరహాగము హద్దులేని దనియు రామునిసిశ్చయ మని తెలియఁనగును.

౧౨. తమన "అహో సంవిధానకమ్.

ఏకో రసః కరుణఏవ నిమిత్తభేదా
ద్భిన్నః పృథక్పృథగివ శ్రయతే వివర్తాన్,
ఆవర్తబుద్బుదతరఙ్గమయా న్వికారా
నంభో యథా సలిలమేవహి తత్సమస్తమ్."

—3. అం. ౪౭.

అనెను. భవభూతి యీనాటకము కరుణ రస ప్రధానమని స్వాభిప్రాయమును దమసాముఖ మున వెల్లడించెను. నాటక కర్తయే ప్రధా నము కరుణరసమనియుఁ, దక్కినవి దాని వివ ర్తములనియుఁ జెప్పినాఁడు కదా!

౧౩. ఘనశ్యామ వీరరాఘవ ప్రముఖు లగు వ్యాఖ్యాత లీనాటకము కరుణరసప్రధాన మనియే వ్యాఖ్యానములు రచించిరి.

౧౪. ఈనాటకము నాంధ్రీకరించినకవులు కరుణరసప్రధానమని తలంచియే భాషాంతరీకరణముం గావించిరి.

౧౫. భవభూతికిం దరువాతివా రగు గోవర్ధనాచార్యాది మహాకవులు

"భవభూతే స్సమ్బన్ధా
దూభూధరభూరేవ భారతీ భాతి,
ఏతత్కృత కారుణ్యే
కిమన్యథా రోదితి గ్రావా."

—ఆర్యాసప్తశతి.

ఇత్యాదికమువలనం గరుణరసప్రధానమనియే ప్రశంసించియున్నారు.

౧౬. మఱియు నీనాటకముం దెచ్చటం జూచినను బ్రధానముగాం గరుణరసమే గోచర మగుచుండుటవలనను, దక్కిన రసము లన్నియును దాని కంగములుగాం దోంచుచుండుటవలనను సార్వజనీనముగా నుత్తరరామచరితము కరుణరసప్రధానమని సామాన్యముగాం జెప్పుచున్నారు.

౧౭. ప్రతాపరుద్రీయమున రసప్రకరణమున "ఇష్టజనవియోగాదినా ఆత్మని దుఃఖాతిభూమి శ్శోకః" అని కరుణరసస్థాయిభావ మగు శోకమునకు లక్షణము చెప్పంబడినది.

౧౮. దశరూపకమునం జతుర్థప్రకాశమున

"ఇష్టనాశా దనిష్టాప్తే
శ్శోకాత్మా కరుణో ను తమ్,
నిశ్వాసోచ్ఛ్వాసరుదిత
స్తంభప్రలపితాదయః. ౮.౧
స్వాపాపస్మారదైన్యాధి
మరణాలస్యసంభ్రమాః,
విషాదజడతోన్మాద
చింతాద్యా వ్యభిచారిణః."

అని కరుణరసలక్షణము చెప్పంబడినది.

ఇత్యాదిహేతువులం జూపుచు నీ నా
కము కరుణరసప్రధానమైనదని నిశ్చయి
చున్నారు.

ఇట్లు కరుణరసవాదులు చూపు హే
వులు పదునెనిమిదింటికిం గ్రమముగాం బ్ర
త్తరము లీక్రింద వ్రాయంబడుచున్నవి.—

౧. ఇందలి "కష్టం స్యాత్" అన
కదా భావివిపత్ప్రియోజనసూచకము?
మనంగా ననిష్టముమాత్రమే కాని మరణ
యర్థము కాదు. ఈనాటకమున వీరశృం
కరుణరసవాదులలో నెవ్వరికైనను దా
వర్షపరిమితవిప్రయోగము నంగీకరింపక త
కదా? అది కష్టము కాదా? కావున నిది క
సాధకమునుం గాదు, వీరశృంగారబాధ
నుం గాదు. ఇదియుం గాక వెంటనే "సర
ఖలు ఋషయో దేవాశ్చ శ్రేయో
న్త్యన్తి" అని నటుం డనెను. ఇందువలనం
స్సమాగమము సూచింపంబడుటలేదా? ఇ
యుందలి బీజము.

౨. ఇందు జానకీవియోగసూచన
న్ననుం బయిదానివలెనే యిదియునుం
సాధకము కాదు. ఇందువలన సీతయందలి
ముని పరమానురాగము స్పష్ట మగుచున

3. ఇందు రాముఁడు లోకాపవాదము విని లోకారాధనరూపస్వధర్మనిర్వాహణ నకై సకలసద్గుణసంపన్నురాలగు సీతం త్యజింపవలసివచ్చినదని విచారించుచున్నాఁ కావున నిదియునుఁ గరుణసాధకము కాదు. నువలన రామునకు సీతయందుఁగల లోకో త్ప్రేమవిశ్వాసములు స్పష్టమగుచున్నవి.

౪. ఇందు రాముఁడు 'బాల్యమునుండి ం నకృత్రిమపరమానురాగముతో నమ్మి ంచుచున్న మహాసాధ్వి నిప్పటివఱకు నుప లించుచుండి, యిప్పుడు మిష పెట్టి ఘోరా ణ్యములో నేకాకినిగా విడిచి హింసింపఁదలఁ మహాపాతకిని ఇట్టిదారుణకార్య మొనరించి వైహికమంతయును నిరర్థకము చేసికొను న్నాఁడను.' అని నిర్విణ్ణుఁడై దేని మేమి యో ంచి విలపించుచు, సీతాపాదములను శిరం సం గీలించి యిదియే కడసారి యని యేడ్చు న్నాఁడు. ఇది యంతయు సీతాపరిత్యాగ ార్యవృత్తాంతమే కావున నిదియునుఁ గరుణ ధకము కాదు. భావిసీతామరణ సంభావన ం కరుణసాధిక మైనయెడ, "జాతస్య మరణం వ"మ్మని యున్నది కావున సర్వత్ర కరుణ ము సాధింపవచ్చును. అప్పుడు "ఏకో కరుణఏవ" యనుపద్యము కరుణ వాదు ఁ జరితార్థమగును.

౫. ఇయ్యాత్రేయీవాసంతీసంవాదము కి పిమ్మట వాసంతి "ఆర్యే ఆత్రేయి, అథ స్మా దరణ్యా త్పరిత్యజ్య నివృత్తే లక్ష్మణే, సీతాదేవ్యాః కిం వృత్తమితి కాచిదస్తి ప్రవృత్తిః?" అని యడుగఁగా, నాత్రేయి"నహినహి" యని యుత్తర మిచ్చెను. కావున లక్ష్మణుఁడు సీత నరణ్యమున విడిచిపోయినపిమ్మట నేమి జరిగినదియు వీరికిం దెలియదనుట స్పష్టము. అనిష్ట సంభావనామాత్రమే కాని నిశ్చయము లేనందునఁ గేవల కరుణము కానేరదు.

౬. ఇందువలన నిరపరాధియగు శంబూకుని సంహరించుట కిష్టము లేకున్నను సీతాపరిత్యాగమువలెనే స్వధర్మవిధివశమున రాముఁ డట్లు చేయక తప్పనిదయ్యెనని తెలియును. "సీతావివాసపటోః" అనుటవలన వనపరిత్యక్తయగు సీత యేమియైనదియు నితనికిఁ దెలియదనవచ్చును. ఇందు సీతామరణనిశ్చయము లేనందున నిదియునుఁ గరుణసాధకము కాదు.

౭. ఇందు వియోగకుఃఖోద్దీపకములగు పరిచితప్రదేశభావాదులం జూచుటవలన రామునకుం గలిగిన వైక్లబ్యవికారము వర్ణింపఁబడినది. ఇందు "నాశితప్రియుతమః" అనియుండుటవలన నిది యొకసాధకమని కరుణవాదులు భ్రాంతి నొందుచున్నారు. నాశ మనఁగా జాడ తెలియకుండుట కాని మృతి కాదు. "నష్టే మృతే ప్రవ్రజితే" ఇత్యాదిప్రయోగములం జూడుఁడు. సీత యేమి యైనదియుఁ దెలియకుండునట్లు చేసినవాఁడని యర్థము కాని చంపిన వాఁడని యర్థము కాదు. ఇది సీతామృతి నిశ్చయవాచకము కాదు కావున నిదియునుఁ గరుణసాధకము కాదు.

౮. వియోగదుఃఖపరిక్షీణుండగు రాము నియందలి దాక్షిణ్యమునం బంచవటియం దనిష్టము నాశంకించి లోపాముద్ర మురలచే గోదావరికి రామునిం గాపాడుచుండు మని సందేశము నంపెను. ఈవార్త మురలవలనవిని వెంటనే తమస "ఉచితమేవ దాక్షిణ్యంస్నేహ స్య. సంజీవనోపాయస్తు మౌలికఏవాద్య సన్నిహితః" అనెను. మురల "కథమివ" అని యడుగ గంగా తమస వినుమని మున్ను వాల్మీకితపో వనప్రాంతారణ్యమున లక్ష్మణుఁడు విడిచిపెట్టి పోఁగా సీతాదేవి యతిదుఃఖావేగమునలనఁ బ్రసవవేదనతో గంగలోఁ బడుటయు, నప్పు డం దిద్దఱు బాలకులం గనుటయుఁ, బృథ్వీభాగీర థులు వారి ననుగ్రహించి రసాతలమున నుంచి కాపాడుటయు, స్తన్యత్యాగానంతర మున నా బాలకద్వయమును గంగాదేవి వాల్మీ కి కర్పించుటయుం జెప్పెను. అప్పుడు

"ఈదృశానాం విపాకోఽపి
జాయతే పరమాద్భుతః,
యత్రోపకరణీభావ
మాయాత్యేవంవిధో జనః.

—3. అం. 3.

"ఇట్టి మహనీయుల దుర్దశ నైననుఁ బరమా ద్భుతమైన దగుచున్నది; ఏమనిన, నేవిపాకమం దిట్టి పృథ్వీభాగీరథీ ప్రభృతిజనము కార్యసాధ నమగుటను- అనగా సాహాయ్యకమును బొం దుచున్నదో" అని మురల విస్మయ మందెను. పిమ్మటఁ దమస-"శంబూకునికొఱకు రాముఁ డు జనస్థానమునకు వచ్చుననీ సరయువువలన విని గంగాదేవి లోపాముద్రవలెనే యూహిం[...] యెద్దియో కులాచారమని మిషపెట్టి సీ[...] గోదావరిం జూడవచ్చెను. వచ్చి సీతతో 'న[...] నీపుత్త్రులగు కుశలవులకుఁ బన్నెండు వ[...] ములు పూర్తియగును. కావున వీరావం[...] నకుఁ గూటస్థుఁడగు సూర్యుని నీస్వహ[...] లతోఁ గోసిన పుష్పములచేఁ బూజింపు[...] నీవు భూమియందు సంచరించునప్పుడు [...] ష్యులే కాక వనదేవతలుసైతము నాప్రభా[...] వలన నిన్నుఁ గనుఁగొనలేరు.' అని [...] నన్నుఁజూచి, 'సీతకు నీయందె క్కువ ప్ర[...] కావున నామెవెంట నీ వుండు' మని నా[...] సించెను. కావున నే నట్లు చేయుదు" ననె[...] మురలయు "నే నీవృత్తాంతమును లోపా[...] కుఁ జెప్పెదను. రామభద్రుఁడును వచ్చి[...] తలంతును" అనెను. ఈప్రకరణమునం [...] రససాధక మెద్దియును లేదు సరియేకదా, [...] దేవతానుగ్రహమువలన భావికాలమున [...] యుస్సు కలుగఁగలదని కూడఁ దెలియనగు[...]

౯. ఇందు వాసంతిక యడుగునప్పు[...]

"కి మభవ ద్విపినే హరిణీదృశః
కథయ నాథ, కథం బత మన్యసే."

"అరణ్యములో విడిచిపెట్టినపిమ్మట సీతగతి[...] నైనదని తలఁచుచున్నావు!" అని యడి[...] అప్పుడు రాముఁడు

"సఖి కి మత్ర మన్తవ్యమ్."

"చెలీ! ఇం దూహింపవలసిన దేమి యున్న[...] అని చెప్పుచు,—

ర్బద్ధి రంగలతికా నియతం విలుప్తా."

యొక్క దేహాతలను మాంసభక్షక జంతు కడ జేర్చి యుండవచ్చును." అని రాముని హా కాని నిశ్చయము కాదు. ఇట్లు "నియ " అను నుత్ప్రేక్షావ్యాంజకముచే దృఢ మువిషయము కాదని తెలియ నగును. నఁ బ్రాప్త్యాశావిఘాతము లేదు. కనుకఁ సాధకము కాదు.

౧౦. పరిత్యాగము మొదలు నేటికిఁ ంతు వత్సరము లైనది. సీత యెచ్చట దియు, నేమి యైనదియుఁ దెలియరాదు. సికొనుటకు వీలులేదు. నిరాశ కలుగదు. మనుగా దుఃఖించుటకైన నవకాశము , మఱి పురాదు. అత్యుత్కట మగు సీ వి గదుఃఖమును లోలోనం గుందుచుఁ జిర ి మనుభవించుటవలనను, ఆదుఃఖ మిపుడు క్తద్వార మగుటవలననుఁ బట్టరాని వికార ంభణమువలన నిట్లు విలపించెను. ఇందు న సీతామరణ నిశ్చయము రామునకుఁ దనికొనుటకు వీలులేదు. చిరదుఃఖానుభవ వలన నిట్లు తోఁచుట స్వభావము. సప్త ంకమున నిర్వహణానంతరమునఁ గూక ముఁడు "సర్వమిద మనుభవన్నపి న ప్రత్యే "—"ఇది యంతయు ననుభవించుచుండియు నమ్మలేకున్నాను" అనియెను. కావున నిది ను గరుణసాధకము కాదు.

౧౧. పూర్వవిరహము శత్రుకృతమగుట న శత్రుసంహార మవధిగాఁ గలది. కావున నుపాయములచే దరి గాంచితిమి. ఇప్పటి విర హము స్వయంకృత మగుటవలన నిరవధి. అనఁగా నవసానకాలసంభావన కవ కాశము లేనిది. కావునఁ బ్రబలపింపక యె ట్లూరక సహింపనగును? "ఎంతకష్టము? హా ప్రియురాలా! పూర్వమున నుపయోగించిన సుగ్రీవ సఖ్యాద్యుపాయములకుఁ గోచరము గాని యీప్రదేశమం దుంటివి?" అని రాముఁడు విలపించెను. ఇట రామునకుఁ బ్రాప్త్యాశ లేక పోలేదు. కావున నిది మునుఁ గరుణసాధకము కాదు.

౧౨. రాముఁడు తిరిగివెడలుటకు సిద్ధము గుచుండఁగా సీత తదేకదృష్టిగా రాముని జూచుచు మూర్ఛిల్లి తెలివి నొంది,

"కిఅ చ్చిరంవా మేహాందరేణ
పుణ్ణిమాచందదంసణం"

(కియచ్చిరం వా మేఘాంతరేణ
పూర్ణిమాచంద్రదర్శనమ్)—

"మేఘముల మధ్యమున రాకాచంద్రదర్శన మెంతసే పుండును!" అనును. అనఁగా క్షణ ములోఁ దిరోధానమగుట దానికి స్వభావమే. ప్రత్యక్షముగా ననుభవించుట కవకాశము లే నందున రామునకుఁ దెలియకుండ వ్యాజవిశే షముచేత నయిననియీసమాగమము శాశ్వత ము కాదను నీయంశము సిద్ధమే యని ప్రకృతా ర్థము. సాక్షాత్సమాగమ మెప్పు డగునో యను నౌత్సుక్యమందుఁ దాత్పర్య మనియును గ్రహించవనగును. పిమ్మటఁ దమస "అహో

సంవిధానకమ్. ఏకో రసః......తత్సమస్తమ్." అనెను. ఇది చూచి కరుణవాదులు భ్రాంతి నొందుచున్నారు. భవభూతి తాత్పర్య మట్లు కాదు. ఈశ్లోకవాక్యార్థముం జిత్తగింపుఁడు: సంవిధానకమ్=సందర్భవిశేషము, అనఁగా ప్రకృతసంఘటనమున, అహో=ఆశ్చర్యజనకము: దానినే "ఏక" ఇత్యాది పద్యముచేఁ జెప్పుచున్నది: కరుణః= కరుణవిప్రలంభ మనుపేరుగల, రసః=రసవిశేష మగుశృంగారము, ఏక ఏవ = ఒక్కటియే, నిమిత్తభేదాత్ = విభావముల విజాతీయత్వమువలన, భిన్నః = విలక్షణానుభవ గోచరమై, పృథక్పృథగివ = పరస్పరవిలక్షణముగా నున్న, వివర్తాన్=పరిణామములను, శ్రయతే = పొందుచున్నది. అనఁగా పరస్పరానురాగబహుగుణితమగు మీఁదంపతుల వియోగవ్యథ ననువర్తించుచున్న దైనను, నిప్పటిసంవిధానముచేఁ బ్రతిక్షణమందును నమస్కారాశ్వాసహర్షలజ్జాదులగు వివిధభావము లుప్పతిల్లుచున్న వనియును, నివియన్నియును స్థాయియగు విప్రలంభమున కంగములగు చున్నవి కాని స్వతంత్రములు కావనియునుఁ దాత్పర్యము. దీనికి దృష్టాంతము నుపన్యసించుచున్నది: అంభః=ఉదక మొక్కటియే యగు చున్నను, ఆవర్తబుద్బుదతరంగమయాన్ = భ్రమ బుద్బుద భంగాకారములగు, వికారాన్ యథా = పరిణామములనువలెను, తత్సమస్తం =ఆయావర్తాదికమంతయును, సలిలమేవహి= ఉదకాభిన్నమే కదా. ఉపాదానమగు మృత్పదార్థ మొక్కటి యైనను దానివలనఁ బుట్టిన

ఘటశరావాదులకుఁ గారకవ్యాపార భే వలన నామరూప భేదంబును, వ్యవహార బును నెట్లు సిద్ధించుచున్నవో, అంతము ముచే మృద్వికారములగు ఘటాదులకు మ న్నత్వ మెట్లు కలుగుటలేదో అట్లే ప్ర నాయకులగు సీతారాముల యితరేతరా నమై వియోగసమయావచ్ఛిన్నమగు శృం మిది యొక్కటియే యగుచున్నను, హ ర్షాంతరభావములచే విలక్షణముగాఁ గన చున్నది. అంతమాత్రముచేఁ గరుణవిప్ర త్వమును విడుచుటలేదు. కారణము క గార్యము భిన్నము కాదుకదా? "వాచా ణం వికారో నామధేయం మృత్తి కే సత్యమ్", "త దనన్యత్వ మారంభణ శ భ్యః" ఇత్యాదులవలన నయ్యది స్పష్ట ఈశ్లోకవాక్యమందలి "కరుణః" అను న కు శోకస్థాయిక మగు కరుణమని యర్థ జేయువారు "సర్వథా స ఏవ భగవా వారపరికల్పితా నిర్మితో విప్రలంభః పున రనుబధ్నాతి మామ్" అను రామ మందలి "విప్రలంభః" అను పదమునకు స్థాయికమగు విప్రలంభమని యర్థ మేల రాదో చెప్పవలెను గాక. భవభూతి యి గరుణపదమును స్వార్థమందుఁ బ్రయో యుండఁడు. కరుణరసమందే భవభూతి ర్యమై యిట్లు కరుణపదమును బ్రయోగి యడు స్వశబ్దవాచ్యత్వరూపరసదోష వార్యమగుటవలన "కవయః కాళిదాసా భవభూతి ర్మహాకవిః" అని పేరుగాంచిన

కవిపై పసభిజ్ఞ తాశనిపాత మవ్యాహత
ము చిత్తగింపుఁడు:

(౧) రసగంగాధరమున,

మభిరోధసంపాదనేనాపి నిబధ్యమానో
రసశబ్దేన శృంగారాది శబ్దై ర్వా నాభి
ం సూచితః; అనాస్వాద్యతాపత్తేః తదా
శ్చ వ్యంజనమాత్రనిష్పాద్య ఇ త్యుక్త
త్; యత్ర విభావాదిభి రభివ్యక్తస్య
స్య స్వశబ్దే నాభిధానం తత్ర కో దోష ఇతి
, వ్యంగ్యస్య వాచ్యీకరణే సామాన్యతో
నాఖ్యదోషస్య వక్ష్యమాణత్వాత్;అస్వా
తావచ్ఛేదకరూపేణ ప్రతీత్యజనకతయా
లే వాచ్యవృత్తేః కాపేయ కల్పత్వేన
పదోషత్వాచ్చ ఏవం స్థాయివ్యభిచారిణా
శబ్దవాచ్యత్వం దోషః" అని జగన్నాథ
తరాజును; (౨) కావ్యప్రకాశమున,"వ్యభి
రి రసస్థాయిభావానాం శబ్దవాచ్యతా"అని
లంకారిక మూర్ధన్యుఁడగు మమ్మటోపా
ధ్యాయుఁడును; (౩) కావ్యానుశాసనమున,
దోషాః రసస్థాయివ్యభిచారిణాం స్వశబ్దేన
చ్యత్వం స్వశబ్దోక్తిః" అని వాగ్భటుఁడును;
సాహిత్యకౌముదియందు, "అథ రసదోషా
హ – వ్యభిచారి రసస్థాయిభావానాం శబ్ద
చ్యతా" అని విద్యాభూషణుఁడును; (౫)
ంకారశేఖరమున,"స్వస్వశబ్దై రుపాదానం
వస్య చ రసస్య చ"అని కేశవమిశ్రుఁడును;(౬)
హిత్యదర్పణమున,"అథ రస దోషా నాహ-
స్యోక్తిః స్వశబ్దేన స్థాయిసంచారిణోరపి"
అని విశ్వనాథకవిరాజును, ఇట్లింకను ననేక
గ్రంథములయం దనేకాలంకార శాస్త్రకర్త
లును రసదోషముల నుగ్గడించి యున్నారు.
కావున నీనాటకమందలి రసభావవాచకపదము
లనార్థపరములని వ్యాఖ్యానముఁ జేయుటయే
సహృదయహృదయంగమమని తెలియవలెను.

"యత్రౌచిత్య ముదారతా చ వచసాం
యచ్చార్థతో గౌరవం
తచ్చే దస్తి తత స్తదేవ గమకం
పాండిత్య వైదగ్ధ్యయోః"

అని చెప్పికొనిన భవభూతి యిట్లు వమనాది
దోషజనకములం బ్రయోగించునా? అతని
ప్రయోగముల యర్థగౌరవాదిక మన్మాదా
దులకు దుర్విజ్ఞేయము. కావుననే,

"ఉత్పత్స్యతేఽస్తి మమ కోఽపి సమానధర్మా
కాలో హ్యయం నిరవధి ర్విపులా చ పృథ్వీ"
అని వ్రాసికొనియున్నాఁడు. కనుక భవభూతి
హృదయ మతిగంభీరము. కొందఱు 'ఈనాటక
మునం బ్రతిపాదితమగు రతి శోకమును
పోషించునది మాత్రమే యగుటవలన నార
తికి స్థాయిత్వము లేదు కావున నారతిపోషిత
మగు శోకమునకే స్థాయిత్వము కలుగు
చున్నది. కాఁబట్టి యిందుఁ గరుణరసమునకే
ప్రాధాన్యము గాని శృంగారరసమునకుఁ బ్రా
ధాన్యము లేదు. ఏకాంతవిస్రబ్ధయు, సాధ్వి
యుఁ, గతోరగర్భయు, జీవితనిర్విశేషయు నగు
సీతాదేవిని "ఉత్పత్తిపరిపూతాయాః కి మ
స్యాః పావనాన్తరైః" ఇత్యాదికములచే మితి

చెన్నపట్టణమునకు సమీపమున ఆరోగ్యపద్ధతులననుసరించి చికిత్సచేయుటకు చక్కని ఆ

ఆవడి ఆరోగ్యాశ్రమము

మారడుగులరొత్తును, చక్కనినీడలును, పచ్చనిబయళ్లును, నిర్మలమైననీరును, ఇసుకనేలయును గల్గి
మైనను వివాహయోగ్యమై యున్నాశ్రమములోలు నీప్రదేశము మిక్కిలి ఆరోగ్యవంతమైయున్నదని డాక్టరు
మొదలగు ప్రకృతిశాస్త్రవేత్తలు హెచ్చుగా కొనియాడియున్నారు.

డాక్టరు ఆ. లక్ష్మీపతి, బి.ఏ., ఎం.బి., సి.ఎం. భిషగ్రత్న, మేనేజింగు డైరెక్టరు
19, హారిసురోడు, మదరాసు అని వ్రాయవలెను.

ప్రశ్న

మందభాగ్యమగు నీ మనుజలోకమున కుపకరించుటకై
ప్రభావసంపన్నులగు మహర్షులచే నేర్పరుపబడిన సాధన
ప్రశ్నశాస్త్ర మొకటి. దైవస్వరూపమును, దుర్జేయమును స
వ్యక్తాంగర్భమున తన కేమి భాగయత్నము దాగియున్నదో య
ఆ యంధకారమునం దాకాలేక మేమైన మినుకుమినుకు మ
దేమా యనియు తెలిసికొనగోరు వర్తకులు, విద్యార్థులు, పెం
సెంచువారు, ఉన్నతపదవుల కభిలషించువారు, రోగగ్రస్తులు
హారకర్తలు, శీరువా రననేల సమస్తజనులును ఈ ప్రశ్న
సహాయమున అర్థకామముల సాధింపవచ్చును. 5 ప్రశ్నలకు
చెప్పుటకు రూ. 1-4-0. వి. పి. గా పంపబడును. ప్రశ్న
కాలము, లేక జాతకచక్రము నకలు ప్రశ్నలతో పంపవలయు

అడ్రెసు:— ప్రొఫెసర్ శేఖరు మెస్మరిస్టు, ఏలూరు (పశ్చిమగోదా

నమ్మకముగా నగలను విక్రయించు స్థలము

మేము శక్తిసామర్థ్యములను అనుభవజ్ఞానములను వినియోగించి మంచిమంచిరకములను తయారుచేయుచున్నాము.

మేము 35 ఏండ్లనుండి నగల వ్యాపారమును దినదినాభివృద్ధితో జరుపుచున్నాము. మావద్ద నెట్టి మోసమును కలుగదు. నమ్మకముగా నగలు విక్రయింపబడు నను విషయమున నెట్టి సంశయమును లేదు.

సురాజ్‌మల్ లల్లూభాయ్ అండు కో.,

సీమ కమలములు, బంగారు, వెండి

నగల వర్తకులు

313, ఎస్ప్లనేడ్, మద్రాసు

మైసూరు పురాతన శిల్పకళా చిత్రములు-బేలూరు

౧. చెన్నకేశవ దేవాలయ ముఖద్వారము-బేలూరు



౨. ప్రక్క-వైపున సన్న-చెన్న కేశవదేవాలయ-ద్వారము బేలూరు

మిూఁజే యుపలాలించి, తుద కెట్టియుపరాధమును లేకయే ఘోరారణ్యములో నేకాకినిఁగా విడిచిపెట్టించిన రామునిహృదయమందు శోకము కాక మఱియొకభావము నిలిచియుండుట కవకాశము లేదు కదా? మరణనిశ్చయము కలిగియుండిననే కరుణరస మగు నను నియమ మిచ్చట నవసరము లేదు. మరణనిశ్చయము లేకున్ననుఁ గరుణరసము కావచ్చును. ప్రవాసవిప్రలంభాదులయందు భావిసంప్రయోగనిశ్చయము కలదు. కావున నానియమము ప్రవాసవిప్రలంభాది విషయము. భావిసంప్రయోగనిశ్చయము కలిగినది కావుననే మరణనిశ్చయ మున్ననుఁ జంద్రాపీడునితో మహాశ్వేత సంభాషించిన వాక్యములయందు విప్రలంభమని యంగీకరించుచున్నారు. ప్రకృతమున రామునకు భావిసంప్రయోగనిశ్చయము గాని, తత్ప్రియత్నము గాని లేనందున మరణనిశ్చయము లేకున్ననుఁ గరుణరసమనియే చెప్పవలెను.' అని వాదించుచున్నారు. ఇది యాపాతమాత్రరమణీయము గాని నిలుచునది కాదు. సీతారాముల పరస్పరానురాగ మనన్యసామాన్యము; అనితరవేద్యము; కావుననే తృతీయాంకమునఁ దమసతో

"అహం ఎవ్వ ఏదస్స హిఅఅం జాణామి, మమావి ఏసో"—(అహమేవైతస్య హృదయం జానామి, మమాప్యేషః) అని సీత పలుకును. షష్ఠాంకమున రామునితోఁ గుశుఁడు రామాయణములోని శ్లోకద్వయమని చదువుచు,

"హృదయంత్వేవ జానాతి
ప్రీతియోగం పరస్పరమ్"

అనుచు. ఇట్టిలోకోత్తరపరమానురాగమున
లోకాపవాదము దొలఁగించుకొనుటకు పా
స్వాధీనముగా లేనందునను, శాస్త్రశిష్టస
కులాచారపిత్రాచారముల ననుసరించి
రంజనము స్వధర్మ మగుటవలనను వి
సీతను నిష్కారణముగా విడువవలసి వచ్చె
అయినను రామునిహృదయమున న
యున్న రతి నశించుటకు హేతువు
కావుననే తృతీయాంకమున నాత్రేయితో

"వజ్రాదపి కఠోరాణి మృదూని కుసుమా
లోకోత్తరాణాం చేతాంసి కోహి వి
మర్హ

అని వాసంతి పలుకును. ఇట్లుండ రా
హృదయమున శోకేతర భావము నిలిచి
డుట కవకాశము లేదనుట యతిసాహస
రామునకు సీతావిషయమునఁ గలిగిన శో
నకు రతియే కారణ మగుటవలన నాశో
రత్యంగ మగుచున్నది. కావున నిచ్చట ర
ప్రాధాన్యముగాని శోకమునకుఁ ప్రాధాన్య
లేదు. ఈనాటకమునఁ దుదకు సమాగమ
తోడనే నిర్వాహణము చెప్పఁబడినందున వి
దశావర్ణనమందే భవభూతి తాత్పర్య
తెలియుచున్నది. ప్రవాసాది విప్రలంభమ
యందువలె నిందును శోకము అంగ మగుట
యుచితము. తజ్జన్యములగు నిర్వేదగ్లానిశ
ది సంచారిభావములు ప్రధానభావమున

లగుట యావశ్యకము. ఎట్లయినను విశ్వే
సము స్మరణమాత్రముచేతనే శోకము
స్థాయిత్వము నంగీకరించునెడఁ బ్రవా
విప్రలంభము లన్నిటియందును శృంగార
హార మస్తమించును. కావున సకలాలంకా
వచనవిరోధము దుర్వారమగును. శోకము
ృంగ మగుట ప్రవాసాది విప్రలంభములందు
తార్థ మగునుగాని యిచ్చటఁ గాదనుటయు
క్తము కాదు. ప్రవాసాది విప్రలంభముల
ు, దీనికిని భేదము నిరూపింప శక్యము
కు. ఇంతియకాక అట్లే యయినచో దీనితోఁ
్య యోగక్షేమములు గలవియు, శృంగార
ానములవి సహృదయులచే నంగీకరింపఁ
నవియు నగు నభిజ్ఞాన శాకుంతలాదులకును
లఁగింపరాని కరుణరసప్రధానతాపత్తి వాటి
ు. నాయికయొక్క జీవననిశ్చయమును,
ని యభావమును నను నీ రెండింటెనిఁ బట్టి
లక్షణ్యము గలదని చెప్పుటయు నుచితము
దు. ఆవిషయమునను, వానికిని, దీనికిని భేద
లేదు. అదియునుఁ గాక హిరణ్మయ ప్రతి
తిని సహధర్మచారిణిగాఁ జేయుటచేత సీతా
తనిశ్చయమే యిందుఁ జెప్పి తీరవలయును.
్లు కానియెడ విధురునకుఁ బ్రతికృతిస్థాపనము
్మసంహితాశిష్టాచార విరుద్ధ మగుచుండఁ
ుణరసప్రాధాన్యము నంగీకరించు చున్న వీర
రాఘవానది వ్యాఖ్యాతలుగూడ నుదాహరించి
యున్న,

"యస్య భార్యా విదూరస్థా
 పతితా దూషితాపి వా,
అనిచ్ఛుః ప్రతికూలా వా
 తస్య ప్రతికృతౌ క్రియా."

ఇత్యాదిస్మృతివచన పరిగణితము లగు పత్నీ
ప్రతికృతిస్థాపనోపాధుల నతిలంఘించుటచేత
నాయకుఁ డగు రామునకు దోషాపత్తి వచ్చు
చున్నది. ధర్మసంస్థాపనైకతానుఁడును, భగ
వంతుఁడు నగు రామునియం దట్టిదోషాపత్తికి
సమ్మతించుట యుక్తము కాదు. ఇదియునుఁ
గాక జీవితనిశ్చయము లేనియెడఁ బ్రాప్త్య
శకుఁ గారణాంతరము లేనందున నది లేకపోఁగాఁ
బ్రాప్త్యాశచేతనే నిర్వహింపఁ దగిన గర్భసంధి
కే యుచ్ఛేదాపత్తి కలుగుటచేత నీ నాటకము
నకే యలక్షణత్వ మాపాదిల్లుచున్నది. అట్లు
కల్పించుట ప్రత్యక్షవిరుద్ధము. కావునఁ గాదం
బర్యాదులకంటె నిందు వైలక్షణ్యము నారో
పించుట హృద్యముకాదు. అట్లయినచో నిందలి
రసము కరుణముగా ననుభవగోచర మగునా,
శృంగారముగాననుభవగోచరమగునా? యనినఁ
గరుణవిప్రలంభ శృంగారముగా నని సదుత్త
రము. అట్లే యాలంకారిక సమయము.

(సశేషము)

ప్రణయలీల

(లైలీ మజ్ను)

అల్లంరాజు రంగనాయకులు

ఆ పురములోన విలసితాంతఃపురాన
లేత వెన్నెలఁ గాయు లైలీకుమారి
తేనె లురలు లేఁబలుకుల సోన లొలికి
అవిరతానంద మొసఁగూర్చు నాత్మ పితకు.

తరళ విద్యుల్లతాంగి, నిత్యమ్ము మ్మత్తి
కాకలకు కాదు తనయు మజ్నూకుమారు
స్వచ్ఛభావాల మేలి వజ్రాల రాశి
జత గలిసి పాఠశాల శిక్షార్థ మరుగు.

ప్రతిదివస మిత్తెరంగున ప్రముదితాత్ము
లగుచు లైలీ మణియు, మజ్నుఁ డలరు జంట
నరణి నన్యోన్యమైత్రితోఁ జదువు చుండ
జిన్ని మొదలఁ బ్రేమమ్ము శిరసు లెత్తె.

ఆటకీడుపుల మజ్నునిశాంతములనె
నికర మేర్పాంచి ప్రేయసి నెదఁ దలంచి
గృహము బీభత్సమైతోఁచ సహచరికడ
కరుగు తలఁపున నుపవనమందు జేర.

ధవళ కౌశేయ వసనముల్ దాల్చి, మఘవ
నీలమణి మనోజ్ఞల భూషణాళి, మాల్య
ముల ధరించి, లైలిబాల మురిసి మురిసి
ప్రేమచూడ్కులఁ బఱపుచు ప్రియుని డాసి.

ఆటపాటల జదువుల నతి ముదాన
సఖునితోఁ బ్రొద్దుపుచ్చి ముచ్చటలఁ దేల్చి
సెలవుఁ గైకొనునంత నిస్తేజుఁ డగుచు
నుదతి పదపద్మముల చెంత సొమ్మసిల్లు

రమణు, హృదయమ్మునం జేర్చి రాజతన
అమల మృదువాక్య సమితి నూఱార్చి
ముద్దులంగొని—"సఖ! నేను ప్రొద్దు వ
నెల్లివత్తును లెమ్మ" టం చేఁగు చుండు.

* * * *

అంతకంతకుఁ జివురెత్తు నంతరంగ
మల్లి కాసుమ తారాప్రఫుల్ల సురభి
కౌముదీదీప్తి మూఁడులోకాల కోటి
కోటి నయనాలఁ దెఱవ నక్కుముదవల్లి
యౌవన విభాత మంగళాహ్లాద భంగ
మాలికాసమూహాన సుమ్యాల లూఁగఁ
పాడునా యౌనతిచ్చె— "నా మోద
రాశి! తల్లి! బడికిఁ బోవ రాదటంచు!"

* * * *

నిబిడ కాదంబినీకృత నీలపంజ
రాన బంధితుఁడౌ నిశాకరుని పగిది
బాలికామణి నిజగృహ పంజరమున
మరుఁగువడినంత మజ్నుఁ డున్మాదుఁడగు
ప్రేయసీ దర్శనార్థమై రేయుఁ బవలు
రాజవీథుల బయళుల రచ్చలందు
విసువు గనకుండ తిరుగాడి వెదకి వెదకి
కడలెఱుఁగ లేక తుదకు నుత్కంఠుఁ డగు
"సతతానంతలీలా ప్రశాంత మధుర
చంద్రికామృత వాహినీచయము నిండు

నో రాజ్ఞి! శైలినళినమణీ! వి
గతాపభారమ్ము నెట్లోర్వఁ గలను?
యెడఁబాటు కరవులో నిటుల పగిలి
నిరుపేద బ్రతుకులోఁ దావకీన
రరాగ స్రవంతు లెవ్విధిని పొంగి
లి ప్రవహించునో యేమొ?...
తరుగరాని
లేని పెంజీకటి కడుపులోనఁ
కులాడు నల్వాణువు వంత లెల్లఁ
వింగ నెపుడు త్వదీయ హృదయ
కారుణ కిరణాళి నెఱపఁదలఁతొ?
యు భువనాల తృష్ణాంత రాళముల, వి
ర మొనరించు నపుడు గ్రీష్మాగహాన
సి వడిపోవు పులుఁగు నెవ్వగ హరింపఁ
వసోనల నెన్నండు చిలుకఁ గలవొ?
గభీరాంధజీమూత హృదయ శిథిల
కజాలముల నిటులె లోనణంగు
తరాశాలతా పల్లవమ్ము లింక
టికి తిర్గి శీర్షమ్ము లెత్తగలవు?
యు! శైలీ మహారాజ్ఞి! సకల భువన
హినీ! విషాదాంభోధి మునిఁగి పోవు
ద నెవ్వాను దరిఁజేర్తు రయ్యొ! భ
ప్రవాజ్ఞ పరాగ సంపదమె కాని?
విమల కల్పభూజమా! యుష్మదీయ
ంత మధుర ప్రణయ ద్రుగంచల విశాల
చ్ఛాయల సుఖించు సిద్ధజీవ
మ్ము కలల నేనియు దుష్కరమ్ము నాకు!

భయద దుర్దాంత వేదనా బాడబాగ్ని
శిఖలలోఁ బడి యుష్మద్విశీర్ణ హృదయ
రాజ్యమంతయు నొకసారి రగిలి, మండి
పోయి మండిపోయి నుసినై పోవు నేమొ!"

మజ్నుఁ డివ్విధి విభ్రమమానసుఁ డయి
తన మనోనాయికను మదిఁ దలఁచి తలఁచి
పిలిచి పిలిచి రోదింపఁ నప్పటి ప్రజలు
మూఢులై యాతనిని జాల మొత్తుచుండ్రి!

చెనటిపౌరుల దుష్కార్యమునకు భూర
మఃఖ తనూజాత వడఁగంది క్రుందిపోవు
సుమలతాతన్వి వసువున సొగసిపోయి
పద్యమొక్కటి లిఖియించి పంపె నిటుల-

"నాకొఱకు వెఱ్ఱివై నను గూర్చి పలయునె
వ్వారి నేని విషాదపఱుప వలదొకింత!"
అంత పురనివాసులు మఱి యింత కఠిను
లగుచు మజ్ను బాధించి, యున్నగరు వెలికిఁ
దరుముకొనిపోవ, విపినాలదారిఁ బట్టి
అరిగి యొక భూరుహచ్ఛాయయందు నిలిచి.

నిత్య శైలీజపావిష్ట నియత చిత్తుఁ
డగుచు, శుష్కించి శుష్కించి, అవిరతాంత
రంగజాతానలార్చులఁ గ్రాఁగిపోయి
క్రాఁగిపోయి నిరాశలో వేఁగి పోయె!

* * * *

అప్పుడిచట శైలీవిషాదార్ద్రమూర్తి
ప్రియుని యెడబాటుఁ జిచ్చు భరింప లేక
ధ్వాంతసంచయావృత నిశీథమ్ము నందు
సదన రాజ మెడలె ముక్తశరము లీల!

అట్లరిగి ప్రాణవల్లభు నంకసీమ
వ్రాలి, మధురమోహాను దివ్యపదసరోరు
హములఁ గన్నీటఁ గడిగి సౌహార్ద మొలయఁ
గరలతాయుగ్మమున మృదుకంఠ మల్లి
మోవిఁ గమ్మోవి హత్తించి ముద్దు వెట్టు
సతిని బతి కౌఁగిలింపఁ బ్రసన్నభావ
ములు విశాలలోచనములు వెలువరించి
మృదుగళమ్మున నమృతమ్ము మేళవించి-
"కాంత! యీ దీనురాలిపైఁ గరుణ బూని
కొంతకాల మిచ్చో వసియింతునేని
తిరిగి వేగమె వచ్చి సుస్థిర సుఖమ్ముఁ
బడయఁ గల్గుదు భవదీయ పాదసేవ!"
అని విన్నవించి, నిజనా
థుని యానతి నొంది, మోదదుగ్ధార్ణవ సం
జనితోర్మినివహా మీఁదుచు
జనకాంతఃపురికిఁ బోవు సమయములోనన్.

సంయమి యొకండు భూజాని సరసఁ జేరి
అతని కిట్లనె—"రాజ! నీసుత హృదీశ
చింతనామగ్న నన్ను దుశ్శీల యగుచు
నంత్ర్ఫితాదన మొనరించి యరిగె నెటకొ!"
అనుచు నుడివిన పారశీకావనీంద్రుఁ
డనె మునీంద్రునితో—"దేవ! అస్మదీయ
పుత్త్రికారత్న మెన్నండు మూఢమతుల
వగిది సాధుల నవమానపఱుపఁబోదు!—"
ఇటులఁ బలుకుచునుండ మహీశుతనయ
తరళ సౌదామనిం బోలె మరలి వచ్చి,
సర్వమెఱింగి—"తండ్రి! లోకజనకుఁ గొలుచు
నీతనికి స్పర్శ శబ్దమ్ములెట్లు తోఁచు?

నాకు మజ్జ్ఞానజపాప దుర్నయ విరాగి
మశక సదృశుండు గాకుండె; మనసు ని
పరమపూరుషు ధ్యానించు భక్తవరుల
కఖిల భువనమ్ము లణుమాత్రమైనఁ గా
అనఁగ మాని లజ్జానమ్రయై శిరమ్ము
వాంచి యెటకో చనియె; భూమిపతియు,
రూఢుఁడై ప్రియసుత యవరోధ మెవల
కుండఁ బరిచారికాళిఁ గాపుంచినాఁడు!!

ఆనాఁటి నుండి శైలీ
మానిక మాత్మను కొఱకు మలయుచు, జ
దూనిన పాషాణత్వం
బేనాఁటికి నేని కరఁగునేమో యనుచున్.

వేచి వేచి యెంత వేసారిపోయిన
ముక్తిఁగాంచలేక ముగుద, కొన్ని
వత్సరమ్ము లిట్లు వసఁగ్రాఁగి వసఁగ్రాఁగి
మరిగి మరిగి వంత తరఁగ లేఁదె.

ఇంక నచ్చోట నిలుపోవ కెద దహించు
కాఱుచిచ్చుల నిశ్శబ్ద భైరవార్భ
టుల నోకింత ధైర్యాన లోపల సణంచి
వెడలె శుద్ధాంత మొకనాఁటి వేగుఁబోక

ప్రణయమయమూర్తి హృదయేశుఁ బ

తలఁపుతోందర లోకమాత తెరిమి వైవ
విహాగపతిఁ జేరు విరహిణీ విహాఁగి వోలె
బరువు పరువున సఖుఁడుండు వనము జాసి
మందహాస రేఖాంకిత మధురవదన
జనిత లోల విలోకనోచ్ఛలిత ఫుల్ల

దిశా సంహతుల జొన్పి సాంద్రవనము
మూల మూలలు వెలిఁగించి వైచి
మింత స్థానమున మనోనేత మజ్ఞ
ి ఘోషగాన కందదు తిరిగి తిరిగి
త పిలిచినఁ బ్రతి యింత యేని గనక
పరాని నిరాశాగ్ని సీఁకుఁ జేయ
ంకు బీటలు వాఱ, నా ప్రాంతమందె
క నత్యోగ్రమ భూజమ్ము కడకుఁ బోయి
లు కన్నిటి నదుల తొంతరల చేల
త్తుకొని కాంచె వల్మీక మొక్కటచట!
ుకు చెవి, సూక్ష్మభాగమ్ము లంత రాళ
న మెఱయ, లెవలోన—"నేమున్న గనఁగ
ని వల్మీక మిపుడిటుఁ గానుపించు
దెదో మహాస్వార్థ మిమిడియుండు!"
నవిరాపించి నలుగడ లరసిచూచి
క రొలుఁ గొక్కటంకుండి వినఁగఁ బడఁగ
పు పులకింపఁ మనము సందడి గొనంగ,
లు మోదవిషాదంపు కణము లొలుక—
న్నాళ్లనుండి నీవి కఠిన హృదయుకై
యమ్ము విడనాడి తలిదండ్రులను వీడి
హార నిద్రా విహారమ్ము లెడలించి
రావహా తపమూని క్రుంగిపోతివె నాథ!
ఆనాఁడు క్రూరాత్ము లదయులై నిను శిలా
ప్రహారమ్ము లొనరించి వన్యభూముల ద్రోయు
నమయాన నీ యనదసాయమ్ముకై వేచి
యెంత నొచ్చితొ దేవ! యెంత విసిగితొ నాథ!"

అనుచు విలపించి ప్రాణేశు నంటియున్న
చెదలఁ దొలఁగించుచుండ, విశీర్ణ దేహుఁ
డైన మజ్ఞ్నాకి కోరుఁ డఘాంధ వితతి
నడఁచు నయన కోరకముల నపుడు తెఱచి.

ఎదుట సాక్షాత్కరించు ప్రాణేశ్వరిఁ గని
మనము సంతోషలహరుల మునుఁగు చుండ
చిత్తమూ కాంతుసీరధి జొత్తింగ [దు!!
హృదయమత్తించె ప్రియురాలి హృదయమం

* * * *

స్వాదుమలయ వాతోర్మికాపాళి కాలి
జాలిగా జాలిగా జాతి పోలి పోలి
ప్రకృతి యెల్ల సుఖ స్వప్నభరిత మయ్యె;
సురలు ప్రసవాల గురిసి, సుందరవిమాన
మపుడు పంపఁగ, సత్కైక్యమందు ప్రేయ
సీ ప్రియులు, దివ్యగాత్రాలఁ జెంది శాశ్వ
తామలామోద సంభృతారామసీమ
లందు విహరింప స్వర్లోక మరిగినారు!!!

ఆంధ్ర రాజకవులు

తేకుమళ్ల రామచంద్రరావుగారు, యమ్. ఏ., బి. ఎ

ఆంధ్రవాఙ్మయము వలె మనకుఁ దెలిసిన యితర వాఙ్మయ రచయితలలో భూపాలకులైన కవు లరుదు. తెలుగుభూపతులు కావ్యరచనను ప్రోత్సహించిరనియు, ఆంధ్రకవిపుంగవుల నాదరించిరనియు, వారి గ్రంథములకు కృతిపతిత్వము నంగీకరించిరనియు, శ్రీనాథాదులగు కొందఱు మహాకవులను కనకాభిషేకాదులతో గౌరవించిరనియు మనమెల్లర మెఱుఁగుదుము. ప్రస్తుత కాలమునకు పూర్వము తెలుగున వ్రాయబడిన గ్రంథము లనేకము లేభూపాలునితో యుండుటవలననో బయలుపడినవి. ఈవిషయము మన తెలుగునాటి రాజులకు కవులపట్లను, భాషపట్లను, సాధారణముగ విద్యపట్లను మిక్కుటమగు నభిమానము గలదని సూచించుచున్న దనుట నిర్వివాదాంశము.

కాని—, ఆంధ్రరాజులు పట్టియభిమానమును చూపుటతోడను, కృతిపతిత్వము నంగీకరించుటతోడను, ధనసాహాయ్య మొసఁగుటతోడను తృప్తులై యుండలేదు. వారుగూడ విద్యాభ్యాస మొనర్చి, పాండిత్యమును గడించి యాంధ్రభాషలో పద్యాదిరూపముల గ్రంథములను రచించియుండిరి. కాని, ఏకారణముచేతనో యీ గ్రంథకారులకును, వారి గ్రంథములకును, ఆంధ్రవాఙ్మయమున నీయవలసిన స్థాన మొసంగఁబడి యుండలేదు. రాజకవులగు మహాకవులుసైతము ఆధునికకాలమున నకుగున బడవేయబడి యొక్కరిచేత నాదరింపబడకున్నారు. అనేకులగు రాజకవు లీయాంధ్రవాఙ్మయరచయితలలో నెన్నికకెక్కిరో, ఆ యాంధ్రవాఙ్మయము తక్కుంగల భాషావాఙ్మయములకంటె నీవిషయమున నున్నతస్థాన మాక్రమించినదయ్యు, తనఘనతను తానే తెలిసికొనలేని యధమస్థితిలో నున్నది.

ఈఘనతను నించుకను గ్రహించిన యాధునిక గ్రంథకర్తలు సైతము పైరాజకవుల కీయవలసిన యున్నతస్థానమును వారి కీయకపోవుట కడుశోచనీయము. సంగ్రహీయులై యుండిన శ్రీకందుకూరి వీరేశలింగంపంతులుగారు వేమన రాజకవికి తమకవులచరిత్రమునందంత స్థాన మొసంగుటకు సంశయాళులైనారంచు పైన నేను వ్రాసినదాని కొకయుదాహరణము. మఱికొన్ని యుదాహరణము లీవ్యాసమునందు పోను పొందుపరచెదను.

ఆంధ్రరాజకవుల విషయమున చూపబడిన యశ్రద్ధను సాధ్యమైనంతవఱకు తొలగించుటకును, ఈయన పాఠకుల కిప్పటికన్న నెక్కుడు సానుభూతి కలిగించుటకును, మనవాఙ్మయమున నీగ్రంథకారుల స్థానములను గూర్చి విచారించుటకును యీవ్యాసమును పూనుకొనుచున్నాను. ఇందు మూలమున నా యుద్దేశములు సిద్ధించుటచే నాకు పారితోషికము.

నన్నెచోడుడు

తెలుగు రాజకవులలో ప్రథముడు నన్నెచోడుడు టెంకణాదిత్యుడు. ఈతడు కావేరీతీరమునందలి యుఱయూరు రాజధానిగ గోదావరిసీమాశస్యభూమి చోళరాజుల వంశమువాడు. ఈతనితండ్రియగు చోడబల్లి పాకనాటి కధిపతి. ఈతని కాలమునుగూర్చి జరిగిన వివాదములవలన గాబోలు శ్రీవీరేశలింగంపంతులుగారు వీరిపై 'శిత్రకన్న' చేసియున్నారు. నన్నెచోడుడు ప్రాచ్యుఁడు, అనఁగా ౧౦౦౦ ప్రాంతములం దీతఁడుండెనని శ్రీమానవల్లి రామకృష్ణకవిగారి వాదము. ౧౨౦౦ ప్రాంతములం దీతఁ డుండెనని శ్రీవీరేశలింగముగారి వాదము. శ్రీవీరేశలింగంగారి కవులచరిత్రలో నన్నెచోడునెడ న్యాయముగ చూపవలసిన సానుభూతి చూపబడలేదని ప్రతిచదువరియు గ్రహింపగలరు. ఈతఁడు త్రిపురాకవులలో నగ్రగణ్యుడని చెప్పవచ్చు, ఇ... దోషములు గలవనియు, పరభాషాపదముల మి...

ంశివనో సీతవిశవిత్వము చాలశాగున్నదగియు పర
గారేకో యొక్కవిషయముగ పొదిపెట్టి వ్రాసియు
కాని, యింకటితో మనము తృప్తిపడజాలము.
ంగం పంక్తులుగా రిచ్చినస్థానముకంటె పైస్థాన
తి వస్తుడని నా యభిప్రాయము. నన్నెచోడు
ప్రథమాంధ్రరాజకవి యగుటయే కాక, ఆంధ్ర
వితరేణ్యులలో ప్రథముడు. ఆంధ్రరాజకవులలో
యుగ్య డగుటయే కాక, సకలాంధ్రకవులయం దగ్ర
ులలో నెన్నదగినవాడు.

ఈనన్నెచోడమహాకవి వ్రాసిన కుమారసంభవము, యందలి యుత్కృష్టగ్రంథములతో నైనను సరే, మానముగ నుంచదగిన గ్రంథము.

వాతెంద్రిగారగు శ్రీకుముళ్ల రాజగోపాలరావుగారు పురి శైవ్రైసనశాలా పత్రికలో ఈప్రకారముగ నారు. "Kumarasambhavamu is the radise Lost' of theTelugu language;only theme is set in an oriental atmosphere er oriental conditions."

ఆంగ్లమహాకవి యగు వర్డ్స్వర్తు మున్నగువారిని చాధునికాంధ్రవాఙ్మయమున ప్రకృతి నారాధించి, ృతిని వర్ణించి, ప్రకృతిసౌందర్యమును తనివిదీర మార కవులను మెచ్చుచున్న యీ కాలమునకు, ప్రకృతి రాధించిన కవివరేణ్యులలో నన్నెచోడు డీ విషయమై ర్తించిన మహోద్యుతినై పూర్ణముసర్వజనశ్లాఘాపాత్రము మానదు. కుమారసంభవమునందలి హాలంకవయాశ్వాస లో శివునిగ్రతభంగ మొనర్చుటకు మన్మథుడు బయ కథాసందర్భమున చేయబడిన వసంతాభివర్ణనము ంగు వాఙ్మయమునందలి మనోహరవర్ణనములలో టి. పాఠకుని మనోనేత్రముముందు ప్రకృతిరాపుటీ ముము కవితాసృష్టిని, — ప్రదర్శింప నొనర్చుటలో ంధ్రవాఙ్మయమున నీతనితో సరిసమానులుండజాలరు. కవియగు వాల్మీకియొక్కడే యీవిషయమున నీతని బోల్పబడదగినవాడు. ఇతర కవులుగూడ ప్రకృతి ముగు కవితాసృష్టిని కల్పించిరి. కాని, అట్టివిషయ ట తీసికొని పెండలకొలది బొమ్మలను పాఠకునిమాన సమసృష్టిముందు దయడతెగని నిజకవితాప్రభావముచే సృష్టించి బయూహొక్కల చిత్రములవలె ప్రదర్శింపజేయు టలో నీతని మించినవా రొక్కరును లేరు. కుమారసంభవమునందలి కొన్ని భాగములను సమయపుశప్తావం కవిమనమునో భావములను మున్నిశ్చితములను శృంఖలములచే కట్టివేయును; "ప్రకృతియెంతె సజీవమైన"దని మనమనమున బ్లాక్స్పిరేర్ నిశ్చయమును జేయును. ఈవిషయమున నాతనికి పిమ్మట తెలుగుకవులు కొంత యుత్సాహమును జూపిరి; కాని ప్రకృతికి దూరమునబడి, వారికవితాసృష్టి కృత్రిమ సృష్టియై పోయినది.

కవితాసృష్టియందే కాక భావగరిమయందు నీతని మించినవా రంధ్రకవులలో నెవ్వరును లేరు. ప్రకృతితో మిళితములయి భావగరిమాన్వితములగు కథాభాగములలో శివుని పతిగ బడయుటకై యనన్యప్రదేశములకు తపస్సు చేయుటకు పార్వతి యరుగు నారదజస్వాసమునందలి కథాసందర్భము చాల మనోహరముగ నున్నది. ఈఘట్టము చదువు పాఠకునిహృదయము భావోద్రేకముతో నుప్పొంగిపోవును. పాఠకు నీవిధముగ ననివార్యముగు తన్మయత్వము నొందించు భాగము లనేకములు కుమారసంభవమున గలవు. ఈతన్మయత్వమును గలిగించు పదములను గూర్చుటకు కవి రోమాత్రమును శ్రమపడ లేదు! పెలదేంటియందలి దుగ్ధోదకధారవలె సహజముగ నీతనిమనోనిర్గతమై యాంధ్రమహాజనులకు హృదయరంజకమై యీతని మనోహరపదజాలము కుమారసంభవమున లిఖితమైయున్నది. ఆభావోద్రేకముతోనే దీని కనుపగు పదము దాని కదియే సమకూర్పబడుచుండుట మహాకవుల కరచేతికైయుండునుగదా. కావున నీతనికి 'కవిరాజ శిఖామణి' యన్నబిరుదనామ మెంతయు దగియున్నది.

ప్రతాపరుద్రుడు

ప్రస్తుతము నైజామురాజ్యములో నున్న ఓరుగల్లు (వరంగల్) రాజధానిగ నేలిన కాకతీయులు ఆంధ్రుల రాజకీయచరిత్రమున పేరెన్నిక గన్నవారు. ఈకాకతీయుల వంశములోని మహోన్నతునిక ప్రతాపరుద్రుడు నామకముగ శ్రీవేదము వేంకటరాయశాస్త్రిలవారు

తల్లులారా?

మీ బిడ్డకు "లాక్టోజను" నీయుడు.

మీ చంటిబిడ్డల ఆరోగ్యము, బలము విషయములో వృథాపరీక్షల నొనర్ప ప్రయత్నింపకుడు.

ఏవ్విధహేతువుచేతనో మీరు మీ బిడ్డకు, సహజముగా తల్లిపాలనిచ్చి పెంచ జాలని యెడల, యితరులచే యిట్టి పరిస్థితులలో యివ్వబడు చున్న ఆహారమునే మీ బిడ్డకు నీయుడు. అది ఏదన "లాక్టోజనే"

ప్రపంచమందు విఖ్యాతిగాంచిన వైద్యశిఖామణులచేతను ఉపయోగింపబడి కొనియాడబడు చున్నది. వారి సలహాల వల్ల లాభమును పొందుడు.

తల్లులారా! ఈ నమూనాడబ్బీ అలుమ్యూమినియం చెంచాతోసహా పోస్టేజిఖర్చు క్రింద 2 అణాలు స్టాంపులు పంపినవారికి ఉచితముగా పంపబడును.

LACTOGEN

Nestlé & Anglo-Swiss
Condensed Milk Co.,
P.O. Box 396, Calcutta.

ఈ పేపరు పేరును ఉదాహరించుడు.

'he Bengal Insurance & Real Property Ltd.

CULCUTTA.

ది బెంగాల్ ఇన్సూరెన్సు అండు రియల్ ప్రోపర్టీ కంపెని,

నెం. 8, డల్హౌసీస్క్వేర్, కలకత్తా.

ఢిల్లీ ఎసంబ్లీసభలో కాంగ్రెసుపక్ష ప్రధాననాయకుడు శ్రీయుత సత్యేంద్రచంద్రమిత్ర, .. ఏ. బి. యల్., యం. యల్. ఏ. గారును, వారి శక్తిసామర్థ్యములు గల, శ్రీయుత ోరంజనగుప్త, బి. ఏ., (అఖిలభారత కాంగ్రెసు సంఘసభ్యులు) మొదలుగాగల వారి ్యగము, న్యాయబుద్ధి, నిర్దుష్టజీవితము గలవారిచే నిర్వహింపఁబడుచున్నది.

సంపూర్ణముగా భారతీయుల పెట్టుబడిచేత నిర్వహింపబడుచున్న భీమాకంపెనీలో ాచేయించుకొని, అకాలమృత్యువు, అపాయము, వార్ధక్యమునుండి మీకుప్రియమైన దారా త్రాదులకు, జీవితాధారము కలుగజేయుడు.

ముఖ్యగమనిక:—శాశ్వత అసమర్థత; రెట్టింపుసొమ్ము తక్కువ ప్రిమియమునకే చ్చుట; పూర్తి యగు హామీ కలదు. పాలసీలకు సకాలముననే, ఎట్టి కష్టము లేకుండనే మ్ము యివ్వబడును.

ఒకేతూరి సం॥ రమునకు, 6 నెలలకు ప్రిమియములను చెల్లించువట్టివారికి 100 కి . 3-0-0, రూ. 2-0-0 చొప్పున త్రోపుడు యుండును.

చెన్నపురిరాజధానిలో, ముఖ్యపట్టణములలోను,తదితరప్రదేశములందును, అనుభవము, క్తి, సామర్థ్యము, పలుకుబడిగలవారు ఏజెన్సీకొఱకు యీదిగువ విలాసమునకు వ్రాయుడు:—

శ్రీయుత, దుగ్గ వేంకటాద్రి. మైలాపూరు, చెన్నపురి.

,, టి. జయరాము మొదలియారు, 2, సుందరం పిళ్లె వీథి, పరుశువాకం.

,, యన్. సి. షా అండు కంపెనీ, 28, బీచ్ మొదటివీథి, చెన్నపురి.

,, కోపల్లె కృష్ణారావు, కొత్తపేట, బెజవాడ.

,, ద్రోణంరాజు చిన్నకామేశ్వరరావు, ఇన్నీసుపేట, రాజమండ్రి.

,, వల్లూరి గోపాలరావు, సూర్యారావుపేట, కాకినాడ.

,, హెచ్. యన్. జోన్సు, యూనియన్ మోటారువర్క్సు, విశాఖపట్టణము.

ప్రతాపరుద్రీయము రచించియున్నారు. ఈ రెండవ ప్రతాపరుద్రు నాస్థానమునందే యుగంధరుడను మంత్రి యుండెను. మొదటి ప్రతాపరుద్రుడు క్రీ. శ. ౧౨వ శతాబ్దాది నున్నట్లు తెలియుచున్నది. ఈతడు విద్యార్థులను పోషించుటయేకాక సంస్కృతాంధ్రకర్ణాటకము లందు పాండిత్యము గడించి 'విద్యాభూషణు' డను బిరుదమును గలిగియుండెను. నన్నెచోడునివలె ప్రతాపరుద్రుడును శైవుడే. ఈతడు పాల్కురికి సోమనాథుడు మున్నగు శైవకవుల కగ్రహారాదుల నొసంగి సత్కరించెను. ఈతడు సంస్కృతమున నీతిసార మను గ్రంథమును రచించి, తెలుగులోనికి దానిని భాషాంతరీకరించెను. ఆంధ్రవాఙ్మయమున నీతివిషయక ఈపుస్తకము మొదటనే గలుగుచున్నది. నైతికగ్రంథకారులలో నీయాంధ్రరాజకవియే ప్రథముడు. ఈతడు మొట్టమొదటి వాడగుటయే యీతని ప్రశస్తికి ముఖ్యకారణము. ఈతడు నీతిసారము వ్రాయుటవలన తరువాతి కవులు గూడ కొందఱు యీవిషయమై మార్గదర్శకు లైన యనేకగ్రంథములు వ్రాయుటకు ప్రేరితులైరి.

కోనబుద్ధారెడ్డి

ఈతడు క్రీ. శ. ౧౩వ శతాబ్దాదియం దుండెను. రంగనాథరామాయణ మని వాడుకలోనున్న ద్విపదరామాయణము నీయాంధ్రరాజు వ్రాసెనా? లేక రంగనాథుడను బ్రాహ్మణుడు వ్రాసెనా? యని కొందఱు సందేహించుచున్నారు. ఈద్విపదరామాయణము నందలి గద్యములందు కోనబుద్ధారెడ్డి పేరే కనబడుచున్నది. రంగనాథుని పేరు కానరాదు. దీనిని రంగనాథుడే వ్రాసెననుటకు నూహింపదగు కారణములు గలవు: ౧. ఈపుస్తకము రంగనాథరామాయణమని వాడుకలో నున్నది; ౨. పండితు లాత్మస్తుతిపరాయణులు గారనియు, ఈద్విపదరామాయణమున కోనబుద్ధునిస్తుతి కలదనియు, కావున రంగనాథుడే వ్రాసెననియు వీరేశలింగము పంతులుగారి వాదము; ౩. శైవకవులపరపతి తగ్గి వైష్ణవభావములు పైకి వచ్చుచున్నసమయమున నట్టిభావములకు రాజాగారి సాహాయ్యము గావలెనని కోనబుద్ధుని పేరు పెట్టిరనుట మూడవకారణము.

౧. కాని, ఒకరు వ్రాసినదాని ప్రభుసామాన్య... లౌకికకృత్యమున వని రచింపబడెననుట యుక్త... ము గాదేమోయని నా యనుమానము. తె... కొన్నిచాటువులు ఏ శ్రీనాథునివో, ఏ తెనాలిరా... ష్ణునివో వ్రాసిన ట్లూహింపబడుచున్నది. భాస్క... రామాయణ మను గ్రంథనామమున భాస్కరునిపేరే చెప్పుచున్నను అందలిగద్యములందు, బాల కిష్కింధ... దరకాండములందు మల్లికార్జునభట్టుచేతను, అర... కాండము కుమారరుద్రదేవునిచేతను, అరణ్యకా... భాస్కరునిచేతను, యుద్ధకాండము హుళక్కిభ... డును, అయ్యలార్యుడు నను నిరువురిచేతను రచి... నట్లు కానబడుచున్నది. ద్విపదరామాయణము ... నాథుడు వ్రాసెననుటకు పైకారణమును జూ... వీరేశలింగము పంతులుగారే తెనాలి రామకృ... కర్త యని ప్రజలనుకొనుచున్న "—విజయము" గ్రంథము నతడు వ్రాసియుండడని యభిప్రా... చ్చిరి. అటుగాక రంగనాథుడు ధనమునకు క... పడి ఇంకొకరి పేరితో పెట్టెననుట రంగనాథుడు ... డుపరగణా కథకారి యనుటచే నాధారములు లే...

౨. పండితు లాత్మస్తుతిపరాయణులు గా... రెండవకారణమున కర్థకారము లేదు. వీరేశలి... పంతులుగారే నన్నెచోడు డాత్మస్తుతి చేసికొ... వ్రాసియున్నారు. కొంతవఱకు ఆత్మస్తుతి మనయా... కవులవిషయమున గ్రంథస్థమైయే యున్నది.

3. వైష్ణవగ్రంథములకు ఖ్యాతియు, ద్విపదరా... రామాయణము, వేయిలకొలది ధనమిచ్చి వ్రాసిన రాఘ... నెపీయము మున్నగువాని నక్కఱలేని రాజకర్తృ... కనిక్షనాత్రి మెందుకు గాబలసివచ్చినదో తెలిసి... కొంచెము కష్టము.

ఏది యెట్లున్నను ద్విపదరామాయణము ... నాథుడే వ్రాసెనని చాలమంది కవులాంధ్రవిద్వా... తలంచుచున్నారు. కాని కోనబుద్ధారెడ్డి పేరుం... లలో పేర్కొనబడినందుచే కర్తృత్వము వహించుట... కొంతభాగము శిథిలముకాగా రెండవవారు పూ...

...పర్వ శేషమువలె చేసిరే కాని యనుకొనుట కట్టికథ ...ప్రకృతవిషయమున వింతేమియు మన చెవిని పడలేదు. ...పదములవియేవను, వాడుకనుబట్టియు గాక బలవ ...ను లగుకారణములమీద కోనబుద్ధారెడ్డి కర్తృత్వ ...త్రోసిపుచ్చజాలకున్న నీయాంధ్రరాజకవి నొకరీతి ...గ్రంథములో చేర్చుటకు సాహసింపువారిలో నే ...నను గాను.

ఈకవి తనపుస్తకమున భాషావిషయమున నాంధ్ర జాతీయత నాదరించుచు, సమాసాదులను, తెలుగు ...ములను విరివిగ వాడుట యొకముఖ్యాంశము.

ఈవిషయమునకే కాక కథావిషయమునగూడ సంస్కృతమునందలి వాల్మీకి నధికముగ ననుసరించి ...టను బట్టి చూడ, ఆంధ్రభాషాజాతీయతను నిలుప ...ను గంకణముకట్టుకొనెనో యున్నట్లు పొడగట్టును. ...యణకథ భారతదేశమునందలి యనేకభాగములం ...విధములుగ జెప్పుకొన బడుచున్నదనుమాట అంద ...రెరిగినదే. అట్టిభేదములలో ఆంధ్రావనియందు ...కలోనున్న కథను తీసికొని వాల్మీకి రామాయణ ... పోల్చి తెలుగువారిలో వాడుకలోనున్నట్లు ...మార్చుచు కథాసందర్భమును బట్టి వాల్మీకి ననుస ...చు నీతడు రంగనాథరామాయణమును వ్రాసెను.

బద్దెన

'కవిబ్రహ్మ' యను బిరుదముగల యీకవి 'కృష్ణా ...మట్స్యాహవవిజయాధీశ్వరుడు'. ఈతడు క్రీ. శ. ...౧౩ ప్రాంతములవాడన్నట్లు జయంతి రామయ్య ...పంతులుగారు నిర్ధారణచేసిరి. ఈతడు కోనబుద్ధునివలె ...పుడు. సార్వభౌమవంశోద్భవుడైన సుక్షత్రియుండు. ...డు 'నీతిశాస్త్రముక్తావళి'ని, 'సుమతీశతకము'ను ...చెను. నీతిశాస్త్రమును రెండువిభాగములు చేసి ...మొదటిది రాజులకును, రెండవది ప్రజాసామాన్య ...ను నీతడు నిర్దేశించెను. వేమన పద్యములవలె సుమతీ ...మునందలి పద్యములు ప్రతియాంధ్రునినోట నుచ్చరిం ...చు ప్రఖ్యాతములయినవి. సుమతీశతకమునందలి ...ములు నమందానందముతో జదువని బడిపిల్ల

వాడు నేటి కేడునందలయేండ్లక్రిందటనొక నృపవరునిచే నిది వ్రాయబడెననియు, ఇన్నినందలయేండ్లనుండి యీపద్యము లాంధ్రదేశమున ఛత్రాధిపత్యము వహించియుండెననియు నెఱుంగదుగదా. సులభమును, మృదువును, మనోహర మును నగు శైలితో ఆంధ్రలోకవిఖ్యాతమగు పొత్త మును రచించుటచే కృష్ణాదక్షిణమట్స్యాహవవిజయాధీశ్వ రుడైన యీబద్దెనభూపతిజన్మ సార్థకమైనది. ఆంధ్ర భాష మున్నంతవఱకును నీపద్యాలని నామమును నెవ్వ డును చెఱచిపోజాలడు.

కాచవిభుడును, విట్ఠలరాజు

వీరు కోనబుద్ధారెడ్డి కుమారులు. ప్రస్తుతకాలమున నిరువురిని కలిపి చివర 'కవులు' అనుపదమును చేర్చి పుస్తకములు వ్రాయుచుండుట శ్రీతిరుపతి వేంకటకవులకాలమునుండి మన మెఱుగుదుము. ఈపద్ధతి చాల పురాతనమైన పద్ధతి. కాచవిభుడు, విట్ఠలరాజు ఈకారణముచే కొంతచరిత్రఖ్యాతి గలవారగుదురు. వీరు ద్విపదలో ఉత్తర రామాయణమును రచించి, తమ తండ్రిగారి యాజ్ఞను పాలించిరి. ఈ రెండు ద్విపదరామాయణములును కలిసి సంపూర్ణ రామాయణమైనవి. వీరిశైలి సులభముగ చక్కగ నుండును. వీరు క్రీ. శ పదమూడవ శతాబ్దాంతమున నుండిన ట్లంగీకరింపబడినది.

శ్రీ వీరేశలింగముపంతులుగారి యనుమానము వీరి విషయమునగూడ కొంతపనిచేసినది. రంగనాథుడే ఈ ద్విపదోత్తరరామాయణమునుగూడ వ్రాసి వీరిపేరు పెట్టెనని వారియూహ. కాని కోనబుద్ధుని విషయమున చెప్పినంత ఘంటాపథముగ రంగనాథుని కర్తృత్వము నిచ్చట స్థాపించుపలుకులు వారు పలుకలేదు. కావున కాచవిభుడును, విట్ఠలరాజును ఆంధ్రరాజకవులని ఆంధ్రవిద్వాంసులంగీకరించుచున్నారు.

ఈసందర్భమున నీరెండు ద్విపదరామాయణములనుగూర్చి యొక్కముక్క వ్రాయవలసియున్నది. ప్రాసయతులు, విశేషసమాసములవలెనే ద్విపదకూడ శైవకవులచే చేకొనబడినది. దానిని వైష్ణవకవులు గ్రహించి గ్రంథస్థ మొనర్చుట కీరామాయణమే మొదటి యత్నము.

వేమనకవి

ఈతడు క్రీ. శ. పదునైదవ శతాబ్దాదివాడన్నట్లు మాతృంద్రిగారు ౧౯౨౮ సం॥ ఏప్రిల్ నెలలో వెలువడిన చెన్నపురి త్రైమాసిక కళా కాలపత్రికలో నిర్ణయించిరి. ఈతని పూర్వులు చాల సంవత్సరములు అద్దంకి, కొండవీడు నగరములు ముఖ్యపట్టణములుగా ప్రభుత్వమొనరించియుండిరి. ఈ రెడ్డిరాజులలో ననేకులు విద్వాంసులును, గ్రంథకారులునైయుండిరి. కాళిదాసుని నాటకములకు వేమన్నకు పూర్వుడగు కాటయవేమన్న వ్యాఖ్యారచన మొనర్చెను. ఈ కాటయవేముని భావయగు కుమారగిరి సంస్కృతమున వసంతరాజ్యము గ్రంథమును రచించెను. వేమనకవికి పూర్వుడగు పెదకోమటి వేమారెడ్డి అమరుక కావ్యమునకు 'శృంగారదీపిక' యను పేర నొక సంస్కృతవ్యాఖ్యను రచించెను.

వేమనకాలమునకు కొంచెము పూర్వము తిక్కనచే నాంధ్రకవిత్వమున ప్రాధాన్యమొసంగబడిన అద్వైత తత్వము ప్రబలియుండెను. వేమన పద్యములం దీశంకరుని అద్వైతవేదాంతము విరివిగ గానబడుచున్నది.

వేమన ద్రవిడాదిదేశములకు బోయి యచ్చటి విద్యాగంధమును కొంత యలవరుచుకొన్నట్లు కొన్ని పద్యములందు నిదర్శనములు గలవు.

ఈ వేమారెడ్డిరాజ్యము పదునైదవ శతాబ్దాదిని పోవుటచేత నీతడు వేదాంతి యయ్యెనేమో యని కొందఱు విద్వద్వరేణ్యుల మతము.

ఇట్లు విద్వాంసులకు సుప్రసిద్ధ వంశోద్భవుడై, అద్వైతసిద్ధాంతములను మది నిలిపికొని, విదేశవాసమున విశాలమైన యనుభవముతో వేదాంతియై కవియైన వేమన్న పద్యములు నిన్నమొన్నటివఱకు నాంధ్రవాఙ్మయమున స్థానము లేక వెలిబడియుండెను. కాని కొంతవఱకు గాకపోయిన గొంతవఱకైనను నీతనికవితాసామర్థ్యమును నేటికైన నాంధ్రపండితబృందము గుర్తించుట లభినందనీయము.

శ్రీనాథునకును కృష్ణరాయనికిని నడిమికాలమునకు జెందిన యీతడు కవిత్వమున నొకసంస్కర్త యని చెప్పబడవచ్చును. ఆతనికి ముందు తెల ...లోని వాఙ్మయమంతయును సంస్కృతముపై నాధ ...రయుండెను. భాషాంతరీకరణముచే నాంధ్రకవులకు ...యయ్యెనుగాని తమమాతృభాషలో స్వకపోలకల్పి... లగు గ్రంథములను రచించుటకు వారు పూనుకొన... వేమన్న తరువాత కృష్ణరాయనికాలమున పెద్దనము... కవివర్యులు ఆంధ్రభాషకు గలిగినకొఱంతను దీ... మెంచిరి. ఆంధ్రవాఙ్మయమున పెద్దనాదు లీ... పథము ద్రొక్కుటకు పూర్వము ఉషఃప్రబోధమ... వేమకవి చల్లని తీయనిగీతారవములు రాబోవు... సూర్యోదయమును ప్రకటించుచుండెను.

కాని, ఈమాత్రమార్గావలంబకులైన కృష్ణ... రాయని కాలమువారు ఆంధ్రకవిత్వముచుట్టు నల్లి... కొన్ని సంస్కరణీయములగు నియమములను గదల... నియమానుగుణ్యముగనే కవిత్వరచనమునడంచిరి. ... వేమన్న వీరికంటె నొకయడుగు ముందు వైచి ని... ములకన్న భావమే పదికేలని పద్యరచన కారంభిం...

వేమనయందలి మఱొకగొప్పవిశేష. వేమ... అంతవఱకు నాంధ్రరచయితలు కొంచెముగనో, ... గనో సంస్కృతజ్ఞానము గలవారి కందుబాటులో ... డునట్లు గ్రంథములను రచించియుండిరి. ఈ గ్రంథ... దలి సంగతులు, నందు ముఖ్యముగ వేదాంతత త్త్వ... ప్రజాబాహుళ్యమునకు దెలియునట్లు విస్తరించవ... యావశ్యకత మిక్కుటముగ నుండెను. ప్రజాసామ... ములోగూడ నీదృష్టి వ్యాపించియుండక ... కావున నీయాంధ్రరాజకవి ప్రజలకొఱకు తనక... మును నిర్దేశించి సులభమును, హృద్యములును నగు... షలో విద్యాగంధమించుకయును లేని ప్రతిసామా... నవమనస్సునకును ప్రబోధమును గలిగించగలశైలిలో ... ద్యములను వ్రాసెను.

ఈపై కారణములవలనను, కవు లనుసరించు... డిన పద్యాదులుగాక గీతాదిపద్యములలో నీతడు ... మనఃకుహరమునవున్న భావములను వెల్లడించుటచే ... ఆంధ్రకవులును, వాఙ్మయధురంధరులును నీతనికి ... గౌరవ మొసంగలేదు.

ఈతడు ప్రకృతికవి; ప్రజలకవి; భావకవి; ...వి. ఈతనిపద్యము లెందరినో గానముచేయుచున్నవి. ...ర్గము లాంధ్రదేశములో ప్రతిధ్వనించుచు పాడబడుచున్నవి. ఇద్దేవకవి సుసంకీర్తనకములచేత దేశకవి ...ల ప్రతిధ్వనులను వినిపించుచు చేతికి... ఈ దేశకవి కాంధ్రవాఙ్మయమున విద్యాంసులు ...స్థాన ముపంగవలెనని యెల్లరు ముక్తకంఠముతో... పైకారణమును బట్టి యీతని కాంధ్రవాఙ్మయమున నిప్పటికన్న ...తికము గొప్పస్థాన మొసంగవలసి యుండెను.

శ్రీకృష్ణ దేవరాయలు

దక్షిణహిందూ దేశమునంతటిని పాలించిన చక్రవర్తులలో నెల్ల సర్వోత్కృష్టుడగు నీ సార్వభౌముడు శ్రీ. ౧౫౦౯-౧౫౩౦ కాలపు వాడు. ఆంధ్రవాఙ్మయ ...రణయుగము కీ మహోపురుషుని పట్టుగొమ్మయై యుండెను. ఈతని మహాగ్రంథమగు ఆముక్తమాల్యద (విష్ణుచిత్తీయము) ఆంధ్రకవులలో నీతని మహోన్నతస్థానమును ...చున్నది. ఈ గ్రంథము వైష్ణవమతమునకు సంబంధించిన భక్తియే దీని కెందు ప్రధానవిషయము. సుప్రసిద్ధులగు...తో బాధించినను నీ మహారాజకవిరాయల మన...కు లభిగానురాగము జూపరనెవని దృఢమగుచున్నది.

పూర్వకవులశక్తిని మీరి, భాషాంతరీకరణము ద్వాదశించవని స్వకపోలకల్పిత స్వతంత్రభావముల నాముక్తమాల్యద బాగుగ ప్రకటించుచున్నది. తెలుగున ...నిక్కగన్న పంచకావ్యములలో నారికేళపాకమగు నిది మిక్కిలి కష్టమైనది. శైలినియమముల నన్ని కృష్ణరాయ లీకావ్యమున బాటించియుండెను.

ఇంకొక ముఖ్యవిషయ మేమనగా, చక్రవర్తిపదవి క్రమించిన యున్నతుడయ్యు, తనపుస్తకమున నీ...యొక్కయు, పంటకాపులయొక్కయు, కుటీరాంతర...ములందలి యాల్యాంశములనుగూడ నీతడు తనకవితా...రావమునందలి యుక్తి కన్నుల కగునట్లు వర్ణించెను. వారి ...నులు, వారిభావములు, వారి వేషభాషల నన్నిటిని ...ధించిన వానివలె వ్రాయుట యీతనిగరిమ కుదాహరణము.

నన్నెచోడునివలె నీతడు ప్రకృతికవి. ఈతని వర్ణన లత్యద్భుతములై, మహానందకరములై యొప్పుచున్నవి.

ఈ పైకారణములచే నీతని నాంధ్రకవులలో నగ్రస్థాన మొసంగవలెనని యెల్లరు నంగీకరింతురు. పదునారవశతాబ్దారంభమునందలి ఆంధ్రవాఙ్మయ స్వర్ణయుగమునకు పునాదియైన యీ సార్వభౌముడు తా నాంధ్రకర్ణాటగీర్వాణములందు విద్యానిధి యగుటయేకాక స్వర్ణయుగకారణమగు వాఙ్మయసంస్కరణమునకును, భావస్వాతంత్ర్యమునకును గీతోపదేశమును కీడికవలె నలరారె ననికూడ మనము జ్ఞాపకముంచుకొనవలెను.

మోహనాంగి

ఈమె కృష్ణదేవరాయని కుమార్తె. మరీచీపరిణయమను గ్రంథము నీమె రచించెను. కృష్ణరాయనికాలపు భాషాప్రబోధము, భావస్వేచ్ఛలో మేళగించి వాఙ్మయసంస్కరణమును పురికొల్పినవయ్యున్న యుగములతో నీమెకు కవిత్వము వచ్చెనట అతిశయోక్తి కాకేరదు. ఆనాడు గ్రంథములు వ్రాసినవారిలో నొక యువతీమణి యుండుట సంతోషప్రదమగు విషయము.

కృష్ణరాయలకాలమున కనంతరమున ఆంధ్రభాషావాఙ్మయము స్థితి క్లిష్టముగా గాజొచ్చెను. రానురాను కవిత్వము క్షీణించుచు వచ్చెను కాని యీ క్షీణదశలో గూడ గాఢాంధకారమునం దంబరవీథిని నక్షత్రదీపికలు వెలుగుచుండునట్లు కొన్ని వాఙ్మయమూలకు వన్నెదెచ్చు గ్రంథములు వ్రాయబడుచునే యుండెను. ఆకాలమున గూడ ఆంధ్రరాజకవులు గ్రంథరచన గావించి పేరు గాంచిరి. కాని, ఆకాలపు టాంధ్రరాజకవులు పూర్వరాజకవులవలె నత్యధికముగ ఖ్యాతి నందజాలకుండుటకు గారణము లాకాలపు దేశపరిస్థితులందు మనము చదువు కొన్ని సంగతులనుబట్టి విశదమగుచున్నవి. ఈకారణము వలననే రాజకవులు గాని తక్కినకవులుగూడ పూర్వకవులతో సరిసమానత వహింపజాలక పోయిరి. కాని పూర్వరాజకవులవలె సుప్రసిద్ధులు గాకున్నను, వాఙ్మయ క్షీణదశయందు భాషకు తిరిగి కొంత సేవచేసిన రాజకవుల నీక్రింద పేర్కొనుట సముంచితము.

తిమ్మరాజు

ఇతఁడు పదునాఱవ శతాబ్దాంతమున నున్నట్లు తెలియుచున్నది. ఇతఁడు కొండవీడు రాజధానిగ నేలిన వైష్ణవరాజు. ఇతఁడు పరమయోగివిలాస మనుకావ్యమును రచించెను. కవిత్వమునం దసమానప్రజ్ఞను, ప్రౌఢిమను జూపుటయేకాక అద్భుత చరిత్రరచనాచతురత్కృతి నీతిని తనకావ్యమున సువ్యక్త మొనర్చెను.

నవరము చిన నారాయణ నాయకుఁడు

విజయనగర సామ్రాజ్యకాలమున తెలుఁగుమంత్రులును, నాయకులును భూమిపాలింపను, సేనానాయకత్వము వహింపను దక్షిణ పశ్చిమాది దేశములకు బంపఁబడిరి. విజయనగరసామ్రాజ్య మంతరించినపిమ్మట నీనాయకులు స్వతంత్రరాజ్యములను స్థాపించుకొనిరి. వారిమాతృభాషయగు నాంధ్రభాషయెడ వారికిగల యభిమానాదరములు విశిష్టములు. ముఖ్యముగ నీకారణమునలననే ఆంధ్రవాఙ్మయదక్షిణకాలమున అరవదేశమున నేకొంతయో బహుమనభాషాగ్రంథములు రూపు దాల్చినవి. ఇప్పటికిని మాతృభాషాభిమానులగు దాక్షిణాత్యాంధ్రులును, దక్షిణాంధ్రభాషాభివర్ధనీసమాజమువారును అరవదేశమున నాంధ్రభాషోద్ధరణ మొనర్చుచు ప్రశంసాపాత్రు లగుచున్నారు.

ఈవిధముగ పేరెన్నికఁ గన్న కవులలో రామభూపాలుని కుమారుఁడగు నవరము చిననారాయణనాయకుఁడు ప్రథముఁడు. ఇతఁడు క్రీ. శ. పదునాఱవ శతాబ్దాంతమున జీవించియుండెను. ఇతనికవిత్వము సలక్షణమయి సొంపుగ నుండును. ఇతఁడు కువలయాశ్వచరిత్రమను గ్రంథమును రచించెను.

రాజు లేగాక రాజకులమున జన్మించి కొలఁదిగనో గొప్పగనో సేనానాయకాదిపదవులం దుండిన కవులు కొందఱు గలరు. ఇట్టివారిలో అహల్యాసంక్రందన కారకుఁడగు వేంకటకృష్ణనాయకుఁ డను కవి అరవదేశమున పాండ్యరాజగు విజయరంగ చొక్కనాథుని సేనానియై యుండెను. దామెర వేంకటపతియను నాయకుఁడు బహుళాశ్వచరిత్రమును వ్రాసెను. సేనానియగు .. పూడి కృష్ణయ్యయనునతఁడు భానుమద్విజయమును .. చెను. మైసూరురాజగు దొడ్డని మనుమఁడగు నంజర.. ౧౭౮౦ ప్రాంతములందు హాలాస్యమాహాత్మ్య మను.. గ్రంథమును రచించెను. ౧౮౦౧ ప్రాంతములందు .. ఖం వేంకట కృష్ణప్పనాయకుఁడు జైమినిభా.. మును రచించెను. రాజకవియగు తంజావూరి రఘు.. రాయఁడు 'శృంగారసావిత్రి' యను గ్రంథమును రచి.. చెట్లు తెలియుచున్నది.

ఇట్లాంధ్రవాఙ్మయము శైశవదశనుండియు కవి.. భులై మించిన యాంధ్రరాజకవు లనేకులు గలరు. ప్ర.. మాంధ్ర రాజకవియై, ప్రథమాంధ్ర వైద్యకవి నదేను.. ప్రకృతివర్ణనలయం దసమానప్రజ్ఞాదిశేషుఁడై, భా.. రేక క్రియానిపుణుఁడైన పస్నిచోడ సోంకనా.. నకుఁడు; ప్రథమాంధ్ర నైతికకవిశేఖరుఁడగు నైత్ర.. పరిత్ర మహారాజనకుఁడు; సంస్కృతముగాక ప్రా.. సునకుఁడు, నాంధ్రజాతీయతకు గవిత్వమున ప్రాధా.. మొసఁగిన ద్విపదరామాయణ కర్తలకును; నైతికక.. మున బస్మిగాంచి, హృదయమును, మనోహరమును, సు.. మునగు శైలిలో సకలాంధ్రజనుల హృదయకుహర.. లందు నేటికిని పదిలపరచుకొనుచున్న పద్యములు .. సుమతీశతకకారుఁడగు బద్దెనరేంద్రునకును; రా.. విదైయై, ప్రజలకవియై, ప్రకృతికవియై, వేదాంతకవి.. భావకవియై, ప్రజాబాహుళ్యముచే నెల్లచోట్ల నని.. కల శ్లోకములం గొనుచు, తనయాదరణగౌలువ శక.. లేని మహోన్నత స్థానాధిష్ఠితుఁడగు వేమనమహాకవి.. భువనవిజయ సింహాసనాసీనుఁడై రాజ్యలక్ష్మికిని, సర.. తికిని తనసభయందేకాక తనభుజాస్థానములందు .. న చేర్చితిచి, ఆంధ్రవాఙ్మయ స్వర్ణయుగపోషకు.. కృష్ణదేవరాయనికిని; ఆంధ్రవాఙ్మయ క్షీణకాలమున .. రావనియం దుండియు నిజసహోమాధుర్యముచే ఆం.. భాషామతల్లి డెందమును సంతోష పెట్టిన తత్కాల.. కవులకును మనము చూపవలసిన కృతజ్ఞత యెటు.. వారి నిజమగుస్థానమును, వారివాఙ్మయాధారంధర్య.. తెలిసికొనక వారిలో చాలమంది నాంధ్రప్రజలు మ..

...చరించిరి. ఇందరు రాజాధిరాజులు భాషాసేవ ...ండముగ నొనర్చియుండుటచే మహోపంతో సాంబుధి ...లాడవలసిన మనము వారిలో కొందఱ యగ్రస్థా ...ను తెలిసికొనక వారిని నామమాత్రావశిష్టులను ...క్తిచితిమి. వాఙ్మయధురంధరు లగు తెలుగురాజ ...ముఖ్యుల కొందఱ నాంధ్రభాషాకోవిదుల కన్నుల ...ఎట నిలిపి, వారిప్రాశస్త్యము నొకింత విశదీకరించిన చో నైన నాంధ్రుల సహేతుకగర్వమాంధ్రావని నెల్ల వ్యాపించి యాంధ్రవాఙ్మయ ప్రాశస్త్యావలోకన కారణ మగు నవమవిశ్వాసముతో నే నీవ్యాసరచన కుపక్రమించితి. ఆంధ్రులకు, నాంధ్రవిద్వద్బృందమునకు, నాంధ్రవాఙ్మయమునకు నారోపించినటు చేసిన యీచిన్న సేవ యాంధ్ర విద్వాంసుల యాదరాశీర్వాదపాత్ర మగుగావుత మని నే వినయవిధేయతలో ప్రార్థించుచున్నాను.

...ర్ణఖండము

ఆంధ్రవిశారద తాపీ ధర్మారావుగారు, బి. ఏ.

కరఁగితిఁ బల్చనైతివి; ఇఁకేల నను నిప్పులఁ గాల్చి కాల్చి ని
ష్కరుణ దహింపనేటికి? యకారణ మిట్టులఁ గ్రౌర్యమూన దు
ర్భరమగు నంచు నెంచరు; ప్రపంచము వంచన సుమ్మటంచుఁ గా
తరమతిఁ జింతనొంది పరితాపము నందకు స్వర్ణఖండమా.

నీవు విభూషణార్హమవు నిక్కమె; నీకిపు డున్నవన్నె నే
దో వెలిఁ గనుంగొనియె యూఁదెను నిన్నిటు విశ్వకర్మ; యిం
కేవగ లేదు, నీ గుణ మహీనముగా నుతిఁగాంచుఁ, గాంచు మా
భూవలయాధినాథ పరిపూజిత సుస్థిర గౌరవోన్నతుల్.

---

౧. స్థలము

[అంపచాప చాఱపప్పు గోరోచనము కస్తూరి పండ్లు లోనగు కానుకలు అరుఁగు మీఁద పెట్టఁబడి యుండును. గృహవేదికపై ద్రోణుఁడు కూర్చుండియు, అతని కెదురుగా కల్యాణధన్వుఁడు నిలుచుండియు ప్రవేశింతురు.]

ద్రోణుఁడు

(తనలో) శిష్యుఁ డనిన నితఁడే శిష్యుఁడు. ఇతనికి విద్య సేఁగలిగితినేని నాయాచార్యకము సార్థకమే కాని అర్జునునకు బాసయిచ్చి నా గౌరవమును దుర్వినియోగ మొనరించితిని. అకటా! ఇఁకఁ జేయునది లేదు. పొమ్మన లేక యితని నింతవట్టు నిలువఁ బెట్టితిని. మనస్సును చంపికొని యితని నిఁకఁ బంపివైచెదను (సూర్యునిజూచి) మాధ్యందిన సవన వేళ యయినది. (పర్ణశాలకు మొగము త్రిప్పి) ధనుశ్శర్మా, ఈ కానుకల నాయాయి తావుల నుంపుము.

కల్యాణధన్వుఁడు

(తనలో) దయ కలిగెనా ధన్యుఁడను.

ధనుశ్శర్మ

(ప్రవేశించి తనలో) ఈ తడవ మాగురువుగారి పిలుపింత మధురంగా ఉన్నదేమి చెపుమా? (చూచి) ఇట్టి పరిచర్యలకు నాదే ముందడుగు. ఇటువంటి పాఠాలే ప్రొద్దూకులూ ఉంటేనా? (గోరోచనమును కస్తూరియుఁ దీసి) ఇవి కృపీదేవిగారికి. (అంపచాప యెత్తి) ఇది ఆ
ర్యులవారు కూర్చోడానికి. (చాఱపప్పు ప
ఎత్తి ఉదరము చూపుచు) ఇవి ధనుశ్శ
ఉదరాంతములోనికి. (అని అన్నియుఁ గైకొ
నిష్క్రమించును.)

ద్రోణుఁడు

(తెచ్చిపెట్టుకొన్న స్వరముతో) వత్సా, చె
నే చెప్పితిని—'శూద్రునకు ధనుర్వేదము చె
న'ని. (రూక్షస్వరముతో) ఇఁక నీవేఁగుము. (అ
పర్ణశాలాంతరములోనికి నిష్క్రమించును.)

కల్యాణధన్వుఁడు

(బాష్పనయనుఁడై పరిక్రమించి)

ఉ. బాలుఁడు సుంత తెల్వి కను
పైఁ దనజన్మవిధం బటో యిటో
తేలుచుకోఁ దలంచి గురు
దేవుని సన్నిధి కేఁగి కాళ్లపై
వ్రాలుడు వానిమోముఁ గని
'వచ్చును ముక్కలు పీనికం'చునుం
బాలన జేయునొజ్జదయ
బ్రబ్బుట యెంత యదృష్టమో కదా!

అశ్వత్థామాదులయు, పాండవులయు సహాధ్యా
యత్వము లభించుననుకొంటిని. ఔరా, అ
యెంతవానికి! నాది వట్టియడియాస.

మ. అవలోకింపఁగఁ లేదు సుంతయును నా
హాస్త్రోద్యమ మ్మొక్కఁడో

దివసంబే నీయు నాచరిత్రమును శో
ధింపంగలే దార, నా
ల్గవజాతిం బ్రభవించినాఁడవని పే
ర్మ్మిం జాన యిచ్చెన్; గళా
వ్యవసాయంబున కేది దిక్కు? విధి యి
ట్లానే, కటా నాయెడన్!

(విల్లు జాఱి క్రిందఁబడి, ధ్వనించును.)

కీజీవచ్ఛవమా!' యని నన్నిది సంబోధించు
న్నది. (విల్లు గ్రహించి) ఇఁక నాజన్మము
విద్యకు శ్మశానమా? కాదు; ముమ్మా
ఁ గాదు. (పరికించి) నేను గురుదయ సంపా
చి తీరెదను.

ఈశ్వరాను గ్రహంబును నెలమిఁ గొనఁగ
విగ్రహారాధనము చేయు విధముగాఁగ
ద్రోణదేశికు దయ నేను దోఁచికొనఁగ
నాచరించెదఁ దత్ ప్రతిమార్చనంబు

దుల కస్మ త్పురపరిసరమునందలి, యర
మే శరణ్యము. (వెను దిరిగి ద్రోణుని దెస
నస్కరించి నిష్క్రమించును.)

---

౨. స్థలము

అరణ్యమున కల్యాణధన్వుఁడు ధనుస్తూణీర
ణియై ప్రవేశించును.]

కల్యాణధన్వుఁడు

పృథివీ మహాభూతమా, నమోవాకము.

. ఏమి మహాద్భుతంబో పర
మేశ్వరుఁ జూరిసి యెన్ని యెన్ని యు
ద్దామములైన యాకృతులఁ
దా ధరియించునో వానివానికిం

గోమలమైన యన్నమును
గోశసహస్రము లిచ్చుచుందువో
భూమి! మదీయదేశికుని
భూమ్మకు నీ మ్మెక కొన్ని రేణువుల్.

(దాపునఁ గలపుట్టను జూచి)

గీ. పెక్కు కలుఁగులు గలుగు నీ పెద్దపుట్ట
గురుని దేహము కోసము కొంతమట్టి
తీసికొమ్మోయి యనుచు నాకేసి చూచి
శతముఖమ్ములఁ బల్కెడి జాడ నొప్పె.

(అని ధనురగ్రముచే మట్టిని ద్రవ్వి కైకొనుట
అభినయించి చూచి)ధనురభ్యాసమున కీప్రదేశ
మెంతెయుఁ దగినది. (వేలువేలుగా నిర్దేశించి)
ఆ కొండ! ఈ చెట్టు!

క. గురుదేవుని కడకును మెల
గరిగియు నుత్తానహస్తుఁడై వెలయు నరో
త్తరుఁడగు శిష్యుండన నా
ధరణీధరనికటమందు తరువు దలిర్చున్.

ఈచెట్టునీడనే పవిత్రమగు నీ పుట్టమట్టితో
ద్రోణాచార్యులఁ బ్రతిష్ఠింతును. (అని మనస్సున
ద్రోణుని భావించి)

ఉ. నాదగు శక్తి నంతయు మ
నంబునఁ జెంచి కరంచి సత్త్వపుం
బాదున నించి నిర్మల
పాదములం దిడి 'పీఁడునుర్ ధను
ర్వేదతలంబునందు నొక
వీరకథోపనిష' త్తటంచు బి
ట్టాదర మందిగాని పద
మావలికిం గదల్ప గురూత్తమా!.

[నిష్క్రమణము]

౧౫. చెన్న కేశవ దేవాలయము వెలుపలికోణమునవున్న సుందరశిల్పము- బేలూరు



౮. చెన్న కేశవ దేవాలయము వెలుపలిగోడపై నున్న శిల్పచిత్రములు-బేలూరు

3. స్థలము

[ధనుశ్శాలలో కొందఱు విద్యార్థులు వచ్చు చుఁడుచు నుందురు.]

ధనుశ్శర్మ

(ఎగిరి చూచి) మాగురువుగారు ముందుకు వెళుతున్నప్పటికీ కళ్లు నీపుమీఁదనే ఉంటవి. ఆయనకు మూన్ఛిలిగుంటకూడా ఒకకన్ను అను కుంటా. (చేయి త్రిప్పి) కాని ఇవ్వేళమటుక్కు ఈయనకు కన్నులు లేవు. (సంజ్ఞ చేయుచు) అలావెళ్లాలి; అలావెళ్లాలి. అనధ్యాయం కోసం కొంతప్రయత్నం చేశానుగాని ఏలాగో భీష్ములే వర్తమానం చేశారు. దానితో శిష్టా నధ్యాయం వచ్చేసింది. (నిక్కి చూచి) అసఁ గూడదుకాని కనఁబడకుండా వెళ్లిపోయారు.

(అని ఎగిరిమెగిరి చూచును.)

శరశర్మ

(ఎగిరి చూచి) గురువుగారు తిరిగివస్తున్నారు. (భయముతో ధనుశ్శర్మ ఎత్తుగా ఎగిరిచూచు ను. శరశర్మ కాలడ్డము పెట్టును. ధనుశ్శర్మ క్రిందఁ బడును.)

ధనుశ్శర్మ

(లేచి) నీవు అసత్యం చెప్పడమేకాకుండా అవి నయంకూడా చేస్తున్నావు,

శరశర్మ

ప్రొద్దున్నే నీవు దొంగ ఉఱుములు ఉఱమడం కంటె అసత్యఅవిన యాలా? దానిమాట అట్లా ఉండనీ! మనం శస్త్రవిద్యే కాకుండా కుస్తీ కూడా నేర్చుకోవాలి.

లక్ష్యశర్మ

(ద్రోణుని ఆసనమునఁ గూర్చుండి ద్రో స్వరముతో) ఆఁఆఁ, ఏ మా యల్లరి!

(అందఱును ఉలికిపడి చూ

ధనుశ్శర్మ

వామోనం కనుక్కొని వెక్కిరిగి రా కద. (చూచి) బలేబలే లక్ష్యశర్మా! అల్లరి చేశావు.

అర్జునుఁడు

(మెల్లగా ప్రవేశించి చూచి) గురుచర కంఠధ్వని వినిపించెను గాని వారేరీ?

ధనుశ్శర్మ

(లేచి) ఈనాఁడు శిష్టానధ్యాయం. నేనే భీ డ—మహారాజభీష్ముఁడ. —మహారా రాజ భీష్ముఁడనయితే ధైనందినం శిష్టా యం చేయిస్తాను.

లక్ష్యశర్మ

కాదు కాదు, (ధనుశర్మ చెప్పవలదని చేయును. లక్ష్యశర్మ నిర్లక్ష్యముగా) ఎ నేర్చుకున్నాఁడోగాని, వీఁడు ప్రొద్దున్నే పుష్కలావర్తక మేఘంలాగా ఉఱిమా మేఘం ఉఱిమితే అనధ్యాయ మనే ఎక్కడ విన్నాఁడో! గురువుగారు ఉఱు నమ్మి తత్‌క్షణం అనధ్యాయం పొమ్మ భీష్మునివద్దనుండి వర్తమానం రా అమంగళానధ్యాయం శిష్టానధ్యాయ మాఱుకు, గురువాజ్ఞ ముచ్చట.

అర్జునుఁడు

శస్థలమున అంబులపొది విల్లుఉంచి ఆలో చము నిలువఁబడి తనలో) మా శరకోశల పేర్పాటు చేయుటకుఁ గాఁబోలు.

ధనుశ్శర్మ

నలో) గురువుగారితో చెప్పఁడుకద? తేమాత్రం యేంలే? ఆయన యెవరికైనా ట యిచ్చాఁడో ఇంకోణ్ణి పరిష్కారం కైనా మాట దక్కించుకుంటాఁడు. ఎవరి నా నమ్మారో ఇహ దేవుఁడు చెప్పినా రు. పెద్దలకు సామాన్యంగా ఉండే ఈ దుగుణాలూ వీరి దగ్గిఱ బాగా పాఁతు వి ఉన్నవి. (ప్రకాశము) ఒరేయ్, లక్ష్య న్మ! నీకు మహాపొగరు ఎక్కించే? గురు గారి ఆసనముమీఁద - ఆసనముమీఁద - ర్చుంటా రఁటరా? (అని లక్ష్యశర్మ బుజ లపై చేతులు వైచి అంపచాఁపకు ఒత్తును. ముళ్ళులు లక్ష్యశర్మకు గ్రుచ్చుకొనఁగా లబ లలాడును.)

లక్ష్యశర్మ

బాోయ్, గుచ్చుకుంటున్నయి. వదులువదులు. య్యా అయ్యా చూచారా! వీఁడు గురు గారి చాఁపకింద ముళ్లో గసికలో, ములు లో పెట్టాఁడు.

(అర్జునుఁడు వారిని జూచుచుండును.)

శరశర్మ

ది అసలే అంపశయ్య. వదిలెయ్యరా పాపం దిలెయ్య.

లక్ష్యశర్మ

అంపశయ్యేమిటిరా? మత్తోయిందా? ముళ్లు గుచ్చుకుంటుంటే?

శరశర్మ

కాదురా అది బాణాల చాఁప

లక్ష్యశర్మ

(చూచి) నిజమే లాగా వుంది.

(అర్జునుఁడు చూచి ఆశ్చర్యపోవును)

ధనుశ్శర్మ

నమ్మకం కలిగి తేనేకాని వదిలెట్టడానికి వీలా?

లక్ష్యశర్మ

ముమ్మాటికి నమ్మకం నీ పుణ్యా మాఁయిరి. వదలు!

ధనుశ్శర్మ

జాగర్త! తెలిసిందా? (అని వదులును.)

లక్ష్యశర్మ

ఇది నా ప్రాణాలు తియ్యడానికే కాఁబోలు ఇక్కడి కొచ్చింది. (అని పృష్ఠము తడవి కొనును.)

అర్జునుఁడు

(చాఁప నామూలాగ్రము పరికించి) చదరీ యనుకొంటిని. (ముట్టుకొని చూచి) ఎవరు దీని నల్లిన వారు?

ధనుశ్శర్మ

ఆ గ్రంథకర్త కల్యాణధన్వుఁడు.

అర్జునుఁడు

ఆతఁ డెవఁ డయ్యా?

ధనుశ్శర్మ

(తనలో) ఈవ్యర్థకాలక్షేపం ఎవఁడుచేస్తాఁడు? అనధ్యాయం అనుకుంటూ మళ్లీ బాణాలు, బాణాలచాఁపలు! ఈ ఒక్కొక్క నిమిషం ఒకొక్కస్వర్గం. నేనెగిరిపోతా. (అనిఎగురుచు నిష్క్రమణాభిముఖుఁ డగును.)

అర్జునుఁడు

మాటాడవేమయ్యా?

ధనుశ్శర్మ

ఓరీ లక్ష్యశర్మా! ఆసంగతి నీవు చెప్పరా!

(అని ఎగురుచు నిష్క్రమించును.)

లక్ష్యశర్మ

నాకేం తెలుసు? వీఁడు నన్ను నానా తిప్పలూ పెట్టి తప్పించుకో పోతున్నాఁడు. వీని పని పట్టిస్తా. (నిష్క్రమణము.)

అర్జునుఁడు

ఎవరయ్యా కల్యాణధన్వుఁడు?

శరశర్మ

నిషాదస్థపతి హిరణ్యధన్వునికొడుకు కల్యాణ ధన్వుఁడు. అతఁడు గురువుగారిని శుశ్రూషిం చడానికి వచ్చాఁడు. ఎలికిలాడికి ధనుర్వేదం నిషిద్ధమనో మరేమిటో తోలేశారు. అదుగో ఆల్లాతఁడు బహుమతి చేశాఁడు.

అర్జునుఁడు

ఇది అతని శిల్పమేనా?

శరశర్మ

ఔను. దానిమీఁద పేరుంది. (అర్జునుఁడు పరీక్షించుచుండును.) ధనుశ్శర్మా లక్ష్యశర్మా కొట్టుకునేట్టున్నారు. గురుకులంలో ఈ నయం తెలియఁబడకముందే తుంచెయ్యా

(నిష్క్రమణ

అర్జునుఁడు

సీ. గళ్లుగా మాఱె నంచులుగాఁగఁ గు
గమ్మిగాఁ దీఱెఁ బట్టెలుగాఁగఁ గూ
ఔర, యమ్ములు చెప్పినయట్లు వినిర
నితనికరమున నున్నదాయేమి మనసు

ఇతని ధనుస్సు పే రెంత మంచి యుక్
లతోఁ గూర్పఁ బడినదో?

శా. ఇంకన్ వీనికిఁ బిచ్చికాక గురుతో
నేలా పనుల్? వీని బా
ణాంకంబుల్ గనుఁగొన్నచో నితని
హస్తంబునందుండి వి
ల్లంకూరించిన యట్లు తోఁచెడిని గా
దా? యీమహావీరుఁడే
కింకన్ వింటిని నెత్తెనేని జగముల్
క్లీబంబులై పోవొకో?

ఇతండు దుర్యోధనునకే దక్కుచో? వే
పమున నేనే యితనిఁ గాంతుఁగాక.

[నిష్క్రమణ

---

౪. స్థలము

[అరణ్యమున ఒక పెద్దచెట్టు కొమ్మల
విండ్లు అంబులపొదులు తలిగింపఁబడి
డును. మట్టి ద్రోణుఁడు పుష్పాలంకృత
చెట్టుక్రింది తిన్నెపై ఉండును.]

మాతరుఁడు

(మట్టిముద్దతో ప్రవేశించి అటు ఇటు ఒత్తు
అవమానించిన అయన్నైనా శుశ్రూషిం

స్థమాలిన బానిసతనం బ్రాహ్మణుడిది. క్షత్రి
య్యంలో అఘాతానికి ప్రతిఘాతమే మేజబాబు.
మిత్రుడంటాఁడు - అధర్మాన్ని ధర్మం
అసత్యాన్ని సత్యంచేత, అవిద్యను విద్య
చావును చచ్చి జయించ మంటాఁడు.
పూర్వకాలపు బాఁపన మాటలు.

ణ ప్రతిమను చూచి) ఇతఁడు పూజచేసు
మైదానంలోకి వెళ్ళాఁడే! భక్తిచే ఇత
గురువుగారిని ఈ మట్టిపిల్లా? (పరికించి)
ం! ఇతఁ డన్నీ తిన్నఁగా ఎఱుఁగఁడు.
దేవతార్చనలో అంబిక లేదు. నేను కృపీ
ని చేస్తాను. (చేసి) అమ్మకు అయ్యకు
క లేదు. ఎవరి శిల్పం వారిదే. ద్రోణాచా
నేనూ చేస్తా. (చేసి) అయ్యా! గురు
వారూ! నేను సిసలైన బ్రాహ్మణ్ణి కదా!
ర్వాదం చెప్పి నన్ను వీరుణ్ణి చెయ్యండి!
ఇటు ఇటు తిట్టి వికారముగా మార్చి) తమ
డు. (కృపీదేవి ప్రక్కగా ఉంచి) ఇహ
జ చెయ్యాలి. పూవు లన్నీ మా మిత్రుని
జలో పరిసమాప్తము లవుతున్నవి. పోనీ
లకుబదులు అక్షింతలు! అవిమాత్రమేవీ?
దుకుబదులు ఉళక్కి. ఓం కృపీదేవ్యైనమః,
ద్రోణాచార్యాయనమః, ఓం బ్రాహ్మణ
త్రియాయనమః, ఓం క్షత్రియాచార్యాయ
మః, ఓం నిషాదనిపీడ్యేనమః. ఓహో, విగ్ర
గా అనఁ గూడదు. వినిపిస్తే నన్నిక్కడ
ంచి బదరాయిస్తాఁడు.

నుష్పాణియై ఆలోచించుచు కల్యాణఘన్యా
ప్రవేశించును. మాతంగుఁడు తాను చేసిన
త్రిమలను వస్త్రముతో మూయును)

కల్యాణఘన్యుఁడు

గీ. ఉదధి గర్భంబునను దాఁగియున్న మొసలి
చుక్కగుంపుల నడుమను చక్క గ్రద్ద
మట్టి ద్రోణుని సర్వదా మదిని దలఁచు
నీ నిషాదుని శరముల నేయ నెఱుంగు.

మఱియు

ఉ. మానవు లేఁగరాని వన
మధ్యమునందు నివాసమున్న యే
యేనుఁగు సింగముం బులియు
నేదు సివంగి మతేది యేదియుం
గాని మఱియు బాహూపరి
కల్పిత దీర్ఘ ధనుర్గుణధ్వనుల్
వీనులఁ బడ్డ వంగి పెస
వీథులఁ బోవును గోవులో యనన్.

పతంగవేధశబ్దవేధ నెఱపెదను. మబ్బులఁ జీల్చెద. ఐననేమి? గురుకృప లేనివిద్య యేటి విద్య? ఆచార్యున కనుగ్రహము రాకపోయె. విద్యకు సార్థక్యము లేదాయె.

(తెరలో పటహధ్వనులు కేకలు కుక్క యఱపులు గర్జనములు బృంహితములు మొదలగు ధ్వనులు.)

మాతంగుఁడు

(వికటముగా లేచి) బాబో, బాబో! ఏమీ గందరగోళము? మా మీఁదికి యుద్ధానికి వస్తారా? రాండి రాండి. ద్రోణాచార్లు వచ్చి నాసరే మన్నించి మా మట్టిద్రోణాచార్లను ప్రయోగిస్తాను.

కల్యాణధన్వుఁడు

చెవి దిమ్మెక్కినకొలఁది కర్ణజాహము మ్రోఁగి పోవుచున్నది. (చెవిపై చేయిడికొని ఆకసము దెసఁ జూచి)

సీ. ఆకాశమునయందు నాదిపన్నగరాజు
పడగలో యన రజతపటల మెసఁగె
అల త్రివిక్రముఁడు బ్రహ్మాండభాండం బెక్కి
త్రొక్కినగతిఁ జక్కఁ డెక్కుడాయె
ప్రకృతి యూఁపిరితిత్తిపట్టు లుబ్బినయట్లు
వాయులోకమునందు వార్తపుట్టె
ప్రలయశంఖధ్వని ప్రతికృతిగా ధరా
ధరకందరము ప్రతిధ్వనుల నీనె
కొండగుహాలందు దాఁగిన గూబతుటుము
ఘూ ఘు ఘూయని యేడిచెగూబ లదర
చెల్లరే నావవిల్లు విద్యల్లలే యన
మెఱసెడీని బ్రోఁకెడీని తేటిమీఁది కెలమి.

(తెరలో మిక్కుటముగా కుక్క మొఱుఁగు విన బడును. కల్యాణధన్వుఁ డాలకించి ద్రోణ ప్రతిమకు నమస్కరించి)

గీ. భక్తి కుసుమంబుతోడ సపర్య జేసి
ఆర్త రతుణానై వేశ్య మాచరింతు
విజయదానం బొసర్చి తృప్తిని గమింపు
మయ్య యాచార్యదేవ! మహానుభావ!

మాతరుఁడు

ఈయన మనవద్దనుండి ఏమైనా పుచ్చుకుంటా డుగాని మన కేమీ ఈయఁడు.

కల్యాణధన్వుఁడు

మన కిచ్చుట అపచారము. మనమే యిత్తము.
(తెరలో మరల కలకలము.)

గీ. శబ్ద ముపసంహరించుచు శాంతిఁగొను
ధనువు నెత్తెను గల్యాణ ధన్వుఁ డిదిగ
మూసఁబోకున్న వినుఁ డిదే మూడు వి
మీఁదు శబ్దంబు మిమ్మును బ్రింగివై చు

మాతరుఁడు

నేనుమాత్రం ఊరుకుంటానా యేమిటి?

కల్యాణధన్వుఁడు

(వృక్షస్కంధ మెక్కి చూచి) ఎవఁడో యె యోధుఁడు పలువేఁపులతోనీ దెసకే వ చున్నాఁడు.

మాతరుఁడు

అమ్మ బాబో, నన్ను వదలిపెట్టి చెట్టెక్కా
(అని చెట్టు ప్రాఁకి కిందఁ బడి లేచి భ మభినయించును.)

కల్యాణ ధన్వుఁడు

ఔరా! అది యెంత కుక్క!

గీ. సవ్యశౌర్యాగ్ని కీల నా నాల్క ప్రేల
కనులు నిప్పుల కొల్మలకరణిఁ దనర
ముక్కుఁ జెమరలు తిత్తులఁబోలె నుబ్బ
గుక్కయిదిగాలిపెఱుఁదునుగొనఁగఁబొ

మాతరుఁడు

పర్ణశాలతలుపు తీసి ఉంది. అన్నంకాస్తా కుక్క తినిపోతే ముందు నివేదనకు లో వస్తుంది. ఇంతేకాక నాకీ అడవిలో గుప్పె మెతుకులైనా ముట్టిపుట్టవు మిత్రమా! ఇంట్లోకి పోతున్నా, కుక్క నీ మీఁదికి వ నన్ను పిలు. కర్రతీసుకోవస్తా. (ప్రతిమలతో

డి మీాకు నైవేద్యం అఁగి వుంది. (అని తీసి
ని నిష్క్రమించును)

కల్యాణధన్వుఁడు

చెట్టెక్కి ఈకుక్క చావకుండను, మొఱుఁగ
ంసెను ఉండునటులు తూపులు వైచెదను.
ని దిగి విల్లు మొఱయించుచు నిష్క్రమించును.]

---

౫. స్థలము

ట్టియుపై తూపులుగల వేఁపియు, దానిబరి
లించుచు ధనుష్పాణి యగు అర్జునుఁడును
ప్రవేశింతురు.]

అర్జునుఁడు

పంపిన సైనికులింకను రాలేదేల? ఈతూపు
ల సరిగా ఆచెట్టుపైనుండి వచ్చినవి. ఆయంప
రాఁప తూపులును ఇవియు నొకటి. ఇవితప్పక
ల్యాణధన్వునివి. (తునకముఖమున బాణములు
య యత్నించును గాని అవి రాకుండును)
రా! ఊఁకబెఱకుటయు నాకుఁ జేతఁగా
దే? పూలచెండువలె ముట్టె కలంకారము
ను, ముఖబంధముగను బెత్తికినను రాకుండఁ
ను బాణప్రయోగము చేసిన యితనికా
రువు? ఆహా, వీనిచే ద్రోణులాచార్యులు.
రము లితనిచే ధన్యములు. ఆ చాఁపయే
చాఁప. ఈతూపులేతూపులు. ఇసీ, నాబాహు
వులేల? (అని దులిపి) ద్రోణుఁడు నా కళయు
మిడెను. దానికన్న శిరిణ్యము లేదు. (అని తల
పంకించుచుండఁగా ఇరువురు సైనికులు ప్రవే
శింతురు.)

౧ సైనికుఁడు

ఆమెలికిలాఁడే. (నిర్దేశించుచు) అదుగో, అదుగో! ఆచెట్టుమీాఁద కోఁతిలాగా కూచున్నాఁడు ఒక బాణంతో సరి.

౨ సైనికుఁడు

ఆ ఒక్కబాణం వెయ్యలేక పోయావేమ్. (అర్జునునితో) ఆమనిషి. ఆవిల్లూ చూస్తే ప్రాణాలావలించేట్టుంటే. వీఁడికిక్కడికిపరిగెత్తి కొచ్చిందాఁకా నోట మాట రాలేదు. మూగాఁడై పోయాఁ డనుకున్నా. తమ కొఱకు (అర్జునుఁ డాశ్చర్యము నటించును.) అర్ఘ్యపాద్యాలు తయారు చేస్తున్నాఁడు.

అర్జునుఁడు

మనము వడిగా అట కేఁగుదము.

[నిష్క్రమణము]

---

౬. స్థలము

[పాద్యము చేఁబూని మూకరుఁడును ౧. సైనికుఁడును అభిముఖులై ప్రవేశింతురు]

మూకరుఁడు

పాద్యం, పాద్యం. (చూచి) ఓరీ దుష్ట సైనికుఁడా! కోడిజుట్టువలె, కన్యాకుమారి - అగ్రంవలె పొడుచుకొని మరీ వస్తున్నావు. పాద్యం నీకే కాఁబోలు!

౧. సైనికుఁడు

మహాదొడ్డ బాంబఁడవు! నీ తప్పు నా మీాఁద పారేస్తావేం?

మాతరుఁడు

అదే గొప్పవారి లక్షణం.

(అర్ఘ్యక్రముతో కల్యాణధన్వుఁడును అర్జునుఁడును అభిముఖులై ప్రవేశింతురు. మాతరుఁడు పాద్య మిడును కల్యాణధన్వుఁ డర్ఘ్య మిడును; కుక్క. పరువిడివచ్చును.)

మాతరుఁడు

ముందు దీని కర్ఘ్యపాద్యా లివ్వాలి.

(కల్యాణధన్వుఁడు నేర్పుతో కుక్కమట్టె పైని బాణములు తీయును. అర్జునుఁడు అసూయతో చూచుచుండును. కుక్కను బుజ్జగించి సైనికుఁ డావలికిఁ గొంపోవును.)

కల్యాణధన్వుఁడు

(దోయిలి యొగ్గి)

చ. భరతుని యన్వవాయమున
    వాఁడవుగావున మాకు రాజ వా
  శరవరవిద్య మాదుగురు
    చంద్రుఁ డడన్ గ్రహియించుపొంటె సో
  దరుఁడవు నాదు పుణ్యవశే
    తం జనుకెంచితి వయ్య! యావనే
  చరుఁ డిడు నాతిథేయమును
    జాల దయం గయికొమ్మ, అర్జునా!

అర్జునుఁడు

'నేఁడు నిన్నుఁ జూచుటయే వేయివిందుల పెట్టు. కౌరవులకును మాకును శేషప్రపరీక్ష, (ద్రోణప్రతిమఁ గాంచి వినయవినమితుఁడై) కల్యాణధన్వా! ఆచార్యులకు నీ విషయము విన్నవించి నీయాతిథేయమును స్వీకరిం చేయుదును.

కల్యాణధన్వుఁడు

(తేఱి పాఱఁ జూచి ఆనందబాష్పములతో) ఏమిరా అకాలవర్షము!

ఉ. ఏమి మదీయ దేశికుని
    నీడకుఁ దెత్తువె? యర్జునుండ, నీ
  ప్రేమకు నెల్లలేదె? విలు
    విద్దెకునుం గొలబద్దె నాగురు
  స్వామికి వేన వేలు వద
    వందనముల్ గురు దేవుఁ డెచ్చుచో
  నామెయి నీ విశుద్ధచర
    ణంబులకుం గుసుమం బొనర్చెదన్

(అని మోఁకాళ్లను

అర్జునుఁడు

నేఁటికి మూఁడవనాఁటఁ దప్పక వత్తుము.

కల్యాణధన్వుఁడు

దాసుఁడు ధన్యుఁడు.

అర్జునుఁడు

మంచిది మే మేఁగి వత్తుము.

(అర్జునుఁడు నిష్క్రమించి వెనుదిరుగం మాతరకల్యాణధన్వు లింకొక దెస వెను ది నిష్క్రమింతురు.)

అర్జునుఁడు

(వెనుదిరిగి చూచుచు) ఇతని శక్తి యంతం ఆహాటనప్రేలు! ఆహాటనప్రేలు.

[నిష్క్రమణమ

౭. స్థలము

లవాల్చి అర్జునుఁడును, అతని జూచుచు
ోణుఁడును ప్రవేశింతురు.]

అర్జునుఁడు

రు నాకొఁశవర మిచ్చిన మాట మఱచితిరి.

ద్రోణుఁడు

వ్వి) నిన్నటి పరీక్షలో నీ విజయమే నామ
వమికి ప్రమాణము.

అర్జునుఁడు

న్నటి పరీక్షకు కల్యాణధన్వుఁడు వచ్చుచో
ొకటి ప్రబలమైన అప్రమాణము వేఱొకటి
ుండదు.

ద్రోణుఁడు

కసలో) నిక్కమే. వాఁ డొకవీరావతార
ు. పూర్వజన్మమున నే వానిది సిద్ధహస్తము.
పకాశము) వరదాన మెట్లీఁగియే వానిని
ేధించితిని. అతఁడు నీ కెటులు కాన
ెప్పెను ?

అర్జునుఁడు

యా! మీ కాతఁడు కానుక యిడిన చాఁప
ు జూచితిని. నేనును ఒనరింపఁ బ్రయత్నించి
ినిగాని అది జల్లెడయుఁ గాలేదు. పిదప నతని
ొంచ నడవి కేఁగితిని. అతఁడు నావేఁపపైఁ
ొన్ని తూపులు బఱపెను. అవి దాని మూతి
ెలంకారము. జీవితమునకు గవాటము. దాని
ేగము వానికడనే కలదు. అతని యంగుష్ఠమే
యంగుష్ఠము.

సీ. అల్లపర్వాశ్రమం బను లతాగ్రంబున
వేయి రేకులతోడ విచ్చుపూవు
బలదర్పములకు శిల్పమునకు సౌందర్య
మాహాత్మ్యముల కేకమకుటకంబు
వీరు లందఱకును విధిగాగ వీక్షింప
నైన నజీవ దేవాలయంబు
కొలఁది రూపంబు చేకొని చెంగలించెడు
నాదిశేషుని ఘోరమైన పడగ
ఇతని యంగుష్ఠమే మని యెన్ను వాఁడ
దానిపై నున్నయది కన్నుగాని కోరె?
ఇయ్య దయ్యారె నాకును హృదయశల్య
మిది నివేద్యము గురువున కెంత యేని.

ద్రోణుఁడు

చాలుఁజాలు వత్సా!

క. నాకొమరునికం టెను మఱి
నాకం టెను ఛాత్రజనగణమ్ముల కంటెన్
నీకే గొప్పఁదనంబుం
జేకుఱఁ జేయుదు:ను దొల్లి చెప్పిన భంగిన్.

అది యటుండె. అతని యునికి యేడ? అతనితో
మనము సంబంధము కలిగించుకొను టెటులు?

అర్జునుఁడు

(తలయెత్తి సంతసముతో) అతఁ డరణ్యమునఁ
దమ ప్రతిమ నొండు ప్రతిష్ఠించి యాప్రతిమకు
శిష్యుఁడై ధనురభ్యాస మొనరించుచున్నాఁడు.
నేఁడే యాతనికి తమ దర్శనభాగ్యము లభింపఁ
జేయుదునని మాట యిచ్చితిని.

ద్రోణుఁడు

ఏమిదా యదృష్ట పిశాచన్యాయము! దారి తీయుము, దారితీయుము.

[ఇరువురు నిష్క్రమింతురు.]

---

౮. స్థ ల ము

[వ్రతవేదిక యంతయు పరిష్కృతమై యుండును.]

కల్యాణధన్యుఁడు

లోని కెవరును రాకుండ మాతరుని వనద్వార పాలకునిగా నియమించితిని. ఇఁక నా యాచార్య పరిచర్య కాతంకము లేదు.

ఉ. ఈ సెల సేరు దేశికున
కిచ్చుగఁ బాద్యము చెట్లు లర్ఘ్యవి
న్యాస మొనర్చుతన్ లతిక
లన్నియు విచ్చిన పూలతోడుతన్
వేసలు చల్లుతం ద్బణవి
శేషము లన్నియుఁ బీతకంబులో
ల్లానము నొందుఁగాక! నఫ
లం బగుఁగాక! నిషాదు కోరికల్.

క. కరకౌశలమున్ నికషము
శరమునకుం బరమగురువు సాక్షాన్మూర్తి
స్ఫురణము కల నాదైవం
బరుదెంచెను నేఁడు నామహాభాగ్యమహా.

(అని నృత్యము చేయుచు)

ఆ. నాదు గురున కాయె నామీఁద నామోద
మెంత పుణ్య మహహ యెంత భాగ్య
మెట్టు లెదురుకొందు నేమెయిఁ దోడ్తొత్తు
నేమి యిత్తు మనము, యిపుడు చెపుమ!

(ప్రతిమను జూచి)

ఆ. నీవు కరఁగి యొజ్జ దేవర వౌదవా?
వారి నిటకుఁ గొంచు వత్తు వౌదవా?
నిన్ను నమ్మి యున్న నీదు సద్భక్తుని
నేఁడుపొందనిమ్ము నిండు సిద్ధి.

(అని భక్త్యుద్రేకముతో ద్రోణప్రతిమ విల్లించి సాగిలఁబడియుండును. ద్రోణ నులు ప్రవేశింతురు.)

ద్రోణుఁడు

(వడిగా కల్యాణధన్యుని సమీపించి తన ఇట్టి భక్తి యెందును అబ్బురము. బలే! నిన శిష్యునిగాఁ గొననందుకు నన్ను లజ్జ జేసితివి. (ప్రకాశము) వత్సా, లెమ్ము!

కల్యాణధన్యుఁడు

(చూచి) ఈప్రతిమనుండి మీ రావిర్భవించి ధన్యుఁడఁ బరమ ధన్యుఁడ! (మోఁకా ఆనందపరవశుఁడై స్తంభించి పోవును.)

ద్రోణుఁడు

వత్సా, లెమ్ము! 'అతివినయంధూర్తలక్షణ

కల్యాణధన్యుఁడు

(లేచి, ఆనంద బాష్పములతో)

శా. నే జన్మించుట సార్థకం బిపుడ యం
తేవాసిసామీప్య మ
వ్యాజంబౌ కృపఁ దామె రాఁగలిమి న
వ్యాసంగ మిాఁడితె దే
వా, జన్మించితి వేఁటజాతి నొగి మీ
పాదంబు లంటం జనన్

గ జాల్ వాఁడు మనంబు తాఁకికొనఁగా
నా కీయరే యానతిఁ?

ద్రోణుఁడు

ు డెందముల కంత తొందర యేమి?

కల్యాణ ధన్యుఁడు

నిందు!

. చాపాచార్యుఁడు పాండునందనునితో
స్వచ్ఛాత్రుని౦ జూడఁగా
వ్యాపారించెన టే? నిషాదుఁడు గురు
ప్రాసాద మర్థించి తా
నే పోవంగఁ దలంప వచ్చితిర విూ
రే, యీశరీరంబు విూ
దే, పుణ్యాహము నేఁడు నాకుఁ గొనుఁడీ
యీశిష్యపూజాంజలిన్.

ద్రోణుఁడు

ది యేమి? నీవు నాకు శిష్యుఁడవా?

అర్జునుఁడు

నలో) బయటివాఁడు పాడిగే దె యనఁగా,
ంటివాఁడు గొడ్డుగే దె యనినటు లున్నది.

కల్యాణ ధన్యుఁడు

ాము కాక నా కితరులు ఆచార్యులు కాఁజా
రు. తాము నాకుఁ బ్రత్యక్షమున నిషేధించి
ను ఈప్రతిమయం దధివసించి శిక్షించితిరి.

అర్జునుఁడు

రెన్న మాట

కల్యాణధన్యుఁ డర్జునునకు నమస్కరించును.)

ద్రోణుఁడు

వు మాప్రతిమ నర్చించినంత మాత్రమున
ాకు శిష్యుఁడ వెటు లయ్యెదవు?

చ. ఉదరమునందుఁ జోటిడుట
యొక్కటి తక్కఁగఁ దల్లి యొమ్మనం
దొదలఁగ నెత్తికొంట యను
నొక్కటి తక్కఁగఁ దండ్రి జ్ఞానముం
గుదురఁగఁ జేసి సౌఖ్య మొదఁ
గూడఁగఁ జేయుట జేసిఁ దైవమై
యొదవు గురుండు నీ కహహా
యుదారక నుల్కనయాయె నీదెసన్.

కల్యాణధన్యుఁడు

(తనలో) నా కిది పరీక్షయా?

ద్రోణుఁడు

సీ. పాద సంవాహనాభ్యంగనాదికము కా
వించి యెల్లపుడు సేవింపవలయు
ఆజ్ఞ చేయుకమున్నె యరసి యాయాయి కా
ర్యకలాపములను జేయంగవలయు
సమయంబు కనిపట్టి చదువులలో మేల్ త
రంబు లౌ వాని నేర్వంగవలయు
ఎంత వచ్చిననేని సుంత సద్గురు చెంత
విలుబద్ధ రొక్కింత విఱువవలయు
దాసుకీర్తిని జనులలోఁ దనరవలయుఁ
గొమరునిం బోలె భక్తినిఁ గొనఁగవలయు
బుధుని చందాన విద్యను బొందవలయుఁ
గాని యొక శిష్యుఁడను వాఁగఁ గచ్చ దేల?

కల్యాణధన్యుఁడు

అయ్యా, ఇందు నా దోసఁ గేమి? పోనిండు!
వీఁడు శిష్యుఁడు కాఁడని విూ రనుకొనుఁడు; తా
మాచార్యులు కారని నే ననుకొనను. ఇం దేమి
బాధ?

అర్జునుఁడు

బలే! శిష్యుఁ డనవలసిన మాట.

ద్రోణుఁడు

ఏమీ మచ్ఛిష్యముద్రతో దుష్కార్యములు చేయఁదలఁచుచుంటివా?

(అని మృత్ప్రతిమను కాలితో తన్ని వైచును. కల్యాణధన్వుఁడును, అర్జునుఁడును ఎత్తి పెట్టుదురు. ద్రోణుఁడు మరలఁ దన్నును. కల్యాణధన్వుఁడు మరల ఎత్తిపెట్టును.)

ఓరీ నిషాదా! నీవు దానిని ముట్టరాదు నీవు నా శిష్యుఁడవు కావు.

కల్యాణ ధన్వుఁడు

(చెవులు మూసికొని) ఇది కఠినపరీక్ష. (ప్రకాశము) అయ్యా,

సీ. ఉండునదా నేను చండీమం బగు వనం
బున మధ్యమున గండుఁబులులవంక
పుట్టినదా నేను పుణ్యాత్ముఁ డను పేరు
దాల్చియున్న హిరణ్యధన్వునకును
పట్టినదా యేను ప్రతిమలో నెలకొన్న
భవదీయ రమణీయ పాదయుగళి
నేర్చినదా నేను నియమపూర్వకముగా
నతిభక్తి ననవద్య నస్త్ర విద్య
మేదినియు నాకనంబును మీఁదఁబడిన
నాడి తప్పను దూ పూర కవలఁ బఱప
కాదు ముమ్మాటికిని గాదుగాద ట నిన
నేను మీ శిష్యుఁడను గాకపోను నిజము.

అర్జునుఁడు

(తనలో) ఇది సమయము.

ద్రోణుఁడు

ఒరీ, నీవు మాకు శిష్యుఁడ వేని గురు ద
నిమ్ము, ఇమ్ము, ఇమ్ము.

కల్యాణ ధన్వుఁడు

(సంతసముతో ద్రోణుని ప్రదక్షిణించి న
కారించి) దేవా!

సీ. అవిగోఁ జేకొనుఁడుమేల్ కపిలగోవులుక
పాడుగులు గలవి యుర్వ్యుదము దా

(అర్జునుఁడు ద్రోణు దెసఁగాంచి చప్పరించును

ద్రోణుఁడు

నేను గొల్లఁడఁగాను.

కల్యాణ ధన్వుఁడు

అదె నాగరిజనంబు మది కింపితంబైన
పనిపాట లొనరించు పటిమకలదు

(అర్జునుఁడు ద్రోణు దెసఁగాంచి చప్పరించున

ద్రోణుఁడు

నేను రాజనా?

కల్యాణ ధన్వుఁడు

అవియు భండారంబు లందుకొనుం డంది
సమితముల్ హేమకోశ్యములు కల

(అర్జునుఁడు ద్రోణు దెసఁగాంచి చప్పరించున

ద్రోణుఁడు

నన్ను యక్షునిఁ జేయవలదు.

కల్యాణ ధన్వుఁడు

ఇదెనాడు మెయిచాల నెదిగియున్న దికొన
డిష్టార్థసిద్ధుల నిది యొనర్చు.

(అర్జునుఁడు కల్యాణధన్వుని బాట ద్రో
జూచును.)

ద్రోణుఁడు

ఈధనంబును నీగోవు లీజనంబు
లీ శరీరం బిదియు నెల్ల నేల నాకు?
ఇత్తువో లేదో నీయిచ్ఛ

కల్యాణ ధన్వుఁడు

కను సందియమా?

ద్రోణుఁడు

యిత్తువేని
కోసియిమ్మోయి, దక్షిణాంగుష్ఠ మిపుడు.

కల్యాణ ధన్వుఁడు

ొద్దున నున్న ఖడ్గమును చరాలునఁ జేతికి
క్షిణాంగుష్ఠమును దివ్వానికి నెత్తుటదోఁగు
నిని చేతఁబడకొని)

వంకరకోరఁనం బొదలి
వ్వాల్పారంబగు [illegible]
బింకము లేని [illegible]
క్రేల్ గురుదక్షిణాగాఁగ నీవుఁగాఁ
గొంకెద వేకలవ్య! యిది
గోఁ గొనుమయ్య! యఖండకుండలా
లంకృతమున్ మహారుధిర
లాంఛిత మిటులఁ గోసి యిచ్చెదన్.
(అని కత్తిమెత్తఁగాఁ బట్టుకొని)

ద్రోణుఁడు

వత్సా! కొనకు వలదు. నాయభీష్ట మింతయే.
(ఆనంద బాష్పములతో) నీ వేకలవ్యుఁడవే కాని అనేకలవ్యుఁడవు కావు.

(ఏకలవ్యుఁడు అంగుష్ఠమును ద్రోణున కిడును. ద్రోణుఁ డర్జునున కిడును. అర్జునుఁడు లజ్జా భయసంభ్రమములతోఁ గైకొనును.)

ద్రోణుఁడు

(తనలో) నేనితనికి దేశికుఁడనా; ఇతఁడే నాకు దేశికుఁడా? (ఏకలవ్యు నాలింగనము చేసికొని) వత్సా, కల్యాణధన్వా!

గీ. నిశ్చితం బగు గురుభక్తి నిన్నుఁ గొల్చెఁ
గొంటి నా పేరు నెల్ల సంగుష్ఠ మిచ్చి
ఏకలవ్యాభిధానంబు నీకుఁ జెల్ల
నప్రతిష్ఠయె నాకుఁ బ్రియమ్ము సుమ్ము.

భరతవాక్యము

ఉ. గాలియు నీరి చందముగ
జ్ఞాన మఖండసౌఖ్యటంచు ధీ
శాలురు యోగ్యమైన జన
సంగతి కిత్తురుగాక! బ్రాహ్మణుల్
పాలకులైన క్షత్రియులు
వైశ్యులు శూద్రులు నన్నదమ్ములం
బోలెను నైకమత్యమును
బొందుచు నుందురుగాక యెప్పుడున్.

నదీరేయి

కె. అన్నమరాజశర్మ

ఈ మృదుశాద్వలభూమి పవిత్ర - ముగ్ధానురాగంబు పుష్పించియుంట,
కాంతుఁడౌ చయంబు తెక్కాలు గట్ట నేకాంతంబున చంద్రాతపంబున నిందు
విహరింతువో యంచు వేడ్క వచ్చితిని - కాని నీచిహ్నముల్ కానరావోయి
ఏమెడ నుంటివో యొఱిఁగించి వేగ - విరహవాగురలను విడిపింపు నాథ!

మనమనోగతములో మర్మాలకెల్ల - సాంద్రతమాలముల్ శరణం బొసంగె,
ద్వైతభావము లేని ప్రణయయామినులు - గడచె నీకాళిందిగట్టులం దెన్నొ,
కుసుమశృంఖలములఁ గూర్చి నిన్నిచట - బంధించియుంటి నా ప్రాంతంబునందె,
కాటుకకన్నులం గాల్వలై పాఱు - విరహాశ్రుకణముల విడువంగవలసె.

నామనోరథములు నట్టటఁ గలియు - వెదకెదుకొలఁది నిర్వేదతాపమున
ప్రణయతైలంబున రగిలించుచున్న - ఆశాదివ్యజ్యోతి యారిపోఁ జొచ్చె—
పాటలాధరకాంతి పసమాలిపోయె, - దిఙ్ముఖమ్ములనెల్ల తిమిరసంతతులె
గాఢమ్ములై కప్పెఁ గౌముదీపటలి; - బ్రతుకు దూరంబయ్యె రమణ! నా కింక—

నిద్రానమాధిలో నిఖిలవిశ్వంబు - దైనికవ్యథలెల్ల తలఁపున మాని
శాంతిసామ్రాజ్య విశ్రాంతిఁ గైకొనఁగ, - ఈ విరహాకల్పంబు లెదిరింప శక్త
తాపానమ్మున దగ్ధమౌచుంటి - కరుణాసుధావృష్టి గురిపించి నాదు
హృదయ దయితుఁ జూపు బృందావనంబ! - వేఁడినిట్టూర్పుల వేఁడుచున్నాను.

తారాపథమ్మునఁ దళతళ లీను - తారకలార! నాతాపంబు వాయ
నెమ్మిపింఛమ్ము శిరమ్మునఁ దనర - జలతారుశాలువ్రు జానువ్రు లంట,
చిఱునవ్వువెన్నెలల్ చిందించువాని - నవనవోన్మేషణానందలావణ్య
ప్రేమలు చిగిరించు మోహనవేణు - గోపాలబాలునిఁ జూపరే కరుణ!

ఆనందకేళీవిహారసైకతమె - నాఁటిన్ని కృష్ణుండు నన్నుఁ బాయుకతన
బహుళదుఃఖమలినపంకిలం బయ్యె, - కాళిందితల్లి! నా కాంతుఁ డేచాయ
తలిరుపూఁబొదలందు దాఁగియున్నాఁడో - శ్యామసుందరుఁడె నా సర్వస్వ మనుచు
వాపోవు రాధికా పరిదేవనంబుఁ - గడసారి పిలుపుగా గ్రహియింపు మనుచు.

కావేరి

రాయసం వేంకటశివుడు గారు వ్రాసినది

౧

సంవత్సరాదిసంపర్కమున, మా ముఖ్యాధికారి సందర్శనమునకై పట్టణ మేగి, 'పార్కు' వేడుకలు ?ంచి, మరలి వచ్చునప్పుడు, బడలిక తీర్చుకొనుట కొక చెట్టునీడ నిలుచుంటిని. అనతిదూరమున నొక స్త్రీ ?ర్చుండి, దీర్ఘ విచారమున మునిఁగినదానివలె నగ ?డెను. కొంతసేపటి కామె కనుగవనుండి చిన్న బొప్ప ?ంపువులు నేల రాలెను. దుఃఖము మాగక యా యంగన ?కు పులనుండి యశ్రుజలమంతయు నపరిమితముగ ప్రవింప ?గెను. వేలకొలఁది ప్రేక్షకుల నానందమునఁ దేల్చెడి ?కుంక లేనంతటి హృదయము నేల దుఃఖతోయముల ?ంచెడివా యని నే నచ్చెరువంది చూచుచుండఁగా, ?క్షరశోకమున నామె మతి తప్పిపోవుదానివలె ?య్యెను. అపర బంధుత్వమును వెదకికొనదు. చివాలున ?కి నా స్త్రీ మొగ్గనఁ బోయి, "శోకింపకమ్మా! ఏమి నీ ?మాచారము?" అని ప్రశ్నించితిని. వెంటనె నామాటలు ?నకుండనే యామెనిశ్చి, ఒకనిముసమునకుఁ గన్నుతెఱచి, ?మీ దారిని మీరు పొండయ్యా!" అని యుబుసమున ?ల్లఁగ నచెను. "చెప్పమ్మా నీసంగతి. నీ విట్టి విచార ?మున మునిఁగిపోవుచున్నావు. నిన్నోదార్పనా రెవ్వ ?రును లేకపోవుటచేత నేను వచ్చినాను" అని పలికితిని. ?నామాటలు దుఃఖోపశమనము చేయుటకు మాఱుగ నా మానిని నంత మఱింత ప్రజ్వలింపఁజేసినవి. కొంతసేపటి కామె కొంచెము శాంతి వహించెను. ఇపు డా స్త్రీ దుఃఖ ముదాని, చీరచెఱఁగుతోఁ గన్నీరు తుడుచుకొని "మహాత్మా

ఘనుండ?, నా దుఃఖకారణము దేవునికే యెఱుక! నా కష్ట లెవరు తీర్పఁగలరు!" అని మరల విలపింపఁబోఁగా నే నూఱడించి, దానిసంగతి చెప్పమని వేడితిని. ఆమె యిప్పు డిట్లు చెప్పఁదొడంగెను:—

"దక్షిణాదిని మాయూరు ... మా రెండవ ... పుట్టినిల్లు. మా తండ్రి కావేరీతీరమున నొక గ్రామమున సంతోషముగ నుండునప్పుడు నేను పుట్టినందున, నాకు

'కావేరి' అను పేరు పెట్టిరి. తల్లిదండ్రుల కల్లారు ముద్దుగఁ బెరుఁగుచున్న నాకు మంచి సంబంధము లభించుటచేత చిన్ననాఁడే పెండ్లియయ్యెను. కాని, వివాహమైన కొద్దికాలములోనే నా దురదృష్టవశమున భర్త చనిపోయెను. నాకు సంభవించిన విపత్తునకు బెంగపెట్టుకొని మాతల్లి యంతట మృతినొందెను. నన్ను మా తమ్ములను ఒంటరిగఁ దాను పెంచఁజాలక, పెండ్లుగడచినను మా తండ్రి పెంపకమాఱు పాలుమాలు పిల్ల నొకతెను పెండ్లియాడెను. పాలఘాటుపేరుదుల పరమధూర్తలు. కాఁపురమునకు వచ్చినప్పటినుండియును మా సవతితల్లికి నామీఁద సవతితల్లి ప్రేమయే! నా తమ్ములన్నను మొదటిలోఁ జాలలో నా పుణ్యగతి కట్టియుంచెను, శపించి కొట్టు నామెనే 'అమ్మా! అమ్మా!' అని పిలచి వారంటిపట్టుకొనియుండుటచేత కాఁబోలు, ఆపిల్లలయందే ప్రేమపానేమ! నాయందు నాయిల్లాలికి దయలేశమును లేదు. నా కామెయందు నల్లే యుండెను. తల్లి మృతినొందిన కారణమున వచ్చిన మాయిందల్లి మాతల్లి మృతికిఁ గారణమని నేఁ దలపోసి, ఆమెయం దపరిమిత ద్వేషముదిమాని యుంటిని. వయసుతో పాటు మా యిరువుర యన్యోన్య వైరముగ పెరిఁగెను. ప్రొద్దుననే నితింతువు జూచుట యశుభమని నన్నామె దూషించుచుండును; సవతితల్లి మా కాఁగర్కశ్యులని నేను బరిగణించుచుందును. మా జగడములు పాపము మా నాయన మనశ్శాంతిని తోలఁగించెను. ఇరువురలో నెవరిని నిందించుటకును నోరు రాక, మాతండ్రి లోలోననే కుములుచుండెను. నేను బుద్ధిపాటవము గాంచినపిదప, ఈ గృహచ్ఛిద్రములకు నేనె నిమిత్తమని గ్రహించి, వైరబుద్ధి నరికట్టుకొనవలెనని యెన్నో ప్రయత్నములు చేసితిని. కాని, మాసవతియమ్మ ముఖారవింద మెంత చిత్రమైనదో కాని, ఆమె కనులఁబడఁగనే, నన్ను చెట్టిగోప మావహించుచుండును! నన్నుఁజూచిన నామెకు నదేవిధముగ నాగ్రహము పొంచుచుండును. ఇంక నాయింట మా యిద్దఱకుఁ బొత్తుగలియునని యూహింపఁజేకొని, ఆమె యచట నుండవలసినదే కావున, నేనే గృహము విడిచిపోవుట యుక్తమని యాలోచనచేసితిని. కాని, నే నెవరిక్కఁబోవుదును? మగఁడు లేని యాఁడుబిడ్డకు రెండవ దురదృష్టవశులు! ఇట్టి గతులలో నా కేది దిక్కు?

"నాతోఁ గవ్యము పలుకుచుండినపుడు, ఒక్క తిలే మా సవతియమ్మ నన్నుఁజూచి, 'పుట్టుమంకై చమువలె మము పోషింపక, ఏ వీరేశలింగము గారియ నో మాఱుమనువు చేసికొని పోయిగ సుసుముండరా యని నన్ను దెప్పుచుండును. ఈ మాటలనుబట్టి, తెలు దేశమున వీరేశలింగము పంతులు విధవావివాహములు పించుచుండుట నాకుఁ దెలియవచ్చెను. అదృష్టవశమ నాకు మంచి తరుణము ప్రాప్తించినట్లు నా కష్టము గట్టెక్కునని నేఁదలపోసి, ఒకనాఁడు మాతండ్రి 'కవ పోయినపుడు, రాత్రివేళ నిలు వెడలితిని. అత్తవా పెట్టిన కొద్దినగలును నామూటలో వేసికొని, బయలుదేఱితిని.

"నాకు, 'వీరేశలింగము', 'గోదావరి', య రెండుమాటలు తప్ప, ఉత్తరాది సంస్కర్తముగా యపు డేమియుఁ దెలియదు. ఆప్రాంతములందలి భా కూడ నాకు రాదు. ఎట్టులో రాజమండ్రి పురము వీరేశలింగముగారి తోటలో ప్రవేశించితిని. ఆ మ నీయుని పాదముల కెరఁగి, నన్నొక యింటిదాని జేయుమని వేడితిని. ఆయన నాకి కండెగలవాఁ కాని, బొత్తిగ తమిళ మెఱుఁగరు. కావేరమ్మగా నా పేరు యాయనకుఁ బోటకుంగరు! కొంచెము కొనితవో మంచి సంబంధము దిక్కనియూయన చెప్ప చేత, నా తృప్తికొలఁది నిర్యుస్నేర్చితిని, కాని సుంద వంటి తెలుఁగు లిపిపట్టుపడునప్పటికే నాకు తల ప్రా ణోఁకకు వచ్చెను. ఇంక పితుగరాళ్లవంటి పదములు యూయన్యభాష నే నెట్లు నేర్వఁగలను? అబలనైన న నా దిముతున మార్పేమియుఁ గలుగలేదు!

"ఒక నాఁటిమధ్యాహ్నము పంతులుగారు నన్నుఁ బి పంపి, 'కావేరీ! నీకేఁ విద్య రాదు. చదువు రానిదా దక్కని సంబంధ మెట్లు సమకూరును! వీరో రెండ దాని నీవు పనిపెట్టుకొనవలెను. ఇదిగో ఆయావము జా తివా? ' యని నల్లనది పత్సరములప్రాయము గల రా

రీ జూచెను. అతను కేవలుద్యోగము లేకున్నను, విభూసపతి గలనట మహూధిక ప్రమస్సులు మెుగము

పముగొని చూచెను. మెల్లకన్నుమూసెను! కొంచె ములో చింతుకొని మతిచెప్పెదనని యప్పటికిఁ దప్పించు కొనిపోయి, ఆసాయంకాలమె పంతులను సందర్శించితిని. వదలై ప్రవహించు కన్నీటి ధారలచే నేనాపూర్వాని భవపత్మములు కడిగితిని. నా కీసంబంధము పనికి రాదనియు, వేఱొకసంబంధము కుదుర్చుఁడనియు దైన్య ముతో వేడితిని. దిక్కులేని నన్ను తనసొంతకూఁతునిగఁ జూచుకొమ్మంటిని. ఇంక కొంత గడువిచ్చినచో, తప్పకఁ జనిని తనకు మెప్పించెదనని పలికితిని. పంతు లు జాలిగలిగి, 'సరే కావేరీ! నడువుచుండుము. నీ పెండ్లి నాటి మాంగల్య చూతము లే!' అని నన్నుఁ బంపివేసెను.

"నేను ప్రేల్లకుపోవునట్లు దిద్ది, కనులలో త్తలం చునట్లు చదివినను, నావిద్యలో నాచ్ఛేపింపఁ గావఁ సె లేదు! ఒకనాఁడు పంతులు నాకుఁ గబురుపంపి, కావేరమ్మా! మంచి సంబంధమువచ్చినది. నీ అదృష్ట ము కనుమ, వరుఁడు విద్యాధికుఁడు, ఉద్యోగస్థుఁడును. ఆ కూర్చి యందుకు, వర్ణ భేదములు పాటింపని వివాహ ములు జరుగుచుండుటకు దా! నరునిది పేరొందిన వెలము ల్లుము. నీ కీసంబంధము సమ్మతిమని తలంతును!' అని చెప్పెను. వెంటనే నేను పంతులతో, 'బాబయ్యగారూ! చదువురాదని నన్ను కులము తక్కువవానికి కట్టబోకండి! ప్రేమపడి నేనింతమూరము వచ్చినది కూఁతురుని పెండ్లాడు టకుఁ గాదు సుమండీ! ఏమున్నను, లేకున్నను, బ్రాహ్మ ణునికే నన్నియ్యండి!' అని చెప్పివేసితిని. పంతులు మూంగోపి. ఈమాటల కాతని కోపాకారుఁ డయ్యెను. 'కావేరీ! వచ్చి సంవత్సరమైనను, నీకు చదువేమి యంటు లేదు—ట్టి సంబంధమును నీకు నచ్చుటయు లేదు! ఎంత కాలము నిన్నిటరశాల యందు భరింతునని తలచుకొన్నావు!' అనుపంతుల చికాకుకు తోఁపుగాలలకు నాకన్నుల నీరు గ్రుక్కుకొని దిగగా మిగుల, పంతులకు, నాకుఁ జక్కగా మెరాని మనస్సు మెత్తనిది నాకన్నీరు కనుఁగొంచుఁ జాలిగ, 'కావేరీ! నీకువచ్చిన ప్రమాదమేమియు లేదులే. నీ యిష్ట మువచ్చినవానికే నిన్నిచ్చెదనులే!' అని యూరట నన్నోదార్చి పంపివైచెను. ఇంకొక సారివచ్చిన సంబం ధము నొప్పక యుస్సూరంచునని నేను మనకును నిశ్చయించు కొంటిని.

"పిమ్మట నొక నెలకు మతియొక్క సంబంధము వచ్చెను—ఇప్పటి నాథుఁడు బ్రాహ్మణుఁడు. వెనకటి వారికంటె కులరూపములు గలవాఁడు. విద్య యంతగ లేకుంకి స్వల్పోద్యోగముతోనున్నను, తిర్వరలో పైకి రాఁ గలవాఁడు, నేను 'సరే' యంటిని.

౪

"ఆనందసనముగ సంతజరిగిన మా వివాహమునకు పెద్దలనేకులు విచ్చేయుడిరి. పెండ్లియైన కొంతకాలము వఱకును మేమూపట్టణమున నొక చిన్నయింటఁ గాపురముం టిమి. నాపతికి సంబళము తక్కువైనను, గొప్పవారి ప్రాఁపుగల మమ్ము పురములోని పెద్దలు సన్మానించుచు వచ్చిరి. నలుగురిలో తలయెత్తి తిరిగెడి భాగ్య మిన్నా ళ్లకు నాకు పట్టినదిగదాయని యానందభరితనైతిని.

"కాని, సంగభాగ్యుల కెప్పటిను, కావేరి వెల్లి నలపలె స్వల్పకాలములోనె సౌఖ్యసౌభాగ్యములు సమసి పోవుచుండును! నా పెనిమిటి లంచుగ తినకే తిగతులు తలపోసి దైన్యమందువుండును. జీతము జీవనమునకు

చనిపడియుండునని పొంచుకొనుచుండును. ఎంత కష్టమైన యూదార్థములోనైన నే నిలుగడపెద నను నా ప్రతిన యూ మనమున నున్నదియ్యేను! ఆమాన అందని మామిపండ్ల కళ్ళలు సాచుచుండును!

* * * * *

"పర దేశముపోయి వేదవ్యుత్పత్తి సంపాదించి తన వెతలుండ దగునని యూయని తలంచుచుండువాఁడను. ఒక నాఁటి రాత్రిన ఎచటికో పోయి, ఎప్పటికిని తిరిగి రాకుండెను! విదేశీయమున నేనేమి చేయఁగలను! ఈమూఢ దేశమున నాకు దిక్కెవ్వరు! దైవముం దెగాచెరి పండు లీవల తీసిపోయిరి.

"బ్రాహ్మణసంతర్పణముకొఱకై సంస్కారదాభిమానుల గుమ్మములకడ పడిగాపులుపడియుంటిని. తుదకు వారు కంటకప్రాయమై, ఇంటివేగనియు, తిరిగి లేవనియు, నాకు నన్ను విసరికొట్టుచుండిరి! ఒక పేద బ్రాహ్మణి నా విధానమ జాలిగొని, ఉపాదానము చేసికొని జీవింపరాదా యని బోధించెను. వినను, నాతిసిపముంకే విఘ్నమా పాతిక్లెను! బలిష్ఠగుసందులకు భిక్షమేల! యని పౌరులు భిక్షకుపేకులు కన్నులకన్నుల విసిగికొనుచుండిరి. 'నిద్దుపెూసికొనరాదా!' యని కొందఱును 'పంటకుకునిర్ణమసేదా?' యని కొందఱును, హితోక్తులు పలుకుచుండిరికాని, పునస్వాగాపినికను నాస్వత్రాంతము నెఱింగిన వారెవరును నన్నుపలుకు నిమానింపలేదు కదా!

౫

"ఎంతకాలమునకును నా పెనిమిటి సమాచారము తెలియకుండెను. ఇట్లు రెండవకూరి యవాసైన నాకు దినములుగడచుట దుస్తరముకాగా, గోదావరియొద్దున పెండలియూరి యొకఁడు నాకన్నుల కగఁబడెను. అతని యాజమాటలు నాపీనుల కమృతప్రాయ మయ్యెను. కావేరీతీరమున బంధువులతోడి పూర్వపుసుఖదినములు నాకు జ్ఞప్తికివచ్చెను. ఏకాకినగు నాకీనాదుకులు పోనముఁడయ్యెను. నాపుత్రోత్పత్తికొఱకు ప్రియమిత్రునివలె నాతఁడు వచ్చెనపుడు, నానయనములనుండి యూనందాశ్రువులు నదదవై పారెను! రాజమహేంద్ర... మున కాపురముండిన నారవుతివసులను, అతఁడు నా... టికిచెప్పెను, నాకు దుఃఖోపశమనము గావించు... డెను. విదేశమున దుర్భిక్షమున్నా నా కైకసిరగ్గ... యూపురుషుని వాక్యమె నాకు జీవవాక్యమయ్యె... ఆనదిపలుకులు నేటివఱకు మఱచితిని, యని విశ్వసించి, న... చెప్పిన పదుంపిడమునకుంటిని.

"దెవ్వఫరిలోఁ దనకుఁ పెద్దసంసారము గ... నితము, అచట నేను సుఖజీవనము చేయవచ్చునని... నాఁడు నన్నునమ్మించెను. నాకిదిగాఁ మునఁ గావల... గట్టి సాయమేకదా! తిరిగి పుట్టినింటిలో ఉన్న, ... మును తీసికొనుగని నేనిగనితో పట్టాయూకు బ... తిని. నాకిగ్గుల సౌఖ్యములు లేకుండుటచేత, నా... గూనపుకట్టులు పెండలియూరిదె ధరించెను. రెయి... దగినతోడనె నన్నతఁడు తన పెండ్లాము పిల్లలయొద్ద... గొనిపోవునని నేసెంచితిని. కాని యతఁడు నన్ను యూ... పడుల పెట్టుపోతెల కాలించి, వారిచే నీచ్చులు పడు... డక, వ్యభిచారజీవనము చేయుట యందాసక్తికల స్త్రీ... గూడ నాకు అవిల్లు చేసితినని పెండలియూరు చెప్ప... పుడు, వాని బుద్ధిసరళను గొని గూర్చితిని, కా...

"పెండలియూరి యొకఁడు నాకన్నుల కగపడెను."

౯.   7-   7   ౫౧

ానమహాపట్టణమున స్వప్రాప్యమును జేసెట్లు చేసికొనఁ
ను! మొదలార్యారు నిజమును దరోపకారచింతయు గల
ద్దైవమో, స్వల్పకాలమైన నాకుఁ దవయింటనే పను
యము చేయఁడా? ఎప్పటికప్పుడు నాజన్మాభివృద్ధి
ప్పుడుంటను బట్టెను, సౌమ్యమ్మయైన రూపమునిడి
ిపట్టని జేగ్రహించితిని. ఒకవేళ వస్త్రగోతిలోనైనఁ
క్కి, తానందునుండలమున లాభమునొందఁ గోరుచు
ఁడా? ఏమనుకొనుటకును, ఏమి చేయుటకును,
కుఁ తోఁచకుండెను. ప్రాయమువచ్చిన నాకీటఁ దే
హము చేయ సాహసింపను? ఎప్పుడు వీనిదుర్ద్రోహము
చితమనునో, అతనిగానుండె వీనిని విడనాడవచ్చును
దాయని తలంచి, ప్రమత్తనై జేను పట్టణముందుంటిని.

౬

పట్టణము చేరిన యొక నెల 'ఆమను, నాకొక
ంట చిన్నగదియొకటి మొదలియారు కుదిర్చిపెట్టెను.
నెలకుఁ గావలసినసొమ్ము కూడ తానే పెట్టుబడిపె
ట్టెను. రెయిలుకర్చులకును, మొదటినెల ఖర్చులకు
ను, నూఱు రూపాయలను లెక్కచెప్పెను. ఆసొ
మ్మునకు నాచే నొకపత్రము వ్రాయించుకొనెను. ఈవిధ
ముగా మూఁడునాలుగు నెలలు గడచెను. నామీఁద
మ్ము నూఱు రూపాయల లెక్కకు బాకీ చేసి, సొమ్మియ్యమని
యడుగుట వస్త్రంతుడుచేసెను. నేనెట్లు వాని యప్పు
తీర్పఁగలను? నాకైన వృత్తి చూపించి, తనబాకీ రాఁబ
ట్టుకొమ్మని నేఁడగా, ఏదో, దీర్ఘాలోచనలో మునిఁగిన
వానివలె మొదలార్యారు మౌనముతోఁ గొన్ని దినములు గడ
పెను. నేనెన్నిసారులు కోరినను నాకుఁ దనవారిని
పింపకుండుటయు, ఎక్కడ వడ్డికట్టి నాబాకీ పెంచు
నుండుటయుఁ జూచి, యూతనివిటు లాసగలేదని నేను
ల్లితిని. ఇక నేనీతని వలనుండి తప్పించుకొనుట ఎట్లు?
నా చిన్నచిన్న పగలితలంకే యమ్మివైచితిని. తెలిదండ్రు
కే నా బాధ్యత లేనప్పుడు, లోకములో నెవ్వరీనమయ
మున నాకుఁ దోడుపడి, నాయప్పు అడ్డుకొందురు?

"ఎట్టకేలకు, మొదలియారి యాజనుల విశేద
మయ్యెను. తన యప్పుచెల్లింపుమని యత్రఁడు మరల
నన్ను నిర్బంధించెను. నా వృత్తినాట జ్ఞాకము చేయఁ
గా, 'మీరే యాలోచించుకొండి!' యని యత్రఁడు
చెప్పివేసెను. కొన్నిదినములనుండి నన్నుఁ జూచుట కత్రని
ప్రేరణముచే నొకరిద్దఱు స్త్రీలు నాయనకువచ్చి, నాతో
మాటాడి పోవుచుండిరి. నా వలెనే మొదట దారిద్ర్య

మనుభవించి పిదప ధనికురాండ్రైన స్త్రీలమని వారెల్లఁ
గురువుని వారు చెప్పచువచ్చిరి. ఎట్లని నేఁ బ్రశ్నింపఁగా
మనసు కుదిరినప్పుడు మార్గములు తెలిసికొందువ యనియును,
నీతి దుర్నీతులు పట్టి భ్రమ యనియును, పాపముచేయని
మనుజులీ ప్రపంచమున మచ్చునకైనఁ గానరారనియును,
వారు వేదాంతోపన్యాసములు గావించిరి! వారి మాటల
సారమును, మొదలియారి యుద్దేశమును నా కిప్పుడు
విస్పష్టమయ్యెను: నాశీల మమ్ముకొనియైన నేను సొమ్ము
గడింపవలయునని!

"ఈసంగతి గ్రహించిన కొన్ని దినములవఱకును,
నాకు మొదలియారిమీఁదఁ జెప్ప నలవిగాని కోపము
జనించెను. నాబస కాగోజులలో తఱచు రాకుండుట
వలననే, వాని మరియాద నిలచినది! కాని, పట్టి కోపము

వలని ప్రయోజన మేమి? 'అమ్మా! మార్గము చూపుమం టిరి గాన, నాకుఁ దోఁచినపద్ధతి నే సూచించితిని. ఇక మీ యిష్టము! ఒకడు రెండుకోసులలో నాసౌఖ్యము కన్న, మీమాట దక్కఁగా!' అని యొకవాఁడు కఠినముగఁ బలికి, యతఁడు వెడలిపోయెను.

“నే నేమిచేయుదును? ఊరక వీనివలనఁ గోపించిన లాభ మేమి? ముం దేరీతిని దినములు గడిపెద ననుకొన్నను? వెంటనే యుపాధియు క్రమ గావలయును గదా! కాని, నేనెట్టి యిబ్బందులు పడవలసివచ్చినను, తుదకు ప్రాణములు కోలు పోయినను, ఒరులకు నామాన మర్పింప నొడంబడ లేదు!

౨

“సముద్రతీరమందలి వీథిలోని యొక పాకింటికి మొదలియా రంత నన్నుఁ గొనిపోయెను. అందొక గది నా కిచ్చి, వసువుస్త్రతిని పెట్టుపోసికొని, తన యిష్టము దీర్చివేయుమని నన్ను తొందర పెట్టెను. ఆయింటఁ దక్కిన గదులలో, వీఁడుచేర్చిన నావంటి బానిసలై మతి కొందఱు స్త్రీ లధమాధమవృత్తితో జీవనములు నిల్పుకొనుచున్నారు. అతి నీచమును, గుప్తభోజనమును నగు బ్రతుకనిన యెంతయో రోఁత కలిగినా వీరు బ్రతుకుచున్నారు! ఇట్టి కష్టజీవితముకంటె మృత్యువె మేలని యెంచుచున్నారు. కాని, యెన్నిరోగములతోఁ గృశించుచున్నను, ఎట్టి బాధలకు లోనగుచున్నను, మాయదైవము వారికి మృత్యువును బ్రసాదింపక, వారిపట్ల క్రౌర్యమును బూనియున్నాఁడు!

“ప్రాణము పోవుటకైన నేను సమ్మతింతును గాని, యిట్టి నీచవృత్తికి నే నొడంబడనని మొదలియారుతోఁ జెప్పివేసితిని. నేను చిన్నవాఁటనుండియు, అప్పములు మొదలగు నల్పాహారములు చేయుటయందు నాకు నేర్చితిని. నే జేసిన దోసె లతి రుచ్యములని కొనువారు పొగడుచుండుటచే, అప్పడు తినుబండారములు చేసి యమ్మి, దానివలన వచ్చిన లాభముతోఁ దన ఋణమిచ్చి వేయుదునని నేను మొదలియారుతో విన్నవించితిని. ఈ పద్ధతి వానికి మొదట బొత్తిగ నిష్టము గాకున్నను, నేను పట్టినపట్టు విడువకుండుటవలన, చేయునదేమియు లేక వాఁడు సమ్మతించెను. ఈ రెండు మూఁడు సంవ[త్స]రములనుండియు నేనదులనే కాపురముండి, దినుఁబం[డ] వస్తువులు చేసి యమ్ముచుఁ గాలక్షేపము చేయుచున్నా[ను]. చెప్పలండి యీహోటలునఁ గాక వేఱొక ప్రదేశమ[ున] నేను నివసించెడి. నాభయముల దక్కఁబెట్టుకొనుచు, బాకీ యిచ్చివేయుదునని నే నెంతచెప్పినను, మొదలి[యారు] సమ్మతింప లేదు. అందుకే నన్ని దినములు కుదర్చ లే[దు] యాతఁడు చెప్పివేసెను! అతని నిర్బంధములకు నేనెట్లో యోర్చుకొని, యీచటనే పనులు చేసికొని జీవిం[చు]చున్నాను.

“కాని, గాజుల దేవము భోజనములకుఁ జాల[క] నాకు వచ్చిన కొంచెము సొమ్మును ఎప్పటికప్పుడె [...] వాని చేతులలోఁ బోయవలయును! మిగిలిన బాకీ [...] చేయుమని యతఁడు నిరతము నన్ను బాధించుచుండు[ను]. మాకందఱికిని దా నేర్పఱచిన చెఱసాలవంటి యీయి[ంటి]కి మే మెన్నఁడును దాటిపోకుండ నిందు నౌకరులను గా[పు] పెట్టినాఁడు. అవసరమున దా నక్కడకు వచ్చి [...] జాడలు కనిపెట్టుచుండును. ఎక్కడికిఁ బోవుటకు[ను] ఏమిచేయుటకును, మాకు స్వతంత్రము లేదు! ప్రాణ[...] యను బంధములచే, బానిసలవలె మము బాములఁ బె[ట్టు]చున్నాఁడు! అంటి దిక్కులేని స్త్రీలకంటె మంది[...] నున్నానని నాకేమియు సంతోషము లేదు. మొదలియా[రు] లాభమునకై తనదేహము నమ్ముకొని గాసినొందెడి [...] యాఁడుకూఁతుండ్రై కష్టములు గనిపెట్టుచు, నాకన్ను[...] కాయులకాచినది, నీవను మొగ్గువాలేనది! దిక్కు[...] దానను; పరుల దుర్దశ నెట్టుఁ బాపఁగలను! మన[...] లోని దుఃఖము నణచివేయుటకై పార్కు-వేడుకల చూ[...] సీయుమని నేను ప్రతిదినమును వేఁడింపఁగా, ఈవాఁ[డు] మొదలియారు నన్నిటు కదలనిచ్చినాఁడు! నన్నిటు[...] గొనివచ్చి, ఏపనియో దక్కఁబెట్టుకొనుట [...] పోయి, తాను వచ్చువఱకు నిచటనే యుండుమని [...] కాజ నిచ్చి నన్నుఁ గనిపెట్టుటకే, అల్లదిగో, [...] బడెడి యీరెండవ వెట్టివాఁడు! నాయనా! ఈదురా[...] నిచేతఁ జిక్కుకొన్నాను! నాకేమి దిక్కు!” అనియా[...] గోలుగోలున నేడ్చి, మరల నాపాదముల కొఱఁగెను,

౨

"ఆగంతుకుఁడా! నేనేమి చేయఁగలను! పరదేశ ను మాటలకొలఁది రూపాయిలు ఖర్చుపెట్టిన యీపర ని బిడ్డను త్వరగ జేర్చవలసిన భాగ్యము నాకేల! పంపము విధిగ గ్రామము విడిచిపెట్టి పొత్రాలకు నాల్గ ము. ఇవతలి కష్టములక్కు కేఁగలఁబెట్టి ప్రాంగు యు, ఇంటికిపుడు నెన్నటికి వెత్తికొనసే లేఁదు! తృప్తిగా నాపూ ఉండవలెను" అని నాబిడ్డ ఇనా త్రి శాస్త్రులవారి హెచ్చరించుచు నాకు విం ద్యాభాషణము బాల్యమునుండియు విమర్శము! ఇందరిగ్రముః, ఏలా నాఁడుఁబోయిన తృప్తము నామె నుంచి పోయిన నాదారిని చేతులోనుడని తెలఁగ, లోనుండి యొకరూపాయతీసి, 'కావేరమ్మా! ఇది నాము. దైవము నీకు తోడుచేసికొందురే!" యని ది యామె గ్గఁ బసైచి, చేతికందుకొని, పయ య పాగింపఁ బూనఁగా "అన్నా, అన్నా! నా కీపా ము! అదిగో రాముపిచ్చెంచ్చుచే మొదలియారినుండి ప్పింపనా! నామానప్రాణములను కాఁడి యాపహ మన్నాఁ! నీవు కాకున్న నింకనాకు దిక్కెవ్వరు! ఏమి !" అని దుఃఖాచేతతో నా యొంటిన నా ముంగల క్షణించెను,

"నేనేమిచేయుదు' అనపోయుచుండెను నే నీయబల గాచుట! దీని దారిద్ర్యము దరిలేనిది! దీని వృత్త ము పండేహోన్నతమైనది! కనులఁకఁ గనఁబడువారల తెల క్షుగకుంగ నాప్యాకితరము! ఐనను, నేను దీని రక్షింప ముకరమైన ప్రయత్నింపవలదా! ఒకవేళ, నా స్వల్ప సాహాయ్యముననే యిది తెప్పరిలఁగలదేమో! మనపరిస్థితు భాగసూత్రమును పరోపకారకార్యములు బంధుకావల దా! పరులను ప్రకృతిపు విపత్తునుండి తప్పింపఁ బూన యుఁడు నే కాని, మనము తీరక యగుడుటయునా ధర్మకార్య ను నిర్లిప్తివేయుట యేమి న్యాయము!

"ఇంతలో నా యా పురుషుఁడు సమ్ముఖమున నిల్చెను. తనిఁజూచి కావేరి గజగజ వణకెను. "అన్నా, నన్నుఁ

జేయి విడిచెదవా! ఈ కటికవానికి నన్ను బలియిచ్చె దవా!" అని దుర్భర విషాదమున నామె పురల పురల మొఱలిడెను. దాని దీనాలాపములు నాహృదయమును నీరుచేసెను. ఇట్టి యాపన్నులను గాచుట కుపకరింపని నావిద్యాధనములు వ్యర్థములుగదా! ఈ యబలను గాచు నని నే నొక్క గుటికలోన నిశ్చయించుకొంటిని. నా కేమి వాటిల్లినను, ఈ యసహాయను చేపట్టినవాఁడే క్రోధి, నాజీవితమును సార్థకపఱచుకొందును!

౩

మొదలియారు, చేటికయును మమ్ముఁ గలసికొను నప్పటికి, కావేరి నా చేయి వదలక చెంగున మసకుచుం డెను తనచేతఁ బట్టుకొని నాప్రక్క నిలుచుండెను. భయకంపిత యగు నాకోమలికేహమున ముచ్చెమటలను పోసెను. సంధ్యాకాలపు సూర్యకిరణము లాకుంటి తెమ్మెర నీయందలి ఘర్మబిందువులను, క్రొత్తకెంపుల కాంతు లతోఁ దళుక్తొత్తఁ జేయుచుండెను. "నీకు వచ్చిన భయ ము లేదు లే!" అని నే నాయబల నూరడించి, మొదలి యారితోఁ బ్రసంగమునకు దొరఁకొంటిని. సాయంకాల యుమగు చుండుటవలన పండలిములు పొలమునుండి వెడలి పోసాగితిమి. అతని మాటలనుబట్టి కావేరి వాని కేమాఱు

దూషాలు శాకిపడినది. ఆమె నా చెల్లెలనియును, దానిబుగ్గము నే చెల్లగఁ దీర్చుకొందుననియును, నేను వానితోఁ జెప్పితిని. లోపలికేగు త్రోవఁగా, మీఁక మరి ములు కొనిపెట్టుమని భాగ్య నాకిచ్చిన నూరురూపాయల నోటు అందుఁ గానవచ్చెను. అదితీసి వానిచేతినుంచి ఇది దాని యప్పు మొదటివాయిదా; చెల్లెపోయ్యెనియును, త్వరితముగ నే తక్కినవన్ని పంపుదుననియును జెప్పి, ముద్రితమైన నా చిరునామా వానికిచ్చితిని. అతఁడది మూచుకొని సంతోషముతో నాపురము నంగీకరించుటకు మారుగ, తన తప్పు తీరుపలేక బాధయము లేదని గ్రహించి మజ్ఞంత లేచి, మెడగ గట్టి పట్టించి, తనసొమ్మంతయు కింద నే చెల్లించఁదగాని యూరకుండినని చెప్పుదనని, చీర చెంగుతో నా చేతిమీద తనపై ఘుఁఘలాగెను. "అయ్యో! అన్నా!" అని గూకోపతి కేక కొంగు తప్పించుకొని, నా దెస కదుగిడెను—"సన్ను విడిచి పోదు నోర్మూసుము!" అని యూగ్రహము డెంత భయకంపితయైన యాస్త్రీకరము నొడిసిపట్టెను. కోపోద్రేకమందిన నా చేతి బెత్తమంతె

వాని పెన్నుమీఁదికి దుమికి, ఎదుటిస్థలపు గోడ మీఁద ప్రతిధ్వనిఁ గావించెను! ఒక నిముసములో మా యుద్ధ చేష్టలు కలసెను. చుట్టును మూఁగిన గుంపును వెడలఁగొట్టి, రక్షకభటుఁడొకఁడు మమ్మిరువుర నంత విడఁదీసెను—అదుష్టుఁడు నా సోదరిని కులటాలయమున బలాత్కారముగఁ గొనిపోవుచున్నాఁడని నా ... భార్యను తనయింటికిఁ దీసికొనిపోవుచున్నానని ... యూరి జవాబు. బ్రాహ్మణాంగనయును తో నా ... పతి గెట్టుటను గూర్చి యాచావి యడ్డుపవాలు! ... నుండి చివాలున నేఁతు బెల్లకాకితముదీసి, ... దాని రెండింటిక్రిందఁ జింపి, పదుపున్న త్రిల్లోనికి దౌర్జన్యమునఁ గొని పోవు నీచుండని సుఁడి తప్పించి సోదరుని కశేము చేయుమని రక్షకాలయాధిపతికి పత్రము వ్రాసి, కావేరిచే నందు చేవ్రాలు చేయించి ... మ గ్గొని రక్షకభటాలయమునకుఁ గొనిపో... యూ పోలీసువాని గోరితిని.

౧౦

అతఁడదినంతే యింటికి దాగి తీయుచుం... మేమును వానితో నడచిపోతిమి. వెంటనేయుంకో... కీయూబని యుద్ధని రక్షకభటులచేత నుంచితిమి ... ఆదినము పెద్దయుద్యోగి యింటికి తనిఖీకి వచ్చియుం... చేత, మా సంగతి యెప్పటికిని విచారణమునకు రా లేదు ... రక్షకభటులు మమ్మందఱిని గాచుచుండిరి. ... బలు పోరుల, మొండిలియూరు భటులతో ... నెట్టుచూ, తనపంతము పట్టుదను ధైర్యముగ మా... మీపము దువ్వుచుండెను. మేమందఱుమును విద్యు... వెలుఁగునఁ గూర్చుండి, ఎన్నటికి దొరగారి తనిఖీ... ప్రమై, మాతనిఖీ యూరంభముగునా యని నిరీక్షించు... టిమి.

ఎట్టకేలకు, పెద్దదొర సరీకు మూఁపు ... మరెయ్యెను. భటులలో కదలిక గలిగెను. కాలవ... మేమియుఁ గాకుండ, చిన్న యుద్యోగితో నేను ప్ర... సింపవలెనని ముందు నిలువఁబడితిని. వెడలిపోవు... దొరగారిమోము, విద్యుద్దీపమున వెలుఁగు నాము... మీఁద నంతి ప్రసరించెను. ఆయన చెవులో ... వట్టు కానవచ్చెను—కాని, మాపని యూయనతోఁ... చిన్న యుద్యోగితో వనుటచేత నే నూరకుంటిని. ముందుకు నాలుగడుగులువేసిన పెద్దయధికారి వా...

, నా ముఖమును శోధించి, నా జెబ్బమీఁద చేయి “నీవుటోయి పరబ్రహ్మము పంతులా!” అని హెచ్చ ను. “పరాంకుశేమపిళ్లా!” యని నేనొక గంతువేసి కరచ్ఛర్యమును జేసితిని. చిన్నవాఁడు కళాశాలలో ఖోధ్యాయుఁడైన పరాంకుశే యిపుడు బుగ్గమీస పెంచి, కావుకుఁ బిల్లినట్లే గానవచ్చెను! ఎంతి స్టము వారిది! అతఁ డిపుడు రక్షకశాఖలో నొక యుద్యోగి. నా సమాచారము స్నేహితునికి హాముగఁ దెలిపి వానికి పిడల్ప లొనరించితిని. ఎప్పు ను విడ్చలిపోవునా, స్థానికోద్యోగి మాసంగతి యెప్పు మర్పించునా యని నే ముక్కుపుటాలు నుంటిని. మయేనా నీచెల్లెలు పంతులా!” అని యాతఁడు కిని సమీపించి, “అమ్మా! పసికిల్లవగు నీకే నా యింత పెంచినది!” యని పలికి, “సుబ్బల్యార్! నీవే నా ఇంత సితివి!” అని నానిని సంబోధించెను. “అది కాదండి!” చిఱునవ్వుతో మొదలియారు దొరగారి మంచముపైన గోని, యాయనతో సంభాషింప నభిలషించెను.

సెలవుములతో నిండిన వర్షాకాలపు మేఘము చేమును గమ్మి గర్జించుచుంటిని, కోపాద్రిక్తముగు నా కోర్కె ముఖము మఱికెలంపడ, “రండిలరా యాఁడా! మాఱుము చెప్పినను నీకు బుద్ధిరాకున్నదే!” అని వే సెంకి, చేతిమన్న వెంకటగాను శైత్యముతో టితూతు చేతిమలిగట్టు ఖంగున ప్రోఁగునట్టు వేసి మాబ్రహ్మమును రాత్రి లాకప్పులోనుంచి, తెల్లవార స్టేషను మోద్ద కీసు పెట్టు!” అని తన తాబేదారున కువోపని, నావైపునకుఁ దిరిగి, “పరబ్రహ్మము లా! నీవు నీచెల్లెలికి నేటిరాత్రి మాయిల్లు విడిది. సుకు కేసులో సాక్ష్యముకాఁగానే, నీవు విల్లిపో ను. పట్టిపు ఉద్యోగినగు నీ సాక్ష్యము వెంటనే గ్రహింకుము లే!” అని కొరచెప్పి, మమ్మునాతని టారుగాఁ గొనిపోవ నుండెక్కెను. కాని, కొన్ని ...ను బంధించుబదే, నే నావాఁడే రెయిలులో లెవంచెప్పి, మొత్తముపై నా కీయఁగను చేయుట: మొదలియారుతోఁ గొన్ని మాటలాడ చేసితిని. ఆ దుష్టునితో నింక ప్రసంగము చేయు వలదని నామిత్రుఁడు వారించుచున్నను, నేను మొదలియారిని సమీపించితిని. ఇపు డాతఁడు సిగ్గుతో దిగియున్నాఁడు! తనకును కావేరికిని సంబంధించిన కాకితములన్నియు వాఁడు నాముందు పైచి, “ఇవి యన్నియు చెల్లచేసి యిచ్చెదను. మా రిద్దఱు కిచ్చెదనని మూఁడు

రూపాయిలు నా కిప్పించండి. ఇకముందు కావేరికి నాకు నెట్టి తగాదాలు నుండవు!” అని మొదలియారు చెప్పిచేసిన ఆ దురాగ్రహితో రాజీ లేదనియు, అట్టి వారలను క్రమముగ శిక్షింపించుటయే తోడి ప్రభుత్వోద్యోగినగు నాకుఁ గర్తవ్యమనియు, పరాంకుశముపిళ్ల హెచ్చరించుచున్నను, నా మోహాంధముచే నా మనసు మరలి, మొదలియారితోడి సంధి కొడంబడితిని. ముందు బుద్ధిగలిగి మసలెదనని వాగ్దానముచేసిన మొదలియారంతి నానమ్మతిని విడుదలయయ్యెను. అన్నచెల్లెల మిరువురమును పిళ్లగారికి కృతజ్ఞతాపూర్వకవందనము లర్పించి, అపుడే బెజవాడ నుండి యుత్తరాదిరెయిలు బండిలోఁ గూర్చుంటిమి.

౧౧

రెయిలందుటకును, పైపెట్టెమీఁద పడకకు తావు దొరకుటకును నేను సంతోషించి, నాఁటిసంగతులు విమర్శనము చేసికొనుచుంటిని. కావేరియు కొందఱు స్త్రీలును

నుమత్సందేశము

మల్లాది సూర్యనారాయణశాస్త్రి గారు

వైఁడిలే డెందైనఁ గలదా?-పాప మట్టులు పండె నవ్వకు
తన్ను నంపితిఁ దగనిమా టని-తమ్ము నంపితి నాఁటిమాటలు
మఱచిపొమ్మని చెప్పుమా,
రఘునాయకునితో - తరలి రమ్మని చెప్పుమా!

భీతి విరహము నింద దుస్థితి-పీల్చి పీలిచి పిప్పిచేయఁగ
శోక మొక్కటె తోడు గాఁగ న-శోకవృక్షముక్రింద నుంటిని
వేగపడు మని చెప్పుమా,
కరుణాకరునితో - సాగి రమ్మని చెప్పుమా!

తిండికిని నిద్రకును దూరయి-దిక్కుమాలిన యాఘటంబునఁ
గదలఁ జూచిన ప్రాణముల నుం-గరము గని నిలఁబెట్టు నావెస
తప్పు లేదని చెప్పుమా,
నా ప్రాణవిభుతో - తత్త్వ మంతయుఁ జెప్పుమా!

శివునివి ల్లవలీలగాఁ గొని-ఘటికలోపల విఱిచివేసిన
వీరు నాఆవప్రాణమై యడ-విం జరించిన వీరమూనిని
శోకమూర్తిని చూడుమా,
ఆశౌర్యనిధితో - చూచినట్టులు చెప్పుమా!

లేడి కావలె నన్న యంతనె-లేచి వెడలెను ప్రాణనాయకు
నాఁటి నవ్వుమొగంబు మనమున-నాటియున్నది జీవితాశకు
మూలమై యని చెప్పుమా,
ఆప్రేమనిధితో - ముందరే యిది చెప్పుమా!

కొంగు మెడ కురిపోసుకొని యొక-గుక్కఁడైతే వినుతు నైనను
ప్రాణహానికి సాహసింపక-బ్రతికితిని పదినెల్లు నిన్నఁ గను
నాసతోవని చెప్పుమా,
దుఃఖానలంబున - కాఁగలేనని చెప్పుమా!

౧

ఆ నాడు నేనాఫీసుకు వెళ్లలేదు. తల దిమ్ముగా నుండుటచే కచేరీ పనిమాని యింటనే కూర్చుండి 'శశిరేఖ'ను జదువు చుంటిని. శశిరేఖ విచిత్రాభిప్రాయములకు నిలయమగు గ్రంథమనియు, నొకసారి దానిని చదివి యుద్దేశమును దెలుపుమనియు నాకొక స్నేహితు డిచ్చెను. నవీనగ్రంథములయందు నాకు గల యభిరుచి చేతను స్నేహితుని మాట యందు గల గౌరవము చేతను నేనా పుస్తకమును దీక్షతో జదువు చుంటిని. సాయంకాల మూడు గంట లైనది. భానుమూర్తి మేఘాచ్ఛాదితు డగుటచే దినకాంతి యప్పటికపుడే చాలవరకు తరిగియున్నను నాకా సంగతియే గోచరించలేదు. నా సంగతి గ్రహించినసరసమ్మ హ్యారీకేనులాంతరు వెలిగించి తెచ్చి బల్లపై పెట్టి 'బాబూ మందుకు వేళయింది. పుచ్చుకో; ఇల్లా చదివితే తల దిమ్ము మరింత హెచ్చవుతుంది.' అనుచు లోనికిపోయి అవున్సుగ్లాసును, మందుసీసా యును గొనివచ్చి నాముందిడెను. ఆమాటలు వినిపిం చినంతనే నేను మరల మామూలు ప్రపంచములోనికి వచ్చితిని. శశిరేఖను సుందర రావున కొక్కడికే వదలుట మంచిదని యెంచి పుస్తకమును బల్లపైపెట్టి మందు పుచ్చుకొని సిగరెట్టు వెలిగించి యీజీచెయిరులో కూర్చుంటిని. నామన మనేక విషయముల పోవుచుండెను. క్లబ్బునకు పోవలె ననుకొంటిని. కాని తుంపరలు పడుచు, గాలిబలిష్ఠముగ వీచుచుండుటచే నచ్చటనే కూర్చుంటిని.

'బాబూ! యీపూట అన్నంలోకి ఏం చేయమంటావు? ఇంట్లో దొండకాయలున్నాయి. అరిటికాయలు పొద్దున్నయింది. చారు పెడతాను. మధ్యాహ్నంచేసిన పెరుగుపచ్చడి వుంది.' అని చెప్పుచు సరసమ్మ మరలివచ్చెను.

'నీయిష్టం వచ్చింది చెయ్యమని చెప్పానుగదా? ఎందుకు ఘడీఘడీకీ అడగడం? నువ్వు ఏంచేసినా అమృతం లాగ వుంటుంది.

చేత నీకెప్పుడూ ఏమీ చెప్పడం మానాను. చేసినా సరే......అయితే నేనడిగింది చెప్ప ...? " అని నేనంటిని.

"బాబూ! యీపూట అన్నంలోకి ఏం చేయమంటావు?"

'నాయనా ఆమాట యెత్తొద్దు. నేనెవరినైతే నీకేం? ఈసంసార సముద్రంలో యాత్ర చేస్తూన్న మనం యీవొడ్డుకుకొట్టుకొచ్చాం. నేను నీసహాయం కోరాను. నీవిచ్చావు. నీ సహాయం నిలబెట్టుకొని అందుకు తగినట్టుగా వుండడానికి ప్రయత్నిస్తున్నాను. భగవంతుడు నాకావిషయంలో సహాయం చేస్తే చాలును' అని నరసమ్మ వెడలిపోయెను.

'జీతము లేకుండా, పూర్వ పరిచయమైనా లేకుండా ఎందుకు మరిమాయింట్లో చాకిరీ చేయడం?' అని నేనంటిని.

'నేను డబ్బుకోరి మీయింటికి రాలేదు.'

'మరి?'

'నీ మంచితనం చూసి మీయింటికి వచ్చాను. నీవు సద్ధర్ముడవని నేనెరుగుదును. నిన్ను, నమ్ముకుంటే నన్నింత మన్ను చేస్తావని నానమ్మకము.'

'నేను శాశ్వతమా? దీపముండగా యిల్లు చక్కబెట్టుకోవాలి. రెండు రెక్కలూ చల్లగా వున్నప్పుడే పదిరాళ్లు పోగు చేసుకో. ముసలిదానవై కాళ్లుచేతులూ వుడిగిన కాలంలో నిన్నెవ్వరూ ఆదరించరు.'

'పిచ్చివాడా! ఈ ఆలోచన లేమిటి? నీ జాగ్రత్తగాని, నీగడుసు దనంగాని చివరకు పనికిరావు. అంతా భగవదిచ్ఛ. ఈ అనవసర ప్రసంగాలతో ఆలోచన లెందుకు? పొద్దుపోకింది. పెందలాడే మడికట్టుకుని వంటచేస్తాను. ఎక్కడికైనా వెళ్లి టీ తాగిరాకు' అని లోనికి పోయెను.

౨

నరసమ్మ విషయము నాకు మిక్కిలి ఆశ్చర్యకరముగా నుండెను. మనిషి చాలా నల్లగాను, అందవికారముగాను ఉన్నది. అంత కళావిహీనమైన నలుపును నేనెన్నడును జూచి యుండలేదు. ఆమె మొదటమాయింటికి వచ్చినప్పుడెదుటనుండి యువతులకు బోయి నచాలు నసిసించెను. కాని కష్టములును, తీరని దుఃఖములును ఆమె ముఖముపై యెన్నటికిని చెరిగిపోని చిహ్నములను గల్పించి యొక్కసారి చూచినంతనే చూపరుల రాతి

గుండెలను సైతము గరగింప జాలియుండెను. అందుచేతనే అపరిచితురాలగు నామె వచ్చి మీా యింట నూడిగము చేయుచుందుననమాఱు మాటాడలేక సరే యని యూరకుంటిని.

నరసమ్మవచ్చిన కొలది దినములకే నాకు జీతము వృద్ధియయ్యెను. పిల్లలకై తపించుచున్న నాభార్య గర్భవతియయ్యెను. ఒకరోజు గడచిన కొలదిని నరసమ్మ సుగుణము లొక్కొకటిగ బయల్పడ జొచ్చెను. ఆమె రాకను మొదట నిరసించిన నాభార్య కూడ ఆమె యందు మిక్కిలి యభిమానురాలయి ప్రతిపని యందు నామె సలహాను గైకొనుచుండెను. వచ్చిన రెండుమూడు మాసములకే నరసమ్మ మాయింటిలో సర్వాధికారమును వహించెను. గృహనిర్వహణభార మంతయును ఆమె పై బడెను. భారము హెచ్చిన కొలదిని ఆమె మిక్కిలి వినయవిధేయతలతో మెలగుచు, చూచువారందరును 'ఇతనెంత అదృష్టవంతుడమ్మా! ఎంతడబ్బిచ్చినా దొరకని మనిషి. అయాచితంగా వచ్చింది' అని యనునట్లు మెలగుచుండెను. ఆమె యెంత చనవుగానున్నను, మేమెంత ప్రతిమాలినను తనయుదంతమును మాత్రము మాకు జెప్పలేదు.

నరసమ్మ లోనికి వెళ్లిన యనంతరము ఆమె యెవరు? ఈఋణానుబంధమేమి? ఈమె చరిత్ర యింతగూఢముగ నుండుటకు గతమేమి? యను నాలోచనాతరంగములలో మునిగి ఎంతసేపు కూర్చుంటినో తెలియదు. అపుడొక సన్యాసివచ్చి 'నాయనా! యీపూటకు భో

నం పెట్టిస్తావా?' అని యడిగెను.

'సరే' యని యతనితోచెప్పి లోని కే నరసమ్మ కాసంగతి యెరిగించివచ్చి కుర్చీల కూర్చుంటిని.

ఆ సన్యాసివంక మరి నేను జూడలేది అతడు పదినిముసము లట్లే నిలిచియుండి యెదు టనున్న కుర్చీపై కూర్చుండెను. అతని చర నాకాశ్చర్య మయ్యెను. ఒక సిగరెట్టును వె గించి అతనివంక చూచుచు గూర్చుండ

'నీ పేరేమి?' అని యతడు నన్నడిగెన

'కామేశ్వరరావు.'

'మీా యింటి పేరు?'

'వేమూరివారు.'

‘మీా దేవూరు?’

‘కృష్ణాజిల్లా భీమవరం.’

‘ఇక్కడేమి చేస్తున్నావు?’

నెక్కువుంటెంటు బ్రాంచీలో నూట యగనైరూపాయిా లిస్తున్నారు.’

‘మీానాన్నగా రెక్కడున్నారు?’

‘మానాన్న మా అమ్మకూడా లేరు’.

మీాపినతండ్రు లెవరైనా వున్నారా?’

‘ఒకాయన వుండేవారు. ఆయన చెన్నపట్టణంలో వకీలుగా వుండి చనిపోయారు.’

‘ఆయనపిల్లలు భార్యయో?’

‘ఆయన భార్యను వదిలేశాడు. పిల్లలు లేరు. భార్య కొంతకాలం పుట్టింటివద్దే వుండేది. తరువాత జబ్బుచేసి చచ్చిపోయింది.’ అని తలపైకెత్తి చూచితిని. సన్యాసి కేవలము సన్యాసి కాడు. అతని ముఖమున పాండిత్యగరిమ తాండవమాడుచుండెను.

‘మీారు పూర్వాశ్రమమున నెవరు?’

‘ఎవరైన నేమి నాయనా? ఒక పాపిని. జ్ఞానార్థినై పూర్వార్జిత పాతకనాశనమునకై దేశముల దిరుగాడుచుంటిని.’

‘ఈ యాత్ర చేయుటవలన మీా యుద్దేశమేమి?’

‘ఈమహావిశ్వమున లీనమైయున్న శక్తిస్వరూపమును గనుగొను నాసతో సేతుహిమాచల పర్యంతమును దిరుగుచున్నాను. మీవంటి సత్పురుషు లాదరించిన భుజింతును. లేదా రోజులవెంట నీళ్లే నిరాహారము చేయుచుందును.’

‘మీారు సంపన్నులవలె జూపట్టుచున్నారు. సన్యాసులై తిరుగుటేల?’

“పాపక్షయమున కని చెప్పలేదా?”

నే నతనివంక జూచితిని. కాని ఆచూపులందుగల గాంభీర్యము, ఓర్పు,దుఃఖము ఒక్కమారుగా నాదృష్టిని మిరుమిట్లు గొల్పెను. వెంటనే అవనతముఖుడనైతిని. ‘వంటైనది బాబూ, ఆసన్యాసిని లెమ్మని చెప్పుము ఆతని నాదరించి నీవు భోజనము చేయుము.’అని నరసమ్మ లోనుంచి యనెను. ఆమె మాట విని సన్యాసి పరధ్యానముగ గూర్చుండెను. అతనికి పూర్వస్మృతి యేదో వచ్చినటుల నాలోచింపదొడంగెను. నేను చెప్పినది యతనికి దెలియుట లేదు.

3

పీటవేసి, చెంబుతో మంచినీళ్లుంచి సన్యాసిని భోజనమునకు గూర్చుండబెట్టితిని. నరసమ్మ వడ్డించుచుండెను. సన్యాసి మాట్లాడకుండ భుజించుచుండెను. భోజనసమయమున నతనికి మౌనవ్రతమున్న దేమో యని నే ననుకొంటిని. సగము భోజనమైనది. అపుడతడు తలపైకెత్తి నరసమ్మ వంక జూచి

‘పలచన దేమైన నున్నదా?’ యని యడిగెను.

‘చారున్నది.’

'నీహస్తము అమృతహస్తము. పదార్థములు చాలాబాగున్నవి. ఇతడు నీకేమవును?'

నరసమ్మ మాట్లాడలేదు. అతని ప్రశ్న నాకుగూడ అనవసర మనిపించెను. ఆ మాట విని నరసమ్మ తెల్లబోయి నిలుచుండెను.

'నీవిప్పుడిల్లాలవున్నావేమి?' అని యతడనెను.

నరసమ్మ మరింత తెల్లబోయెను. కాని ధైర్యము గలదగుటచే

'నే నెప్పుడూ యింతే' అని యన్నది.

'కాదు నాకు కేరళములో అభ్యాసమున్నది. నీపూర్వచరిత్ర చెప్పగలను.'

'తెలిస్తే నన్నన్ని ప్రశ్నలేశాశేం?' అని అన్నా నేను.

'నీవు నిజం చెపుతావో చెప్పవో అని చూశాను. అల్లాగే యిక్కడా అడిగాను. నిజం రావటము లేదు.'

ఆ మాటలు నాకాశ్చర్యమును గలిగించెను. నిజముగ నితని కామె సంగతులు తెలియును. చెప్పిన బాగుండు ననుకొంటిని. అది మంచిదియో చెడ్డదియో? చెడ్డదైన తెలిసికొనకుండుట భావ్యముకాదా? యని యనుకొనుచుంటిలో

'నీవు చాలగుణవంతురాలవు. నీచరిత్ర చెప్పకొనుటకు నీ వేల సిగ్గు పడవలెను?' అని సన్యాసి నరసమ్మతో ననెను. నరసమ్మ నిలు

వున నీరైపోయి గోడకు జేర్లబడి
యుండెను. ఆమె ముఖము చూచి న
నాకు విచారము కలిగెను. ఈ సన్యాసి
మనస్సు నొప్పించవలెనని నాకాగ్రహ
కూడ వచ్చెను.

'అయ్యా' యీ దీనురాలి జీవితం
ఖాంధకారములో పడి స్మృతి పథానికి రా
డా పోవలసిందే. దానిని మళ్లీ మళ్లీ తవ్వి
స్రవంతిని ప్రవహింపజేయడ మేల? మీ
తైనా పుణ్యముంటుంది. దానిని తవ్వ
అదంతా నేను మరచి పోయాను.'

'నువ్వు మరవ్వచ్చును. ప్రపంచము
వకూడదు. మరచిందా వాళ్ల మార్గ
వశిస్తుంది.' అని ఆయన అనుటతోడనే నరస
చరిత్ర వినవలెనని నాకు కుతూహలము వె

ను. అతను చెప్పదలచినది మంచిదే యని
ం నిశ్చయమగుటచే అతనిని బలవంతము
తిని. నరసమ్మకు మాత్రము సుతరామూ
ష్టము లేదు. నేను బలవంతము చేయుగా
ముగా సన్యాసి యిట్లనెను.

'నాయనా! యీవిడ నరసమ్మగారు. ఒక
న్నుల యింటి ఆడపడుచు. చిన్నప్పటి
డీ మహైశ్వర్యంలో పెరిగింది. తల్లిదండ్రు
కొక్కర్తే కుమార్తె అవడంచేత తిరిగి తిరిగి
న్యే చదువుకుంటున్న ఒకకుర్రవాడి కిచ్చి
్లి చేశారు కట్నాలు, కానుకలు పుష్క
గా దోచిపెట్టారు. మనుష్యులు చేయవల
దంతా చేశారు. కాని తానొకటి తలిస్తే
వం వొకటి తలుస్తాడు. అతడు ప్లీడరీ చదివి
న్న పట్నంలో బల్లకట్టాడు. అక్కడ చెడు
వాసాలు, తాగుడు, ముండలు లావుగా
బ్బాయి పెళ్లామంటే గిట్టేది కాదు. రాజుని
ాసిన కళ్లకి మొగడిని మొత్త బుద్ధివేసింది.
ని యీపిల్ల ఓర్పుతో చాలా కాలం పడ్డది.
ట్టినా, తిట్టినా, తిండిపెట్టినా పెట్టకపోయినా
రుకుంది.'

'మంచివాడే! మాపింతండ్రి లాటివాడే!
ధవ చదువు ఎందుకు తగలెయ్యను చదివారు'
ని నేను రోషముతో నంటిని. నాకు విచా
ము మెండుగా నుండెను. నరసమ్మకుమాత్ర
ా మాటలు కష్టముగా దోచెను.

'అయ్యో! నావల్ల తప్పులుండెడివి. అం
వలన ఆయన నన్ను దండించే వారు.
యన తూస్యహృదయులు కారు.'

సన్యాసి ఆమాటలు విని కోపారుణ లో
చను డయ్యెను. 'కాలేం? చిన్న పిల్లవు
కావూ నువ్వప్పుడు? తనకున్న తెలివితేటలు
నీవద్ద పంచవని తెలుసుకోవద్దూ? నీ వల్లతప్పు
లుంటే దిద్దుకోవాలి. అంతే కాని కేవలంపశు
వులా ప్రవర్తిస్తాడా? ఇరవైయ్యేళ్లు దాటిన
వాడు తలచి చేసినట్లు ముక్కుపచ్చ లారని
పదహారేళ్లపిల్ల ఎల్లా చెయ్యగలదనిఆలోచించు
కోవద్దూ?' అని సన్యాసి చాలాకోపంతో
అన్నాడు. అతని వాదనచూస్తే నాకుకూడ
కోపము వచ్చినది.

'ఆలోచించేచేశారు. ఎన్నిసార్లో చెప్పారు.
వారితప్పులేదు. నాదేతప్పు. వారికి తగిన
భార్యనుగాను నేను' అని నరసమ్మ రుద్ధకంఠ
ముతో ననబోవుచుండ

'ఆ మాట నిజం. ఏగ్దుఃజకి దున్నపో
తునుకట్టడం వంటిది మీదాంపత్యం. నిర్భాగ్యు
డికి నిక్షేపమేమిటి? నిన్నెన్ని విధాల హింసిం
చాలో అన్ని విధాల హింసించ లేదూ! కొరడా
లతో కొట్టలేదు? గదిలోపెట్టి తాళంవేసి కఠిన
శిక్ష వాళ్లకు చేసినట్లు ముంతతో నీళ్లుచిప్పలో
అన్నంపెట్టలేదూ? ఒకమారు కట్టెపుల్ల పుచ్చు
కొనికొడితే నీబుర్ర బద్దలయింది జ్ఞాపకంవుందా?
అప్పుడు డాక్టరుతో యేమన్నావూ? పుల్ల
అటకమీదనుంచి జారిపడిందని కాదూ
చెప్పావు?—'

నా కామాటలు వినినంతనే హృదయ
స్పందనము తీవరించినది. చెవులవెంట హోరు

బయలుదేరినది. ఆగ్రహముతో కూడిన ఒక మోస్తరు ఆవేశ మంకురించెను. 'మహానుభావా! యీ చదువుకున్నవాళ్లు చేసే చేతలన్నీ యిల్లాగే వుంటున్నాయండీ' అని నేను అప్రయత్నముగా నంటిని.

'అందరూ అంతేనా? నాయనా? కాదు కొన్ని వున్నాయి పండితపశువులు. ఇవన్నీ వాటిచర్యలు. ఒళ్లువాచిన పల్లెటూరివారుతమ పిల్లలకు విద్యాధికు లగు మగలు కావలె నని వెదకి వారి పుట్టుపూర్వోత్తరముల నారయక చేసిన సంబంధము లిట్టివి. ఒళ్లాగుల్లే; ఇల్లాగుల్లే. అమాయిక లగు ఆడపిల్లలిది అనుభవం అంతా. రాత్రింబగళ్లను సుఖస్వప్నముల వలె గడపవలసిన కాలంలో జీవితం దుఃఖభాజనమై దుర్భరమైపోవును. అకాలజరత్వమును, మృత్యువును వారిపా లగును.'

నా కామాట లన్నీ నిజంగా కనుపించెను. ఎక్కడ చూచినను ఇట్టి యుదంతములే. "అవును. స్వామీ, అవును. ఇట్టివారి నెందరినో మనం చూస్తున్నాము" అని నే నంటిని.

"అయ్యా! నేను కురూపిని. నా రూపమును బట్టి సహజముగ దయామయుడగు నా ప్రభువు నన్నట్లాదరించెను. ఏవిధంగా చూచి నా నాథ ర్తకు నేనుతగను. నేనుపాపిని. అందుచేత నేఅట్టివారునాకు దక్కలేదు.లోపమంతా నాదే" అనినరసమ్మయనెను. మగనిపై యామెకుగల యభిమానము నా కాశ్చర్యమయ్యెను. అంత సన్యాసి మరల ఇట్లనెను.

"కాదు; ఎన్నటికీ కాదు. నీ నిర్మల
నడవడి, నీయౌదార్యం, నీధైర్యం ఇప్పటికీఆయ
యందు మూర్తీభవించి కనిపించును. ఒకనా
నీభర్త క్రుద్ధుడై పక్కపై పడుకున్న నీపీ
చేయివేసి దెస్డెమోనాను ఒథెల్లో చంపిన
చంపుతానని నొక్కలేదూ? నీవు కుయ్యి
అయినా అన్నావా? ఎవరితోనైనాచెప్పా
ఉరుములు అట్టహాసంగా వురుముతూ భ
భోంతరాళాల కొకటే ధారగా వర్షిస్తో
నిన్న వతలికిగెంటి రెండుగోజులింట్లోకి రాని
లేదు. జ్ఞాపకమేనా, నీకు? నీ మగడు మ
వాడా? అతనిపకు చెపితే నీకు మన
ముండదాయేం?"

"అయ్యో! నా అవివేకంవల్ల ఆయ
పిచ్చెత్తించేశాను. లేకపోతే చదువుకున్న వా
పదిమందిలో తిరిగేవారు, అనేక మంది
తిరిగేవారు అల్లా చేస్తారా? ఆయన్ని అ
లాభ మేమిటి?"

"అవును, ఆయన్ని అన్న లాభం లే
ఇల్లా ఆడవాన్ని మగవాడు పశిక్షిస్తే వు
కునే సంఘాన్ని అనాలి" అని నేనంటిని.

"అది తప్పు. మనసంఘంలో ఆడవాని
అగ్రస్థానం వుంది. అక్కడక్కడ అప్పుడప్పు
అన్యాయం జరుగుచున్న మాట నిజమే క
అది అరుదు" అని నరసమ్మయనెను.

"అరుదుగానైనా సరే విద్యాధికుల
వుండడము తప్పు. నిన్ను ఆయన అల్లా చే
డమేమిటి? సుఖంగా పెరిగిన దానవు.

టి పుట్టి కలయింట పడ్డదానికి నీకీ అవస్థ
ుటి ?" అని నేనంటిని.

"నాయనా! యీపిల్ల పడరాని కష్టాలు
ు. చివరకు మగడు వదిలేస్తే పుట్టింటికి
కు వెళ్లారు. కాని అక్కడ తల్లి దండ్రుల
ుం చూడలేక ఎవరో యాత్రికులతో
ాలు చేరింది. దోవలో మశూచికంపడి
ాపం నాశనం అయి యీవికృతరూపం
ు మళ్లీ యింటికి వెళ్లాని లేక నీ కంటని
ంది" అనుచు లేచి సన్యాసిచేయిగడుగు
ెను.

నరసమ్మ కంటివెంట నీరుధారగా గారి
ుచుండెను. పూర్వవృత్తాంతము స్ఫురణ
ు కెంతో దుఃఖమునకు హేతువయ్యెను. అ
సూర్పి యంత కఠినముగ మాట్లాడితిమని
ుకుబోతు తనముగూడ వచ్చెను. ఆ చరి
ని నేను నివ్వెరపోతిని. ఆమెపేరు ఊరు
ాత్రము నాకింకను తెలియు లేదు.

"అయ్యా! ఆయన యెక్క డున్నారో
ప్పండి దయుంచి" అని నరసమ్మ కంటి నీరు
ుచుకొనుచు నడిగెను. సన్యాసిస్మృతి నభి
ుంచి

"ఆ యుథమును దుఃఖితుడై దేశాంతరాల్లో
న్నాడు. అమితభోగాలతో ఆరోగ్యం చెడి
యింది. అప్పటికి తాను భార్యను అన్యా
ంగా బాధించానని తెలుసుకుని ఆమెకోసం
కి వెదకి కనుక్కోలేక తనకున్న దంతా
ము పేర వ్రాసి సన్యాసిగా తిరుగుతున్నాడు.

ఆపాపమాట ఇవ్వడు మనకెందుకు?" అనెను
నరసమ్మ ఆమాటలు వినినవెంటనే దుఃఖాతి
శయమున క్రిందపడబోయెను. సన్యాసిఆమెను
బట్టుకొని క్రింద పరుండబెట్టి ముఖముపై నీళ్లు
చల్లెను. కొంతవడి కామెకు తెలివి వచ్చెను.
సన్యాసి ఆమెను చూచి "లక్ష్మీ!—" అని
యేమో అనబోవుచుండ నామె "అమ్మో!"

యనుచు వెనుకకు పడిపోయెను. సన్యాసి
నాలుక కరచుకొని 'ఏమా' యని సందే
హించుచున్నట్లుండ నేనామెను నేద దేర్చు
చుంటిని. ఈ యనవసర ప్రసంగము వచ్చి
యీమెకింత బాధకలిగించనేల యని నేను
విచారించితిని. ఆమె మరల నేద దేరి

"మీరిల్లా అయిపోయినారేం? నామూ
లాన్ని మీకెంత కష్టాలు వచ్చాయండి?
యీనిర్భాగ్యురాలిని కాక యింకొకరిని చేసు

కామినియా నూనె

వేనకు వేల కుటుంబములయందు ఉపయోగించబడుచున్నది

ఎందుకు?

కామినియా నూనె

వెండ్రుకలు ఊడిపోవుటను ఆటంకపరచును,

కామినియా నూనె

తలను చుండు లేక నుంచును,

కామినియా నూనె

తలకు చల్లదనమును కలిగించును.

కామినియా నూనె

తలకు సంబంధించిన వ్యాధుల న్నిటిని కుదుర్చును. ముగా నున్న ప్రశ్లైడు చల్లదనమును కలిగించును,

కామినియా నూనె

యందు వెండ్రుకలు పెరుగుట కవసరమైన వస్తువులు, దుంప కావలసిన ఆహారోపస్తువులు కలవు.

కామినియా నూనె మనోహరమైనట్టియు ఆహ్లాదకరమైన సువాసనగలది,

కామినియా నూనె శిరోజములకు ప్రాణము. ఇట్టి సుగుణము లుండుటవలననే వేలకొలది కుటుంబములందు కామినియా నూనె ఎక్కువగా వాడబడుచున్నది.

కామినియా నూనెను ఉపయోగించువట్టివారు కనుకనే దీనిని "శిరోజములకు ప్రాణమని" యందు గల అద్భుతమైన సుగుణములను బట్టి తెలుపుచున్నారు.

బుడ్డి 1 కి ధర రు. 1. వి. పి. ఖర్చులు అ. 6. ప్రత్యేకము.

బుడ్లు 3 కి ధర రు. 2-10-0. వి. పి. ఖర్చులు 0-12-0. ప్రత్యేకము.

అత్తరులకు రాజైన

ఓటో దిల్ బహార్ (రిజిష్టరుడు)

హిందూ దేశమం దంతటను దీనికి గల ఎడతెగని అత్యధిక అమ్మకమే దీనికి గల అసాధారణమైన శ్రేష్ఠత్వమును రుజావుచేయుచున్నది. కొన్ని బొట్లు చేతి రుమాలపైన చల్లిన సీమపుష్పములు, మల్లెపుష్పముల వాసనవలె మనోహరమైన దీర్ఘ సువాసనను గలిగించుచున్నది.

½ ఔ. బుడ్డి 1 కి రు. 2. ¼ ఔ. రు. 1-4-0. 1 డ్రా. 0-12-0.

వి. పి. ఖర్చులు అణాలు 6 ప్రత్యేకము.

2 అణాలు తపాలబిళ్ళలు పంపిన శాంపిల్ బుడ్డి పంపబడును.

కామినియానూనె ఓటోదిల్ బహారు సుప్రసిద్ధమైన స్టోరులన్నిటియందును దొరకును.

ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ.

తపాలపెట్టె నెం. 2082. బొంబాయి నెం. 2.

కతియవారు ట్రేడింగు కంపెనీ

జగత్ప్రసిద్ధిగల సర్వజనాదరణీయమైన తలనూనెలు, అత్తరులు

మీరు కోరిన సువాసనలు మీకు లభించగలవు

మనోహరపరిమళము గల తలనూనెలు

కుసుమాల్ హెయిర్ ఆయిలు (రిజిష్టర్డు):– తలనూనెలలో సాటిలేనిది. సంపన్నులు మెచ్చినది.
వెల సీసా 1 కి రు. 1-0-0

వైట్ రోజ్ హెయిర్ ఆయిలు నెం. 777 (రిజిష్టర్డు):—గులాబీపుష్పముల నిజసౌరభ మిందుగలదు. రోజాపూవుల కాసక్తి గలవారి కామోద మొసగును.
వెల సీసా 1 కి రు. 0-14-0

కోకోనట్ హెయిర్ ఆయిలు నెం. 777 (రిజిష్టర్డు):—టెంకాయనూనె తలనూనె కుపయోగించునని ప్రతివానికిని తెలియును. కాని ఎట్లు సిద్ధము చేసినచో నది ప్రశస్తమో తెలియదు. ఈ 777 నెంబరులో (రిజిష్టర్డు) చేసిన ఈ టెంకాయనూనె శుద్ధిచేయబడి దుర్వాసనారహితముగా చేయబడి సూక్ష్మసువాసనాపంకిలితముగా జేయబడినది. అందుచే అందరిచే మెప్పుగాంచినది. వెల సీసా 0-14-0

పుష్పమాలతీ హెయిర్ ఆయిలు (రిజిష్టర్డు):—మాలతీ పుష్పసువాసనతో అతిమనోహరమై హృదయరంజకమొప్పు తలనూనె యిది.
వెల సీసా 1 కి రు. 0-14-0

సువర్ణమాలా హెయిర్ ఆయిలు (రిజిష్టర్డు):—యిది సర్వజనాదరణీయమైన సుకుమార సువాసనగల తలనూనె.
వెల సీసా 1 కి రు. 0-9-0

సర్వజనాదరణీయమైన పుష్పముల అత్తరులు

ఆటో మధుకర్ నెం. 777:—ఈ అత్తరునందుగల సొగసైన పూలవాసనచే మోహితులై అనేకమంది ఈ అత్తరును తమ యభిమానసౌరభముగా భావించుచున్నారు. ఒకసారి యుపయోగించినచో సర్వదా వరించిరను.
వెల ½ ఔ. సీసా 1 కి 1-12-0 ¼ ఔ. సీసా 1 కి 1-0-0

ఓటో కుసుమాల్ (రిజిష్టర్డు) పరిమళములం దపూర్వచిత్రములు:—అప్పుడు కోసిన పూవులవాసన యీ అత్తరునందు కలదని సౌరభప్రియు లందరును అంగీకరించిరి. సారా అరకులతో చేర్చిన యితర అత్తరులను వాడి విసిగిన వారి మనోభీష్టమొసగు తగిన అత్తరు. నిది సుకుమారమైన సూక్ష్మసౌరభము గల జల్లులు.
వెల ½ ఔన్సు సీసా రు. 2-0-0 ¼ ఔన్సు సీసా రు. 1-0-0

నెం. 777 ఓటో జాస్మిన్, ఓటో హీనా, ఓటో రోజ్, ఓటో లిలీబ్లాజం, ఓటో మస్క్, ఓటో షీరోలీ, ఓటో బకూల్, ఓటో సురంగి ప్రతిది వెల ½ ఔన్సు సీసా 1 కి రు. 1-12-0 ¼ ఔ. సీసా 1 కి రు. 1-0-0 పాకింగు పోస్టేజీ ప్రత్యేకము. రెండణాలస్టాంపులు పంపినవారికి కోరిన అత్తరులలో ఒకమాదిరి సీసా లేక కోరిన తలనూనెలలో ఏ రెంటినైనను మాదిరిసీసాలు ఉచితముగా పంపబడును.

నేడే వ్రాయుడు. దొంగమాదిరులను చూచి మోసపోకుడు. వీనికిబదులుగా వేనినైనను అంగీకరించకుడు. ఘనతగల ఔషధముల దుకాణములన్నింటియందును దొరకును లేదా,

కతియవారు ట్రేడింగు కంపెనీ, బొంబాయి (నెం. 4)

మధురలో ఏజంట్లు:—కాదర్ సాహెబు అండు సన్స్

కుంటే ఎల్లావుండి వుండురండి? అబ్బాయీ వీడు నీపింతల్లుడీ సుమీ!" అనుచు ఆతని చరణపద్మములపైబడి హోరున నేడ్వజొచ్చెను. "నాయనా! నేను విశ్వనాథరావును. నువ్వు నన్ను చూచి చాలా యేళ్లయింది. ఆనవాలు పట్టలేక పోయావు" అనుచు కళ్లనీళ్లతో నామెను లేవనెత్తి "లక్ష్మీ! నీవమూల్య రత్నమవు. నీ సుగుణము లిప్పుడెంతో ప్రకాశిస్తున్నాయి. నాకు బుద్ధి వచ్చి నిన్ను వెదకడం మొదలుపెట్టాను. కనబడ లేదు. తిరుగుతున్నాను దేశాలన్నీ. ప్రొద్దున్న యీవీధిని వెడుతూంటే నీవు దొంగకాయ మనిషిని కేకవేశావు. ఆ మాట ఆనవా కట్టాను. కాని నీరూపం చూసి అనుమానప వకీ నిశ్చయం చేసుకుందా మని వచ్చాను వాకబువల్ల వీడు అన్నయ్యకొడుకని తెలు కుని ఆనందంతో పొంగిపోయాను. నాయన ఒక్కమారు నీవుకూడా కౌగలించుకో" అ మానాన్న నన్ను దగ్గరకు తీసెను. ఆ య వసరమున నా మనోనేత్రమున దాండవమాడి భావము నెఱిగించుటకు నాతరము గాదు.

6.   7-   9   ≈2

సరస్వతీ దధీచుల ప్రథమ పరిచయము

కొమాండవారు కృష్ణమాచార్యులు గారు

అంతట నొక్కనాఁటి యుదయావసరంబునఁ గానవచ్చె దు
ర్దాంత తురంగశాతఖురదారుణ పాతలుఠత్పరాగమా
శాంతరపూరితంబగుచు నంత నిరంతర ఫేనపుంజ సం
క్రాతముఖంబులై వలిత కంధరముల్ బరతెంచె నశ్వముల్.

ఆశ్విక బృందమధ్యమునయందు ననంగునిఁ బోలువాఁడు స
ప్తాశ్వసమప్రతాపుఁడు మహాభుజుఁ డూర్జితతేజుఁ డొక్కఁ డీ
విశ్వము నేలఁ జాలు భుజవీర్య సమన్వితుఁ డబ్ధి వేష్టితో
ర్వీశ్వరుఁడించు మించుఁ బదునెన్మిది యేఁడులవాఁడు సూడఁగన్.

తొలకరి నల్లమబ్బులకుఁ దుమ్మెదరెక్కల తేట నిగ్గుకున్
దులయగు మేనిచాయగల తోఁపు గుఱ్ఱము నెక్కి రావుతుల్
పలువురు కుంతపాణులయి పార్శ్వములన్ గొలువంగ వాళిపైఁ
దెలిగొడు గొప్పవచ్చురణధీరునివాణి యధీరయై కనెన్.

అతని పజ్జ నున్నతహయంబుపయిన్ సితవారివాణ సం
స్ఫీతతనుండు శేషనిభపీవరబాహుఁడు బాహుజాన్వయ
ఖ్యాతచరిత్రుఁ డుగ్రసమరాంతరశాంతనవుండు శుద్ధ బా
లాతపవర్ణుఁ డొక్కపురుషాగ్రణి యేగుచునుండెఁ జెచ్చెరన్.

అతఁ డేఁబదియేండ్ల ప్రాయముననుండి-రణములం దారితేరిన రాజపుత్ర
వీరుఁ డగుట నృపాత్మజు వెంటనంటి-యంగరక్షకుఁడై వచ్చు నట్లు దోఁచె.

అతఁడు పురఃప్రధావితపదాతిసమూహము దెల్ప భారతీ
సతి యసమానరూపరుచి సంపద సొంపు తెఱంగెఱింగి వి
స్మితుఁడయి దర్శనోత్సుకత చిత్తమునం బొడమంగ నాశ్విక
ప్రతతిని డించి దూరమున రాజకుమారుఁడు పాదచారియై.

వ. అంగరక్షకుం డపుడు కైదండ యొసఁగుచుండ నక్కన్యకాయుగళంబు సవినయంబు సందర్శించి, వార లొసఁగిన వనవాసోచితాతిథ్యసత్కారంబుల సంప్రీతినొంది సుఖో విష్టులయి యున్నంత, సావిత్రిప్రయసుం డగు ద్వితీయ పురుషు నుపలక్షించి సప్ర ల్భంబును సవినయంబునుం గా నిట్లనియె.

సహజశాలీనతాగుణస్త్రైణమునకు-సాహసంబట ప్రథమభాషణము దలఁప
వనమృగీముగ్ధలగు కులాంగనలమాట-వేఱ వచియింప వలయునే విబుధవర్య.

అగ్రగల్భులనైన మహానుభావు-లాదరంబునఁ గని రేని నపుడ వారు
మధుపుద్రావిన కైవడి మనుజనాథ !-అధికవాచాటులగు టొక్కయబ్బురంబె.

అనఘా, మీదర్శనమునఁ-గనులుండిన ఫలము నేఁడు గంటిమి వినఁగాఁ
జనునేని మీయుదంతం-బనుపమగుణధుర్య ! తెలుపుమా చెవు లలరఁగ.

ఆర్య ! సాధువులం దప్రయత్నముగనె-కలుగు విస్రంభ మెట్టివా రలకునైనఁ
గాన భవదాగమనశోకకారణముల-శూన్యమగు దేశ మెయ్యది శుద్ధచరిత.

కమలసంభవు నిర్మాణ కౌశలంపుఁ - బరమకాష్ఠయనైన యీభద్రమూర్తి
విస్మయావహ మగుటొక్క వింతగాదు ధరణిలో నెట్టి ధీరచిత్తములకైన.

గరళకంధరరోష. కఠినోగ్రహుంకార గర్వనిర్వాపణా ఖర్వశౌర్యుఁ
డసమానలావణ్య లసమానవిగ్రహ ప్రసవాస్త్రుఁ డితఁ డేవసుమతీను
బహుజన్మకృతపుణ్యపరిపాకఫలరూపుఁ డీకుమారకుఁ గన్న లోకపూజ్య
యేనాతిమిన్న దేవానాంప్రియుని పీని యభిధానపుణ్య వర్ణాళి లెవ్వి
యార్యుల యుదంతమునుగూడ నరయువేడ్క-కలదు వచియింప మీకనుగ్రహమయే
నేము సేసిన తపము వర్ణింపఁ దరమె-తత్త్రియా స్వయువార్ధి రాకాశశాంక.

వ. అని సావిత్రి తదీయోదంతశ్రవణ కుతూహలనై యడుగు వచనంబు లాదరించి య రాజపురుషుండు వినయంబున ని ట్లనియె.

పరమసాధువులకుఁ బ్రియవాదసరణి-తరుణి కులవిద్యయగుట తథ్యంబకాదె
కమ్రవదనారవింద యుగ్మకమె కాదు-చిత్తములుగూడ హిమధామశీతలములె.

జంభారిభుజశిలా స్తంభసంస్తంభన ప్రౌఢ మెవ్వనితపః ప్రాభవంబు
అలఘుపులోమ దైత్యారణ్యశిఖిశిఖా కల్ప మెవ్వని రోష కలుషదృష్టి
సకలసురాధిరాణ్మకుటరత్నచ్ఛటా భాసురంబెవ్వాని పదయుగంబు
చతురంతవసుమతీ శక్రుండు శర్యాతి-తనయ నెవ్వానికి ధారవోసె
విమలసోమ రసాస్వాద విధురకంఠ - సురభిషగ్యుగ్మకంబు నేశుద్ధమూర్తి
పంక్తిపావనులను జేసి ప్రాయమందె-నతఁడు సామాన్యుఁడే చ్యవనాఖ్యమౌని.

ఈసుకుమారమూర్తి కమలేక్షణ, యా ఋషిచంద్రుఁడున్ సుక
న్యాసుదతీవతంసము నహర్నిశ మంచితభక్తిఁ బావకో
పాసనఁజేసి కాంచిన యపత్యము పుట్టిననాఁట నుండియున్
వాసవతేజుఁ డాధరణిపాలుఁడె మన్మనిఁ బెంచెఁ బ్రేముడిన్.

వైజననంబునన్ దుహితృవత్సలుఁ డాధరణీధవుండు వి
భ్రాజితశాతకుంభ మణిపంక్తులు కానుక లిచ్చి యల్లునిన్
బూజితుఁ జేసి యాత్మజను బుట్టినయింటికిఁ గొంచుఁ బోయె నీ
రాజకిశోర మంత నుడురాజముఖీ, జనియించె నచ్చటన్.

దేవి! యీతని కవుకు దధీచియనుచు-నామకరణం బొనర్చె మాతామహుండు
ఎత్తికొని పెంచె నితని రాజేంద్రపత్ని-కాలిమంజీర మింతైన ఘల్లుమనక.

బాలకున కన్నివిద్యలు ప్రౌఢమతులఁ-బండితులఁ గూర్చి చెప్పించి పార్థివుండు
ఇంతవానిని జేసి మునీంద్రుకడకుఁ-బంపుచున్నాఁడు దేవి, యీబంటు నిచ్చి.

ఆమహారాజు నాజ్ఞల ననుదినంబు-మౌళిధరియించు సేవకపాళిలోన
భృత్యపరమాణు వొక్కఁ డీవృద్ధజనుఁడు-కూర్మి ననుఁబిల్చు తేఁడు వికుక్షియనుచు.

భృత్యవర్గంబునకు మహీవిభునికొలువు-తండ్రి తాతలనాఁటి నిధాన, మమ్మ
ధరణివంశక్రమాగత దాస్యవృత్తి-ప్రభువుల కటాక్షమునకుఁ బాత్రంబ కాదె.

పారశోణము మానిచైత్రరథకల్పంబాశ్రమం బీలతా
వారంబచ్చటి కొక్కక్రోశమగు నశ్వవ్రాతముల్ గొల్వ నీ
పీరాంకూరము తాతపాదులను సేవింపంగ నేతేరఁగా
నారీరత్నములార! నేను మిము సందర్శింపఁగా గల్గుటల్.

తెలిసితి నింత నిక్కము సతీమణి మాచరితంబు దేవతా
కులముల నుద్భవింపఁగల కోమలు లమ్మరొ మీరు భూమిపైఁ
గలుగుట కేమి కారణము? గాఢఘనాఘన గర్భనిర్గత
జ్వలితతటిల్లతల్ ధరణి భాగమునం జనియింప నేర్చునే.

నీలవలాహకంబు లవి నిశ్చలలీల వెలుంగఁజేయు శం
పాలత నోలె సాంద్రవనపంక్తుల నంతమసంబు వాపుచున్
బాలకదంబశాఖఁ గరపల్లవ మూఁతగ నిల్చియున్న య
బ్బాల త్రిలోకపూజ్యయగు భారతియో రతియో మృడానియో?

అనుటయు లేతనవ్వు వదనాబ్జమునం దొక సొంపు నింపఁ బ్రా
మినుకుల తల్లి రావుతుల మేటిని గాంచి నృపాలచంద్ర! యీ
వనములఁ బెద్దకాలము తపంబొనరింపవలెన్ సమీపమం
దునికి యెఱుంగకుండుదురె యున్న విధం బెఱిగింపకుండుమే.

మాయుదంతము సకలంబు మాన్యచరిత - యచిరకాలంబులోఁ దెలియంగఁ గలదు
కాని యీనాఁటి మీయనుగ్రహము యెపుడు - సుస్థిరంబుగ మాపైని జూపవలయు.

అపుడు దధీచివార్షిక మహాబ్దరవప్రతిమ స్వరంబునన్
విపినశిఖండిపండములు వేడుకఁ దాండవమాడ నాశ్వికా
ధిపుఁగని పల్కె నార్య! సుదతీమణి మాట సమంజసంబు నే
నుపవనసీమ, కేగి జనకోత్తములం గని వత్తె మింకిటన్.

అని వచించి వికుక్షితో నపుడు కదలి - రాజదౌహిత్రుఁ డాశ్వికరాజి గొలువ
భావమున వాణి రూపంబు పాదుకొలిపి - యరిగె మెల్లన తాత పాదాశ్రమంబు

[ఆంధ్రహర్ష చరిత్రము]

...్రేమయున్నచోట దైవమున్నాడు

జయంతి బ్రహ్మానందం గారు

(టాల్‌స్టాయి కథనుండి)

ఒకపట్టణమున మాకన్న యను మాదిగవా ...ండెను. వాడు చక్కగా చెప్పులజోళ్లు కుట్టువాడు. ...ఉండిన యిల్లు లోతైన చూరుగల్గి చిన్నగదియొకటి ...ది. ఆగదియున్న యొక్క కిటికీ వీధివైపున నుండెను. ... మిక్కిలి క్రిందికుండుటచే దానిద్వారా వీధిలో నడ ...వారి పాదములే కాన్పడును. మరేమియును గానబ ...ు. కాని మాకన్న జనులపాదరక్షలు (జోళ్లు) ...క్షిరేమే వారిని పోల్చుకొన గలిగెడువాడు. వాడాపుర ...న చిరకాలముండుటచే ననేకులతో పరిచయముగలదు. చుట్టుపట్లనున్నవారి జోళ్లన్నియు, వానివద్దకు నొక ...రెండో సారులు మరమ్మతునకు వచ్చియుండినవే; ...ందుచేత వాడు తినపనితనమును దినమును కిటికీనుండి ...చూచుచుండువాడు. కొన్నిటికి వాడు అడుగుతోళ్లను, ...ంపులను వేసెను; కొన్నింటి కకుట్లు వేసెను; కొన్నిం...కి కుట్లు కుట్టెను; కొన్నిటికి పైభాగమంతయును కూడ ...త్రగా తానే వేసెను. వానికి చేతులనిండ పనియుండె...ది. కష్టపడి పనిచేయువాడు, మంచిసామగ్రి నుపయోగి...ంచువాడు, ఎక్కువకూలి పుచ్చుకొనువాడు కాడు, ...మ్మదిగియుండినవాడు. కావలసినవాటికి పనిపూర్తిజేసి ...య్యగలనని తోచినప్పుడే పని కంగీకరించి పుచ్చుకొను...వాడు. లేనిచో వాడు నిజము చెప్పెడివాడే కాని ...మక్కువాగ్దానములు చేసెడివాడు కాడు. ఇందుచేత ...వాడు పేరుపడిన పనివాడై, కావలసినంత పనిగల్గి ...యుండెను.

మాకన్న మొదటనుండియు మంచివాడే. కాని వృద్ధాప్యమున నింకను తన యాత్మనుగూర్చి యెక్కువగా తలంచుచు, పరమేశ్వరుని కింకను సమీపస్థుడు కాగోరుచుండెను. తాను కూలికి యజమానునొకరిలో నుండినప్పుడే వాని భార్య మాడేండ్ల చిన్నికుమారుని, భర్తపై విడిచి స్వర్గస్థురాలయ్యెను. అంతకంటె ముందుపుట్టిన బిడ్డలందరును వారి చిన్నతనములలోనే మరణించిరి. మొదట వాడు తనచిన్న కుమారుని, గ్రామములోనున్న తనయక్కగారింటికి పంపివేయ తలచియుండెను. గాని, చిన్నబాలుని విడిచియుండలేక "మాచిన్నవాయనకు క్రొత్తవారింట్లో పెరుగుట కష్టము గానుండును, నాతో నేయుంచుకొనెద"నని యనుకొనెను.

మాకన్న తనయజమాని కొలువువిడిచి చిన్నిబాలునితో నద్దెయింటికి పోయియుండెను. కాని వానికి తనబిడ్డలు సుఖముగానుండ జూచుకొను యోగము లేదు. కొడుకు పెరిగి కొంత పెద్దవాడై, చేతికంది తండ్రికి పనిపాటులలో తోడ్పడి యానంద మొనగూర్చు నీడువచ్చిన సమయమున నా చిన్నవానికి జబ్బుచేసి వారము దినములు తీక్ష్ణమైన జ్వరముతో బాధపడి మరణించెను. ఈదెబ్బతో మాకన్న ధైర్యము చెడి, యాశలన్నియు నడుగంటిన వాడయ్యెను. విరాళిచేతను వాడు దైవనింద కూడ చేయనోడడాయెను. దుఃఖాతిశయముచే వాడు మాటిమాటికి, ముసలియయ్యు తాను బ్రతికియుండిపోతిననియు, తాను మిక్కిలి ప్రేమించిన పుత్రుడు, ఏకమాత్రపుత్రుండు మరణించెననియు, తానుకూడ మరణమునే యనుక్షణమును గోరుచు నీశ్వరధ్యానము చేయుచుండెను. అంతటినుండి వాడు గుడికిపోవుట కూడ మానివైచెను.

ఒకనాడు మాకన్న స్వగ్రామనివాసియైన యొక వృద్ధుడు, అప్పటి కెనిమిదేండ్లనుండి తీర్థయాత్రలు చేయుచుండిన వాడు, గుడినుండి తిరిగివచ్చు మార్గమున మాకన్న యింటికి వచ్చెను. మాకన్న వానితో మనసిచ్చి మాట్లాడి తన దుఃఖమును వెళ్లబోసికొనెను. "నాకు మరి జీవింప కోరికయే లేదు. నేనుకూడ వేగమే చావవలెననియే నేనీశ్వరుని కోరుచుంటిని. నాకు ప్రపంచమున నింక యేయాశయును లేదు" అనెను. "మాకన్నా,

యుట్లనుటకు నీకు హక్కేమియు లేదోయి. ఆ దేవుని కార్యములు మన మాకే పింపదగినవారమా? ఆతనినియిచ్చ రేమేకాని, మన వ్యాకులవిచారణ, యాలోచనలును పనికి రావు. నీ బాలుడును మరణించి నీవు జీవింపవలె ననియే యాతనినియిచ్చె కావున నదియే యుత్తమమైన దేమో! నీ నిరాశ వివయమైయో? — నీవు నీస్వసుఖముగూర్చియే జీవింపగోరుదువు కాని నీకిది కల్గుచున్నది." "ఐన మరెందు కొరకొకరు జీవింపవలెను?" అని మాకన్న యడిగెను. "దేవుని కొఱకేనోయి, యతడే నీకు ప్రాణము నిచ్చెను, నీవాతనికొఱకే జీవింపవలెను. నీ వతనిగూర్చియే జీవింపనేర్చుకొనినపుడు నీకు మరి విచారముండదు. అంతయు సుఖముగనే, సుఖముగనే తోచుచుండును" యని యా ముసలివాడనెను. కొంతసేపు మాకన్న మారాడక, కిరువాత నిట్లడిగెను "కాని యెవ్వడైనను దేవుని కొఱకు జీవించు టెట్లు?" ముసలివాడు జవాబు చెప్పెను:— "దేవుని కొఱకు జీవించు టెట్లో, క్రీస్తుమనకు చూపించియే యున్నాడు. నీకు చదువు వచ్చునా? వచ్చినచో మతగ్రంథములను కొని చదువుము. వానిలో నీవెట్లు జీవింపవలెనని దేవుడు కోరునో తెలుపబడి యున్నది. అంతయు వానిలోనే యున్నది." ఈపలుకులు మాకన్న హృదయమున నాటిపోయినవి. ఆనాడే వాడుపోయి పెద్దయుచ్చులు గల యొక మతగ్రంథము కొని తెచ్చుకొని చదువ నారంభించెను. మొట్టమొదట వాడు సెలవుదినములలో మాత్రమే చదువ నుద్దేశించెను. కాని, యొకసారి చదువ మొదలిడిన తరువాత నది తన హృదయభారము నతి తేలిక చేసినట్లు చూచి యనుదినమును చదువ నారంభించెను. ఒక్కొకసారి యా చదువులో వాడు మేనుమరచి లీనమై పోయెడివాడు. ఇంతలో దీపమున చమురయి పోయి దీప మారిపోయెడిది. ప్రతిరాత్రియు వాడు చదువ జొచ్చెను. ఎంతచదివిన నంత చక్కగా వానికి తననుండి దేవు డేమికోరి యున్నాడో, తానెట్లతనికొఱకు (అతని సేవకొఱకు) జీవింపవలెనో బోధపడుచుండెడిది. వాని హృదయభారము తగ్గుచుండెను. ఇంతకుముందు రాత్రి వేళ వాడు పడుకొనబోవునపుడు తన ముద్దుతనయుని వియోగశోకమున మునింగి విలపించుచుండెడివాడు.

కాని, యిపుడో మాటిమాటికి నిట్లు దైవమును ప్ర చుచుండువాడు. జయము, జయముతండ్రీ, పరమపి నీయిష్టమే పరిపూర్ణముగా నెరవేరుగాక!

అప్పటినుండి మాకన్న జీవితమంతటియు మార్పుచెందెను. ముందు, సెలవుదినములలో వాడు మందిరమునకుపోయి టీ పుచ్చుకొనుచుండెడి ఒకటి రెండుగ్లాసుల మద్యముకూడ పుచ్చుకొన వాడుకాడు. ఒక్కొకసారి యేదో స్నేహితునితో చేయిపుచ్చుకొని బాగుగా మత్తెక్కకపోయినను చెడు మైమరచి తెలివితక్కువ మాటలనాడుచు దా పువారినిజూచి కేకలు వేయుటయో, తిట్టుటయో చే చుండెడువాడు. ఇప్పు డట్టిదంతయు విడిచిపె వాని జీవనము శాంతిమయమును, ఆనందమయ మయ్యెను. ఉదయముననే వాడు తనపనివద్ద కూర్చుండి దినమంతయు పనిచేసి రాత్రి గోడనున్న దీపమును దింపి బల్లపై బెట్టి గూటిలోనున్న పుస్తకమును తెరచి చదువ నారంభించును. చదివినకొలది చక్కగా బోధపడుచుండెను. మనస్సున పరిశు యిన హాయిని పొందుచుండెను.

ఒకనాడు వాడు రాత్రికాలమువరకు చదువు డెను. నాడు వాడు చదువుచున్న భాగ మతి సుబో ముగ నుండెను. ఆ గ్రంథములోని యారవ యధ్యా ములో నీక్రింది తాత్పర్యముగల పద్యములను చదివెను:— 'నిన్నొక చెంపపై కొట్టినవానికి నీ రెం చెంపనుకూడ నిమ్ము. నీకోటును దొంగలాడికొని ప మున్నవానికి, నీ చొక్కానుకూడ నిచ్చుటకు వెనుదీ యుము. నిన్నడుగు ప్రతివానికిని లేదనక నిచ్చుచుండు నీ వస్తువులను తీసికొనిపోయిన వానినుండి వాటిని యడుగకుము. మరియు నీకితరు లెట్లు చేయవలె కోరుదువో నీవును వారిపట్ల నట్లే ప్రవర్తింపుము.' మరి భగవంతుని వాక్యములుగా నింకను యీరీతిగా చదివె 'నన్ను మీరేల ప్రభువా! తండ్రీ! యని పిలచుచును, చెప్పిన ట్లేల చేయరు? నావద్ద కెవడువచ్చి నా వాక్య విని తదనుగుణ్యముగ ప్రవర్తించునో, వాడు లో

గారులను త్రవ్వి, రాతిపువాదుమవేసి యిల్లు కట్టినటు వీవాడు. వానయో, వరదయో వచ్చినపు డాయిల్లెంత పి వానివను రాతిపువాదుల యిల్లగుటచే చెక్కుచెద . కాని వాక్యముల వినియు న ట్లాచరింపనివాడు ాది లేనిదే నేలమట్టముపై నిల్లుకట్టినవానివంటివాడు. న రాగానే దానిదెబ్బకు వాయిల్లు వెంటనే కూలి యి చాల నష్టము కలుగును." మాకన్న యీవాక్య లు చదువగనే వాని యాత్మకు చాల యానందము కలి ు. వాడు తన కులోచనములను తీసివేసి ముణుకులను పై నాని తాను చదివినదానిగూర్చి యట్టె యాలో చుచుండెను. ఆవాక్యముల ననుసరించి తనజీవితము ను సరిజూచుకొనుచు ని ట్లనుకొనెను "నాగృహము తి పువాదిపై గట్టబడినదా, యిసుకపైనా? రాతి వాదిమైన సరియే. ఇచ్చట వొంటరిగాఁ (ఏకాకిగా) ర్చొని యీశ్వరాజ్ఞానుసార మంతియు చేసితినని తల యునపుడు సుఖముగనే యున్నది. కాని నేను నా విధానతి (జాగ్రత)ను తప్పినతోడనే మరల పాప మూర తును. ఏనను నింకను నేను పట్టువిడక ప్రయత్నించె ను. అది యత్యానందమును చేగూర్చును. ప్రభూ! న్ను రక్షించి నాకు తోడ్పడుము."

ఇ ట్లింతయు దలచి పండుకొనబోయి తిరిగి పుస్త ము విడువ మనసు రాకుండుటవలన నింకను చదువు ండెను. ఆభాగములో నొక ధనికుడు ప్రభుని (దైవ ను) తనయింటికి కాహ్వానించినట్లును, తా నాతనిని ాదములు కడిగి తుడిచి గౌరవింపకుండగా, వకనిభార్య, ాపకార్యముల జేసియుండిన యామె యతనిపాదము ను తన కన్నీటితో కడిగి, తన కుంతలములతో తుడిచి, యాతని పాదములను శిరస్సున దాల్చినట్లును, అంతట ప్రభుడు సంతసించి యా యింటియజమానితో, "నేను యింటికి రాగా నీవు నాకు పాదములు కడుగ జల మియలేదు. నాపాదములను తుడువలేదు. నాపాద పద్మముల శిరసున దాల్పలేదు. కాని నీభార్య పాపి యనిపించుకొనుచున్నది, నా కతి భక్తివినయములతో సేవజేసినది చూచితివా!" యనిరొనట! ఈకథ నతడు చదివి మరిమరి తలపోయుచుండెను. "ఆ ధనికు డెవడో నానలెనే యున్నాడే! అతడుకూడ తన స్వసుఖమును గూర్చియే చూచుకొనెను—నా భోజనవిషయ మేమి? నా యిల్లుసంగతి యేమి? నా భార్యాబిడ్డల సంగతి యేమి?—అంతేకాని యింటికివచ్చిన యాతనినిగూర్చి యొక్కసారియైన నాలోచింపలేదు. తన జాగ్రతనే తాను పడెనుగాని, చుట్టముగూర్చి లక్ష్యపెట్టలేదు. వినను వచ్చినయతిథి యెవరు? ప్రభువే. సాక్షాత్తు భగవానుడే. అతడు నాయింటికివచ్చిన, నే నట్లే చేసియుందునా?" —అనుకొనుచు మాకన్న తనరెండుచేతులపై తల నుంచు కొని నిద్రజెందెను. ఎప్పుడు నిదురపట్టెనో వానికే తెలియదు.

'మాకన్నా!' యని యెవరో తన చెవిదగ్గర పిలిచి నట్లు వానికి వినబడెను. వాడు నిద్రనుండి త్రుళ్లిపడి లేచి 'ఎవరది?' యని యడిగెను. వెనుదిరిగి తలుపువైపు జూచెను. ఎవ్వరును లేరు. వా డింకొక సారి పిలిచెను. ఈసారి వాడు స్పష్టముగా నీమాటలను వినెను. 'మాకన్నా, మాకన్నా, రేపు వీధివైపు చూచు చుండుము, నేను వచ్చెదను.'—మాకన్న తెలివి తెచ్చు కొనెను. కుర్చీనుండి లేచి కళ్లు నులుముకొనెను కాని యీ మాటలను తాను కలలో వినెనో, తెలిసియుండియే వినెనో వానికి తెలియలేదు. వాడు దీపమార్పివేసి, పండుకొనబోయెను.

మరునాడు సూర్యోదయమునకు పూర్వమే వాడు లేచి, దైవప్రార్థనజేసికొని, నిప్పుచేసి గంజి కాచుకొని, యంబలి చేసికొనినాడు. పొయ్యిమీద నీళ్లుపెట్టి వా ముల ప్రకారము తన పనికి కిటికీ ప్రక్కను కూర్చొ నెను. కూర్చొని పనిచేయుచు వా డాముందురాత్రి జరిగినదంతయుగూర్చి యాలోచించుకొనెను. ఒకప్పుడు వాని కది కలవలె తోచుచుండెను. ఒకప్పుడు నిజముగ వా డాకంఠస్వరమును విన్నాడనని నిశ్చయించుకొనుచుం డెను, 'పూర్వ మిట్టివి జరుగుట కలదు' అని వా డను కొనెను. ఆనాడు వాడు పనిచేయుటకంటె వీధిలోనికి చూచుటయందే యెక్కుడు శ్రద్ధావంతుడై యుండెను. క్రొత్తజోళ్లు వేసికొని యెవరైన నటువచ్చిన, వంగి వారి ముఖమునుగూడ చూచుట కాతురపడుచుండెను. క్రొత్త

జో బనరూపథరీ తియరాజతి సో రహ భాతి సిగారని కీయే,
చింతమే కంథకీ చాహ భరీ సఖీ బాత చలావత హై మన దీయే,
నీలనచాల బరీ ఘున బింజాసీ ఆరసీ దేఖి లజావతి హీయే,
రాగ హిండోలకీ రాగనీ సోహీ బిలావల నామ బిలావన లీయే.

[జయపుర చిత్రము: దివాన్ బహాదూరు చతుర్భుజదాసు గోవిందదాసుగారి

తోళ్లు చేసికొని యొక నాఖుకము, తరువాత నొక నీళ్ల కావడివాడును వాకీధిని నడచిరి. ఇంతలో పూర్వము సిపాయిగానుండిన యొక ముసలివాడు, చేత పాలపుచ్చుకొని వాని కిటికీదగ్గరకు వచ్చెను. వాని యసహ్యమైన పళ్లపాత్రతోళ్లు, వానిపై నతుకులు చూడగనే మూకన్న వానిని గుర్తించెను. ఆముసలివానిపేరు సీతన్న. చేరువనున్న యొక వర్తకుడు వానిని తనయింట నూరకనే తిండి పెట్టి యుంచెను వానిపని యింటి నౌకరుకు తోడ్పడుటమాత్రమే. వాడు మూకన్న యింటి కిటికీ యవతలి చిత్రము తీసివేయ నారంభించెను. మూకన్న వానిపై నొకసారి చూచి తనపని చేసికొనుచుండెను. 'నేను ముసలివాడ నగుచున్న కొలది నాకు చేదస్తము హెచ్చుచున్నట్లున్నది. సీతన్న చిత్తము తుడుచుటకు వచ్చుచుండుట వానిని చూచి నేను ప్రభువు, భగవంతుడే సీనిరూపమున వచ్చెనా! యనుకొనుచున్నాను. నాకు పిచ్చిపట్టుచున్నది,' యనుకొని తన దురూహకు తానే నవ్వుకొనెను. పిదప తాను కుట్టుచుండిన జోడు మరి కొంచెము కుట్టినంతనే వానికి తిరిగి కిటికీనుండి పైకి చూడవలెనని బుద్ధిపుట్టెను. సీతన్న తనపారను గోడకు జేరబెట్టి తానును కొంత విశ్రాంతిగొనుచు చలిపట్టిన తన శరీరమును వెచ్చగా జేసికొన యత్నించుట మూకన్న చూచెను. వాడు బలహీనుడు, ముసలివాడు చిత్రమూడ్చి యొత్తి వేయుటకును శక్తిలేనివాడు.

'వానిని లోనికి పిలిచి కొంచెము టీ యిద్దునా! పొయ్యిమీద నీళ్లు మరుగుచునే యున్నవి' యనుకొనెను. మూకన్న చేతిలోనున్న కంతాణి క్రిందబెట్టి వాకిలి తీసెను. కొంత టీ మరిగించెను. తనవ్రేళ్లతో కిటికీతలుపుపై తట్టెను. సీతన్న కిటికీపై పునకు వచ్చెను. మూకన్న వానిని లోనికిరమ్మని సంజ్ఞ చేసి, తలుపుతీయుటకు తానువెళ్లెను. 'లోనికిరమ్ము. కొంతవెచ్చ బడవచ్చును. నీకచట చలిగా నుండియుండును' యని మూకన్న వానితో ననెను.

'దేవుడు నీకు మేలుచేయుగాక! నిజమే నావొళ్లంతయు నొప్పిగా నున్నది' యని సీతన్న లోనికివచ్చి, యొడలిపై మంచు దులుపుకొని, యింట తడికాళ్ల గురుతులు పడునేమో యని కాళ్లు తుడుచుకొనబోయి, నీరసముచే వణకుచు నేలబడెను.

'కాళ్లు తుడుచుకొన క్కరలేదులే. నేల తడిగానే
నే తుడుస్తాను. అది నాపని. నీవుకూర్చొని కొంచెము
టీ త్రాగు' అని మూకన్న యనెను. రెండుపాత్రలలో
పోసి యొకటి సీతన్నకిచ్చి రెండవది తాను పళ్ళెములో
చల్లారబోసుకొనెను. సీతన్న తనకిచ్చినది త్రాగివేసి పా
బోర్లించి మిగిలిపోయిన పంచదారము దానిపైబెట్టి మూ
కన్న నభివందించుచుండెను. కాని యతని కింకను కావ
యుండె నన్నసంగతి యతనిజూచినచో తెలియుచు
యుండెను. 'మరికొంచెము పుచ్చుకొమ్మ'ని మరి రెం
గ్లాసులబోసి మూకన్నమాటిమాటికి కిటికీపైపు జూ
చుండెను. ఎవరికైన నెదురుచూచుచున్నావా యేమి
యని యతనిచుట్టు నడిగెను.

'ఔను గాని యెవరికొరకు నే నెదురుజూచుచు
నో చెప్పుటకైన, నేను సిగ్గుపడుచున్నాను. అన లెవ
వత్తురో లేదో కూడా నేను చెప్పజాలనుగాని నా
ప్పులో నొకమాట పడినది, అది యొక కలయో
నిజముగానే విన్నానో చెప్పజాలను. అసలుసంగతే
తెలియునా? నిన్నరాత్రి నేను యేసుక్రీస్తుగూర్చి చ
చుంటిని. ఆమహానుభావుడు, తండ్రి, యెట్లుప్రజల
కలసి జీవించెనో, యెట్లు బాధ ననుభవించెనో! నీ
గూర్చి వినియేయుందువని తలతును?'

'ఔను, నేను వింటిని. కాని నే నజ్ఞానిని. న
చదువురాదు.'

'నేను చదువుచుంటిని. అతనిని గూర్చి
నతడు భువిపై నెట్లు జీవించినదియును, అతడొక వ
ధనికునింటికి వెళ్ళుటయు, నాధనికు డతని గౌరవింపక
టయు చదివితిని. చదువునపుడు నే ననుకొంటిని '
కుడు మహాత్ముడగు క్రీస్తును గౌరవింపకుండ నెట్లుం
ఆలోచించిన నాకుకూడ నటువంటిది సంభవింపవచ్చు
అతనిని తగురీతిని గౌరవించు టెట్లో నాకు తెలియ
కాని ధనికు డతని కొరకేమియును జేయలేదు' అని
లోచించుచుండగనే నిద్రవచ్చినది. ఆనిద్రలో నన్ను
పేరుపెట్టి పిలిచినట్లాయినది నేను త్రుళ్లిపడి లేచి
'లేవు నేను వత్తును, నాకొరకు వేచియుండుము!'

...వరో నాచెవిలో చెప్పినట్లు వినబడినది. ఒక్కసారి ...దు. రెండు సార్లు వినబడినది. నీవు నమ్ముదువో లేదో ...ని యీమాటలు నా మనస్సులో నెట్లు పడినవంటే యీ ...మకు నన్ను నేనే యెంతకష్టము నిందించుకొనుచున్నానో, ...నికొఱకై నిరీక్షింపక నుండజాలకున్నాను" అన్నా మాకన్న. సీతన్న తలవంచి యూరకున్నాడు. ఏమి ...ట్లాడలేదు. తన రెండవ గ్లాసు త్రాగుట పూర్తిచేసి ...ఒక ప్రక్కను పడవేసెను. కాని మాకన్న దానిని ...తిరిగి నింపెను. 'మనస్ఫూర్తిగా త్రాగుము. మాడు, మహాత్ముడు క్రీస్తు మనజనులలో జీవించినప్పుడతడెవరిని ...త్యము చేయలేదు. అతి డెక్కువగా నిరాడంబరులకే ...వచేయువాడు, బీదలతో నే యెక్కువ సంచరించువాడు. ...తడు తన శిష్యులుగా మనసోదరులనే, మనవంటి ...ర్మికులనే, పాపులనే యెన్నుకొనువాడు. అతడు ...ప్పినదేమంటే 'ఎవడు తాను గొప్పవాడనుకొనునో ...డు నీచుడగును, తక్కువగా చూడబడును. ఎవడు ...ను తక్కువవాడనుకొనునో వాడు గొప్పవాడుగా ...ంపబడును, వానికొన్నత్యము నొసంగబడును. మీరు ...న్న ప్రభువా యందురు. నేనుమీపాదములు కడుగుదును. ...డు మొదటివాడగునో వాడందరికిని సేవకుడుకావ ...ను. ఏలనగా బీదలు, వినయవంతులు, సాధువులు, ...యాళువులే పావనులు ధన్యులు."

సీతన్న టీ త్రాగుట మరచిపోయెను వాడు వృద్ధుడు ...లువుగా మనసు మెత్తపడిపోవును. ఆమాటలను విను ...ండగనే యతనికండ్లవెంబడి నీరు కారుచుండెను. 'ఏమి! ...రికొంత టీపుచ్చుకొనుము' అనెను మాకన్న కాని సీతన్న ...సు నవతలకు త్రోసివేసెను. తన వందనము లర్పించెను, ...చిపోయెను.

'మాకన్నా, నాకృతజ్ఞతా వందనములు. నీవు నాకాహారము నిచ్చితివి. సుఖింపజేసితివి. నాకు దైహిక ...హనసికాహారములు రెండును దొరికెను. నాకు శరీర ...రోగ్యము నిచ్చితివి. యాత్మౌన్నత్యము కలుగజేసితివి." అని సీతన్న తెలిపెను.

'చాలమంచిది. మళ్లీరమ్ము. నాకెవరయినచుట్టా ...ండిన చాలా సంతోషము కలుగును.' అని మాకన్న యునెను. సీతన్న వెళ్లిపోయిన పైని మాకన్న మిగిలిన టీని పోసికొని త్రాగి, గ్లాసులు పళ్లెము నవతలపెట్టి తిరిగి కిటికీముందు పనిచేయ కూర్చుండెను. కుట్టుచున్నంతసేపును తిరిగి తిరిగి కిటికీపైపే చూచుచుండెను. క్రీస్తువచ్చునని వేచియుండెను — అతనిని, అతని చర్యలనుగూర్చియే ఆలోచించుచుండెను. అప్పుడు వాని హృదయమున క్రీస్తువచనములే, నీతులే నిండియుండెను.

ఆరోడ్డున నిరువురు సైనికులు నడచిరి. ఒకడు సర్కారువారిచ్చిన జోళ్లను, రెండవవాడు తన స్వంత పాదరక్షలను వేసికొనిపోయిరి తరువాత పొరుగింటి యజమాని మంచి క్రొత్తదుస్తులతో వెళ్ళెను. ఆపైని రొట్టెలవాడు గంపనెత్తుకొని వచ్చెను. వారందరు వెళ్లి పోయిరి. తరువాత నొక స్త్రీ యున్ని మేజోళ్లను, పల్లెటూరుజోళ్లను వేసికొనివచ్చెను ఆమెకూడ నాయిల్లు దాటి పోవుచు కిటికీవద్ద నాగెను. మాకన్న తలనెత్తి కిటికీనుండి చూచెను. ఆమె క్రొత్తమనిషి. చింకిదుస్తులతో, చంటి బిడ్డ నెత్తుకొనియుండెను. ఆమె బిడ్డకు చలిగాలి తగులకుండ నుండుటకై గాలి కడ్డముతిరిగి గోడకు చేరువగా నిలబడెను. బిడ్డను కప్పుట కామెవద్ద నొకగుడ్డయైన లేదు. ఆమెగుడ్డలు వేసవి కాలమునకే తగినవి, ప్రాతవి, చింకివి. ఆబిడ్డ చలిచేత యేడ్చుచుండెను. తల్లి యూరుకోబెట్ట ప్రయత్నించుచుండెను గాని బిడ్డ యూరుకొనదు. మాకన్నకు కిటికీనుండి యేడ్పు వినబడుచుండెను. వాడులేచి, వీధితలుపు తెరచి, మెట్లుదిగి "ఏమండోయ్, ఏమండోయ్" అని పిలిచెను. ఆమె విని తిరిగిచూచినది. "ఆచలిలో, మంచులో బిడ్డనెత్తుకొని యెందుచే నిలబడియున్నావు? రమ్ము లోనికి రమ్ము. వెచ్చగా నుండును. బిడ్డ యేడ్పు మానును." అని మాకన్న యామెతో ననెను. ఆమె యామాటల కాశ్చర్యపడెను. కాని యాకళ్లజోడు పెట్టుకొన్న ముసలివృద్ధుడు తన్ను యింటిలోనికి రమ్మని పిలుచుట జూచి వాని ననుసరించెను. వారు మెట్లెక్కి యాచిన్నగదిలో ప్రవేశించిరి. మాకన్న యామెను తన పరుపునొద్దకు తీసికొనిపోయెను. 'అదుగో, అక్కడ కుంపటి చేరువగా కూర్చొనుము, చలికాచుకొని బిడ్డకు పాలిమ్ము' అని యామెతో నాడెను. 'నావద్ద

పాలు లేవు. నే నుదయమునుండి యేమియు తినలేదు' అని యామె చెప్పెను. ఐనను బిడ్డను రొమ్మునకు చేర్చుకొనెను. మాకన్న తలవంచుకొని, బల్లవద్దకు పోయి యొక కంచమును రొట్టెను తెచ్చి, గూటిలోనున్న పులుసును కొంత కంచములో పోసెను. పొయ్యిమీదనున్న గంజి చూడగా నింకను కాగియుండలేదు. అందుచేత వాడు అసే బల్లపై నుంచెను. రొట్టెను కొన్ని ముక్కలుగా కోసి వేడుకనున్న గుడ్డనొకటితీసి బల్లపై పరచెను. "ఇక్కడ కూర్చొని తినుము. నేను బిడ్డనుగూర్చి చూచెదను. నాకు బిడ్డలుండిరి. వారిని యాడించి యోదార్చుట నాకు తెలియును."

ఆమె బల్లవద్ద కూర్చొని తిన నారంభించెను. మాకన్న బిడ్డ-ద్ద పరుపుప్రక్కన కూర్చుండెను. వాడు బిడ్డను తనపెదవులతో ముద్దిడుకొన యత్నించెను కాని పండ్లులేని వాడగుటచే బాగుగా ముద్దిడలేకపోయెను. బిడ్డ యేడ్పు మానలేదు. అంత, మాకన్న బిడ్డను వ్రేళ్లతో కితకితలు పెట్టి నవ్వింప యత్నించెను. బిడ్డకు వ్రేలుచూపి నోటపాడుచున్నట్లు నటించి, తిరిగి యా వ్రేళ్లు బిడ్డనోట పెట్టుకొన బోయినప్పుడు తీసివేయుచుండెను. అవి క్రొవ్వుతో నల్లగా నిండియుండెను. ఆనల్లని వ్రేలివైపు చూచిచూచి యాబిడ్డ యేడ్పు మానివేసెను. మాకన్నకు సంతోష మయ్యెను.

ఆమె తినుచుండెను; తానెవరో, ఎచటికి పోవుచున్నదో, మాకన్నతో చెప్పనారంభించెను. "నేనొక సిపాయిభార్యను, ఎనిమిదినెలల క్రిందట నాభర్తను సర్కారువా రెక్కడికో దూరదేశమునకు పంపివేసిరి. నాటినుండి వారిగూర్చి నాకేమియు తెలియరాలేదు. నేనొక వంటలక్కగా నుంటినిగాని యీబిడ్డపుట్టినపిదప, చంటిబిడ్డతో పనిచేయలేనని వారు నన్ను పనినుండి తొలగించిరి. అందుచేత పనిలేక, తిండికొరకు మూడునెలలనుండి దేవులాడుచుంటిని. నావద్దనున్న సర్వస్వమును తిండికొరకు నమ్మివేసితిని. నేనొక దాది (Nurse) గా నుండదలచితిని గాని నన్నెవరు నుంచుకొనలేదు. నేను చాల పలుచగాను, బలహీనముగాను నుంటినట. అందుచేత పనికిరానని. ఇప్పుడే యొకవర్తకునియింటికి వెళ్లి యుంటిని. ఆయింట మాయూరిమనిషి యొక్కతె పని నున్నది. ఆయింటి యజమానురాలు, వర్తకునిభార్య నన్ను పనిలోనికి తీసికొందునని వాగ్దానము చేసె ఇప్పటినుండియే నన్ను పనిచేయుట కుంచుకొనెదరని కొంటిని, కాని వారముదినముల తర్వాత రమ్మని యామె నన్ను పంపివేసెను. వారియిల్లు చాలదూరము, పాప బిడ్డ నాయాసపెట్టితిని, నే నలసిపోతిని. మేము బసచే యింటియామె మమ్ము కనికరించి, యూరకనే, ధ మున కొప్పట నుండనిచ్చుచున్నది. ఆమెకు నేను కృత రాలను. లేనియెడల నెచటనుందునో, యెట్లు జీవింతు నే నెఱుంగను."

మాకన్న దీర్ఘనిశ్వాసము విడిచెను. 'అయి నీకు వెచ్చనిగుడ్డయైన లేదా?' అని యడిగెను. "అయ్యో నాయనా, నావద్ద నెట్లుండును? నిన్నటే నా యా కాలువ పైదళాలకై తాకట్టు పెట్టితిని" అని యా పరుపునొద్దకు పోయి బిడ్డ నెత్తుకొనెను. మాకన్న లేచె అలమారు తెరచెను. కొంతసేపు వెదకి వెదకి యొ ప్రాతకబ్బాను పైటికి తీసెను. 'ఇదిగో ఇది యంత బాగులేదు. కాని కొంత చుట్టపెట్టుకొనుటకు పని వచ్చును' అనెను. ఆమె యా కబ్బావైపు చూచె తిరిగీ మాకన్నవైపు చూచెను, ఆ కబ్బా నందుకొనె కళ్లనీరు నించుకొనెను. మాకన్న యామెవైపునుం తొలగిపోయి పరుపుక్రింద వెదకి యొక చిన్నపెట్టెను తీ యందులో కొంతసేపు వెదకి యామెవద్దకు వచ్చి యె దుగా కూర్చొనెను.

"నాయనా, నిన్ను దైవ మాశీర్వదించునుగా దైవమే నన్ను నీకిటికీవద్దకు పంపియుండవలెను; బిడ్డ చలి గడ్డగట్టిపోవలసినది. నేను బయలుదేరునప్పుడు గాలి మం ముగానే యుండెను గాని యిప్పుడు చలి గడగడ వడకించ చున్నది. నిజముగా దైవమే నిన్ను కిటికీనుండి వైటి చూచి నన్ను కనికరింపజేసినాడు. దీనురాలను, నే రాలను."

మాకన్న చిరునవ్వు నవ్వి యనెను. "ఔను దేవుడు నాకు చెప్పినాడు. నేను కారణములేక, మా

నీ కిటికీనుండి చూచుచుండలేదు." తాను కలగన్న గతి, నేను తినయింటికి దైవము వత్తునని చెప్పినట్లు నొక కంఠస్వరము విన్నసంగతి మాకన్న యామెకు చెప్పెను.

"అన్నియు జరుగవచ్చును" అని యామె లేచి బ్బా తోడుసుకొని, యదేబిడ్డకు గొంతయట్టి తిరిగి కన్నకు తన హృదయపూర్వకాభివందనము లర్పించెను.

"దైవముకొరకిది తీసుకొనుము" అని మాకన్న యామె కైదణాల డబ్బు లిచ్చెను, "నీకాలువ తొక్కట్టు చిపించుకొనుము" అనెను. వారిద్దరు నొకరికొకరు నమస్కరించుకొనిరి. మాకన్న తలుపు తెరచెను. ఆమె ళ్లిపోయెను.

ఆమె పోయినతరువాత, మాకన్న పులుసును గా త్రిగా కాచి, దింపివేసి, సామానులను చక్కబెట్టి, నిచేయుటకు తిరుగ కూర్చుండెను. కాని పనిచేయు చున్నంతసేపును కిటికీవైపు దృష్టినుంచుట మానలేదు; టికి కడ్డముగా నొక నీడ రాగానే ఎవరు వచ్చిరో యని వాడటు చూచును. తా నెరిగినవారును, దెరుగని వారునుకూడ నటునుండి నడచిపోయిరి గాని ముఖ్యమైన గా రెవరును లేరు. ఆఖరు కొక పండ్లమ్ము ముసలిది సరిగా వాని కిటికీముందర నే యాగెను. ఆమె యొక్క గంపతో పండ్ల నమ్మకమునకు తెచ్చియుండెను. అందు చాలభాగము చెల్లిపోయెనుకాని, యింక కొన్నిమాత్రము మిగిలిపోయినవి. ఆమెభుజముపై నొకకర్ర పేళ్ల గోనెసంచి యుండెను. ఏకో క్రొత్తగా కట్టుచున్న యింటివద్ద వాని దామెదేరుకొని, తనయింటికి గొనిపోవుచుండెను. ఆగోనెసంచివలన నామె యలసిపోయినది. భుజము మా ర్చుకొనుటకామె యచ్చట నాగినది. ఆమె పండ్లగంప నొకతిన్నెపై దింపి, సంచిని నేలపైపడవేసి, కర్రపేళ్లను కుదిలించుచుండెను. ఆమె యిటుచేయుచుండగా, నొక చకిటోపీ పెట్టుకున్న బాలుడు గంపదగ్గర పరుగున వచ్చి, యొకపండును లాగుకొని తనకాళ్ళకొలది పరుగెత్తి పోవుచుండెను. ముసలిది వానిని చూచెను. వెనుకకు తిరిగెను; వాని చొక్కాచేతిని పట్టుకొనెను. ఆబాలుడు విడిపించుకొనుటకెంతో ప్రయత్నించెను కాని ముసలిది వానిని గట్టిగా రెండుచేతులతో నుబట్టుకొని, తుదకు వాని టోపీనూడదోసి, జుట్టును పట్టుకొనెను. బాలుడు మొర్రోయని యఱచుచుండెను; ముసలిది వానిని కోపించుచుండెను. మాకన్న కంతాజిని జోడువ ప్రచ్చుటకు గూడ నాగలేదు. నేలపడవేసి, పరుగెత్తిమెట్లు దిగి వీధిలోనికిపోయెను. ఆదిసటలో వానికండ్లజోడు నేల బడెను. వీళ్ళు ముసలిదానిని చేరునప్పటి కామె బాలుని గూబలు పగుల గొట్టుచు, తిట్టుచు, వానిని పోలీసువాని కొప్పగింతునని బెదరించుచుండెను. బాలుడు విడిపించుకొన యత్నించుచు, మొర్రోయని కేకలు వేయుచుండెను. "నేను పండుతీసుకోలేదు. నన్నెందుకు కొట్టెదవు? నన్నువిడిచిపెట్టు, నేను పోయెదను" అనుచుండెను.

మాకన్న వారిద్దరి నడుమకుబోయి వారిని వీడదీసెను. పిమ్మట బాలునిచెయ్యి పట్టుకొని వాడు "అమ్మా, వానిని పోనిమ్ము. దైవముకొరకు వానిని క్షమింపుము." అనెను.

"ఆఁ !! వానిని క్షమించెదను ! తిరుగ సంవత్సరమువరకు మరచిపోకుండునట్లు బుద్ధిచెప్పెదను. పోలీసు వాని కొప్పగింతును, దొంగ." మాకన్న ముసలమ్మను శాంతపరుప తిరుగ ప్రయత్నించెను. "వానిని, పోనిమ్ము, అమ్మా, యిక నెప్పుడు నట్లు చేయడులే. పోనిమ్ము. విడువు" అనెను.

ముసలమ్మ విడిచిపెట్టెను. బాలుడు పారిపోవ యత్నించెను కాని మాకన్న వానిని గట్టిగా పట్టుకొని "ముసలమ్మను, క్షమింపుమని వేడుము. మరెప్పుడు నట్లు చేయకుము. నీవు దొంగిలించుట నేను చూచితిని" అనెను.

బాలు డేడ్వ నారంభించెను. ముసలమ్మను క్షమార్పణ వేడెను. "ఇకసరి, ఇదిగో నీకొకపండు తీసికొనుము" అని మాకన్న గంపనుండి యొకపండును తీసి బాలుని కిచ్చెను. "దీనిఖరీదు నేను నీకిత్తును, భయపడకుము." అని ముసలమ్మతో ననెను.

"అట్లే పిల్లలను మీరు పాడుచేయుదురు, దొంగలను వారముకోజాలవరకు లేవలేనట్లు తన్ని

యుండిన, మంచి బహుమానమై యుండును" అని ముసలి దనెను.

"ఆ! ఆ! అవ్వా, మనదృష్టిలో నది న్యాయమేమోకాని, దేవునిదృష్టికది యన్యాయము కాదా! ఒకపండును దొంగిలించినందుకు వానిని తన్నవలసినయెడల, మనపాపములకు మనకేమి చేయనగును?" అని మాకన్న నుడివెను.

ముసలిది యూరకుండెను. మాకన్న యామెకు రాజొకడు తనకు చాల ధనము బాకీయున్నవాని నెట్లు క్షమించెనో; ఆబాకీదారుడు తనకు కొద్దిగా బాకీయున్న యింకొకని నెట్లు బాధించెనో—ఆకథను చెప్పెను. ఆముసలమ్మ కథను వినెను; బాలుడుకూడ నిశ్శబ్దముగ నిలబడి వినెను. "దైవము, మనలను క్షమింపుమనుచున్నాడు. లేనిచో మనము క్షమింపబడము. ప్రతివానిని క్షమింపవలెను. ముఖ్యముగ నజ్ఞానులయిన బాలురను మన్నింపవలెను" అని మాదిగవాడనగనే ముసలమ్మ తలవంచుకొని, దీర్ఘ నిశ్వాసమును వెలిబుచ్చెను. "ఔను, అదంతయు నిజమే, బాగున్నది. కాని వారు బొత్తిగా చెడిపోయి వారు" అనెను. "అయితే, ముసలివారయిన మనము వారికి బుద్ధి గరపవలెను." అని మాకన్న బదులు చెప్పెను.

"నేను చెప్పునదియు నదే. నా కేడుగురు బిడ్డలుండిరి. ఇప్పు డొక్క కూతురే బ్రతికియున్నది" అని యామె ప్రారంభించి, తాను కూతురుతో నెట్లు జీవించుచున్నదో, తన కెందరుమనుమలు లున్నారో చెప్పి "నా బలమంతయు నిపు డుడిగిపోయినది. ఐనను యింకను నేను కష్టపడుచుందును. నాకు నా మనుమలను జూచిన చాల యిష్టము. వారు చాలా మంచిపిల్ల లంకూడను. వారు నన్ను ప్రేమించునంత నెవ్వరును ప్రేమింపరు. నే నింటివద్ద నున్నపుడు మాసరళ నన్ను విడిచిపెట్టదు. ఎప్పుడునూ అమ్మమ్మ, మంచి యమ్మమ్మ, ప్రియమైన యవ్వ—" అనుచు ముసలమ్మ కనుల నీరు పెట్టుకొనెను అచ్చటనేయున్న బాలునివంక జూచి యామె "ఔను, పాపము, ఇతడు చిన్నబిడ్డడు, దైవ మితని నాశీర్వదించుగాక!" యనెను.

ఆమె గోనెసంచిని భుజమున కెత్తుకొన యత్ని చెను. బాలు డామెవద్దకు చేరి యనెను "అమ్మా, దారినే నేనును పోవుదును. నేను సంచి నెత్తు వత్తును లెమ్మమ్మ, పద."

ముసలమ్మ తలవంచుకొని, వానిని సంచి నెత్త నిచ్చెను. వారిద్దరును కలిసి వీధివెంబడి పోవుచుం ముసలిది మాకన్న తీసిన పండు ఖరీదు నడుగుట మరచిపోయెను. మాకన్న చాల సేపటివరకును వా రును మాటలాడుకొనుచు కలిసి వెళ్లుట, చూచుచు వి నిలబడిపోయెను.

వారిద్దరును పూర్తిగ దృష్టినుండి తొలగిపో పిదప; మాకన్న యింటికి మరలెను. మెట్లమీద పడి విరిగిపోకుండిన తన కండ్లజోడు చూచి తీసికొ తిరిగి కంబళి పుచ్చుకొని పనిముందు కూర్చు కాని త్వరలో చీకటిపడెను. పనిచేయుట కేమి కనబడకుండెను. వీధి దీపములు వెలిగించువాడు, ములు వెలిగింప నా వీధిలోనుండి పోవుచుండుట చ 'దీపముల వేళయైనది' యనుకొని లేచి దీపపువత్తి రించి వెలిగించి పైని ప్రేలాడగట్టి పనిని తిరుగ నా భించెను. కొంతసేపటిలో తాను కుట్టుచుండిన బ పూర్తియయ్యెను. దాని నిటునటు త్రిప్పి, నలుదై కుట్టును చూచి, బాగుగా తయారైనదని తృప్తిజెం తన సామగ్రి నంతయు దక్కపెట్టి, చెత్తనంతయు గించి, దారము కంబళి తోలునుతీసి దాచి దీపమ దించి బల్లపై బెట్టెను. గూటినుండి మతగ్రంథమును తొలినాడు తోలుముక్క గురుతుగాపెట్టి యుం పుటను తెరువదలచెను గాని యది మరొకచోట తెరు కొనెను. ఇంతలో మాకన్నకు తటాలున గతరాత్రి జ్ఞప్తికివచ్చి తలచుకొనుచుండి నంతలో తనవెనుక శ్శబ్దము వానికి వినబడినట్లయ్యెను—గదిలో నడు చప్పుడు—వాడు వెనుదిరిగి చూచెను. ఆమూల చీ లో మనుష్యులు నిలబడియున్నట్లయ్యెను—వా పోల్చుకొనజాలని యాకారములు......

ఒక కంఠస్వర మతని చెవిలో చెప్పినటు లయ్యెను. "మాకన్నా, మాకన్నా, నీవు వచ్చెదవా!" "ఎవరది" "నేను" అన్నది కంఠస్వరము. చీకటిలోనుండి సీతన్న రూపములు బయటికి కనబడెను; చిరునవ్వు నవ్వెను; తిరిగి మేఘములవలె నదృశ్య మయ్యెను. అచ్చట నెవరును లేరు.

"ఇదిగో, నేనుకూడను" అని కంఠస్వరము వినబడెను. చీకటినుంచి యొక స్త్రీ తన చంటిబిడ్డ నెత్తుకొని కనబడెను; తరుణి చిరునవ్వు నవ్వెను; బిడ్డయు నవ్వెను; వారుకూడా మాయమైరి.

"ఇదిగో నేనును" అని మరల వాణి వినబడెను. ముసలమ్మయు బాలుడును గోచరమైరి; చిరునవ్వు నవ్విరి; అంతర్హితులైరి.

మాకన్న హృదయము నానందభరితమయ్యెను. దైవము నొకసారి తలచుకొనెను; కళ్ల జోడు పెట్టుకొనెను; పుస్తక మెచట తెరచుకొనెనో యచటనే చదువ నారంభించెను. పత్రముయొక్క పైభాగమున నా డిట్లు చదివెను:—

"నేను క్షుధితుడ నైతిని. నీవు నా కాహార మొసంగితివి. నేను పిపాసాబాధితుడ నైతిని. నీవు నాకు పానీయ మొసంగితివి. నేను నీ కపరిచితుడనై యుంటిని, ఐనను నీవు నా కాశ్రయప్రదాతవైతివి."

మరియు పత్రముయొక్క దిగువభాగమున నీ రీతి చదివెను:—

"నా సోదరులైన వీరిలో నే యల్పమునకైనను నీ వెంత యొసంగితివో, అంతయు నీవు నా కొసంగితివి"

మాకన్న తన కల స్వప్న కాలేదనియు, యా భావమె వాస్తవమైనదియు, నిజముగ నాడు ప్రభుకు తనకడకు వచ్చె ననియు, తా నతనికి సుస్వాగత మొసగి యాదరించె ననియు తెలపోసి సంతృప్తుడయ్యెను.

స్వప్న భంగము

మల్లవరపు విశ్వేశ్వరరావు గారు

నవమోహన స్వప్న
సంతతానంద ప్ర
పంచమ్ములో సుప్తి
నింతకాలము దాక
వింతవింత సుఖాన
వంతజలాలలో
తేలియాడుచు నింద్రి
యాలు నవ్వెను కేళి!

నీలాంబుదాలలో
దూరి దోబూచాడి,
గాలిమేడల శాంతి
గోరి దేహము వాల్చి,
తంపాలతల పూలు
త్రుంచి దామము లల్లి,
కవితా ప్రియామంజు
కంఠాన మెలివైచి,

సత్యసుందరభావ
సంకల్పనాకేళి
నిత్యమానందైక
నిరతికాలముబుచ్చి,
అత్యద్భుతమ్ముగా
నాటలాడిన జీవి
ఈహఠాత్స్వప్న భం (?)
గమ్మెట్లు సహియించు?
ఈ వాడబారునై
హికచింత లెటు సైచు?

జ్యోత్స్నాకరాలలో
జోగునిద్రల నుండ
ధూళిధూసరలోక
మేల నన్ను స్పృశించి
మేలుకొల్పి ఎడంద
నీలీల విదళించ?

కాలగర్భము విచ్చి
కరడువారిన భావి
నేల నాకనుదోయి
నీలీల తోపించ?
ఏల దుఃఖసుఖాల
నీరీతి మెరిపించి,
సుఖశంప మరిగించి,
శోకాంబుదమె పెంచి
కరిగించి కరిగించి
కారుజల్లుల ముంచి,

లోకమెల్లను శీత
లీకరించి ఘనీభ
వించి కంపిల జేసి,
ఈజీవనిర్ఘరి
వారి మంచుగ జేర్చ
క్రూరహృదయమేల
'కాల' కింకరు కింగ?

కారుచీకటి దిక్కై
కయి నొంటిగా బూని
దారి జేసుకపోయి
పారమ్ము జేరంగ
నీలేశ భావనా
శీలి కెట్లబ్బునో!
అరవిచ్చు నాశ ల
ల్లనె వాడి రాలగా,
పురివిచ్చు నాశయ
మ్మాలదృశ్యమైపోవ,
ఆగి వెల్గిను భా
వ్యాలయు జ్యోతులే
యారిపోవునొ ఏమొ
యను భీతి దహియించ,
ఆదివ్యస్వప్నాలు
ఆయువ్వన దురాశ (?)
నవసి కృశించునో!
నిలిచి జీవించునో!

రాత్రి ౧౨ గంటలయింది. ప్రపంచమంతా నిద్ర పోతున్నది. అష్టమీచంద్రుడు తుదిసారి ప్రపంచంమీద దృష్టివిసరి వాటికి సెలవుతీసికొన్నాడు. నక్షత్రాలువాటి పనుల నవిచేసికొంటూ అగాధాకాశంలో రువ్వులు పెట్టుకొన్నవి. రాత్రి నిశ్శబ్దంగా ఉన్నది.

సుమేరుని హృదయములో తుఫాను రేగుచున్నది. అతనికి సరిగా వారంరోజులనుంచి నిద్రాహారాలు లేవు. ఎప్పుడూ ఒకటే ఆలోచన. వాడిపోయిన ముఖంతో ఒకజీర్ణగృహంలో, ఒకమూలగదిలో, మట్టినేలమీద, గోడకు ఆనుకొనిన చెంపలతో కూర్చొని విచారిస్తున్నాడు. ఆసమస్యకు ఉత్తరం రాలేదు. మధ్యమధ్య సుస్వరను చేసిని పూర్ణిమా మాత్రమే వస్తున్నవి. వాడు ౧౨ గంటలయినా, రెండుగంటలు ప్రయత్నం చేసినను నిద్రరాలేదు. సుమేరూ! నీవు వ్యర్థుడవా? నీకు పౌరుషం లేదూ?" ఈ Challenge ని సాంత్వనవాక్యములలో కప్పి పుచ్చలేకపోయినాడు. ఈ ప్రబోధాన్ని పొందికూడ అచేతనముగ లెచ్చుట్లా? — లేచి దగ్గిర గాలికొఱకు బయటవచ్చి కూరుచున్నాడు. ఎదురుగా చింతచెట్టు దయ్యమువలె గాలికి కొట్టుకుంటున్నది. "ఏమి! ఆరోజులు — దేశచరిత్రలో పవిత్రమైన ఆరోజులు — ప్రతిమానవుని హృదయసీమలో కూడ చిరంతన నివాస మేర్పరచుకొని యుండవలసిన ఆరోజులు — ఆకృతయుగపు దివసములు — బ్రహ్మనాథ దేశపు ప్రతిభ తక్కిన దేశా లన్నిటికి వెలుగు నిచ్చిన ఆ రోజులు — విజ్ఞానము వెదజల్లిన రోజులు — అపురందరాది ప్రభువులు — ఆ ప్రజాపాలనాసమితులు — అవెన్నికలు — దేశము నిద్రపోతున్నదే! స్వేచ్ఛావిక్రయమునకై గుండెమీద చేయివైచుకొని నిద్రపోతున్నదీ దేశము! — వీండ్ల హృదయాలలో అగ్ని లేదూ? — వీండ్ల శరీరాలలో ఉద్రేకము లేదూ? — వీండ్ల ఆత్మలలో వికాసం లేదూ? — వీండ్లకు ప్రాణం లేదూ? — చుట్టుముట్టిన అగ్నిని వీండ్లు చూడలేరూ? — దాని నార్పివేయ ప్రయత్నించలేరూ? ఔరా! ఔరా! ఎటువంటి దేశంలో — ఎటువంటి వైభవంగులకు — ఎటువంటివారు జన్మించారు. కుర్చదాస్యంలో సంతోషిస్తున్నారా? ఆదేపగమావధిగా భావిస్తున్నారా? — మీకు విమర్శనజ్ఞానము లేదా? మీవిజ్ఞానముతో సహా — మీ హృదయాలెవరికై వస్తుట్టు వెళ్లారా? అయ్యో! ఇంత మౌఢ్యమా? ఇంతిమాంద్యమా? — వెనుక ఆస భాగ్రంలో అపురందరుని వంశీయులు నిలచి న్యాయంకొఱకు తామ తమపుత్రులను, తమవంశములను బలిగా ఇచ్చేశారు. ఆ దైర్యముపోయి పిరికిమందు ఆవేశించిందా? మీకు దేశము కనబడుట లేదా? మీకన్నులు పశువుల నేత్రములా? మీరు భరియైన కెలంతురుమచూడలేరూ? మీకింక ప్రబోధము కలుగ లేదూ? — మీకొకరిమాట వినపడదూ? ——"

"శక్తిహీనమాట లావాదయువులో విలీనమై పోతున్నవి. మఱికొంతసేపటికవి ఆమనస్సులోనే ప్రతిధ్వనిస్తున్నవి. క్రమముగా కాలము గడచిపోతున్నది — ఒకనిముషము వెంబడి మరొకనిముషము — ఒకగంట వెంబడి మరొకగంట లేచి అటూయిటూ తిరగడం ప్రారంభించాడు. ఆముఖం ప్రసన్నభావముచేత ప్రస్ఫుటముగా మెరుపులు పెట్టింది.

సుమేరుడు ధనికులబిడ్డడు కాడు, సామాన్యసంపన్నులకు జనించాడు. కాని వారాతనికి శ్రేయముకొఱక విద్యాదానం చేశారు. సంస్కృతి మిచ్చినంగా పఠించాడు. (Latin) భాష నేర్చుకొన్నాడు. ఆరెండిట్లో సమధిక విజ్ఞానముతో సత్యవిమర్శనముతో గొప్పగొప్ప చరిత్రలు చదివాడు. గొప్పవారిజీవితచరిత్రలు; ప్రథమమున తన దేశచరిత్ర. మున్నటి రోజులలో చక్రవర్తులుంటుండేవాండ్లు. వాండ్లు మహాక్రూరులైనందున వాండ్లను తలిమివేసి ప్రజాస్వామిక పరిపాలనను నెలకొల్పారు. ఎన్నికలమీద నొక సంఘముండేది. వారున్న సౌందర్యములుగలవారి నిర్భర ఎన్నుకొనేవాండ్లు. న్యాయపరిపాలన కింకొకటికూడ ఉండేవాడు. వీండ్లముచ్ఛ్వరివలన పరిపాలనక్రమము జరుగుతుండేది. ఆరోజులలో ప్రతి

బెంగాలు కెమికల్స్‌వారి
3 దివ్యౌషధములు

అక్వ పిక్చోటిస్ కాంక్

అజీర్ణవ్యాధి, మందాగ్ని మొదలైన ఉదర సంబంధమైన వ్యాధులకు దివ్యౌషధము. నిత్యము భోజనానంతరం సేవించిన కలరా రానీయకుండ కాపాడగలదు.

పికోటిస్ బిళ్లలు

అక్వపికోటిస్ కాంక్ నకు బదులు తయారైనవి. ఒకబిళ్ల సేవించినవెంటనే బాధ నివారణమగును.



లిక్విడ్ ఎక్‌స్ట్రాక్ ఆ
కాల్‌మెగ్

లివర్ సంబంధమైన వ
ధులకు గుణమివ్వగలదు.
డ్డలకూడ సేవింపదగినది.

బెంగాల్ కెమికల్ వారిచే తయారైన ఔషధములనే కోరుడు. మట్టుపురికం కోరకుడు.

బెంగాల్ కెమికల్ అండ్ ఫార్మస్యూటికల్ వర్క్స్ లిమిటెడ్, కలకత్తా.

చిరకాలమునుండీ బాధించుచున్న మూత్రవ్యాధులకును శగ (గనేరియా) వ్యాధికిని క్రొత్తగా కనిపెట్టబడిన దివ్యౌషధము.

గనోకిల్లర్ (రిజిష్టర్డు)

ఈ యౌషధము శ్రేష్ఠతరము. ఇంగ్లీషుమందులను దేశీయములగు నౌషధములను పుచ్చుకొనినను గుణము కలుగనియెడలను, యింజక్షనుల వలనను వాక్సీనులవలననుగూడ లాభము లేక పోయిన యెడలను వెడపటి ప్రయత్నములు మాని గనోకిల్లరుననుగూడ పుచ్చుకొని చూడుడు. పెక్కు యేండ్లనుండియున్ననులేక క్రొత్తగా తలిగినను ఎరకము శగసంకటమైనను మరెట్టి మూత్రవ్యాధులకైనను స్త్రీలకైనను పురుషులకైనను గనోకిల్లరు తప్పక పనుర్చును. మూత్రము ఝుఝారీగా వెడలుట మూత్రము పోవుచున్నప్పుడు కలుగుమంట తగ్గిపోవును. మూత్రనాళములందలి వాపుతీసిపోవును శగవ్యాధి (గనోకోకసు)వలన మూత్రము బొట్లుగా పడుట, మేహరోగమువలన మూత్రద్వారమునుండి పోవు తెలుపు, యురాక్రైటీసు, ప్రాస్టాటిటీసు, సిస్టిటీసు, లుకోరియా, మున్నగు వ్యాధులన్నియును స్త్రీలకును పురుషులకునుగూడ గనోకిల్లరువలన కుదురును. వీర్యము (పెసను) పోవుట, స్త్రీలు గర్భవతులుగానున్నపుడు కలుగు మూత్రవ్యాధులు మున్నగునవిగూడ దీనివలన కుదురును. 50 మాత్రలుగల సీసా ఖరీదు రు. 8-0-0 వి. పీ. చార్జీ ప్రత్యేకము. ఒక్కసారి 8 సీసాలు తెప్పించుకొనిన వి. పీ. చార్జీ మేమే భరించెదము.

అడ్రసు:—డాక్టర్ డి. యస్. జస్సాని, 137 కికావీథి, గులాల్ వాడి, బొంబాయి 4.

Tel. Add. "GONOKILLER" Dr. D. N JASANI, 137 Kika Street, Gulalvadi, Bombay, 4.

125 మద్రాసు సిటీ ఏజెంట్లు దాదా అండు కంపెనీ, 260 చైనాబజారురోడ్డు.

సుసామ

ప్రాచ్యదేశ కేశవర్ధని

సుసామ చేయునట్టి పని నిజముగా ఆశ్చర్యకరమైనది. అది శిరోజములకు నిజమైన జీవమును, కాంతిని గలిగించుచున్నది. స్వాభావికమైన కదలికను, కాంతిని గలిగించి శిరోజములను మృదువుగాను, నవీనముగాను, విస్తారముగాను పెరుగుట తోడ్పడుచున్నది.

P. SETT & Co.,

PERFUMERS,

ULTADANGA, CALCUTTA,

Tele: "Libiscuit", CALCUTTA.

వానిహృదయంలో అగ్ని ఉండేది "దేశముపిలుపు" అంటే అది ప్రజ్వరిల్లి పోయేది. అందుకు ముందు ధర్మము, తరువాత సౌఖ్యము. "నాకు కావలసింది నా ఆనందము. అది ఇతరులకు కష్టముగా ఉండనీ సుఖంగా ఉండనీ" అనుకునే వాండ్లు కొరవ్వారు. మనమంతా సోదరులమనే భావముండేది కట్టుబాట్లెన్నున్నా. మనవాళ్ళ దేశీయుల మనే పట్టుదలవుండేది యెన్ని విధిజనులున్నా. ప్రతివిషయంలో మంచినితీసికొనుటకే ప్రయత్నించారు. ఆశోజాలలో అవసరమువచ్చిందా తమ్ము తన భార్యాసుతులను త్యాగంచేయడానికి వెనుదీసేవారుకారు. ఎవరెవరికి తగిన విధులు వారికి; ఎవరెవరికి ఉండవలసిన కట్టుబాట్లు వారికి; ఆశోజాలవి

కాని అవి మారిపోయినవి. "పంచుమొట్లన్నా పోనీ నాదారినాదే." ప్రయత్నించడం సార్వజనీనక స్వపోషగ భావానికే. కాని లోలోపల ప్రతివారికి భేదాభిప్రాయాలు. ఒకరినొకరు ముంచివేసే కుట్రాలోచనలు. అంతింతనరాని ఆశ. అన్నిటిలో విధిజన చెందినా కూడ అప్పుడైకమత్యముండేది. ఇప్పుడు విధిజనులు తీసివేస్తేకూడ అనేకమతాలు. ధనమున్నదా చదువు పనిలేదు. గౌరవంకొరకు దేవులాడవలసిన అవసరంలేదు. ఉద్యోగాల కొరకు సిఫార్సు లవసరంలేదు. ధనికులు కుళ్ళుహృదయాలతో రంగారెక్కుతారు పేదవాండ్రు వికసించిన హృదయాలతో అడవిలోని పుష్పాలవలెవాడిపోతారు. కట్టుబాట్లుపోయినవి నాగరికత క్షీణించింది.

సౌరాష్ట్ర మెక్కువయింది, పట్టుదల పోయింది, హృదయాలలో అగ్ని చల్లారిపోయింది ఆశోజాలవి — ఆశోజాలవి.

యువకుల మూకలు దేశమంతానిండిపోయినవి. మునుపు ప్రతివాడు కత్తిపట్టేవాడు, ఇప్పుడు ప్రతివాడు గడ్డపారపట్టాడు. దేనికి? ధనముబాగా పనిగత్తిపోన వానికి. దేశం పరులవశమయింది. స్వాతంత్ర్యం అడుగంటింది. వాండ్లకు స్థిరనివాస మేర్పడింది. వాండ్లనుంచి గుణాలు పట్టుపడకపోయినను చెడ్డగుణాలుపట్టుపడ్డవి. ధనవిహీనులైనారు.

క్రమక్రమంగా అపంస్కృతి ప్రబలింది. అశో... చాలా లెక్కువైనవి. అజ్ఞానాన్ని అవలంబనంగా తీసికొ... విదేశీయులు నిపుణంగా రాజ్యభారం నెత్తికేర్చు... మొదలుపెట్టారు.

సుమేరు దీనంతా చూచాడు. అతడు తన తల్లి... డ్రుల శ్రేయములవల్ల పొందిన విద్యాధిక్యములవల్ల పరిశ్ర... కనుగొన్నాడు. అతని హృదయంలో అగ్ని ప్రజ్వ... చింది. అతడు లేచినాడు. ఏమిచేయగలడు? — కా... ఆశోక్షను తీసివేయలేకపోయినాడు. ఉత్సాహం... ఒక శుభదినమున బయలుదేరాడు కంకణంకట్టుకొ... "ఈ మహోద్యోగంలో ప్రాణం విడువవలసి వచ్చిం... సంతోషముతో విడుస్తాన"న్నాడు. వాండ్లతల్లిదండ్రు... ప్రథమాంగ దీవించారు. పిదప దేశమాత ఉత్తేజం కలిగించి...

ముందు చిన్న చిన్న గ్రామాలు తిరిగాడు. ... పాటు సేకరించ విల్లిగియార్ అనే పేరుగొందిన వాండ్ల... దగ్గఱకు చేరినాడు. కొన్ని పరిహద్దులోపలనే ఉ... వాండ్లకు వాండ్లకు తానే స్వయంగా బోధించా... ముందు కథాపూర్వాన విజ్ఞానాన్నిచ్చాడు. వాండ్ల... ఉండే అగ్నిని రగుల్కొల్పాడు. తనశక్తిని వారి... ప్రవేశపెట్టాడు. వాండ్లసేనాగణములలో నా... కులనుగా చేశాడు. ముఖ్యమైన కల ప్రతివానిని దగ్గ... తీశాడు—ముఖ్యంగా పేదవారిని. దేశోపకారిణీ కా... లయమని పేరుపెట్టి —ందులో పిల్లను చేర్చాడు. కొ... కాలములోనే ఒకవిద్యాశాల స్థాపించాడు. ప్రతివా... అందులో విద్య నేర్చుకొనేవాడు. అందులో ప్రవే... బోధన ఉంటుండేది. తెలివిగలవాడు త్వరగానే న... ర్చేవాడు. తీరికగా నున్నప్పుడు తానే అన్ని పరీక్ష... వారలకు స్వయముగా తానే నేర్పుచుండేవాడు ముఖ్య... నది. ప్రతివాడు విల్లు అమ్ములువాడుట, కసరత్తుచేయు... నేర్చుకొని ఉండవలెను. లేనిచో వాడెందుపనికిరా... చేతిపనులు మొదలగు కళలలో తానుకూడ విజ్ఞా... సంపాదించుటయేకాక తనతోడివారికికూడ నేర్పించేవా... ఎవనికైనదులో చురుకుగా కనపడితే వాడదే చేయవ... ఇందువల్ల వచ్చే ద్రవ్యము సంస్థకు సంబంధించి వుంటు...

ద్దికాలంలో అతనికళాశాల నిజంగాకళాశాలలయి అన్ని కములకళలకు ఆటపట్టయింది. అందులో శాస్త్రజ్ఞానమునూర్చి శ్రమపడేవాండ్లు. అందులోనే గ్రంథములను చదివి సూక్ష్మాంశములను గ్రహించే వాండ్లు. ప్రత్యేకభాషలలో ఒక్కొక్కదాంట్లో పండితులు. వారు దానిలో మంచి గ్రహించవలెను. ఉచితవిద్య. ప్రతిరోజా ప్రతియింట కొద్దికొద్దిగా తృణమో పణమో గ్రహించేవాండ్లు. ఇవంతావిలన, వాండ్లశ్రమ వాండ్లకు భోజనం పెట్టేది; నిరుపయోగులయిన జనబాహుళ్యములో రత్నములను తెలిసినంతవరకు చేరాడు. అందుకనే అతి కొంతపట్టుదల కలిగియున్నాడో అంతపట్టునిలగలవాడే. దినదినాభివృద్ధి చెందుతున్నది. ప్రతిగ్రామంలో మంచి కూడ ఒకరో యిద్దరో ముందు మనుష్యులను తయారుచేశాడు. ప్రతిమాండలిక వీరుల చరిత్రలను, భక్తిశ్రద్ధలతో పఠించారు — పఠింపించారు. మరి విషయంకూడ — దేశచరిత్రప్రాముఖ్యము. వక్తృత్వకళలవాండ్లుద్బోధనకు, హృదయముకలవాండ్లు తక్కువనులకు కొన్నికొన్ని గ్రామాలు కలిసి సంస్థలు. వాటికి (Representatives). వీండ్లంతా ఒకకొండదగ్గర పల్లెటూరిలో పాకాలలో సమావేశము కార్యాలయము. మొదటి అధ్యక్షుడు తానే. ఆజ్ఞలు వర్తమానములు — అంతా కొద్దికాలంలోనే విచిత్రపరిపాలన యేర్పడ్డది.

పిదప వర్తలనుపంపి తానుకూడ బయలుదేరి పల్లెటూళ్లకు వెళ్లి న్యాయాన్యాయవిచక్షణ ఆరంభించాడు. ఏమాండలిక సంస్థ దానికి. వాండ్లు ఫిర్యాదీలను విచారించి వాండ్లకునచ్చచెప్పి కోర్టులు మాన్పించారు. గ్రామాగ్రములలో విద్యావ్యాపన జరుగుతున్నది. దీనికి ముఖ్యమైనవి. ప్రథమమున రెండే ఆధారాలు. ఆమాండలికవరుల చరిత్రల ఘట్టాటించుట, మతవిషయికథయము. ఈప్రకారే మన్నిచోట్ల పెరిగిపోయింది. మాండలికసంస్థలు న్యాయస్థానాలైనవి. ప్రతివిషయంకూడ శ్రమపడి కృషిచేసి నిజముసాధించేవారు. పిదప బోధన. ఒక్కొక్కప్పుడు బోధన సరియైనపాకంలో నిజమును బయల్పఱచి దోషిని సిగ్గుపడి క్షమాపణ వేడుకొనునట్లు చేయుచుండెడిది. అప్పటినుండి వాడే ఆసంస్థకొఱకు పాటుపడేవాండ్లలో ముఖ్యుడు. ఈవిధంగా తీర్పులు చెప్పినందుకు, వారి దగ్గఱ కొంతరుసుముకూడ వచ్చుచెప్పి వసూలుచేసేవారు. కోర్టులకొఱకు వేలకొలది ధనముపోవుటం లేదూ? అందులో మహాద్రోహం. ఇంకో విషయంకూడ: కోర్టులలో జరిగే తీర్పులలో అన్యాయము, ధననాశనము. వారి మృదుమధుర వచనాలు పత్యమున వ్రద్దేకంకలిగించింది.

ఇందులోనే పరిపతులు పెట్టుబడులు. రాజ్యంలో దొంగలబాధ తక్కువయింది. మళ్లీ ఒకసారి శాంతము దేశమధ్యమున బయలుదేరింది. చేసేపనులలో రాజద్రోహము లేదు. అంతేయని శాంతము పమకూర్చుటకు, ప్రజలు వారిని వారు కట్టుబాటులలో నుంచుకొనుటకు.

ధన మెక్కువగా చేరడం మొదలుపెట్టింది. దానితో కావలసిన పనిముట్లు, గ్రంథాలు మొదలైనవి కొనుట ఆరంభమైనవి. మనుష్యుల అభివృద్ధికి ముఖ్యమయింది — ఆశ తగ్గింది. ఇదే పట్టణాలలో ప్రాకింది. జమీందారులంతా డా పానుభూతి చూపారు. యువసేనలు భయముతో కనిపెట్టుకునే యున్నవి. కాని యింకను దురూహ లేదు. కోర్టులకు చాలాకొలు సెలవులు వచ్చినవి. కాఫీహోటల్సు మొదలైనవాటిలో వంటవాండ్లకు తీరిక దొరికింది. ప్రతిపనికూడ వీండ్లే చేస్తుండేవాండ్లు. కొన్నికొన్నిట్లో కుబేరుడు తనతో సమానులను, తనపిదప తనపని కొనసాగించువాండ్లను తయారుచేశాడు. ప్రతివాడు బలిష్ఠుడే. ప్రతివాడు విల్లునమ్ములు పట్టనేర్చినవాడే. ప్రతివాడు విద్యావంతుడే. ఉద్యోగాలిచ్చే కష్టము — యాచించే కష్టముకూడ తప్పింది. ఒక్కపన్ను వసూలు చేయుటమే పరిపాలనాధికారుల క్రింద. దుర్గుణాలు పోయినవి. కావలసిన ప్రతివస్తువు స్వదేశములోనే చేయుడం — అనే అందరు ఉపయోగించడం. ఆకొఱకుగాను పొలాలు ఏర్పరచగ పంటలు పండిపోయినవి. దేశమంత సుభిక్షంగా ఉంది.

శాస్త్రపరిశోధనలలో (Scientific improve_ment) జయము లభించింది. ఏకార్యమైన పట్టునల కలిసిచేస్తే అవుతుంది. వీరి శాస్త్రపరిశోధన లితర దేశాలను మించినవి. ఇతర దేశాలకు ప్రాకినవి.

మతవిషయములోకూడ ఎక్కువ ప్రయత్నము జరిగింది. ఏమతమువారు లాభములేములో. ప్రకృతికంటె మనస్సే గొప్పది, మనోబలమువలన కానికార్యాలు లేవు. ముఖ్యంగా యోగశాస్త్రం అభివృద్ధిచెందింది.

ఈవిధంగా దేశమంతట ప్రాకిపోయింది. పరిపాలనాధికారుల కప్పుడూ విశ్రాంతే. కోర్టులలో గబ్బిలాలు. పెద్దపెద్ద రాజకీయభవనాలలో గబ్బిలాలు, ఇదివరకంతా దేవాలయాలలో స్థిరనివాసం ఏర్పాటుచేసుకొని ఉండేవి. ఇప్పుడక్కడనుంచి transfer కావలసివచ్చింది.

పరిపాలనాధికారు లీమార్పు మొట్టమొదట అశ్రద్ధగా చూచినను, పిదప మోసం గ్రహించారు. ఆఖరు కిదొకసామంతరాజ్యంగా మారిపోయింది, వాండ్లు కా కప్పంకూడ పిండ్లే ముందే చెల్లించివేయడంకూడా ప్రారంభించారు. Revenue Department కూడ మూలపడ్డది. ఇక వారు చేయునదెద్ది!

కొన్నాళ్లు సుమేరుని బంధించారు, కాని వెంటనే అతనిప్రదేశము మరొకడు ఆక్రమించుకొన్నారు. తిరిగి యెప్పటివలెనే పనులు సాగుతున్నవి. సుమేరుని నిర్బంధము, లోలోపల అందరికి క్రోధాన్ని రగుల్కొల్పుతున్నది; కాని అది పైకి పొంగలేదు.

ప్రథమప్రయత్నము నిష్ఫలమయింది. క్రొత్త పన్నొకటి విధించారు. ధనహీనమైన దేశము తిరిగి ధనవంతమయింది. ఆపన్నుకూడ సంతృప్తిగానే యిచ్చేశారు.

ప్రజలలో "సుమేరు" పదమే ప్రోత్సాహకర సాధనమయింది. దేశమంతా నూతనజీవముతో కళకళలాడుతున్నది. అంతమంది మనుష్యులున్నప్పటికీకూడ దానివ్యాపకము గంభీరమయిపోయింది. అది యితరుల కెవరికీ లోబడదు. భేదోపాయము లాభించలేదు. సుమేరుని సామదాన భేద దండోపాయము లుపయోగించి వేరు చేయ ప్రయత్నించారు. కాని అదిసాధ్యంకాలేదు. మునుపు సుమేరు ఓడిపోయినను, కృతసంకల్పుడు కాలేడేమో?— ఆ నూతనోత్సాహములో అతినుంచాత్రం ఆగగలదా?—

సేవలో ఒక్కదేశీయుడుకూడ లేడు. అంత విదేశీయులే. కాని అంతిమప్రయత్నముకూడ చేసి మించ సంకల్పించుచున్నారు. అనవసరంగా ఒకచ దౌర్జన్యం చూపించారు.

కాలం సమీపించింది. పరికరజాలన్ని సిద్ధమై వస్తుతత్వం బాగా గ్రహించి రహస్యంగా అవగాహనం కొన్ని దేశీయుల కాళ్ళుంకరసామగ్రిని విభజించడం (decompose) కష్టం అవసరం లేకపోయింది. మీద యువను లాగిపెట్టుకొనియున్నారో ఆ కాళ్ళల దెబ్బదిన్నది. వారు స్థితి గ్రహించారు. Tennys కూడ చెప్పాడు.

"The old order changeth yieldi place to new"

సుమేరునకు విజయాచరణమయింది. శాస్త్ర మతము—కళలు—ప్రజాహృదయములలో జయజయధ్వానాభిం ములతో అతనికి స్వాగత మిచ్చినవి. తాను ప్రథము మున్న గ్రామమే నగరమయింది. ఆ కార్యాలయంలో "ప్రథమాధ్యక్షుని కభిషేకము"ని ప్రకటనమయింది. అ నుండి వచ్చారు. ఎక్కడమూచిన జయజయశబ్దాలే సంతోషమే అధ్యక్షుడు నిలవబడ్డారు.

అప్పుడొక పురుషుడువచ్చి తనచేతిలోనున్న పు మాలను చిఱునవ్వునవ్వుతూ వేశాడు సుమేరునిక ములో, సుమేరుడు రేఖపొడమూచి "నాకుదో కలిగించింది మొదట, నాపిదప నాప్రదేశంలో జయ దంగా నా పనికొనసాగించింది—దేశోపకారం చేసింది. కు కీర్తిసంతోషము తెచ్చింది నీవేనా రమణీ!—" కౌగిలించుకొన్నా డావ్యక్తిని ఆమె చూచుచుం స్త్రీ! ఆయిపోయింది.

ఆనందపరులకు ప్రజలంతా సంతోషంతో దీ చారు. ప్రకృతికూడ ప్రణామపూర్వకంగా మందహ వర్షాలు చిలుకరా వారిని ఆశీర్వదించిది—ఆ పెద్దపండుగ.

(న)రవిద్య — (సర్కసు)

క్రొత్తపల్లి సూర్యారావు గారు

ఉ. నరవిద్యావాఁడ! నినువంటి స్వతంత్రుఁడు లేఁడు ముజ్జగం
బుల నిన్నుఁ బోలు నేర్పరియుఁ బుట్టఁడు నీచతురత్వ మెంతయుం
దెలిసి వచించువాఁడు గణుతించెడువాఁడును లేఁడు సత్కవీ
శుల నొకఁడైన నీచరిత చోద్యముగాదె జనాళి కెన్నఁగన్.

గీ. నీకులోఁగనిజంతు వెందేనిఁగలదె - సర్వదమనుండ విశ్వ మీజగములోన
నీవ, కావున నే భరతావనీప్ర-శస్తి నేటికిఁ గొంత నీచాయ నిల్చె.

మ. మృగరాజుం గరి గూడి యాడఁ బులితో మిత్రత్వముల్ మేఁకచే
యు గుడారంబున నీప్రభావము పురాయోగ్యాశ్రమఖ్యాతి నీ
యుగమం దున్నది చెల్లరే నిపుణ, నీ యుద్యోగమందున్న వా
రు గరిష్ఠాశ్రమవర్యు లందఱును శ్రీలుం బూరుషుల్ నిత్యముల్.

పూర్వ రా జెవండో పులిని మేఁకను నొక్క-చెఱువులోనఁ ద్రాగఁ జేసె నీర
టందు; రొక్కకంచ మందు నీపటకుటీ-రంబులోనఁ ద్రాగు నరిది గాదె.
ప్రజలు నీకెన్నఁడో యప్పు పడిరి దాని, కెవ్వరికిఁ బద్దుపాయులు నెచ్చఁదగ్గు
వడ్డియును గొట్టివేఁత నిర్బంధమన్న-మాటయుండ దదెప్పుడో మాది మాకు
నిచ్చుటే చాలు నని నీవు ఋణముతీర్చు-కొనుటయే చాలు ననియును జనులు నుంద్రు
[1]ఏకరగ్రాహియును నీకు నింతలొచ్చు-నీవలె [2]వసూళ్లఁదీసెడు రీతియందు
గడువుపెట్టఁడు; తెమ్మనియడుగ; వేఁడు-జిల్లిగవ్వయు మానఁడు చెల్లువెట్టు
నీవుగాచ్చున్న చోటికి నియతివచ్చి-రెండుమూఁడుపూటలను నీవుండినట్టి
నాళ్లలో నెప్పటికి నప్పు న్యాయమైన-చీటి యిచ్చెదు నీకెంత చెల్లుబడియొ
పాలకులు పొమ్మనెమ్మన్నఁ బంద లేదు-కఱవు, పసువులు చచ్చెను, గాలివాన,
వఱద నష్టంబు, మల్లెలుపట్టె విత్త-నంబు మరలదు, వచ్చు వర్షంబుదాఁక
గాపుసేయుఁడు, గొడ్లకు గడ్డిపఱక-కొఱకు సేద్యంబు నేఁజేసికొందుఁగాని
యనును గమ్మతిగాఁడు-మాయురఁగుఁగొట్టి-వైచి రంధకారంబు దీపంబు లేదు
వీథిపొడుగున-గాల్గొన్నిప్పి తుంగఁ బడితి-దారిలో గోతులను బూడ్చువారి లేదు

1. కరగ్రాహి=Collector. 2. వసు + రాళ్లు = వసూళ్లు.

పన్ను పన్న నివత్తు రన్నలుకుఁబల్కు-నాగరకుఁ, డెందుఁజూడశూన్యంబు డబ్బు
కంటఁబడలేదు గుఱ్ఱంబుగొంటి నిన్న-గాసు కానయ్యెసీనెల కానిలెందు,
పోయిరంపను ధని; యిన్నిపోవు నిన్నుఁ-దలఁచినప్పుడు ప్రజకు, వత్సరముదాఁటె
నేలరాఁడయ్యె నేరాజ్య మేగినాఁడొ-తీఁగపై నెక్కి- యొకకుఱ్ఱనాగులాడె
నెన్నిబంతుల నెగిరించెఁ గన్నెయొకతె-వచ్చునాటకములు వచ్చి చంపెగాని
యనుచు నెకు రెడు రేచూచు చనుదినంబు- నెల్లవారలు నేకోరి తెల్లవాఱె
చూచి గోడలపైనున్న చోద్యములను-మేను మఱితురు పౌరుగూరిలోని కూఁతు
నల్లు రమ్మని జాబులు, నత్తవారి-యింటికేగిన కొడుకున కెదురుచూచి
గెంతివార్తలు-నీవన్న నెంతసంత-సంబు జనులకు నిలునిండ నరకునిండు
బంధువులు స్నేహితులును శోభనదినంబు-లరుగువలెనుండ్రు నీవన్న నంగయాన
నిన్నువచ్చెడివానిని నిన్నమొన్న వింతు రచ్చటినుండియు విత్తమెల్లఁ
గూడఁ బెట్టుచు నడిగించుకొనక యిత్తు-రదియె ప్రతిచోట నూళ్లలో నవ్వులిచ్చు
నట్టివారును బుద్ధికొన్నట్టివారు-నెఱిఁగి యాగతిఁ జరియింతురేని యెంత
గౌరవంబుండు నిరుపుర కారయంగఁ-దగవు లుండునె యెందైన దండుగన్న
మాట యుండునె యేలయో మాటువెట్టి-కాలనోషంబులనుచును గడువులనుచు
మానిపించుకొనుచు నన్నమాట నిలువఁ-బెట్టుకొనకుండ నలతేలఁ బెట్టిపడుట
న్యాయముగ నున్నదా యూహసేయరెవరు-సుందరులఁగాంచి వలతురు మందయాన
లఱ్ఱు; పురుషులు వలచెద రండ్రు రాము-మోహనాకృతికిని నీదు మొగముచూచి
కుండ బాలురు వృద్ధులు దండిమగలు-స్త్రీలు జరభులు పశుచులుఁ దెరలి నీక
రగ్రహణ[1]లాలసతకు మెచ్చి రారె నిశల-శక్తిమంతుని మెచ్చని జగముగలదె.
పటకుటీవాసి నీవంటివాఁడె యెల్ల-యువయువంబులను స్వవశం బాచరించి
కొనఁగ నాత్రైదవయువముల్ గుదియఁబట్టి-పర్ణకుటిలోని యోగి గర్వపడఁదగునె
నీకు నివ్వాలు కాలవు, నిన్నుఁ గత్తి-నఱకఁజాలదు భువనంబు కాచియుండు
నాకసం బెత్తి యాడించు నవని పఱవుఁ బలెనె రక్షించు భూతము ల్వశమునాను
నేనుఁ గెడయెక్కి-నను నీకు నెగ్గులేదు-గుండు తలఁబడ్డ నొప్పిలే దెందుగడ్డి
పోఁచ ద్రెంపిన రీతి నీవుగొలుసులను-ద్రెంపుదువు; నిన్ను మెచ్చెదఁ బ్రియుఁడ యొక్క

1. కరగ్రహణ=చెట్టపట్టుట; పన్నుతీయుట.

డాన్నికై—నాటకములందుఁ దరుణ వేష-ధారులనుగాంచి తరుణులు తగులుగొందురుఁ
వెత్తినసమది తామే మొ వేషమందె-యట్టులుండుము వట్టియ ష్డందఅవలె
డొక్కి-వారమె యనుకొక చక్కనైన-వారలమొకాన వలచి రీవనితలనుచు
ననుకొనుచుఁ బొంగి ముగ్ధల మనసువాచి-కొనెడువారలు గలరు నీవనిన, నేనుఁ
గక్కినను మోసెదవుగాని యినుపపెట్టె-యెత్తుకొనిపోవఁ జాల విల్లింతమీఁద
నుండి దుమికెద వేగాని మొండిగోడఁ దూఁకఁజాలవు దీపనందోహవిశద
పటకుటీరంబులోని నీప్రజ్ఞయెల్ల-నాటకునివలె నేను సౌందర్యరాశి
ననుకొనుచుఁగాని నేనె సింహబలు నంత-వాఁడననిగాని పొంగవు బళిర! యట్టి
వాఁడవౌటనె నీయాట వసుధలోన-సాగుచున్నది జయము నీసంఘమునకు
నుడుపతోఁకను బ్రేలాడి యురుతరంపు-కోటలెక్కిరి, చెఱసాలగోడదొంగ
లొకఁపైనొకరెక్కి తామురికి రనుచుఁ-జెప్పుకొనుమాటలెల్ల నీ చెవిని బడిన
నేమిపన్నెదవోయను నించుకంత-భయములేదయ్య మాకు నీవలన కెట్టి
ఎవ్వఁడైనను దనవృత్తి నిర్ధరీతి-నట్టహాసముగాఁ జేయ యశముగల్గ
కొంచెముండిన గొప్ప లోకులకుఁదోఁచు-నట్లు చేయుచు మేలుమే లనఁగ మెలఁగ
వలయు నొంటెద్దుబండి దీపంబుమాడ్కి-మిన్కుమిన్కనుచున్న నేమిఫలముండు
గొప్పవాఁడైన దర్పముల్చెప్పవలయు-వీథివీథిని దొమ్మరి విద్దెచూపి
యొండనక వాననాక తానెంతసేపు-నిన్నుమించిన పగు మంచికొన్ని పనులు
చేసినను నాల్గుడబ్బులు చేతఁబడవు-చూచెదరు డబ్బు దండుకోఁ జొచ్చినపుడె
యల్ల జరిగెద రెవ్వరు నాదరింప-రంతతోఁబోదు డబ్బీనియట్టివాని
వాపి చండాలుఁ డని చూచి పాఱిపోయె-ననుచునిందించు దొమ్మరి; యతని నేమి
యనక తక్కినపేమనా నరుగుజనుఁడు-నీకు వారికి వాసి యెన్నినను జగతి
హస్తిమశకాంతరమ్ము పుణ్యంబువలన-యశము లభ్యంబగునుగాదె యంద అంద
లంబులెక్కిన బోయీలు, లవణజలధి-మంచి నీరైన నుప్పు లభించుటరుదు.

నాతోటి ప్రయాణీకుడు

బుద్ధిరాజు రాజభూషణరావు గారు, బి. ఏ., బి. యల్.

మా యిద్దర్లో రైలుపెట్టెలో ముందెవరు ప్రవేశించారో నాకు తెలియదు. అసలు ఇంకొకరా పెట్టెలో ఉన్నారనే అనుకోలేదు కొంతసేపటిదాకా నేను. రైలుబండి రహదారీపడవలాగా ఎక్కడపడితే అక్కడే ఆగుతూ, శాశ్వతత్వమంటే యేమిటో మనిష్యులకు గోచరించేటట్లు సావకాశంగా పోతూంది. మొదట బయల్దేరినప్పుడేమో రైలు కొంతవరకు నిండుగానే ఉంది. కాని ఆగిన స్టేషను దగ్గరల్లా ఒకరొకరు, ఇద్దరిద్దరు చొప్పున దిగిపోవడం ఆరంభించారు. ఇలా నాలుగైదు స్టేషన్లు దాటేటప్పటికి నా పెట్టెలో నేనొక్కడ్నే మిగిలిపోయాను; కాదు కాదు, ఒక్కడ్నే మిగిలిపోయా ననుకున్నాను.

రాత్రివేళ కొద్దిగా రొదచేస్తూ కుదుపుకుంటూ పోతున్న రైలుపెట్టెలో ఒకడూ ఉండటంలో ఒక విధమైన ఆనందం ఉంది. ఎక్కడాలేని స్వేచ్ఛాస్వాతంత్ర్యమూ వస్తాయి మనకి. ఏంతోస్తే అది చెయ్యొచ్చు. ఎంత గట్టిగా మాట్లాడుకోవాలంటే అంత గట్టిగా మాట్లాడుకోవచ్చు; వినేవా డెవడూ వుండడు. ప్రతిపక్షులతో అమాంతంగా వాదంచేసి పట్టీలు కొట్టించొచ్చు; ఎదురు చెప్పే మొనగా డెవడూ వుండడు. సత్తికింపకీ, కాళ్లు మీదికి పెట్టి తల్లకిందుగా జపంచేసినా చూసేవాడెవ్వడూ వుండడు. పాడొచ్చు, ఆడొచ్చు, బంతాట అభ్యాసం చెయ్యొచ్చు. అడ్డులేకుండా గోలీకాయ లాడుకోవచ్చు. కిటికీతలుపులు వేసినా తీసినా అడిగేవా డెవడూ వుండడు. రెండు తలుపులూ తెరుచుకున్నా సరే, మూసుకున్నా సరే. లేకపోతే అదేపనిగా వేస్తూతీస్తూ ఆడుకుంటూ కూర్చున్నా పరవాలేదు. పెట్టెలో ఏమూలపడితే ఆమూలే కూచుంటూ, ఒకచోట్నుంచి ఇంకోచోటికి తిరుగుతో, కూచుంటో లేస్తో, కాలం గడపొచ్చు. నిలువుగా బల్లమీద పొత్తులపైని నిగడదన్నుకు పడుకోవచ్చు.

అయితే, నే నీరాత్రి పెట్టెలో ఏపని చెయ
లేదు. అన్నేదైనా చెయ్యాలని తోచలేదు. నేను చే
దంతకంటె చాలా సర్వసాధారణమైన పని. నాపె
లోంచి ఆఖరుప్రయాణీకుడుకూడా దిగి వెళ్లిపోయ
తరువాత, ఒక్కసారి నేను చదువుతున్న పేపరు కి
పెట్టాను. కాళ్లు చేతులు ఒకసారి చాపుకొని వొ
విరుచుకొని, నా పెట్టెలోంచి ఆ ప్రశాంతమైన రా
వేళ కిటికీగుండా ఒకసారి బైటికి చూశాను. ఉ
వైపు ఆకాశం కొంచెం వెలవెలబారుతూ గడచిపోయి
పగటి నింకా జ్ఞాపకం చేస్తోనేవుంది. ఆ కిటికీదగ్గర్ని
కదిలి రెండోవైపు కిటికీలోంచి చూశాను. తరవాత సిగ
ట్టొక టంటించి కూర్చుని తిరిగీ పేపరు చదువుకో
ప్రారంభించాను. పెట్టెలో ఇంకొకరో వున్నట్టు న
కప్పుడు తెలిసింది. పచ్చి ముక్కుమీద కూచున్నదా
ఎవరో వున్నట్టు నాకు తెలిసింకే కాదు......
అంతే పన్నని కూనురాగం తీస్తో, నిశ్శబ్దంగా తిరుగుత
మనం సామాన్యంగా దోమలంటూ మీ ఆప్తరుల్లో వొక
ఆ పచ్చి వాలింది. వెంటనే దాన్ని నా ముక్కుమీం
దులిపేశాను. ఆ పెట్టె అంతా కిందనించి పైకి, పైనిం
కిందకీ పరీక్షచేసి చూచింది. ఆ వూళ్ల చూస్తున్న
జంతువుకంటె తమాషా అయిన పదార్థం ఇంకోటి లే
నిశ్చయించుకుని దగ్గరకొచ్చి నాకంసం చేసి పరకాయిం
చూపింది. మళ్లీ నేను దాన్ని విదిలేశాను. అది తప్పిం
చని పెట్టెలో ఒకసారి సంచారంచేసి మళ్లీ వెనక్కొ
సాహసంగా నా చేతిమీద వాలింది. నా కంతట్లో
ముంది. ఇక చాలు నీ అల్లరన్నాను. 'మంచితవా
గూడ మితముంది. నేను సామాన్యుడ్ని కానని నీ కప్ప
రెండుమూట్లయింది చెప్పి. కొత్తవాళ్లొచ్చి నాద
అవిధేయతగా ప్రవర్తిస్తే నా కోపమెక్కుతుంది. నీ కి
మరణదండన విధిస్తున్నాను. నువ్వుచేసిన నేరాలు చా
వున్నాయి. నీవు దేశద్రిమ్మరివి. నీవల్ల ప్రజలకు చా
చిరాకుగాను, బాధగాను ఉంటుంది. పైగా తిక్క

కుండా ప్రయాణం చేస్తున్నావు. ఇవ్వే కాకుండా ఎన్నో చేసేవున్నా ఇంకా వున్నాయి. వీటన్నిటికీ ప్రతిఫలంగా నువ్వు చావటానికి సిద్ధంగా వున్నావు' అంటూ వేగంగా నేను కుడిచేత్తో వొక్క పెద్దదెబ్బ కొట్టాను. అది అతి లాఘవంగా తప్పించుకుని నన్ను పరాభవం చేసింది. నాలోవున్న దురభిమానం పైకి పొంగింది. చేత్తో వొకమాటూ, పేపరుతో వొకమాటూ దాన్ని కొట్టబోయాను. అమాంతంగా బల్లమీది ఛురికి దాన్ని వెంబడించుట్టూ తిరిగాను. పిల్లిలాగ పొంచుకుంటూ, అదెక్కడైనా ఆగిందాకా ఆగుతూ, అడుగులో అడుగేసుకుంటూ, మెల్లిగా దాన్ని సమీపిస్తూ, గభీమని దాన్ని ఒక పెద్దదెబ్బ కొట్టబోతూ నా చాకచక్యమంతా చూపించాను.

నా ప్రయాసంతా వృథా అయిపోయింది. అది నాతో వినోదంగంగా నిర్లక్ష్యంగా ఆడుకోటం ప్రారంభించింది. సుగంధంగా అది ఆనందిస్తున్నట్టు స్పష్టంగా తెలుస్తోనేవుంది. ఈ వినోదంకోసమే నా కాంతానికి కది భంగం కలిగించింది. దానికి కొంచెం ఖులాసా కావలిసొచ్చింది. చాలా రుచిగా వున్నాదన్నమాటే కాని, బుద్ధి చేతకానివాడు బుద్ధిలేనివాడు లాగా వున్నాదే, మీరు పెద్ద కళేబర మేసుకుని కూర్చుంటూ కోలాహలంగా నావేపుకి పరుగెత్తుకుంటూ రావడంకంటె వినోద మేముంటుంది గనుకనే కాబోలు. అప్పుడు దాని మనస్తత్వంలో ప్రవేశించడానికి ప్రయత్నించాను. ఇక నా కది శత్రుపురుషులా కనిపించలేదు. ఈపెట్టె మీదా నాదా అని నాతో సమానంగా హోరాహోరీని డీకొట్టానికి చాలిన తెలివితేటలుకల ఒక వ్యక్తిగా మారిపోయిందది. దానియందు నాకు ప్రేమ అంకురిస్తున్నట్టు తోచింది. దానికంటె నే నెక్కువవాడ్నని అహంభావం మరుగంటింది. మే మిద్దరం వేసుకున్న యీ వొక్క పందెంలో మా నేనోడిపోయాక ఇంకా నాయొక్కువేమిటి అన్నాన్నాను. అటువంటప్పుడు నాకు ఔదార్యమెందుకుండకూడదు? ఔదార్యమూ, దయా అనే యీ రెండున్నూ మనిషి వుండవలసిన గొప్ప లక్షణాలు. ఈ రెండు లక్షణాలు చూపించితేనే నా మహత్వం నాకు దక్కుతుంది. ప్రస్తుతం నే నెందరూ వూడికించటానికీ, ఏడిపించటానికి వీలైన నిర్భాగ్యుడ్నై పోయాను. నే నిక దయ చూపించినట్టయితే మళ్లీ నా గౌరవం నేను సంపాదించుకోవచ్చు. మరణదండన రద్దుచేసి యథాప్రకారం నా మాటలకు నేను పోయి గంభీరంగా కూచున్నాను. నేను నిన్ను చంపలేను కాని నీకు కొంచెము బుద్ధి చెప్పవలసి వుంటుందన్నాను.

మళ్లీ నేను పేపరు తీశాను చదవడానికి. అదివచ్చి వెంటనే పేపరుమీద వాలింది... నీవు పట్టిమూగ్గురాళ్లా కనిపిస్తున్నావు. ఇప్పుడు నువ్వు పూర్తిగా నా చేతుల్లో చిక్కావు. ఈ పేపరు నేను రెండుచేతులా నలిచినట్టయితే రెండు కాకితాల సందునీ పడి నలిగి చచ్చిపోతావు. నిన్ను చంపుకోవ మిప్పుడే చివాట్లేశాను. కాని నేను నిన్ను చంపను. ఈ పెద్దరికంలోవు అన్నమాట తప్పదన్న సంగతి నువ్వు తెలుసుకోవాలి. అంతేకాకుండా నిన్ను చంపటం నా కిష్టంకూడా లేదు. నిన్ను బాగా అర్థంచేసుకున్న కొద్దీ, నీయందు నాకు ప్రేమ ఎక్కువౌతోంది. నీయందు నేను పూర్తిగా సోదరభావం చూపించలేకపోయినా ఒకవేళా స్థిరమైన దూరపు బంధుత్వం మనిద్దరికీ వుందన్న సంగతి తెలుసుకున్నాను. ఈరాత్రి మనిద్దరం విధివశాత్తు కలిసి ప్రయాణం చేయడం తటస్థించింది. నీకు నేను వినోదం కలిగించాను. నన్ను నువ్వు సంతోషపెట్టావు. ఇలా మనిద్దరం ఒకరికొకరం పరస్పరం ఋణపడివున్నాము. మనిద్దర్లో వున్న భేదతారతమ్యాలూ, సృష్టివైచిత్ర్యమూ వొకటే. మనిద్దరికీ మర్త్యత్వం సమానమే. నీకు నీ ప్రయాణం సంగతేమీ తెలియదనుకుంటాను అల్లాగే నా ప్రయాణంసంగతి నాకూ సరిగ్గా తెలుసునని రూఢిగా చెప్పలేను. నువ్వు ఆలోచించి చూసుకోగలిగితే మనిద్దరికి పోలికలు చాలా వున్నాయని తెలుస్తుంది. మనిద్దరంకూడా కాసేపు కనపడి తిరుగాడి తిక్కుతనంలో మాయమైపోయే దృశ్యాలము. బయటిచీకట్లోంచి వెల్తురున్న బండిలోకివచ్చి దీపం చుట్టూ కొంచెంసేపు రెపరెపలాడుతూ తిరిగి, మరుసటి నిమిషంలో మళ్లీ అంధకారంలోకి పోతాము......

కిటికీదగ్గిరికొచ్చి "అయ్యా, యింకా పైకి వెళ్ళుతున్నారా?" అని యెవరో నన్ను పిలిచినట్టు వినపడ్డది. నేను దిగవలసిన స్టేషను వచ్చిందని నాకు జ్ఞాపకంచేసి పుణ్యం కట్టుకోటానికొచ్చిన పోర్టరు నన్నల్లా పలకరించాడు. అతన్ని నేను మెచ్చుకొని 'మత్తుగా పడున్నాను కాబోల్నిప్పటిదాకా' నన్నాను. చేతిసంచీ తీసుకుని బయటి చల్లగాలిలో కాలుపెట్టాను. పెట్టె తలుపు వేస్తు బయట్నుంచి లోపలికి చూశాను. ఇంకా నా తోటి ప్రయాణీకుడు దీపం చుట్టూ తిరుగుతున్నట్టే కనిపించింది.

౬. నవరంగమధ్యమున నున్న 'మదనకి గొంబె' అనుబొమ్మ
దీని కుడిచేతనున్న కంకణము కదలును



౫. స్తంభాగ్రములపైనున్న శిల్పవిగ్రహములు

'మదనకై గొంబె' అనవవి. స్తంభములనడుమ సరంధ్రమయిన రాతితెర. చెన్న కేశవ దేవాలయము-బేలూరు

సూర్యకిరణ ప్రభావము

మ॥ శ్రీ నూతులపాటి గోపాలకృష్ణయ్యశాస్త్రిగా

శ్లో. యః కర్తా జగతాం భర్తా సంహర్తా మహసాం నిధిః, ప్రణమామి తమాదిత్యం బహిరంతస్తమోఽపహ

చరాచర నిఖిలప్రపంచ సృష్టిస్థితిలయములకుఁ గారణభూతుండును, కాలస్వరూపుండును, జ్యోతిర్మండలముల కాధారుండును నగు నాదిత్యుని ప్రభావ మనిర్వచనీయము, నప్రతర్క్యంబు, ననాద్యనపగోచరంబు. లోకవ్యవహారమంతయు కాలాధీనము. అట్టి దిన పక్షమాస ఋతు సంవత్సర యుగరూపంబగు కాలమెవ్వనిచేఁ గావింపబడుచున్నదో, నిఖిలభూత జీవనాధారంబగు తరుగుల్మలతౌషధీ వ్రీహియవాదికం బెవ్వని కిరణప్రసారంబుచేఁ బోషితమగుచున్నదో, యెవ్వని వెలుఁగుచే సకలము వికాసముఁ జెందుచున్నదో, అట్టి సూర్యభగవానుఁడు ప్రత్యక్షదైవతంబని వేఱుగఁ జెప్పవలయునా! "అసావాదిత్యో బ్రహ్మ" యని శ్రుతి చెప్పుచున్నది. "అంతరాదిత్యవిద్య" యను మహోపనిషత్తు ఛాందోగ్యము నందుఁ గలదు. వేదము లనేకవిధములచే స్తుతిచేయుచున్నందున, త్రయీమయుఁడనియుఁ జెప్పఁబడుచున్నాఁడు. ఏదేశమందు సూర్యకిరణప్రసారము చక్కగ నుండునో యాదేశమారోగ్య భాగ్యము గలదిగనుండును. సూర్యకిరణ ప్రసారములేని దేశ మితరవిషయములచే, భాగ్యవంతమయ్యును ననారోగ్యమున కాలవాలమై, జాడ్యమునకు నిలయమై నవయుచుండు సమశీతోష్ణము గల దేశమే యారోగ్యవంతము. ఉత్తర ధ్రువమండలమందును, దక్షిణధ్రువమండలమందును, సూర్యకిరణప్రసారము చాలతక్కువగ నుండుటచే, నచ్చటిప్రజలు దుస్సహమగు శీతముచేతను, హిమముచేతను, బాధితులగుదురు. (Siberia) సైబేరియా మొదలగు కొన్నిప్రాంతములయందు సూర్యరశ్మి యెట్టిదనునది యెఱుఁగనివారు నుగలరు. వారికొక విధమగు (Aurora Borealuo) జ్యోతిస్సు అప్పుడప్పుడు కనబడుచుండును. అధికమగు చలిచేతను, మంచుచేతను, బాధపడుచు దుష్ప్రచర్మములఁ గప్పికొనుచుందురు. వారు సూర్యకిరణముల వలనఁ గలుగుభాగ్యమునుఁ బడయఁజాలరు. పాశ్చాత్య దేశములయందును, సూర్యకిరణప్రసారము చక్క నందున, వడవడ వణికించుచలియు, మంచును వారిని ధించుచున్నందున, సూర్యరశ్మికై స్థానాంతరములకు లుదురు. సూర్యకిరణములచే వ్యాధులకుఁ జికిత్సచే పద్ధతినిఁ గనిపెట్టి, రోగులపై నియమితకాలముల కిరణప్రసారము నొనరించి, కొన్ని వన్నెలుగల సీ యందు నీరునింపి యెండలోనుంచి, యౌషధసంయో ముచే త్రాగింతురు. లండన్ మొదలగు మహాపట్టణ యందు, పసిబిడ్డలజబ్బులకు చికిత్సచేయు వైద్యాల ములు గలవు. వ్యాధిగ్రస్తులగు పసిబిడ్డలనుఁ జూ యీ బిడ్డకు సూర్యరశ్మి లేనందున నీవ్యాధివచ్చిన కాఁబట్టి యొకగంటసేపు సూర్యకిరణములు సోకఁ వనియు, నీబిడ్డ కీవ్యాధి సూర్యకిరణప్రసారము లేమి గలిగినది కాఁబట్టి సముద్రతీరమం దొకమాసముం సూర్యకిరణములు తగులునట్లు చేయవలెననియు, నచ్చ జగత్ప్రఖ్యాతిఁగాంచిన వైద్యులు (Doctors) స నిచ్చుచుందురు. సుప్రసిద్ధభిషగ్వరేణ్యులందఱు ప్రధానముగ సూర్యకిరణములయందు ప్రాణశక్తియు, న త్ప్రదానశక్తియుఁ గలదని నిశ్చయించి; బీకాలు వే టకు మాఱుగను, రసాయనము (Tonic) త్రాగు మాఱుగను, కిరణప్రసారమే ప్రకారాంతరములచే యోగింతురు. సూర్యకిరణములయం దమృతశక్తి దని యిటీవల ఘనవైద్యులందఱు నిశ్చయించి, తత్సం చికిత్సలను, వైద్యాలయములను నెలకొలిపి యుపన్యా ములద్వారా ప్రబోధించుచున్నవారలు. సూర్యర ప్రసరించని చోట్లయందు, సూర్యునికిరణములవంటి కి ములనిచ్చు దీపములను గనిపెట్టి, వానియెదుట కా గంటసేపో, అరగంటసేపో బిడ్డలను నిలువఁబెట్టుదు ఎండకాచినరోజు, అక్కడిప్రజలకుఁ బండుగ.

ద్దవయస్సుగల ముసలిదొరలు, దొరసానులు, పార్కు- నడువనిత్తురు. దాదులు పసిబిడ్డలను స్వేచ్ఛగా నడిపించుచుందురు. సముద్రతీరములందుఁ గల మహోత్స ము చెప్పనలవికాదు. స్విట్జర్లాండునందలి కొండల డఁ బ్రసరించు, నిర్మలసూర్యకిరణముల సేవించుట కై స్కాట్లండు, డెన్మార్కు లోనగు దేశముల డి యాత్రలు చేయుదురు. యూరపుఖండమునకంతె యాత్రాస్థానముగ భావింపఁబడుచున్నది. సూర్యకిరణముల ప్రభావము, వారు దెలిసికొని యంత్రశ్రమపడుచుండగ, భారతవర్షమునం దవిచ్ఛిన్నముగఁ బ్రసరించు కిరణముల మహిమఁ దెలిసికొనఁజాలక, వ్యర్థము సేయుచున్నవారము. "పెరటిచెట్టు మందుకుఁ బనికిరాదను," సామెత ప్రకారము మనదేశమునందు, మనయెదుట సులభముగ లభించు పదార్థములయందు లక్ష్యము లేకుండుట స్వభావసిద్ధమే కదా! పుణ్యభూమియగు నీభారతవర్షమునందలి యార్యులు వేదమంత్రములచే సూర్యభగవానునారాధించుటచేతను, పవిత్రదేవతాకమగు గాయత్రినుపాసించుటచేతను, ఆలోకబాంధవుఁడు తనయమృతకిరణములనుఁ జక్కఁగఁ బ్రసరింపఁజేయుటచే యీభూమిని "వసుమతి" యను సార్థకాభిధానగ నొనరించి, సస్యములను, ఓషధులను, తరుగుల్మలతాదులను వికసింపఁజేసి, ప్రాణశక్తి నొసంగి బ్రోచుచున్న వాఁడు. హిమాలయ ప్రాంతమందలి పుణ్యపర్వతముల మీఁదను; పుణ్యారణ్యముల యందును, మహర్షులును మునీశ్వరులును, లోకహితార్థము సూర్యభగవాను నారాధించుచుండురని మహాభారతమునందుఁ గలదు. భారతవర్షము (భరతఖండము)నకు దేశమాతయనియుఁ జెప్పుటయందొక సత్యవిశేషము కలదు. ఏదన? మాత, సాత్విక, రాజస, తామసగుణములుగల పుత్రులకు వారికిదగినట్లు, ఆహారములను, అభీష్టపదార్థముల నొసంగి సన్మార్గములోనికిఁ దెచ్చి రక్షించుచందమున, భారతదేశమాతయు కేవలపాశ్చాత్య ఖండములోని శీతలప్రదేశములనుండి వచ్చి, తన్ను నాశ్రయించినవారికి, ఉదకమండలము, సిమ్లాలోనగు ఉష్ణప్రదేశములను, బెంగుళూరు మహాబలేశ్వరము లోనగు కించిచ్ఛీతల సౌఖ్యప్రదేశములను, ఉష్ణమండలములోనుండి వచ్చినవారికిఁ దగినట్లు; దత్తమండలములు లోనగు ఉష్ణప్రదేశములను, సరులుగనుండువారికి సమశీతోష్ణ ప్రదేశముల నొసంగి, ధాత్రివలెఁ బ్రోచుచుండును. కాని ఉష్ణప్రదేశములలోనుండి, పాశ్చాత్య ఖండములోనికిఁ జేరినవారు, శీతముచేతను, గాఢ మంచుచేతను బాధపడుచు, వైద్యుతాగ్ని, కాష్ఠాగ్ని, లోనగు వానిచే, నచ్ఛాదనములఁ గనునట్లు, ఔష్ణ్యోపచారములఁ గావించుకొందురు. కాని, ఈ భారతదేశమునందు వలె వివిధశీతోష్ణప్రదేశములుగాని, సమశీతోష్ణ ప్రదేశములుగాని యచ్చటఁ గానంబడవు. అదియునుంగాక యచ్చట సూర్యరశ్మిచే నెల్లపంటలు పండును. సూర్యరశ్మిచేఁ బుష్పములు వికసించును. శీతలదేశమందును, నానావిధములగు పుష్పజాతులు పెరుగుచుండును. కాని సక్కని ప్రపంచమునందు ముఖ్యమగు, కమలము, కల్హారము, పుండరీకము లోనగు తామరజాతులను, అచ్చటికవులు తమవాఙ్మయమునందుఁ దఱచుగ ప్రయోగించినటులు కనుపింపదు. ఏలన? కమలబాంధవుని కిరణప్రసారము కాసారములయందుఁ బ్రసరింపమిచేఁ గమలములు వికసింపలేదని యూహింపఁదగియున్నది.

సూర్యుఁడు హిరణ్మయశరీరియనియు, వసుమంతుఁడనియు వేదములయందు స్తుతింపఁబడుచున్న విషయము ఆధునికప్రకృతి శాస్త్రజ్ఞుల పరిశోధనలవలన స్పష్టమయ్యెను. సూర్యకిరణములనుండి (Radium) రేడియమ్మను పదార్థమునుఁ గనిపెట్టి దానిద్వారా బంగారమును జేయుచున్నారు కదా! అదియునుంగాక, లండనుమహాపట్టణమునందు నెలకొలుపఁబడిన (Edward Hospital) ఎడ్వర్డు ఆస్పత్రియందు రేడియమ్మను శక్తి నుపయోగించి, ధనసంపన్నులకుఁ గలిగిన రాచపుండ్లను, క్షయవ్యాధులను, కుష్ఠరోగములను, చికిత్సలచేఁ బోగొట్టుచున్నవారలు. ఈరేడియమ్మను పదార్థమును సాధించుటకు విశేషధనవ్యయము మగును. కావున, సామాన్యజనుల కీచికిత్సఁ గావింప వలనుపడదు. భాగ్యవంతులకు భాగ్యవత్పదార్థముచేతనే చికిత్సఁ గావింపవలసియున్నది. ఇంకను సూర్యకిరణములయం దద్భుతశక్తియున్నదని కనుఁగొనుచున్నవారలు. సూర్యతాపమునందు (ఎం

డయుండు) కొన్నిరసాయనములు, ఓషధులు, ఆమ్లములు, శోషింపఁజేసినచో గుణవంతములగునని సుశ్రుత, చరకాది వైద్యశాస్త్రములయందును గలదు. ఈభాస్కరుఁడే, సృష్టి, స్థితి, లయములకుఁ గారకుఁడని యిది వఱలోఁ జెప్పఁబడెను. ఋతుధర్మానుసారముగ తినతీక్ష్ణకిరణములచే, సముద్రనదీతటాకాదులలోని జలము నాకర్షించి మేఘమండలములందుఁ జొనిపి వర్షింపఁజేయును. దీనివలన ప్రవృత్తయగును. సస్యములను, ఓషధులను, తరుగుల్మలతాదులను, కిరణములచే వికసింపఁజేసి, పోషించును. కృత్తిక, రోహిణీ కార్తెలలో నుష్ణమండలమందుఁ దీక్ష్ణకిరణములఁ బలుపుటచే సకలప్రాణులు, సంతప్తులై, కొందఱందు వడఁదెబ్బను దెంది మృతులగుటచే, సంహారకుఁడు నగును. సృష్టిలయములనటను, లయము సృష్టికిని గారణములగుచుండును. ఉదయాస్తమయములును, అహోరాత్రములును, సూర్యునివలననే కలుగుచున్నందున, మానవాయుష్కాలపరిమితియు, నాయుహస్కరుని వలననే కలుగుచున్నది. ఉదయాస్తమయ కాలములయందు నిద్రించువానిఆయుష్యును, సూర్యుఁడు హరించుచున్నాఁడని "శ్లో. ఆయుర్హరతి వై పుంసా ముద్యన్నస్తం చయన్న సౌ."* శ్రీ భాగవతమందుఁ జెప్పఁబడినది. సూర్యోదయమునకు మున్నే మేల్కాంచి సూర్యునభిముఖుఁడై ధ్యానించుచు, నమస్కరించిన యెడల, అమృతకిరణములద్వారా ప్రాణశక్తిని, ఆయుర్వృద్ధిని, ఆరోగ్యమును బొందుచున్నాఁడు. అటుగాక నిద్రించుచున్నచో నమృతకిరణముల ద్వారా ఆయుర్వృద్ధినిఁ బొందఁజాలక, యనారోగ్యవంతుఁ డగును. అటులనే సాయంసమయమున నిద్రించినను ఆయుఃక్షీణ(!)మగును. ఉదయాస్తమయ కాలములకుఁ బూర్వము విహారమునలిపి, శరీరవ్యాయామాదులవలన నారోగ్యంబును, ధ్యానసమస్కారములవలన ప్రాణశక్తియు, మనోబలంబును, ఆయుర్వృద్ధియుఁ బడయగును.

"శ్లో. ఆరోగ్యం భాస్కరా దిచ్ఛే న్మోక్ష మిచ్ఛే జ్జనార్దనాత్" అను ఆర్యోక్తినిఁబట్టి యారోగ్యము నపె క్షించువారలు, సూర్యోపాసనమును నమస్కా లను గావింపవలయును. పూర్వము కుష్ఠవ్యాధి బాధి డగు మయూరమహాకవి, సూర్యభగవానుని శ్లోకశ ముచే స్తోత్రముచేసి, యాదయానిధి కృపచే నారో వంతుఁడయినట్లు, సూర్యశతకమువలన దెలియఁబ న్నది. సూర్యనమస్కారముల వలన నారోగ్యము, స్తేజో మేధా ప్రజ్ఞాబలంబులు గలుగునని చెప్పెడి ప్రా నార్యపద్ధతిని, పరిశోధనలవలనఁ దెలిసికొని యి ప్రకృతిశాస్త్రజ్ఞులగు నాగరకులు, విద్యాశాఖా రులు పాఠశాలలయందు విద్యార్థులకు, శరీరవ్యాయా పరిశ్రమల యందు నభ్యసింపవలసినట్టులు ప్రవేశపె ప్రాచీనార్యపద్ధతులు క్రమక్రమముగ నాచరణములో వచ్చుచున్నయవి. సూర్యనమస్కారములయం ద ద్ధతులు కలవు. ఒంటికాలిమీఁద నిలువఁబడి చే టయు, సాష్టాంగప్రణిపతనము గావించుటయు, వీని కాలనొప్పులు, నాడీసంబంధ వ్యాధులును తొలఁగు కొంతకాలమునకు ముందు దండెములుతీయుట, బస్కీ తీయుట, పరుగెత్తుట లోనగు వానివలన శరీరబలము గునని తలఁచిరి. ఇటీవల కొంతకాలమునుండి, మన లేని శరీరబలము కేవల పశుబలమగునని తలఁచి, ప్రా యామపూర్వకముగ శారీరక పరిశ్రమఁ గావింప నియుఁ బ్రాణాయామమునందు గొప్పశక్తికలదని సంకల్పబలముచేత శరీరమునకు ద్విగుణబలము కల నియు విమర్శనాంతరాసక్త మనస్కులం దెంత శరీర యామముఁ గావించినను బలము కలుగదనియు నిశ్చ చిరి. తపాలుకట్టఁడీసికొని పరుగిడువారు (Tap Runners), కట్టెలుకొట్టువారు, కూలికై బరువు వారు, బండ్లులాగువారు, ఇట్టి కష్టజీవులు శారీరక యామము చేయుచున్నారని చెప్పవగునా! వలనుప అదివారికి జీవనవృత్తికై, నిర్బంధముగ చేయుచున కాని, ఐచ్ఛికముగగాదు. ద్రవ్యములేని బీదవారు, త్సాహవంతులై కష్టపడి పనిచేయుచున్నను, మాన త్సాహబలములేనందున దృఢమయినబలము క

* దీనికి వ్యాఖ్యాకర్తగారు చెప్పిన అర్థము సరిగ నున్నట్లు తోపదు.

. శరీరమునకు బలము కలుగవలెనన్నచో, సంకల్పము
నిర్బంధము లేక స్వేచ్ఛగా బ్రతుకుచున్న వారికిని,
వృత్తిలేని వారికిని, పనిచేయు వారికిని, దృఢమగు బలము
గును. ఇచ్చట శారీరక బలము, మానసిక బలముతో
నున్నందున, పసుబల మని పిలుచుకొనదు. కావున,
సూర్యనమస్కారములు గావించువారు సూర్యకిరణ ప్ర
సమును, అందలి గుణములను, సూర్యభగవానుని మహి
మ తెలిసికొని, సంకల్పయుక్తులై నమస్కారములను,
ర్పణమును గావించినయెడల, శరీరబలము, మనోబలము,
ఆరోగ్యము, వర్చస్సు, తేజస్సు, ఓజస్సు, మేధా
శక్తులను బడయుదురనుట కించుకేని సందియము లేదు.
సూర్యుని పరిరంభించినను సంకల్పయుక్తముగ నుండవలెనని
ప్రాచీనార్య సంప్రదాయము.

నేత్రములకును, సూర్యునకును, మిగుల సంబం
ధము కలదని తెలిసికొనిన ప్రాచీనార్యులు, నేత్రవ్యా
ధులను, కిరణచికిత్సవలనను, ఉపాసనవలనను పోగొ
ట్టుచుండిరి. నేత్రములకు గలుగు వికాసము, తేజస్సు,
ప్రగ్రహణ శక్తియంతయు సూర్యునివలననే కలుగుచు
న్నది. "సర్వేంద్రియాణాం నయనం ప్రధానం" మన్నది,
స్మృతి. నేత్రపై ద్యాలయములను నెల
కొల్పి, నేత్రవైద్యమునందు నిపుణులగువారిచే, తేజస్సు
యమునకు చికిత్సలు గావించుచున్నారు. "చక్షోః సూర్యో
అజాయత," అని శ్రుతియు నుడువుచున్నది. విరా
ట్పురుషుని (పరమేశ్వరుని) నేత్రమునుండి సూర్యుడు
ఉదయించెను. అనగా, పరమేశ్వరునికి సూర్యుడు నేత్ర
మయియున్నందున, సూర్యునిద్వారా, సకలప్రాణుల
పాపపుణ్య కర్మలను గమనించుచున్నాడని భావము.
"కర్మసాక్షీ, జగచ్చక్షుః" అని సూర్యునికిఁ బేరులు కలవు.
జగత్తునకంతయు చక్షుస్సు సూర్యుడగుచున్నాడు.
మనకు నేత్రములు చక్కగనున్నను, తేజస్సన్నిధ్యము
లేక, పదార్థములఁ గనఁగొనఁజాలము. అగ్ని, విద్యుత్తు,
నక్షత్రము, చంద్రుడను గ్రహములలోనగు వాని, ప్రకా
శమంతయు, సూర్యునివలనఁ గలుగుచున్నదియే. కావున
సూర్యునికి, జ్యోతిష్పాంపతి యనియు, తేజసాంపతి య
నియు నామములు కలవు. అదియునుంగాక, జ్యోతి

శ్శాస్త్రమునందు, నేత్రకారకుడు సూర్యుడగుచు
న్నాడు. నేత్రస్థానమగు, ద్వితీయమందుఁ బాపులు
న్నను, పాపులు చూచినను కారకుడగు సూర్యుడు,
నీచశత్రుక్షేత్రములఁ బొందినను, వ్యయగతుఁడైనను,
నేత్రరోగములు కలుగుచుండును. పాపగ్రహయుక్తుఁడైన
నచో మాంద్యము (అంధత్వము)ను గలుగును.

సూర్యునకు సప్తాశ్వుఁడని పేరు సప్తవర్ణములను,
వాహనముల నధిష్ఠించినవాడు. ఇయ్యేడురంగులు
ప్రాణుల యారోగ్యమునకును, ఆనందమునకుఁ గారణ
ములు. రంగుల కాంతులవలననే నేత్రవికాసము కలు
గును. నేత్రవైద్యులు, నేత్రములలోని వికాసదౌర్బల్య
ములను గనిపెట్టి యుచితమైన రంగులుగల యద్దములను
నిర్ణయించి యారోగ్యము గలుగునటులు చేయుదురు.
అత్యధికమయిన వెలుతురును జూచుటవలనను, నేత్ర
వ్యాధి కలుగును. ఒకానొకప్పుడు, పిడుగుసమీపములో
పడుచుండగఁ జూచినవారికి నేత్రములు పోయెను.
సూర్యుని సయితము, అరుణోదయకాలమందుఁ జూడఁగ
లుగుదుము. కాని, మధ్యాహ్నకాలమందుఁ జూడఁజా
లము. నేత్రమునందు (Retina) రెటీనా యనునొకప
దార్థము కలదు. ఇది చూపునకు ముఖ్యము. ఇది తేజో
గ్రహణమునకు ముఖ్యమయినందున, సూర్యునివలనఁ గలు
గుచున్నది. ఇదిలేనిచో నంధత్వమని చెప్పఁదగును.
దయామయుఁడగు పరమేశ్వరుఁడు, దుస్సహమగు తేజ
స్సువలన కంటికి బాధ కలుగకుండుటకై, పచ్చనియాకు
లుగల చెట్లను, తీగలను సృజించెను. ఆకుపచ్చ, పసుపు
పచ్చ, ఊదా, లోనగురంగులు కంటికి నానందమును
నారోగ్యము కలిగించును. ఇయ్యేడురంగులును, ప్రధాన
మగు శుక్లవర్ణమువలననే కలిగినవి. ఇయ్యది ప్రకృతి
శాస్త్ర విద్యార్థులకు స్పష్టముగఁ దెలియుచుండును.
పైని చెప్పబడిన సప్తాశ్వ శబ్దవాచ్యుఁడగు సూర్యునివల
ననే యిన్ని వర్ణములు కలుగుచున్నది.

సూర్యమండలముచుట్టు, గ్రహములన్నియుఁ దిరు
గుచున్నటులు జ్యోతిశ్శాస్త్రము వలనఁ దెలియుచున్నం
దున, సూర్యునివలన నెల్లగోళములు ప్రకాశించుచున్నవి.
జ్యోతిశ్చక్రమునఁ బరిభ్రమించు, జ్యోతిర్మండలము

నీటిమీది నెలబాలుడు

రంగనాయకులు (ఆక్స్‌ఫర్డు) గారు

జర్మనీ దేశమునుండి ఇంగ్లండుకు తిరిగి సముద్ర ప్రయాణ మొనర్చునప్పుడు నిండుపూర్ణిమ వెన్నెలను గాంచినప్పుడు దానిప్రత్యేక మనోహరత్వము నాహృదయము నాకర్షింపలేదు. కాని ఇంగ్లండు దేశములో నాకు ప్రియమైన, జ్ఞానప్రదాయకమగు ఆక్స్‌ఫర్డు పట్టణమునందు సాయంకాలమందు వేసవి మాసములలో విహరించునప్పు డనేకమారులు వెన్నెలనవ్వులను జూచి చంద్రునియొక్క చందనపు ఛాయనుజూచి మేఘఛాయతో నొప్పారుచున్న శ్రీకృష్ణమూర్తి నొసటియందలి తిలకమా యనునట్లు శోభిల్లుచున్న ఆకసమువంక చూచి కడుసంతసించితిని. భరతఖండమునం దిట్టి వెన్నెలరాత్రి యింక నత్యద్భుతముగదా యని భావమునను దట్టెను.

క్రిందటి వేసవికాలమందు మద్రాసుతీరముపై నసంఖ్యాకములగు యిసుకరవ్వలపైన నాట్యమాడించుచున్న వెల్తురును, గాలములో చిక్కుకొన్న చేపలపగిది, పైకిచిమ్ముకొన లేచుచున్న సముద్రపు తరంగములపై విహార మొనర్చుచున్న వెన్నెలనుజూచి సుఖమొంది కళకళలాడు మొగమునొంది మరొకసారి వచ్చినప్పుడు వెలబోకుమా యని యాజ్ఞాపించి అంతరించుచున్న సంతోషపు చిరుతలకు నూతనమగు పన్నీటిదాహ మిచ్చి ఆనందమొందితి. కాని సముద్రముపై తాండవమాడు వెన్నెలకు యీచిన్న జ్యోతి వెన్నెలసాటియా? ఒక్కనాటి వెల్తురుమాత్రము దానియద్భుత వివిధకళలతో సమానముగుస్థానము నాభావచాతుర్యమునకు కలదు.

ఇప్పటికి పదునారుసంవత్సరములక్రితము బాల్యమున మరణించినతల్లి, ఆప్రేమసాగరము చంద్రుని వెన్నెలలో యింటిముందునున్న మంచముపై పరుండి చంద్రుని బాలునికి చూపి చందమామ పాటపాడుచు నన్ను ముచ్చటల దేర్చినదినమే అసమానమై వెలుంగుచున్నది.

చంద్రు డొకనాడు గర్వముతో ఆకసముపై విచ్చలవిడిగా సరసమాడుచుండెను. అట్టిసమయమున నెం[..]పోయను స్నేహితుడు నేను సింహళద్వీపమునకు సమీపించుచుంటిమి. బోటు చల్లగా బోవుచుండెను. సముద్రమంతయు తెల్లనివిభూతి చల్లినట్లు పిండియారబోసినట్లుండెనని చెప్పవచ్చును. కాని పిండియందున్న మెత్తదనముందులేదు. మార్గమున్న దిగాని పలుకు దానిస్వరూపమైనట్టుల, కారము దానిగుణమైనట్టుల, పాడిదానిపై బ[..]ముగుచూద్దుగా నున్నట్టుల విభూతి కాసొంపులేదు. అది నిజముగా తెల్పవా లేక సూర్యునికాంతి వెండిరేకులపై ప్రకాశించునపుడు కలుగు స్వచ్ఛమైన తెలుపా లేక చంద్రునికాంతి బంగారురేకులపై ప్రకాశించునపుడు కలుగు పచ్చనికాంతియా! అదియిది యనరాని తెలుపుగా మెరుపుగా తళుకు తళుక్కుగా కూకూయని కూయుకోవిల నినాదపు సొంపుతో వివిధవర్ణములతో నొప్పారుచున్న ఆవెన్నెల యపరూపమే దానిస్వరూపము. ఇటుల సరాసరి యెదుర్కొనుటకంటె దానిచే ప్రకాశింపఁబడుచున్న వస్తుజాలములనుజూచి ఆదివ్యతేజఃప్రభావమును సంస్మరించుట శ్రేలిక. అటులనే జేయ ప్రయత్నించుట సహజమే యని అట్టికాంతులను బలుమారు గాంచు సృష్టిప్రియులకు దోచకపోదు.

ఇక చంద్రునియొక్క బింబప్రభావమును జూచెదము. ఆనాటిరాత్రి చంద్రుడు తనపదునైదు కళలను నలుదిక్కులకు వ్యాపింపజేసి త్రికోణాకారమగు సముద్రభాగమున ప్రత్యేక బలిమిముతో విరాజిల్లుచున్న సమయమున ఒకస్త్రీ నున్నంచుచీరను ధరించి దాహముతో రక్తై సముద్రముపైగా వెళ్లుచూ అలసటచే సముద్రుని యొక్క పొత్తుమీద పవ్వళించి సముద్రునియొక్క సంగీత నినాదము నాలకించుచూ ఆ పిల్ల వాయువులచే అలసట దీర్చుకొనుచుండగా గాలిచే సహజముగా అన్ని భాగములందు వేగముగా కలుగుచున్న మడతలు మార్చు

లు జారిపోవుచున్న చీరకొంగులు, రవికల ఎగురులు, మధ్య మధ్య పొరలపొరలు తెల్ల చేతిగుడ్డ విదళింపులన్నియు ఆపైనుండి కరుణారహితమై వచ్చుచున్న వెన్నెల ద్వారా కన్పడునేమో యను భయముచే "గబగబా" తన చినుగులున్న వస్త్రములను, ఎగిరిపోయిన చీలికలను దాచుకొనుచున్న యాత్రస్త్రీ సిగ్గు, విసుగు, కోపము మాటోటి చూపరులకు బట్టబయలుగా కన్పడెను.

పదునైదు కళలతో నిండియున్న చంద్రునికి పరిపాలితం బన్నట్లు సముద్రుడు పిల్లిగంతులు గుప్పిగంతులు వేయుచు ఒకటినొకటిగా పొరలుచున్న పీనుగులమాడ్కి అలలసమూహముచేతను వాని దంతము లెన్నియో కాని లక్షలకొలది ముత్యములవలె విరాజిల్లుచున్న నీటిబొట్లలో లేక వానినెత్తిపై కృష్ణునిపించెములో, చెలరేగుచున్న ముత్యపు చిప్పబుడ్డిలో, మరేమికొరా యనునట్లు అన్నిశృంగారములు ఒక్కొక్కటి యొక్కొక్కచోట అక్కడ నిక్కడ మరియొక్కెడ తళతళా మెఱయు పాదరసపుకాంతులు పొడగట్టుచుండెను. వేవలక్షల కొలదిగాయున్న చేపల తళతళలా, సువ్వలగుబగుబలా, సున్నపురాసులా, పాదరసపు ప్రవాహమాయన్నట్లు ఆకరుళ్ళసుడుగులు మెరయుచుండెను. పాదరసపు సముద్రమాయైనచో పరుగిడు గుంపరులేవి? వలు ప్రక్కలకు చెదరిపోవు ప్రవాహమేది? యనుప్రశ్నలతో తుదకు అయ్యదంతయు ప్రతివస్తువుయొక్క కళలు కొంతి కోటిగా కలసిన మిళితమునిరయును అన్నిటియందున్న కాంతికంటె నూత్నకళతో తాండవమాడుచున్న ప్రియు లేకపైనప్పుడు కలుగు హృదయ సంతాపము, స్నేహితులను సంవత్సరములవిమ్మట కలుసుకొన్నప్పుడు కలుగు ఆనందము, కోవెల, గువ్వ, గోరువంకల శృంగారము సంగీతనివాదములచే నిండిన హృదయ సంతృప్తి వీనియన్నిటి తేజములకంటె అత్యున్నతమై ఆసముద్ర భాగము వెన్నెలమయమై చంద్రమయమై, ప్రేమమయమై, శృంగారపునెలవై, సుఖభాజనమై శోభిలుచున్న సమయమున నాతో నొకఅమెరికను స్నేహితుడు కూడ యీనిండుపూర్ణిమను చూచెను. అందముగా యున్నదగదాయను నాప్రశ్నకు అతనియొక్క భావచారిత్ర్యమును యీక్రింది విధముగా తెలుపుచూ అత్యద్భుతమని జవాబిచ్చి, 'యిదిగో అటుల నూత్న తేజములు ప్రతినిముషము ఆకసమునుండి క్రిందికి వచ్చునప్పుడు ముత్యపుచిప్పలు తొలకరివర్షపు చినుకులను దిగమ్రింగినట్లు నాకును వాని మ్రింగి జీర్ణించుకొని హృదయమునకు పెరుపుగట్టించి ఆచంద్రునివెన్నెలలో నొకచిన్న తీవాణువుగానైయున్న యెంతసంతసము కలిగెడిగదా' యని అనెను. అంత తాను "టెకాటి" ద్వీపమునుండి అమెరికావీదుగా పేనావడిద్వారా యూరపుఖండమునకు వచ్చుచున్నప్పుడు చంద్రుని నిండుబింబమును చూచి వానివెన్నెలను, వానిరేఖలను కిరణములను, నవ్వులసంతకాంతిని భావశక్తి ద్వారా అదేపనిగా దిగమ్రింగి తాను ఆవెన్నెలరేఖల నాకర్షించుకొని లయమొందనున్నట్లు తపమొందెనని నావంక తిరిగి నవ్వుచూ తెల్పెను. అతని ముఖవర్చస్సును బట్టి నిజమని నామనసునకుదోచెను చంద్రుని పదునైదుకళలను దేవతలు దిగమ్రింగెదరనియు, ఆవెన్నెలవెన్న ముద్దను భక్షించెదరని నూత్నభావమును సృజించిన మన పూర్వపుటార్యుల సృష్టిరహస్యమునకు కారణము తెలియుచుండుట లేదా!

క్రిందటిసంవత్సరము మనదేశమునకు వచ్చుచున్నప్పుడు ముగ్గురుస్నేహితులు, నేను మాకుర్చీలపై కూర్చొని ఆవెన్నెల చంద్రుని, అకాలకృష్ణుని, ఆయాశోదమ్మగోపులపొడుగును, నల్లని గంటలకొలది గాంచుచు ప్రతిరాత్రి షుమారు పదిరెండుదినములు సుఖము బొందుచుంటిమి. పగలంతయు చదువుచు, వ్రాయుచు, నాలోచించుచు, తర్కించుచు శ్రమచెందిన మేమందరమాకొలదికాలము నూత్ననాటక సంకీర్తనముచే నిద్రపోయి లేచినవారివలె, అలసటదీర్చుకొని దాహముతీర్చి బయలుదేఱు బాటసారివలె ఆత్మికదేహమానసహృదయోత్సాహము బొందుచుంటిమి.

సముద్రము దిగంతములను జారుగొనుచుండెను. మరొకదినము చంద్రికాంతియుతమగా త్రికోణముల యావిరగ మపారముగుచుండెను. ఒకప్పుడు ఏనుగుల తొండములా! ఆవచ్చు జలధారలు తొండములనుండి బయ

ల్వెడలు తూర్ణనినాదములా యని యనిపించుచుండెను. మరొకప్పుడు యింద్రచాపములేని, ఆకారము లేని, ప్రాణముబాసిన భస్మరాసిపై గాలి వీచుచుండగల్గిన వాయు స్వరూప మావిధముగ పోతనయొక్క భగవత్స్వరూప ప్రదర్శనమువలె బయలు దేరుచుండెను. అంతేయా మూర్తి వే. ఈతనియున్న తేజము, స్వరూపము మరొక క్షణమున నుండదు. అంతేయు నొకేమాదిరి నెల్లప్పుడుం డుట వెన్నెలస్వరూపమునకు గాని యెండుపూలకుగాని, నక్షత్రలకుగాని సహజముకాదు. మానవునికి ఒకేవస్తువు నెందు ఒకేవిధముగ నెల్లప్పుడు సంతృప్తిలేక మార్పుకావలసినట్లే, భగవత్స్వరూపములైన మానసహృదయములకు శాంతి, సుఖము, భోగము, ముక్తికలుగునటులే చంద్ర సుఖభోగపు ప్రవృత్తులు వివిధములుగా కళభూయిష్టములై యున్నవి. ఆమెరికను స్నేహితునివలెనే ఆచంద్రుని సౌందర్యరాశిని మేము దిగ్భ్రమింగుచు, ఆవెన్నెలను ఆఘ్రాణించుచు చెవులద్వారా ఆవెల్తురుయొక్క సంగీతమును వినుచూ, కన్నులద్వారా దాని చిద్విలాసములను జూచుచూ బుద్ధిద్వారా పరకాయప్రవేశ మొనర్చుచు, హృదయముద్వారా మాత్మ తేజమునకే యింపును సొంపును కలిగించుచుంటిమి. ఆవెన్నెలను మేము పెర... పెట్టుట లేదనికాని, దానికి మాత్మస్వరూపము కలి... చుట లేదని ఎవరుచెప్పగలరు. ఆవెన్నెలయందు సముద్రమున మేము స్నానమొనర్చుచుంటిమా! ఆకాంతిగు... యింటియందు కాపురముంటిమా! ఆచంద్రకిరణముల... వాసములపై నానివెన్నెలను కప్పుపెట్టుకొని భూత... పిశాచముల బారినుండి దాగొనుచుంటిమా? లేక ఆ... వెన్నెలయందు ఎంతయందు నలికాచుకొనుచుంటిమా! ... ద్దులన్నియు కొంతకొంతగా కలిసిన ప్రత్యేకబుద్ధితో... ఆమహోన్నతమును, ఆమధురరసమును, మనమ్మో శిఖరము... మాహాత్మ్యముగా గ్రహించుచుంటిమి కాబోలు. కా... గలరా!

మనవారు సముద్రప్రయాణము వలసుటవల... కాబోలు మనకవులు సముద్రమున కాచినవెన్నెల, ... సినపర్వము వ్యర్థమైనట్లు వర్ణించిరి. సముద్రముపైనను యావెల్తురుయొక్క ప్రభావమును జూచినవారు, యా... జమును ఆనందించినవారు మనకవుల భ్రమను వెంట... పరిహసింపగలరు.

రామచంద్రప్రభు శతకము

కూచి నరసింహముగారు

(౬-వ సంపుటము, ౫-వ సంచిక తరువాయి)

"అంతంబందున నెట్టులుండు మతిభావ్యంబుండు నట్లన్న సి
ద్ధాంతంబు న్స్మరియింపఁ గంప మొదవున్! ప్రాణావసానావధిన్
స్వాంతం బేస్థితి నుండునో యెవఁడు చెప్పంజాలు? నామ్రొక్కుల
ద్వింతుం న్నీకిదె! యిష్టి! సద్గతుల నీవే! రామచంద్రప్రభూ!

బాధల్లోఁతలు వన్య లెక్కుడుగ సేవ ల్చేయు నావశ్యమున్
గ్రోధం బిట్టిదిలేని స్మృతియు, హృత్కోశంబునం దష్ట స

ర్వాధివ్యాధిహారకత్వకీయ శుభదివ్యాంఘ్రిద్వయి న్నిల్పుకొం
చే ధైర్యంబున నుండుపాటవము, నీవే! రామచంద్రప్రభూ!

అనర్థంబు లొనంగుమంచు నిను నే యాచించి పీడింప, ని
ర్దైన్యంబైన సుజీవనంబు, నిగతేర్ష్యాలోభదుర్భీరుతా
మన్యుస్వాంతవిశుద్ధియు, న్నరులక్షేమంబు న్సదాకోరు ప్రా
వణ్యంబు, న్దయసేయు దీనజనకల్పా! రామచంద్రప్రభూ!

పరకర్మప్రదకృత్యము ల్సలుపఁబోవ న్ధర్మరాజి న్పర
స్పరవైరుధ్యము దోఁచి మానసము క్షోభం బొందు నప్డెప్డు; త
త్తఱి నే దానిని వీడి దేనిఁగొనఁ గర్తవ్యంబొ బోధించి న
న్నరి యామార్గమునందుఁ బెట్టు పరమేశా! రామచంద్రప్రభూ!

ధరలో నందఱు సౌఖ్యమొందుదురుగాత న్నీకృప న్సర్వదా!
యొరుల న్వ్యాఙ్మనసంబుల న్గ్రియల నే నొక్కప్డును న్బాధలన్
బొరయం జేయకయుండుఁగాక!—యను సంపూర్ణాభిలాష న్నిరం
తరము న్మనమున న్గొనర్పు పరమాత్మా! రామచంద్రప్రభూ!
జాతిన్నాతిగఁ జేసి ప్రోచెడు సమర్థత్వంబు నాదే కదా!
ప్రోఁతి న్నిస్తుల భక్తిఁ జేయఁగల నేర్పు న్నాకెగా యుండు! న
న్నేతోగర్వమునొంద! కీడ జడతాచిత్తోరులౌల్యంబుల
వ్రాతి న్గోఁతిని మించువాఁడు గలఁడన్నా! రామచంద్రప్రభూ!

పతిపత్నీసుతసోదరప్రభృతు లాపత్కాలమందు న్బలా
యితులైపోదురు చెట్టలైనవిడి; సద్వృత్తంబువారైనచో
మృతులైపోవుటెకాక తాము పయిగా హృత్తాపముం దెత్తు; రీ
గతి సంసారము నమ్మియుంట వెతయేగా! రామచంద్రప్రభూ!

పరుషోక్తు ల్వచియించి చిత్తమును నొవ్వం జేయఁగా నెవ్వఁడే
దొరఁకొన్నన్ బ్రతినిష్ఠురోక్తులను దద్దుష్టత్వవహ్ని న్మఱిం
త రగుల్ప న్గమకింపకుండ, నతిశీతక్షాంతివార్వృష్టి రూ
పఱఁ జల్లార్చుపటుత్వ మీవె పరమేశా! రామచంద్రప్రభూ!

వీరి న్వారిని జూచి స్వార్థపరత న్వ్యగ్రస్తచిత్తంబుతో
నోర నృత్యము రాఁగ నీకనృతసందోహంబుల న్బల్కి న
ద్ధారింబట్టక యెట్టిపట్టులను సత్యంబె వినీతోక్తులన్
ధీరస్వాంతత వెల్చు బుద్ధినిడు తండ్రీ! రామచంద్రప్రభూ!

ఆపత్కాలమునందుఁ గ్రుంగఁబడి దైన్యంబంద, నుద్దామ సౌ
ఖ్యాపాదస్థితిఁ గ్రిందుమీఁ దరయక కత్యౌద్ధత్యముం బొంద, కే
యాపత్సంపద లెప్డు డెంతగను సంప్రాప్తించిన, న్నిశ్చలం
బై పొల్పారెడు చిత్తము న్గరుణ నీవా! రామచంద్రప్రభూ!

కన్నుల్గల్గిన బుద్ధిగల్గిన భవత్కల్యాణధర్మంబు లా
పన్నత్రాణపరత్వ ముఖ్యమహిమ ల్స్పష్టంబుగాఁ దెల్పుఁ బై
మిన్నున్ గ్రిందివిచిత్రవస్తుమయభూమిన్; దర్కవేదాంత వి
ద్యౌన్నత్యం బనవశ్యకష్టమగుఁజుమ్మా! రామచంద్రప్రభూ!

“నీకర్మంబున వచ్చినట్టిదొసఁగు న్నేనెట్లు పోఁగొట్టి నిన్
సాఁకంగల్గుదు” నందువేనరియె! కష్టంబు ల్తొలంగింపఁగా
నీకు న్నాపయి లేనిచోఁ గరుణ, తండ్రీ! వానినే సైఁచుకోఁ
జేకూర్పంగదె చాలుతాల్మి యయినన్ శ్రీరామచంద్రప్రభూ!

ధనధాన్యాదిసంగ్రహార్థ మొరుల న్బ్రార్థించితో విత్తపుం
బనలేనట్టి స్వబాంధవప్రకరము న్బాధించితో వార్ధకం
బున నంజేయక, స్వార్జితార్థమున నన్బోషించుకోఁ గల్గు పూ
ర్ణసమర్థత్వమునుకూయుంబువఱ కీరా! రామచంద్రప్రభూ!

పరు లింతే నొనరించినట్టి హితము న్బ్రేల్మాలి సోపేక్షతన్
మఱవంబోక, నిజోత్కటోపకృతులైన న్జిత్తమం దింతయున్
స్మరియింపం జన, కెప్డు దన్యులకు క్షేమంబు న్ఘటింపంగ నో
తెరువు న్వీడక పట్టి నన్నరుగనిత్తే? రామచంద్రప్రభూ!

ఇహాపూర్వాచరితోరు సత్క్రియలచే నేఁ, గాక నీదౌ నను
గ్రహముం గాంచుటనేని, చేకుఱు సుఖవ్రాతంబుతోఁ దుష్టి నొం

దీ వ్యాధి న్మాంసము చేసికొంచు ద్రవిణాదిప్రీతిఁ బోనాడి ని
స్స్పృహాత న్గాలము పుచ్చి నిన్నెనయనీవే! రామచంద్రప్రభూ

ప్రణుతస్ఫారవిచిత్ర సృష్టిగతదుర్వ్యాపమ్యనైర్ఘృణ్యకా
రణము ల్తర్కముచేత నెవ్వరికి సంగ్రాహ్యంబులే! కాని నే
ర్పున నిన్మానసమందుఁ గట్టినిరతి న్బూజించి సేవించు ధ
న్యునకు న్గన్నుఁగట్టినట్ట యగునేమో! రామచంద్రప్రభూ!

దివ్యంబైన సువర్ణమౌఁ బరుసవేదిం దాఁకి యి; న్మట్టులే
భవ్యాశ్వాస్పదభక్తి నంటఁగని దుర్వారంబులై సర్వ మ
స్తవ్యస్తంబుగఁ జేయుకష్టములు నా సౌఖ్యంబు! లో దేవతా
సేవ్యా! నీమహిమంబు లెన్నఁదరమా? శ్రీరామచంద్రప్రభూ!

ఇంపౌ విగ్రహమైతి తొల్తఁ, బిదప న్స్వానేకకాంభోద వ
ర్ణంపుంగోమున సచ్చరిత్రమున నార్తత్రాణ శౌర్యంబులన్
బెంపుంగాంచిన రాఘవుండ వయి తా వెన్కన్ సమస్తాంతర
స్థంపుం జిత్సుఖసత్యమూర్తివయి తీశా! రామచంద్రప్రభూ!

బొమ్మ ల్వీడక యాడుబాలుఁ డెదుగ న్బోనాడి యాబొమ్మలన్
గొమ్మ న్గూడి సుఖించుమాడ్కిఁ దరుణీ శోభాయశోవిత్త సౌ
ఖ్యమ్ము ల్గోరిలుచునుండువాఁడు నినుఁ దాఁ గాంచంగ నన్నింటిఁ బో!
పో! మ్మంచు న్నిను నంటియుండు సతతంబు న్రామచంద్రప్రభూ!

అమితంబౌ ఫలమిచ్చు గొప్పతరుతిజంబౌ మున్ను బీజంబు తా
నమయంగావలె నేల; నట్లె భువిపైఁ జాలంగ ననోన్యపకా
రములం జేయు నుదారతత్వమగు పూర్వంబం దెటో యీయహ
మ్మమకారాత్మకతత్వ మీల్గవలెఁ జుమ్మా! రామచంద్రప్రభూ!

వారాశి న్దనియించు నుప్పన నొనర్పంబడ్డ పాంచాలి యా
వారాశింబడి లోఁతుఁ గన్గొనఁగఁబోవ న్లీనమై పోవునం;
దారీతి న్గన నీకు వేర్మిఁ జని శుద్ధాత్ముండు నీలోన నే
చేరు న్బేరును రూపు మాపుకొనుచున్ శ్రీరామచంద్రప్రభూ!

జార్జిచక్రవర్తి

ఆయన అనుదిన జీవితక్రమము

టి. శివశంకరం గారు

సార్వభౌమపదవి నందినవాడు తఱచుగ భోగపరుడై తనజీవయాత్రను గడపుననుట జనసామాన్యముయొక్క యాశయముగ నుండ నోపు. ఇంతకుముందు కొన్ని నెలలుగ రోగగ్రస్తుడై భిషగ్వరుల నైపుణ్యము చేతను, భగవదనుగ్రహము చేతను, మేరీరాణీ మాంగల్య బలమో యాయన మృత్యువువాతబడుట తప్పి జార్జిచక్రవర్తి తెప్పరించుకొని మేరీరాణీ ఐదవతనమును మిగిలించి యుండుట సామ్రాజ్యమునకే విశేషభాగ్యమని యనేకులకు స్ఫురింపకపోదు. ఈ సార్వభౌముని దినచర్య లోకులకు నాదర్శముగనుండుటకు తగినది. దానిని యీక్రింద సంక్షేపముగవివరింతము. జార్జి సార్వభౌముడు తన యుడుపుల ధరించుటయందు జాణ. ఇంగ్లాండులో మరియేభాగ్యవంతునకైనను యీయన కుండినన్ని యుడుపులజతలు లేవందురు. ఇవిగాక సమయసందర్భములకు తగినట్టు వాడవలసిన యుడుపుల జతలే 90 వఱకున్నవి. ఇట్టి జతలలో వేటకుపోవునపుడు ఆయన ధరించు వస్త్రచయము సార్వభౌమునికి మిక్కిలి యొప్పినదై యుండునట. ఆయుడుపులతో నుండునపుడు ఆయన సార్వభౌముడని అనుకొనుటకు నెవరికిని అవకాశముండదు.

జార్జిచక్రవర్తి డంభములేని కష్టజీవి. తన పదవియొక్క కర్తవ్యధర్మముల నడపుటయందు దీక్షగలవాడు. తెల్లవారి పడకనుండి 7½ గంటకు లేచును. లేచి పూలచీటి నిలువుటంగి ధరించి సిద్ధమగు సంతలో కంచుకి యొకడు గిన్నెలో తేనీళ్లు తెచ్చి యిచ్చును. అవి యారగించినతోడనే చన్నీళ్లస్నానము. వారమున కొకతూరి క్షౌరకుడు సార్వభౌముని గడ్డమును కత్తిరించుటకై ఆయన యుడుపులను ధరించు విడిదియందు నియమితసమయమునకువచ్చి గడ్డమును కత్తిరించును. స్నానమైన పిమ్మట ఒంటరిగ ఒక చిన్నగదియందు పరిచారికలు ఉపహారమును తెచ్చి పెట్టుదురు. ఇందులో తేనీళ్లు, మెత్తగపక్వమైన గ్రుడ్లు, నారింజపండ్ల రసాయనమే ముఖ్యమైన సామగ్రి. అటుపిమ్మట సార్వభౌముని పేరట వచ్చియుండు జాబులు ఒకతట్టయందుంచుకొని కంచుకి యొకడు తెచ్చియిచ్చును. వానిని విప్పి అందలి కాగితములు ప్రక్కన మరియొకబల్లపై విప్పి యుంతురు.

దీనిని చిత్తగించుటకు అరగంట కాలము పట్టును. అటుపిమ్మట సార్వభౌముడు గుఱ్ఱపుస్వారికి తగిన యుడుపులను ధరించి సిద్ధమగు సంతలో నగరులాయమునుండి గుఱ్ఱము నొకడు దానిని తెచ్చి నిలబెట్టి యుంతురు. సామాన్యముగ అనుదినము యిట్లు స్వారి వెడలునపుడు రాజకొమారులలో నొకడుగాని లేక యితరు

పరివారముగాని వెంట నరుగుట కలదు. యువరాజు అప్పటి కింటనేయుండుపట్ల ఆయన కాని హెన్రీ అను మరియొక కుమారుడు కాని తండ్రివెంట స్వారి వెడలుట కలదు. ఇట్లు అనుదినము సార్వభౌముడు తెల్లవారి నగరోద్యానమునందు విహారించుట స్వారి వెడలుట తరుచుగ లండను పురవాసులు నిద్రలేచుటకు ముందే. గురిపెట్టి కాల్చుటయందును అశ్వారోహణచతురతయందును సార్వభౌముని నైపుణ్య మసమానమని చెప్పతగినది. 8½ గంటకు లోపల విహారమునుండి మరల వచ్చిన తోడనే మరియొకతూరి స్నానము చేయును. ఆగొడ్డు చలిదేశమందు ప్రాతఃకాలమున రెండుతూర్లు 62 వ యేట చన్నీళ్ల మునుగుట యన నేమో చదువరు లూహించవచ్చును. ఈ రెండవస్నానము ముగించి వేరుడుపులను ధరించునప్పటికి 8½ లేక 8¾ గంట యగును. 9 గంటలు మొదలుకొని పది గంటల వఱకును వార్తాపత్రికలు చదువుటయు అటుపిమ్మట అరగంటకాలము అన్ని కుటుంబములలో వలెనే సతీసుతులతో గోష్ఠిసల్పుటయు జార్జి సార్వభౌముని ప్రాతఃకాల కార్యక్రమములలోనిది.

పదిన్నర గంట సమయమునకు సార్వభౌముని ఆప్తకార్యదర్శి స్టాంఫోర్డుహామ్‌ప్రభువు (Stamfordham) సార్వభౌముని దర్శించుటకు వచ్చును. ప్రత్యుత్తరములు వ్రాయవలసిన లేఖలను సమీక్షించవలసిన రాజకీయపత్రములను పరిష్కరించుటకు సమయమది. అప్పుడే మంత్రులు వ్రాసిపంపిన వ్రాతలను శోధించి యుచితమైన యాజ్ఞలను పాలించుట. ఏచోట, యేకాలమందు సార్వభౌముడు యే కార్యముల నెరవేర్చి పరిష్కరించుటకు ముమ్ముందుగా ఉచితమయిన సమయముల నియమించుకొనుట అప్పుడే. ఇట్టి కార్య నియామకములు ముందు ఆరునెలలవఱకు వ్యాపించియుండునట అటుపిమ్మట ఆనాటి కార్యక్రమములను గమనించి నియమిత కృత్యములను నెరవేర్చుటకు సార్వభౌము డుపక్రమించును. ఒక ఆఫీసులో బ్యాంకు ప్రశిడెంటో, మరి యేవ్యవహారికుడో బల్లముందు కూర్చొని ఎట్లు తెఱపిలేక పని చేయునో, జార్జిసార్వభౌముడు సైతము అట్లే పనిచేయువాడు. ఒక్కొక్క దినమందును దేశమందు క్రొత్తగావచ్చిన వీరవరులెవరో, శిల్పశ్రేష్ఠులెవరో, వార్తాపత్రిక సంపాదకులెవరో, పండితు లెవరో, కవిపుంగవు లెవరో, దేశాటనపరులెవరో, గమనించి వెతకించుచుండును. అట్టి వారిని తనసన్నిధికి రప్పించుకొనుటయు, వారితో వారివారికి తెలిసిన యంశములను గూర్చి సంభాషించుటయు ఆయనకు అచ్చివచ్చిన పని. ఈ చిన్నవాడుకచే వివిధమైన విజ్ఞానసామగ్రిని యాయన సాధించుచుండును. ఇంగ్లాండులోని ఉత్తమ విజ్ఞానవంతులలో సార్వభౌము డొకడనుటకు సందేహముండదు. ఇట్టి సంభాషణకాలమందు పొగాకుచిలుము చేదుచుండుటయు ఆయనకు వాడుక. మధ్యాహ్నము 12 గంటలప్పుడు తనకువచ్చిన యుత్తరములకు ప్రత్యుత్తరములు చెప్పి వ్రాయిం

చుట. ఒక్కొక్కప్పుడు తానే యీ కాపీనాను మసియుం దద్ది స్వయముగ జాబులను వ్రాయుటయు కలదు.

ఇది అరగంటకాలము పట్టును. 12½ గంటకు అనుదినము చేయుదలచుకొన్న దానధర్మముల పట్టిక విమర్శించబడును. సార్వభౌముని యంతవానికి యిట్టి కార్య పరిమాణము యెంత విపులమై యుండనోపునో చదువరులూహించుకొందురు గాక! ఇంతలో ఒంటిగంట కొట్టును. ఇది మధ్యాహ్న భోజనసమయము. కుటుంబమువారందరు చేరుదురు. మృష్టాన్నము కాక సామాన్యముగ వండిన వంటపదార్థములు తప్ప మరియేమియు యుండదు. ఐరోపాఖండమందు జరిగిన మహాసంగ్రామము పిదప భోజనవైభవము నగరునందు తగ్గించబడి యుండుట లోకమున సుప్రసిద్ధము. భోజనశాలయందు బల్ల కొకవైపున మేరీరాణియు, మరియొకవైపున సార్వభౌముడును కూర్చుండుట కలదు. ఆప్తబంధువులే కాక సార్వభౌముని మిత్రులుసైతము పంక్తిభోజనము నలంకరించుట చిరకాలము రాచనగరునందాచారమై యున్నది. అటుపిమ్మట ఒక గంటకాలము చదువుటయందు గాని ఆప్తమిత్రునితో సంభాషించుట యందు కాని వెచ్చించబడును. చక్రవర్తి యెడతెగని చదువరి. పదులకొలది రాజ్యపరిపాలనకు సంబంధించిన పుస్తకములను చదువును. క్రొత్తగ ప్రచురింపబడుచుండు గ్రంథములన్నియు తెఱ

చుగ పరిశీలించును. తరువాత 4 వ జార్జి కా లమునాటి చరిత్రాంశముల శోధించుట ఆయ నకు పిచ్చి యనవచ్చును. చదువుట, టుపా తో వేటాడుట, గుఱ్ఱపుస్వారి, వివిధమైన స్టాంపులు సేకరించుట సార్వభౌముని క్రీడా వినోదములని చెప్పవచ్చును. మధ్యాహ్నభో నానంతరము 3½ గంటలవరకు విశ్రమించిన తోడనే ఆస్పత్రులచూచుటయో, కర్మాగార ముల సమీక్షించుటయో, లేక స్మారకచిహ్న ముల ప్రకాశించుటయో మొదలుగాగల కర్త వ్యములను నెరవేర్చుటకు చక్రవర్తి స్వా వెడలును. 5 గంటలకు మరలి నగరునకు వచ్చినది మొదలు రాత్రిభోజనమగు వంటె వరకు తన యిష్టమువచ్చిన చొప్పున విహరిం చుచుండును.

చక్రవర్తికి ఆప్తమిత్రులు యెక్కువ లేరు. మిక్కిలి శ్రద్ధావంతుడు. వ్యాసంగ మందు ఆయనకు రుచి యెక్కువ. హాస్యరస మంతగా పట్టదు. నడచి షికారి వెళ్లినపుడు చక్రవర్తి అపుడపుడు ఆప్తమిత్రుని ఒకని వెంటబెట్టుకొని పోవుచుండును. మంచిసహ వాసి. సందెవేళయంతయు తఱచుగ సతీసుత లతో గడపును. రాత్రిభోజనమైన పిమ్మట సకుటుంబముగ అపుడపుడు నాటకములకు వెళ్లుచుండును. నాటకములకు పోనపుడు చదు వును. సభాషించును. తమమిత్రవర్గములో ఎవ రికైనను స్వస్థత లేనపుడు యేపరివారము లే కనే వారిని చూచి ఆదరించుటకు వెళ్లివచ్చు టయు కలదు.

ద్యూతక్రీడ

గో. రామదాసు గారు (కవిశానమితి)

అన్నిక్రీడలకంటె, ఈ ద్యూతక్రీడ లోకమంతటను వ్యాపించియున్నది. ఆర్యజాతులవారిలో ఈజూదం బహువిస్తారం. ఆర్యులకు జూదమంటే చాలా సరదాటగదూ! అంచేతే కాబోలు అన్ని పండుగలకువలె జూదంకూడా ఒక పండుగగ ఆశ్వీజపున్నంనాడు పెట్టేశారు. అది కుమారపున్నం. అవాళ దరదరూ జూదమాడాలట. భాగ్యవంతులు తమ నౌకర్లకు జూదమాడమని డబ్బిస్తారు. ఆడవాళ్లు, మొగవాళ్లు కలసిగాని వేరవేరగాని ఆడుకుంటారు.

చీట్లపేక, గవ్వలు, సొగటాలు జూదానికి కల్లా ముఖ్యం. ఇంకా పట్టాట, గుండాటట ఏవేవో ఉన్నాయి. కాని మన శాస్త్రాల్లో చెప్పినవి సొగటాలొక్కటే. ఇవాటే నలమహారాజు రాజ్యంకోలుపోయాడు. ధర్మరాజు పన్నెండేళ్లు అరణ్యవాసం, ఒకయేడు అజ్ఞాతవాసం చేయడమే కాకుండా తన బావగారివాళ్లందర్నీ చంపుకున్నాడు! ఈ మహాపురుషులే కాదు; దేవతలు కూడ జూదమాడుతారట. మరి వాళ్లు కూడా పోవడమెలాగ? లోకులు పెట్టిన నైవేద్యాలు కొట్టడం కూర్చోడమేగదూ! అందుకోసమే వాళ్లాడుతుంటారు. ఆ ఆటలోనూ ఎంత నిదానమంటే సంవత్సరాలకొద్ది. ఏకస్వరముతో మొఱపెడుతున్న గజేంద్రుని అరుపు వినబడ్డదిగాదట లక్ష్మితో పాచికలాడుచున్న ఆ నారాయణమూర్తికి! ఏపురాణములోనైన విష్ణు, విష్ణుభక్తులే జూదమాడినట్లుంది గాని శివుడుగాని శివభక్తులు గాని పాచికలాడిన ట్లెక్కడా వినలేదు.

గాని ముఖలింగ దేవాలయంలో ఒకదగ్గర శివుడు పార్వతితో జూదమాడుచున్నట్లు చిత్రమున్నది. ఆలయ ముఖమంటపమునొక్క ఉత్తరద్వారమునకు తోరణకంబముపై నున్న ఫలకముపై నున్న దీబొమ్మ. చూచేవారి ఎడమవైపున మొదలుపెట్టి కుడివైపుకు చూచుకొచ్చిన ఆ బొమ్మయిట్లగుపడును. శివుడు పార్వతి మధ్య సొగటాలపాళీ, ఒకస్త్రీ ఒకఆబోతుకోడెను కొమ్ము పట్టుకు లాగుతున్నది; ఆ ఆబోతు ఊడిసిలబడుతున్నది. వెనకనుండి మరొక స్త్రీ తోలుతున్నది. ఒక స్త్రీ త్రిశూలంపట్టుకు నడుస్తున్నది. మరొక స్త్రీ చిప్పపట్టుకునిపోతున్నది. శిల్పావశిష్టుడైన ఒకఆజానుబాహువును కొంతమంది స్త్రీలు కాళ్లు చేతులు పట్టుకుని లాక్కుపోతుంటే అతను వెళ్లడాని కిష్టంలేక కాళ్లు చేతులు విదల్చుకుంటున్నాడు.

ఇదంతా ఒక అడుగున్నర వెడల్పు నాల్గడుగుల పొడవుగల రాతిమీద చెక్కియున్నది. చిన్నపిల్లవాడికైనా ఆ బొమ్మ అర్థమవుతుంది. అంత స్వభావమును వెల్లడిచేస్తున్నది. అంతాబోధపడ్డదిగాని ఆ నిర్మాంసుడైన ఆజానుబాహు డెవరో తెలియదు! శివుడు పార్వతి సొగటాలాడేరు, శివుడు ఓడాడు, అందుచేత నందిని తోలుకుపోతున్నారు త్రిశూలం పట్టుకుపోతున్నారు. బ్రహ్మకపాలం పట్టుకుపోతున్నారు. గాని ఆ పురుషుడెవరో ఎవరికి తెలియలేదు! ఈ కథ యే పుస్తకములో ఉందంటే ఎవరికి తెలియదు. అక్కడున్న వారికైతే మొదలే తెలియదు. ఇతరప్రదేశములందు శివపార్వతుల జూదం విషయమై ఎవర్ని అడిగినా 'మేం వినలేదంటే మేం వినలేదన్నా'వారే. ఏం చెయ్యడం. ఇదే మనస్సులో నుంచుకొని పురాణములు, క్షేత్రమహత్మ్యములు వెదక నారంభించినాను. నేనున్నదే కొండప్రదేశము. దగ్గరగా ఏవీ పుస్తకభాండారములు లేవు. ఏ పుస్తకము కావాలన్నా చేతిడబ్బు పెట్టి కొనుక్కోవలసినదే. ఎన్నని అలాగు కొనుక్కోగలను. అక్కడికీ అత్యవసరమైనవి కొనుక్కుంటూనే యున్నాను. ప్రాచీనతాళపత్రగ్రంథములు కొందరి కొందరివద్ద నున్నవని విని వారివద్దకు వెళ్లడుగుతే వారు చూపించరు. వాటి నన్నిటిని కట్టకట్టి దేవుడిపీటమీద పెట్టి పూజచేస్తున్నారట!



౭. నరసింహ స్తంభము, చెన్న కేశవ దేవాలయము-బేలూరు

ఈశ్వరదత్తుడు (క్రీ. శ. ౨౩౮)

(ఇతని 'నాణెము' నుండి సంపాదింపబడిన చిత్రము.)

చిత్రకారుడు: శ్రీ కొ. నరసింహాచారిగారు, చెన్నపురి.

[ఇతడు క్షత్రపరాజులలో తొమ్మిదవవాడగు దామసేనునితరువాతి క్షత్రపరాజ్యమును జయించిన ఆభీరరాజు.
ఇతనితరువాత క్షత్రపులు తమరాజ్యమును మరల జయించి తమ కైవసము కావించుకొనిరి.]

వారు చదువరు; చదువలేరు! ఒకరు చదువుతామంటే ఇవ్వరు! ఆ గ్రంథము లేమిటో తెలియదు. అందులో లేఖ్యమున్నదో పాము లేయున్నదో ఎవరికి తెలియదు. ఇలాంటి అవస్థలోపడి శాస్త్రపరిశోధనము పూను కొన్నాను.

ఒక ఏడాది కింద మాస్కాలు లైబరరీకి పుస్తకాలు తెప్పించాం. అందులో ఒరియా గ్రంథములున్నాయి. అవి చూస్తూంటే అందులో స్కాందపురాణములో ఒకభాగమైన మహేశ్వరఖండమందు ప్రథమభాగమైన కేదారఖండ మని పేరుగల ఒక పుస్తకము కనిపించింది. బంగాలీఅక్షరములతో ముద్రితమైన సంస్కృతగ్రంథమునుండి తర్జుమా చేసినది ఆ గ్రంథకర్త, పండిత శ్రీ భోలానాథమిశ్రా కిర్మకావ్యతీర్థులవారు వ్రాసిరి. ఈ గ్రంథమందు ముప్పదిరెండు అధ్యాయము లున్నవి. ముప్పదినాల్గవ అధ్యాయమందు శివపార్వతుల జూజ మాట తెల్పియున్నది.

ఈ గ్రంథమం దిచ్చిన కథనే అనువదించి వ్రాసెదను. నాకు తెలిసినంతవరకు ఈ కథ మనదేశమందు విన లేదు. ముఖలింగక్షేత్ర మందున్న ఈ ఫలకమే నాకీ కథను మొదట చెప్పినది. తర్వాత ఈ పుస్తక మాకథను మరింత స్పష్టపరచినది. నావలె ఈ కథను తెలియని వా రెందరో యుందురు వారికి దీనిని వినడానికి సరదా యుండుననేమో!

పార్వతి వివాహమైంది. కుమారుడు పుట్టాడు. తారకాసురిణ్ణి సంహరించారు. శివుడు బాగా సంసారములో మునిగిపోయాడు. ఇలాంటి అవస్థలో ఒకనాడు శివుడు కొలువు తీర్చున్నాడు. ప్రక్కను పార్వతి గణపతి, కుమారస్వామి కూర్చున్నారు. ప్రమథగణములతో కూడా వీరభద్రుడు సేవ లొనర్చుచున్నాడు. ఋషులు, దేవతలమన్న నిల్చుని బ్రహ్మ స్తోత్రపాఠములు చదువుచున్నారు. విష్ణు చేతులు జోడించుకొని పక్కను భృత్యునివలె నిలబడ్డాడు. ఇంద్రుడు ఛత్రముపట్టాడు గంధర్వులు పాడుతూంటే, ఊర్వశి, అప్సరసలు నృత్యం చేస్తున్నారు. ఇట్టి సమయంలో శివుని దర్శించుటకు నారదుడొచ్చాడు.

ద్వారంవద్దకొచ్చి అక్కడ నంది సెలవుపుచ్చుకుని లోపల ప్రవేశించాడు. అక్కడ సభాసౌభాగ్య చూచేసరికి అతనికి మతిపోయింది విశుద్ధసువర్ణ మహాదేవుని సురాసురలు గలిసి సేవచేయుచున్నారు నాగులు, పన్నగులు పాదములొత్తుచున్నారు. వాసు కంఠహారమైనాడు. అశ్వతర, రత్నకంబళులు కర్ణకుండలములైనారు; ఇతర నాగులు జడలై శివుని శిరమునుండి వ్రేలాడియుండగా అర్ధచంద్రుడు శిరోభూషణమై యున్నాడు. మూడు కళ్లు అయిదు ముఖాలు పది చేతులు, విశాలవక్షస్సుతో గజచర్మం కప్పుకుని శివుడు ప్రకాశించుచుండె. ఆ స్వరూపము—అశోభచూసేసరి నారదునికి చైతన్యం పోయింది. ఇట్లాలోచించాడు "హరపార్వతులిద్దరు అభిన్నులుగదా, ఇక్కడ వేరవేరు ఉన్నారేంచెప్మా! నిర్గుణులుగదా. ఈ గుణాలు వారి కెక్కడినుంచొచ్చాయి! ఆకారంలేనివారి కీ వికారా లేమిటి! ఇక్కడ సుఖమంటే ఆ పేరుగలవారై యుండ నున్నారుకి" ఇట్లు తలంచి చేతులు జోడించి స్తుతిచేశాడు శివుడు సంతోషించి, 'నారదా! నీకు సుఖమా! నీకేమి ఉపకారం చెయ్యమంటావో, చెప్పు. ఇప్పుడే చేస్తాను' అని పలికెను.

స్వామీ! తమ దర్శనలాభమువల్ల నాకన్నిమేళ్లు కలిగినవి. నా కింకేం కావాలి! మీరు పార్వతమ్మగారు కలిసి ఆడితే చూతామని ఉంది. అందుకోసమే కైలాసానికి వచ్చాను" అని నారదు డన్నాడు.

పార్వతి అది విని, 'ఏమి ఆట ఆడమంటారో చెప్పండి" అంది. "జూజంలో అనేకమైనా సర్దున్నాయి. ఇద్దరుకలసి జూజమాడితే వెంటనే శ్రీ అపేక్షా సుఖం కలుగుతుంది." న్నాడు నారదుడు.

ఆ మాటలు వినగానే పార్వతి చిరచిరలాడుతూ, "ఏమయా! బ్రహ్మకొడుకువు గదా! అందరికీ గురువు వంటి వాడవుగదా! జ్ఞానోపదేశముచేయక ఇలాంటి అజ్ఞానప్పనులు చేయమని చెప్తావేమయా! మూడు లోకాలు తిరుగుతూ యిలాటి ఉపదేశాలే చేస్తున్నావు. ఏమిటికి" అని అన్నది.

"అమ్మా! చెప్తాను వినండి! శివుని కింకరుడను నేను. ఆయన సేవచేసుకునే నేను భరించినాను. ఆయన చర్యలన్నీ నాకు బాగా తెలుసును. గాని ఆయన రాజమార్గం నే నెప్పుడూ చూడలేదు! ఈ విషయంపై ఎవరైనా నన్నడిగితే నేనేం చెప్పేది? అందుకు నే న్నాను. నా మనస్సులో మాట చెప్పేశాను. మీయిష్టం" అని నారదుడు ప్రత్యుత్తర మిచ్చెను.

పార్వతి చిరునవ్వు నవ్వి, "అలాగటయ్యా! అయితే చూడుం, ఆడతాం!" అని చెప్పి, దాసీని పిలచి పాచికలు పాళీవప్పలు తెప్పించి శివునితో ఆడ్డానికి ప్రారంభించింది. శివుని పరిచారకులందరూ శివుని పక్షాన్న, పార్వతి చెలికత్తెలంతా ఆమెపక్షాన్న కూర్చున్నారు. కొంతసేపాడేసరికి శివుడు గెల్చాడు. పార్వతి పందెం పోయింది. శివుడు కొంచెం ఆమెను కేలిచేసినాడు. అది విని నారదుడు కూడా ఆమె నాస్యం ఆడేసరికి, పార్వతి సిగ్గుపోక వేలేసుకొని ముఖంవిరిచింది. ఆమె చేస్తుక్కొన్న లాక్షా ఆమె ముఖకాంతి హెచ్చింది. ఆ వొయ్యారం చూచేసరికి శివునికి మతిపోయి ఆమెతో మళ్లీ ఆడాలని మనసేసింది. "రావే! పర్వతరాజపుత్రీ! మళ్లీ ఒకాట ఆడదాం!" అని పార్వతిని పిలిచాడు శివుడు. "పోని స్తురూ! పందెం లేని ఆట ఏం ఆట!"

"పందెం ఒడ్డాలా ఎమిటి! అయితే ఇదిగో, చూడు! ఈ చంద్రరేఖ, ఈరెండు కర్ణావతంసములూ పెట్టేను. నీవే తైతే గెల్చుకుపో!" అని చెప్పి అమూల్యవస్తువులు అక్కడతీసి శివుడు పెట్టేను.

ఇద్దరూ ఆడేరు. పార్వతిగెలిచేసింది. ఇలాగు శివుడు ఒడ్డినదానినల్లా పార్వతి గెల్చేసింది. అన్నీ గెల్చుకుని పార్వతి అన్నది, 'చూచారా! నేను గెల్చాను. మీరు పందెం ఒడ్డినవాటి నల్లా!"

"పార్వతీ! బాగా ఆలోచించు! ఈ మూడు లోకాల్లోను నన్ను గెల్చేవాడెవడే! నా పేరు అజేయుడు! ఇలాటి మాట చెప్పు దానికు! నన్నేమిటి! నీవేమిటి! గెలవడం ఏమిటే!" అని శివుడు చిన్న నవ్వుతో అన్నాడు.

"దేవా! త్రిలోచనా! కొంప్పడకండి మీ అజేయత్వం ఈ ఆట్లో తెలిసిందిగదూ! ఇక ఎందుకీ ప్రతాపాలు!" పరిహాసంగా అని, "ఈ వాదనకేం గాని మీ రొడ్డినవాటి నన్నిటిని అక్కడ పెట్టండి!" అని అన్నది పార్వతి.

శివుడు ఛట్టున, "అదుగో! మళ్లి అలాగే అంటావు! నేను నీదగ్గర కిగిపోవడమేమిటే! ఒట్టినే ఎందుకు మాటలు ఖర్చుపెడుతావు? కొంచెం జ్ఞాపకం తెచ్చుకో! నాసంగతి బోధపడుతుంది!" అని అన్నాడు.

"దానికేం! కడుంవాళ్ళకై ఉంటే ఉందురేమో! నాతో ఇవాళ ఓడిపోయూరా లేదా చెప్పండి? మరి బుకాయించక!" అంది పార్వతి.

వీరిట్లు తగువులాడుతుంటే, ఊరుకోలేక నారదుడన్నాడు, "పట్టి వాదనెందుకమ్మా! గిరిరాజకన్యా! శివుడు మహానుభావుడని అందరికీ తెలిసిందే! అతను నీకు తీసిపోతాడా? ఏం అబద్ధాలు! ఎన్నాళ్లో నానా శ్రమదమాలు పడితేనే గాని అతన్ని పొందలేక పోయావు! అలాటిదిప్పు డతన్ని జయించావా? రూపం లేనివాడని కొందరు, సుందరుడని మరికొందరు, రూపాతీతుడని మిగిలినవారు శివుని విషయమైఅనుకుంటున్నారు. అతను సురలకైనా అసురలకైనా అజేయుడు అని ముల్లోకాల్లోను ప్రఖ్యాతిచెందున్నాడు. అంతటి వాడు శివుడు! నీవో! ఆడదానివి! ఆయన విజయప్రభావము గుర్తించలేకున్నావా! నీవు!" అని అనేసరికి తోకతొక్కిన పాములాగ పార్వతి నారదునివేపు తిరిగి, 'ఓహో తమరా! బ్రహ్మగారి మానసపుత్రులుగదూ! మీ సంగతెవరికి తెలియదు? మీ తంటాలకోరుతనం, జట్టీలు పెట్టడంలో మీ కున్న కుశలత అందరికీ తెలిసిందే! బాబు! మొక్కుతాను! మీ రిందులో కిరాక నోరుమూసు కూరుకోండి. మీకు తెలిసిన శివకీర్తనల్లా నే చెప్పించేగమా!" అని అనేసరికి కిక్కురుమనకుండా నారదుడూరుకున్నాడు.

గాని భృంగి శివుని సాఖుడు. వాడూరుకుంటాడా! "పార్వతమ్మా! నా మాట లాలకించు. చిరాకుపడితే

లాభం ఏమిటి! శివుడు నీకు, నాకు, అందరికీ కూడా ప్రభువు! నువ్వు చూస్తే ఆడదానివి! ఆయన సత్తువ నీకెలాగు తెలుస్తుంది? పూర్వం మన్మథునిసాయం చేసుకున్నైనా ఈ త్రిపురారిని పొందలేకపోయావు! వారుని ప్రతాపం అంతా మరిచిపోయావు! కందర్పుని కాల్చి మీ నాయనగారి అడవికిపోయినా ఆయన దగ్గరకు వెళ్లడాని కెంత తపించావో జ్ఞాపకం లేదూ?" అని భృంగి అన్నాడు.

ఈ మాటలు వినేసరికి పార్వతికి ఒళ్లుమండి, శివుడు వింటున్నాడనైనా చరవక, "ఓరి మందబుద్ధీ! ఓరి మూఢా! నీకు శివునియందు భక్తి ఉంటే ఉంచుకో; గాని అట్టే పేలకు! నేనొకటి పరమేశ్వరుడొకటి అనుకున్నావురా? ఆతనెప్పుడూ నా వద్దనే ఉంటాడురా!" అని అంది.

ఇంకా ఊరుకోక భృంగి, శివుని పక్కచేరి, 'హైమతీ! శివుని మించినవారెవరూ ఈ మూడులోకాల్లోను లేరు. ఆయన సేవచేసుకో. నీకు లాభం కలుగుతుంది!" అని జవాబు చెప్పి, శివునికోసం పార్వతి పడ్డ పాట్లు అన్నీ రొత్తిపాడిచేటప్పటికి పార్వతికి అతి కోపం వచ్చింది.

దెబ్బతిన్న పులిలాగ గుఱ్ఱునిలేచి పైటచెంగుమొలను చుట్టుకొని, తీక్ష్ణంగా భృంగిని చూస్తూ, 'ఒరే! అట్టే పేలకు! నీ మనస్సులో నెవరనుకున్నావేమిటి? నీ పాటి నాకు తెలియదనుకున్నావా? సాక్షీవాడివి నీవు నాకు చెప్పేపాటివాడవురా! నిన్ను శపిస్తాను. నీ కేమర్ధ్యాస్తారో చూసుకో! ఈ క్షణం నిర్మాంసుడవై పో!" అని తిట్టింది. తక్షణం భృంగి వంట్లో రక్తమాంసాలుపోయి ఒట్టి ఎముకల పంజరమే మిగిలింది.

ఆటంతర్వాత పార్వతి ఆ ఉగ్రంతోనే శివుని వైపు తిరిగి చంద్రకళా, నాగాభరణములు, గజచర్మము మొదలైనవేగాకుండా ఆఖరికి ఆతనికోపీకూడా ఊడబెరికి లాక్కుంది. గోచీతీసేలాగుకొనేసరికి అక్కడున్న వారంతా సిగ్గుచే తలలు వంచుకున్నారు. అది చూచి, శివుడు, 'ఇదేమి బుద్ధి, పార్వతీ! నా కౌపీనం తీసినానికి నీకు సిగ్గేసింది కాదే! నీవు గెలిస్తే గెలిచిన వస్తు లేవైనా తీసుకోవలెనుగాని గోచీకూడా తీసుకో ఏమిటి?" అని తలవంచుకొనే అన్నాడు:

పార్వతి ఫక్కున నవ్వి, "మీరు భావితాత్ముల మహాదేవులుగదా! గోచీలేకపోతే ఏంపోయింది? సిగ్గ నాడు దారుకావనంలో ముని భార్యలను మోహిం చేసినప్పుడు గోచీ ఉంది కాబోలు! మునులు పూజల వరించినప్పుడున్నదా? అప్పుడు లేని సిగ్గు ఇప్పుడెందుక నే గెలిచాను తీసుకున్నాను; మరి వీటికోసం ఆక్షేప కంపే, జూదమాడి పీగిపోయిన వారి అందరికీ ఇంతే! అని అన్నది.

ఈ వెటకారం మాటలు విని శివునికి కోపం వచ్చి నది. తీక్ష్ణముగా మూడోకన్నుతో పార్వతిని చూచాడు మన్మథునివలె పార్వతికూడా భస్మమై పోతుందని దే తలు, ఋషులు జడిశారు. పార్వతి అప్పుడు శివు చూచి "ఓరి త్రిలోచనుడా! మీకు మూడుకళ్లు వా యని నాకు తెలుసును! అది నన్నేం చేస్తుంది! నేనే మన్మథున్నా? కాలున్నా? అంధకున్నా? కాలిపోవ నికి! దక్షయజ్ఞము, త్రిపురములు అయితే కాలిపో నేమో! నేను ఈశ్వరిని! నా దగ్గర మీ విద్యా విద్యను చెల్లదు!" అని వెటకారంగా అంది.

ఈ అయిన పరాభవమునకు చాలా చిన్నపో శివుడు అక్కడనుండి లేచి తపోవనమునకు వెళ్లిపోయాడు.

ఇది శివపార్వతుల ద్యూతక్రీడకథ. ఇన్నిమా లతో చెప్పిన కథంతయు కాలింగ శిల్పి మూగిబొమ్మ లచే ప్రదర్శించినాడు. ఏమి చమత్కారము! ఏమి కళా నిపుణత! శివుని వస్తువులు పార్వతిలాగుకొని చెలికత్తెల తీసుకుపోతున్నట్లు చూపించడమే శివుని పరాభవమ చెప్పుట. అనిర్మాంసుడైన మహాపురుషుడు భృంగి అం నట్లు ఈ కథవల్ల తెలుస్తున్నది. భృంగికూడా పార్వ స్వాధీనుడై పోయినాడు. వాణ్ణి పార్వతి శపిస్తే శి ఏమి చేయలేదు. అందుచేతనే భృంగిని కాళ్లు చేతుల పట్టుకుని పార్వతి పరిచారకులు లాక్కుపోతూన్నట్ల శిల్పిచూపించాడు. ఇంతేకాదు, యొకరివరి మనోభా

ులు వారి వారి ముఖములందు కూడా ఉన్నాయి, వుని పరాభవము ఆ శివుని విగ్రహముఖమందు చూపించాడు శిల్పి. ఈ ఫలకమువంటున్న శిల్పచాతుర్యము ఇతర ఫలకములందు కూడా శిల్పి చూపించేయున్నాడు. వీటిని బట్టి ఆ నాటి కాళింగ శిల్పుల చాతుర్యమెంతని కొనియాడగలము.

అంతంత విద్యాంసులుండే ఆ కళింగరాజ్య మిప్పుడు పేరైనా లేకుండా పోయిందిగదా! ఒక్క కాళింగులని చెప్పుకునే జాతివారుమాత్రమే ఇంకనూ ఆ రాజ్యమువతిని నిలబెట్టి ఉన్నారు. కళింగపట్నం అని ఒకపట్నం కూడా ఉందిగాని అది కూడా నామావశిష్టమైయున్నది. రాజ్యముపోయినా, ఆ రాజులు పోయినా, అవన్నీ జనులు మరచిపోయినా ముఖలింగాలయమున్నన్నాళ్లు కళింగరాజ్యగౌరవము పోదు. కళింగ శిల్పమువరచేసను. శిల్పాశ్యతుల మూర్తిక్రీడచెరిగిపోదు!

విద్యార్థినీ సమాజము - కాకినాడ

చిత్రకళ

భారతీయ చిత్రరచన-కొన్ని విశేషములు

తలిసెట్టి రామారావు గారు

దేవునిచే సృజింపబడిన యే వస్తువుయొక్క చిత్రమునైనను వ్రాయుట సృష్టికర్త ననుకరించుట యగును. కాన చిత్రరచన పాపమని నాగరికత శైశవమునం దుండు కాలమున ప్రజలు తలచుట సహజము. దేవునిచే సృజింపబడిన యేవస్తువుయొక్క రూపమునైనను వ్రాయుట పాప మని ఖురానుసారి దుంటచే చాలా కాలమువరకు మహమ్మదీయ దేశములందు చిత్రరచన తలయెత్తకయుండెను. ఖురానును విశేషము పాటింపని చక్రవర్తులు రాజ్యమును పాలించు కాలమున మాత్రము చిత్రకారులకు కొంత సాహసము కలుగుచుండెను. సనాతన కాలమున ఈ నియమము ప్రపంచమునం దంతటను ప్రబలియుండుట సంభవము. ప్రజలయందు కవిత్వము, సంగీతము, జ్ఞానము ప్రబలిన చాలా కాలము పిమ్మట చిత్రరచన యభ్యసింపబడెను. అనాది నుండియు హిందువు లాధ్యాత్మికదృష్టి కలవారు కాన యీ నియమము నితరదేశీయుల కంటె ఎక్కువ పాటించి యుండవలెను. అయినను గ్రీసుదేశస్థులీ దేశమునందు తమ శిల్పమును ప్రవేశపెట్టక పూర్వము అనేక శతాబ్దములు చిత్రకళ నభ్యసించి అత్యద్భుత మైన కళానియమములు నేర్పరచుకొని యుండిరి.

పూర్వము భారతదేశము ఇతర దేశములపై నే విషయమునందును ఆధారపడక పోవుటచే భారతీయ నాగరికతకు సంపూర్ణమైన వ్యక్తిత్వము కలదు. ఈ విషయము చిత్రకళయందు సుస్పష్టముగ గాన వచ్చుచున్నది.

వేదములు మొదలగు ఆత్మపరిపాకమునకు కావలసిన జ్ఞానమంతయు దేవుడు లోకమునకు ప్రసాదించెనని హిందువుల నమ్మకము. ఈ విషయమై పురాణములం దనేకములు కథలు కలవు. లలితకళలలో నొకటగు చిత్రరచనను బ్రహ్మయొక్క విప్రునకు నేర్పెనని కథ కలదు. ఈ కథ యనేక శతాబ్దములకు పూర్వము వ్రాయబడియుండుటచే చిత్రరచన చాలాకాలమునుండియు మన దేశమున గల దని చెప్పగలము. ఇతరదేశముల నుండి యీరచనను హిందువులు నేర్చుకొనలే దని కూడ ఈ కథ తెలియజేయును. కాని చరిత్రకారు లిట్టి కథలపై నాధారపడజాలరు. కాన తక్కిన నిదర్శనముల గూర్చి వెతుక వలసి యుండును.

వివాహములందు రూపచిత్రములు విరివిగ నుపయోగము నందుండెనని పురాణములందును, పూర్వకాలమునందు వ్రాయబడిన

కావ్యములందును కానవచ్చుచున్నది. దీనికి దక్కని యుదాహరణము ఉషాపరిణయము యొక్క కథ. "చిత్రలేఖ" స్త్రీ యగుటచే స్త్రీలును చిత్రములను వ్రాయుచుండిరి. ఇంతగా ప్రబలియుండినకళ యాకథను వ్రాయుటకు చాలా కాలమునకు పూర్వమునుండియు నభ్యసింపబడు చుండెనని చెప్పవచ్చును.

రాజులగృహములు చిత్తరువులచే నలంకరింపబడు చుండెనని చెప్పుటకు మన సనాతన గ్రంథములం దనేకము లగు నిదర్శనములు కలవు. ఈ గృహములన్నియు మన్నుతో గట్ట బడుటచేత నిప్పుడు నశించినవి. దేశపాలకులు గృహముల నలంకరించుకొనుట సామాన్యమగుటచే చిత్రరచన యీ విధమున నాదరింప బడెనని యొకా నొక శాస్త్రజ్ఞుని యభిప్రాయము. ఇది సమంజసముగ గాన వచ్చుచున్నది. కాగితములు లేని కాలమున, గృహనిర్మాణము అభివృద్ధి కాని కాలమున, సామాన్యుల గృహములందు చిత్తరువులను వ్రాయుటకు చోటును, అనుకూలమును ఉండదు. ఇట్టి పరిస్థితులందు రాజులు కాక మరెవరు చిత్రరచన నుపయోగ పరుప గలరు ?

శుభ కార్యములకు గోడలపై చిత్రములను వ్రాయించి యలంకరించుట యిప్పటికిని కొన్ని ప్రాంతములందు ఆచారము కలదు.

అజంత చిత్రములు లోక ప్రసిద్ధములు. ఇవి యన్నియు బౌద్ధవిహారముల గోడలపై నున్నవి. గోడలపై వ్రాయుట యాచారమై యుండక పోయిన యెడల నొక్కపరి, యింత స్థిరముగ నుండు నటుల నీ యద్భుత చిత్ర సమితిని సృజింప గలుగుట యసంభవము. చిత్రకారు లెచ్చట రచనను నేర్చుకొనిరి ? గోడలపై వ్రాయుటకు వాటిని సిద్ధపరుచుట వీరి కెటులు సాధ్యమయ్యెను ? రంగులను తయారుచేసికొనుట వీరి కెటులు దెలిసెను ? ఈ ప్రశ్నలకు జవాబు యింతకు పూర్వము చిత్రరచన దేశమున నుండె నని నిర్ధారణ చేయును. బౌద్ధసన్యాసులు తమ రచనాసామర్థ్యమును తమ మతప్రచారమునకు వినియోగ పరచిరి.

భాష అభివృద్ధి చెంది యుండిన, వ్యాకరణము వ్రాయుట సాధ్యమగును. వ్యాకరణము వ్రాయుటకు భాషయందు ప్రవీణులుండవలెను. ఇటులనే చిత్రకళ మిగుల నున్నత దశయందు లేని యెడల కళయొక్క నియమములను, కట్టు బాట్లను నిర్ధారణ చేయుట సాధ్యముకాదు. మన పూర్వకాలపు గ్రంథములందు చిత్రరచనను గూర్చియు, శిల్పమును గూర్చియు అనేక నియమములు గాన వచ్చుచున్నవి. చిత్రమునకు కావలసిన విషయములను సప్తాంగములుగ విభజించిరి. ఈ విభజనకు కావలసిన జ్ఞాన సూక్ష్మత ఆధునికకళా విమర్శకులకు ఆశ్చర్యమును కలుగ జేయుచున్నది. ఈ సప్తాంగములు కొన్ని మార్పులతో జపాను, చైనా ప్రాంతము లందు వాడుకలో నుండినటులు నిదర్శనములు కాన

వచ్చుటచే చైనానుండి యివి భారతభూమిని ప్రవేశించెనా యని కొందరు సంశయించిరి. కాని బౌద్ధ సన్యాసులు మత ప్రచారమునకై యా దేశములకు బోయి హైందవచిత్రరచన నచ్చట బ్రవేశ పెట్టి సప్పు డీ సప్తాంగ విధ జనమును వారికి నేర్పినటుల నిప్పుడు స్పష్ట మయ్యెను.

అజంతచిత్రములను పరీక్షచేసి చూచి నను వీటి యందు విదేశీయ చిత్రరచనాసాంప్రదాయము లెవ్వియు కానరాక యున్నవి. రాజులు, రాణులు, దుస్తులను అల్పముగ ధరించి యున్నను వీరి సేవకులు చొక్కాయలను, పరాయిూలను, టోపీలను ధరించి యున్నటులు నీ చిత్రములందు కానవచ్చుచున్నది. సేవకులు పర్షియా దేశము వారై యుండవలెను. ఇంతమాత్రమున అజంతచిత్రరచన పాశ్చాత్యరచనవలన కొంచెమైనను మార్పు జెంది యుండవలెనని చెప్పజాలము. ఆఫ్ఘనుస్థానము, మధ్య ఆసియా, తిబెత్తు, చైనాలందు భారతీయ చిత్రరచన యొక్క చిహ్నములు కానవచ్చు చున్నవి. అజంతచిత్రముల కాలమున వ్రాయబడిన చిత్రముల గొన్నిటిని యీ మధ్యను ఫ్రెంచి ఆర్షశాస్త్రజ్ఞులు ఆఫ్ఘనుస్థానమున జూచిరి. ఇవి యన్నియు హైందవచిత్రసాంప్రదాయములను, హైందవుల నమ్మకములను అనుసరించి యుండుటచే హైందవ చిత్రరచనను జూచి యా యా ప్రాంతముల వారు వీటిని రచించి రని చెప్పవచ్చును. ఇంత కుపూర్వ మా దేశములందు చిత్రరచన చాల మోటుగ నుండెను. ఇట్టి రచన విశేష మభివృద్ధిజెంది యుండిన గాని ఉన్నత దశయం దుండు రచనయందు మార్పులను కలుగ జేయ లేదు.

గాంధారశిల్పము నందు గ్రీసు దేశపు శిల్ప చిహ్నములు ప్రబలముగ గానవచ్చు చున్నవి. బరుహూతుస్తూపము నందును ఇటలీ దేశపు స్తంభములు కానవచ్చు చున్నవి వీటిని జూచి హైందవశిల్పకళ గ్రీసు దేశమునుండి యీ దేశమునకు వ్యాపించెనని కొందరు వ్రాసిరి. గ్రీకులు భారత దేశమునకు రాక పూర్వమే యిచ్చట యీ కళ మిగుల ఉన్నత దశకు వచ్చెను. గాంధారమున యవనశిల్పము ప్రవేశించిన వెంటనే హైందవశిల్పము దీని నా కర్షించి, మార్పుజేసి తనలో జేర్చు కొనెను. బరుహూతునందు అశోకచక్రవర్తి యవనశిల్పులను నియమించెను. విదేశశిల్పముకంటె భారతీయశిల్ప మెక్కువ శక్తివంతము, ఆవేశపూరితము కాన యవనశిల్పులు హైందవశిల్పులకు నేర్పిరనుటకంటె, హైందవశిల్పులు యీ దేశమునకు వచ్చిన యవనశిల్పులకు నేర్పిరనుట ఎక్కువ సమంజసముగ నుండును.

పరదేశములకు దూరముగ నున్న దక్షిణహిందూ దేశమునందే అజంత, సీగిరియచిత్ర సమితులు కానవచ్చు చున్నవి. ఉత్తరహిందూ దేశమున నున్న బాఘ్‌చిత్రములు అజంత చిత్రరచన ననుసరించి వ్రాయబడినవని చెప్పుటకాధారములు కలవు. అజంత చిత్రకారు

...లంకరు దక్షిణదేశీయులే యని చెప్పుట కవకాశము కలదు.

ఈ కారణముల వలన చిత్రకళ పరదేశములు నుండి మన దేశమునకు రాలే దనియు, బౌద్ధమత ప్రచారమునందు మన దేశమునుండి పరదేశీయులకు వ్యాపించెననియు స్పష్టము. ఇతర దేశీయు లనాగరకులైయున్న కాలమున భారతదేశము చిత్రకళ నత్యద్భుతముగ నభివృద్ధి పరచెను. భారతీయనాగరికత కనుగుణ్యముగ నీరచన యేర్పరుపబడెను. దీనికి సంపూర్ణమైన వ్యక్తిత్వము కలదు.

మా చందాదారులకు

మా కార్యాలయమునకు వ్రాయు ఉత్తరములు మొదలయినవానియందు తమ 'చందాదారు'సంఖ్య వ్రాయవలెను. లేకున్న ప్రత్యుత్తరములు మొదలయిన పనులను జరుపజాలము. చందాదారులసంఖ్య భారతి కవరుకాగితముపై తమ విలాసమునకు ముందున్నది. చందాదారులకు భారతి ౧౦వ తేది లోపల అందకపోయిన యెడల వెంటనే తపాలువారికిని, మా కార్యాలయమునకును తెలుప గోరెదము.

—భారతి

మా వ్యాసకర్తలకు

వ్యాసములు చిన్న పెళ్ల కాగితములపై ఒక్క వైపున మాత్రమే విడి అక్షరములతో పంక్తులు దూర దూరముగా, దిద్దుబాట్లు లేకుండ, తిన్నగా వ్రాసి వ్యాకరణమునను తప్పులు లేకుండ చూచుకొని పంప వేడికోలు, లేకున్న ముద్రణకార్యముల యందు మిక్కిలి కష్టము కలుగుటయే కాక తప్పులు కూడ నిలిచి పోవు నని మనవి.

సంపాదకుడు, భారతి.

౧. స్త్రీవిద్యావశ్యకత

ఏ సంఘముయొక్క యభ్యుదయమైనను, దత్సంఘమునందలి విద్యావ్యాప్తి ననుసరించి యుండును. భారతదేశమునందలి స్త్రీసంఘాభివృద్ధి యెట్లుండెనని తెలిసికొనఁగోరువా రాసంఘమునందలి విద్యాభివృద్ధిని ప్రమాణముగ గణింపవలెను.

స్త్రీల కున్నతవిద్యఁ జెప్పింపవచ్చునా, కూడదా యని వాదులాడువా రిప్పుడును గలరు. కాని, పాశ్చాత్యదేశముల యభివృద్ధి గాంచియు, భారతనారీమణుల యొక్క హీనస్థితిం గాంచియు, శ్రేయఃకాములగు నిప్పటివారు స్త్రీవిద్యావ్యాప్తికై ముందంజ వేయుచున్నారు.

అయినను సంఘమునందలి కొన్ని యాటంకములబట్టి, మన స్త్రీలకు ఆదాయవ్యయపుస్తకమును వ్రాసికొనుపంతటి జ్ఞానముగల ప్రాథమిక విద్యయైనను, బరిపూర్ణముగ నబ్బుటలేదు.

పూర్వకాలమునందు ప్రతిగృహమును విద్యాలయముగ నుండెడిది. గృహిణి యుపాధ్యాయి, గృహపతి విద్వాంసుఁడు. అట్లుగాని గృహస్థులయొక్క పుత్రీపుత్రులు సమీపగృహస్థుని నొజ్జగ నేర్పరచుకొనెడువారు. మాతృభావమునందును, సంపత్ప్రాప్తిభావమునందును స్త్రీపురుషులు వైదుష్యము గలిగియుండువారట. ఇందుల కనేకములగు కథలు దృష్టాంతములు.

భాస్కరాచార్యుని తనయ లీలావతి, కుమ్మర మొల్ల, తరిగొండ వెంకమాంబ, మున్నగు యువతీమణులు వ్రాసిన గ్రంథరత్నము లిప్పటికిని వారి కీర్తిని చాటుచున్నవి.

విద్వాంసులతో వాదప్రతివాదములను సల్పిన గార్గి, మైత్రేయి మున్నగు స్త్రీరత్నములు వేదయుగమునాటి స్త్రీవిద్యామార్గమున సంఖ్యాఫలకములై (Mile-stones) యిప్పటికిని కీర్తికాయముతో నగపడుచున్నారు. రాణీసంయుక్త, రుద్రమదేవి, అహల్యాబాయి, మోథపురరాజ్ఞి మున్నగు చారిత్రకమహిళామణుల చరిత్రములం జూచితిమేని, నిఘంటువులలోని స్త్రీశబ్దపర్యాయపదమైన అబలాశబ్దమును దీసివేయఁ దలంపవలెను.

వేయేల! పూర్వస్త్రీసంఘ మత్యున్నతదశయం దుండెననుటకు పెక్కు నిదర్శనములు గలవు.

ఇటీవల సర్వసంఘములకును పతనము సంభవించినట్లే, మహిళామండలికిఁ గూడ పతనము సంభవించినది. ఇందుల కనేక కారణములు గలవు. అతిబాల్యవివాహములు, అస్వాతంత్ర్యము, కన్యాశుల్కములు మున్నగు దురవస్థలు సంఘమును చీల్చి పిప్పి చేయుచున్నవి.

మతాంతరులగు క్రైస్తవమత ప్రచారకులును దొరతనమువారును నబలామణులకొరకుఁ బాఠశాలలను కళాశాలలను నిర్మించి స్త్రీవిద్యావ్యాప్తికిఁ గృషి సల్పుచున్నారు.

౨. ప్రస్తుత స్త్రీవిద్యావిధానము

స్త్రీవిద్యాలత క్రమక్రమముగ దేశమున పల్లవించుచున్నది. కాని విద్యావిధానము స్త్రీజాతి కనుకూలించు పద్ధతులలో లేదు. పురుషుల కొసంగఁబడుచున్న విద్యయందుఁగాని, స్త్రీల కొసంగఁబడుచున్న విద్యయందుగాని, భవిష్యదీక్షగా ముద్యోగవ్యామోహమే కాని వేరొకటి గన్పట్టదు. ఈకొఱఁతవలన దేశ స్వాతంత్ర్యాశయముల నొసంగజాలనట్టియు, స్త్రీసంఘము నభివృద్ధికిఁ దేఁదగినట్టియు విద్య స్త్రీభవిష్యజ్జీవితమున కావశ్యకమై యున్నది.

ప్రస్తుత బాలికాపాఠశాలలయం దొసంగఁబడుచున్న విద్య విద్యార్థినీబృందమునకు నవనాగరికత, అహంభావము, పారతంత్ర్యమును గలుగఁజేయుట కవకాశమున్నది. స్త్రీత్వమును, బాలికామానసిక పరిస్థితులను గుణము తెలిసి శిక్షణ మొసంగు నొజ్జలు స్త్రీసంఘమునందే బయల్వెడలవలెను.

పురుష ఉపాధ్యాయులుగ నుండు బాలికా
శాలలందును, కళాశాలలందును స్త్రీల కుచితమైన
శిక్షణ లభించుట కష్టము. దొరతనమువారు స్త్రీవిద్యాభి
వృద్ధికి ప్రోత్సాహ మొసంగుచున్నారు. కాని మన
దేశమున నందలి యువతుల యున్నతవిద్యాప్రదానము
నకు మనపురుషులు వెనుకంజ వేయుచుండుట శోచ
నీయము.

౩. విద్యావిధానమునందు వలయు సంస్కరణములు

ప్రస్తుత స్త్రీ విద్యావిధానమునందు పెక్కు సం
స్కరణము లావశ్యకములై యున్నవి.

అందు ముఖ్యముగ స్త్రీల కర్హమగు జాతీయ
విద్య యావశ్యకము.

భారతీయులకొఱ కేర్పడియున్న చతుష్షష్టికళ
లలో స్త్రీ జీవితమున కర్హమైన నిర్మాణకళలు (mechanical arts) ను మానసికానందము నొసగూర్చు
లలితకళలు (fine arts) ను కళాశాలలందు జెప్పుటకు
వసతుల నేర్పరుపవలయును.

స్త్రీల కావశ్యకములగు నిర్మాణకళలు: కుట్టుపని,
అల్లికపని, వైద్యవిజ్ఞానము, శిశుసంరక్షణము, మున్నగు
వానియం దుద్గ్రంథములను రచియింపఁ జేయవల
యును. కళాశాలలం దాయా పాఠభాగముల నుంచ
వలయును. సంగీతము, చిత్రలేఖనము మున్నగు లలితకళ
లకుఁగూడ యువతీ కళాశాలలందు స్థాన ముండవలెను.

భారతీయుల జంత్రములలో నుత్తమమగు వీణా
గానము యువతుల కలవడఁజేయవలయును. వాణి,
వీణాపుస్తకపాణి యనియును, కచ్ఛపి యను వీణం గొని
భారతీదేవి గాన మొనరించుచుండు ననియును మన
పురాణములందు వర్ణించియున్నారు. సాధారణముగ
పురుష గాత్రముల (కంఠస్వరము) కంటె స్త్రీగాత్రము
మనోజ్ఞము. సంగీతమును స్త్రీల కభ్యసింపఁజేయుటయం
దాధిక్యము గలదు.

ప్రాచీనస్త్రీలు సంగీతమునందు వైదుష్యము గల
వారై యున్నట్లు పెక్కులు నిదర్శనములు గలవు.

కవిత్వము

కవిత్వము లలితకళలలో నొకటి. పురుషులకంటె
స్త్రీలకు బుద్ధి నిశితము. హిందూయువతులకు హైందవ
గృహిణీ జీవితమునందుఁ దీరిక యధికము. కాఁబట్టి
యువతులు భాషావైదుష్యము గలవారై ఛందశ్శా
స్త్రము నభ్యసించిరేని గొప్ప కవయిత్రులగుటకు సంది
యము లేదు. విశ్వవిద్యాలయములందు కవిత్వ మను
కళను కలాశాలలం దుంచుటకును, గ్రంథరచనమునందు
పోటీపరీక్షలు మున్నగువాని నేర్పఱచుటకును విద్యావిచా
రణకర్తలు యోచింపవలసియున్నది. ఆంధ్రభాషయందు
లలితములైన కవనముఁ జెప్పనేర్చిన పూర్వపు కవయిత్రులు
మువ్వురు స్త్రీ ప్రపంచమునందుఁ బ్రకాశించుచున్నారు.

వారిలో రామాయణమును రచియించిన కుమ్మర
మొల్ల యగ్రగణ్య.

రాజయోగసారమును, వేంకటాచలమాహాత్మ్య
మును రచియించిన తరిగొండ వెంకమాంబగారును, రాధి
కాసాంత్వనమును రచియించిన ముద్దుపళని యను యువ
తియుఁ గీర్తికాయులై విలసిల్లుచున్నారు.

విశ్వవిద్యాలయములును, ప్రభుత్వమువారును స్త్రీ
విద్యాభివృద్ధికి వలయు సంస్కరణములను గావించి
పెక్కుమంది విద్యాభ్యాస మొనరించుటకుఁ గలాశాలల
నందుబాటులో స్థాపింపవలయును. ఆచార్యవర్గమును
నిర్ణయించునపుడు స్త్రీలనే నియమింపవలయును. కళా
శాలావసతిగృహములందు వర్ణాశ్రమధర్మములకు లోపము
లేని వసతుల నేర్పరుపవలయును. ఇంకను అవసరమైన
సంస్కరణములఁ గావించినచో, నిప్పటికంటె నధికముగ
స్త్రీలు శాస్త్రముల నభ్యసింపఁగలరు.

౪. ప్రస్తుత భారతస్త్రీసంఘ స్థితి

ఆర్యావర్తమునందు స్త్రీసంఘము పతనావస్థయం
దున్నది. దేశసౌభాగ్యమునకును, దేశసౌఖ్యమునకును స్త్రీ
సంఘమే కారణము. పూర్వకాలమునందు స్త్రీలు విదుషీ
మణులై, నిర్వాహకురాండ్రై యుండెడువారు. వారికి
శరీరదార్ఢ్యము మెండు. వీరమాతలును, వీరపత్నులును

లెక్కలుండెడువారు. వీరమతులై సంగ్రామరంగమున మహిషాసురమర్దనియగు భవానీదేవివలెను, నరకాసుర గర్వసంహారిణియగు సాత్రాజితీదేవివలెను రణమొనరించి, దేశముకొఱకుఁ ద్యాగమొనరించిన మహిళామణు లనేకు లుండెడువారు.

ఇందులకుఁ గారణము లప్పటి సంఘసదాచారములే. ప్రస్తుతమున హైందవస్త్రీసంఘము దుస్థితియందుండుటకు సంఘమునందలి దురాచారములు మాత్రమే కారణము గాక, పురుషులయొక్క నిరంకుశత్వమును, వారిమూఢత్వమునుగూడఁ గొంతవఱకుఁ గారణములై యున్నవి. "న స్త్రీ స్వాతంత్ర్య మర్హతి" స్త్రీకి స్వాతంత్ర్యమున క్కర లేదు. ఈ మొదలయిన లోకోక్తులను రచియించి స్త్రీజాతి నణఁచియుండిరి.

యువతీవిద్య కూడదనిరి. బాల్యవివాహములకుఁ గారకులైరి. వండుట, వార్చుట, మున్నగు కార్యములు దక్క నితరపను లేవియు, స్త్రీ లొనరింప రాదనిరి. హిందూవితంతువులను బానిసలం జేసిరి. "విద్యావిహీనః పశుః" అని పురుషులంగూర్చి చెప్పిరికాని విద్యావిహీన యగు స్త్రీ నెట్టిదో తెలుపలేదు. కడచిన జనసంఖ్యం బట్టి చూచినయెడల చదువను వ్రాయను నేర్చిన యువతులు ౧౦౦ కి ఏడుగురుచొప్పున కంటె నధికముగ లేరని తేలినది. దీనినిబట్టి సంఘ మెట్టిదుస్థితియం దున్నదో యోచింపుఁడు. శివాజీనిగన్న జిజాబాయి జన్మించిన యీభారతదేశమునందే శిశువులను తమపుత్రులను భయపెట్టుటకు బూచివాఁడు వచ్చెననియు, నెత్తుకొని పోవుననియు, బల్కుచుండు మూఢులగు జననులుఁ బుట్టుచున్నారు.

యుద్ధరంగమునుండి మరలివచ్చిన భర్తకు స్త్రీలకు వలె స్నానవసతి యొనరించి, 'ముసుగాడవార మైతి'మని యభిమానమునుం జూపిన ఖడ్గతిక్కనపత్ని పుట్టిన యీ యాంధ్రావనియందు భర్తకు పిరికిమందుఁ బెట్టి, చీకటిలో వీధిలోనికిఁ బోనీయని వీరపత్ను లుద్భవించుచున్నారు.

అనిలో మాస్తరను సంహరించి భర్తయగు పృథ్వీ రాజునకు బాసటయై యఖండపరాక్రమమునుం జూపిన రాణీసంయుక్త జన్మించినట్టి యీయార్యావర్తమున 'దివాకాకరుతాద్భీత' లగు వనితలు జన్మించుచున్నా

కటకటా, మహిళాసంఘము నిస్తేజమై, మూఢ యల్పాయుష్కమగుచున్నది. విద్యాశూన్యతచే భారతయువతీసంఘమున జ్ఞానవతులగు విజ్ఞులను, లును, లేనికొఱంతె గల్గెను. శిశుపోషణగృహకర్మముల నె గనిమాతలు బయల్వెడలిరి.

మోటుతనముగల ఎఱుకుమంత్రసానుల కృత్య లవలన ప్రసూతికష్టము లెక్కువగుచున్నవి. బాల్య హమువలన బాలవితంతువులును, వారివలన ననేకా ములును గలుగుచున్నవి.

౫. స్త్రీ సంఘదురాచారములు

పురుషుల లోపమువలనను, పరిపాలకుల య క్షువలనను, పరజాత్యనుకరణమువలనను, స్త్రీ సంఘ నందుఁ బ్రస్తుతమందు పెక్కుదురాచారము లుద్భయి నవి; సంస్కర్తలయొక్కయు, సంస్కారిణుల యొక్ యు సేవవలన నవి కొంతవఱకు సమయుచున్నవి. స దురాచారము లెంత త్వరితముగ నంతరించునో, య శీఘ్రముగ భారతీయులు పారతంత్ర్యశృంఖలావిము లగుదురు. మన మగవారే కారణమువనో, "అష్టవ భవే ద్గౌరీ" యని విధిమునపరోఁటనే వివాహ మొనరి తమకొమరితల గొంతులం గోయుచున్నారు. లుబ్ధ వృద్ధ పిశాచములు కన్యాశుల్కములం గొని తమ క కూఁతులను వృద్ధజంబుకములకుఁ గట్టఁబెట్టుచున్నా ప్రాజ్ఞులమని విఱ్ఱవీఁగుచుండు మన పెద్దలు ఘూ యము నెపమున మన సోదరీమణుల ననూర్యంపశ్యలు నొనరించి కూపకూర్మములుగఁ జేయుచున్నారు.

"మా అమ్మాయి ఉద్యోగములు సేయు ఊళ్లేలునా?" అని కొందఱు తమ కొమరితలను నిరక్ష కుక్షులుగ నొనరించి దుఃఖభాజనలుగఁ జేయుచున్నా

పై కారణములవలన మహిళామండలి యం గొందఱు మూఢలు జోఁగలు, పిచ్చిపంచలు, గయ్యాళులు, వ్యభిచారిణులు బయల్వెడలుచున్నారు.

ఈ కారణములను బురస్కరించుకొని పాశ్చాత్యులు మనల నవనాగరికులుగను, మన దేశమును నాగరికత లేని దేశముగను, పరిగణించుచున్నారు.

శ్రీమతి బండారు అచ్చమాంబగారు రచియించిన “అబలాసచ్చరిత్ర రత్నమాల” యను గ్రంథమును బరికించినచో, మహమ్మదీయ పరిపాలనమునకుఁ బూర్వ మబలాసమాజమునం దెంతటి విదుషీమణులు, ఎంతటివీరమాతలు, ఎంతటి వీరపత్నులు, ఎంతటి వీరవనితలు ఎంతటి కవయిత్రులు, ఎంతటి ధాత్రీమణు లుండెడివారో తెలియఁగలదు.

ఇప్పుడు దేశ మిట్లు నిర్వీర్యమగుటకుఁ గారణమేమో విద్యార్థిని యగు నేను వివరించి చెప్పఁజాలను. కారణము లూహించి తెలిసికొనవలసినదే. ప్రస్తుతసంఘ దురాచారములను నిర్మూలింపఁజేయుటకు మన సోదరీమణులలోఁ గొందఱు తమ జీవితమును సంఘము నిమిత్తము ధారపోయుచున్నారు.

స్త్రీజన కల్పలతా మతల్లియగు, శ్రీమతి ముత్తులక్ష్మి అమ్మాళ్ తల్లిగారు తమ సేవానిరతమునవల నబలాలోకము నుద్ధరింపఁగలరు. సంఘమునందలి లోపము లంతరింపఁగలవు. సంఘనౌకను నడుపఁజాలు కర్ణధారిణి లేనికొలంతవలన నింతవఱకు సంఘము పతనమగుచుండుచున్నది. కాని సంఘమునందు శక్తి యంతరింపలేదు.

ఇటీవల జరుగుచున్న దేశీయమహాసభా నిర్వహణమునందు స్త్రీ సేవకదళ మొనరించుచున్న సేవ పత్రికాపాఠకబృందమునకు విశదమే. దేశీయోద్యమమునందు పాల్గొనుచున్న వనితామణులం జూచిన స్త్రీ సంఘమునందలి పటుత్వము, కార్యదీక్ష విశదము కాఁగలవు. సంఘ మభివృద్ధికి రావలయుననిన సంఘసేవ యవసరము. విద్యావతియగు వనిత తన సంఘమున కెట్టిసేవ యొనరింపఁగలదు? జీవితమును స్వసంఘముల నిమిత్త మెట్టుల వినియోగింపవలెను? అను విషయములం గూర్చి యించుక ముచ్చటించెదను.

౧. సాంఘిక సేవ

స్వసంఘోద్ధరణమునకై స్త్రీలు పాటుపడుట యావశ్యకము. పురుషులును, స్వార్థత్యాగులు నగు వారు స్త్రీసంఘమును సేవించుట కుత్సాహము గలవారైయున్నను కొన్ని యాటంకములు గలుగుచుండును. మఱియును, ఎవరి కార్యమును వారే యొనరించుకొనుటలో శ్రద్ధాభక్తు లెక్కుడుగ నుండును.

ప్రస్తుతమందు విద్యావతులై యున్న స్త్రీలు స్వార్థత్యాగశీలము గలవారలై, స్త్రీసంఘమునఁ గల దురాచారముల నడఁచివేయుటయును, హైందవగృహిణులను వివేకవతులం జేయుటకును పాటుపడవలసియున్నది.

సంతానవతులై, సంసార మొనరించుచున్న ప్రస్తుత హైందవనారీమణులలో విద్యాశూన్యత మెండుగా నుండుటవలన మూఢాచారములు పెక్కులు గలవు.

విదుషీమణులగు మనసోదరీమణులు దేశసంచార మొనరించుచు, గ్రామగ్రామమునకును నేఁగి స్త్రీసంఘములను స్థాపించి, సంఘాభివృద్ధికి జేయవలసిన విధులం జెప్పి యానతి సంఘమున కుపయుక్తములగు మాసపత్రికలు మున్నగువానిని చదివించుకొనునట్టి యేర్పాటులను, భజనమందిరములను, పురాణపఠనమును, నేర్పఱచి ప్రవృద్ధి యొనరించుకొనుటకు సహాయ మొనరింపవలయును.

౨. రాజకీయ విజ్ఞానము

ఇటీవల మన స్త్రీలలోఁ బెక్కుమంది పరిపాలనా వ్యవహారము లెట్లు నడచుచున్నదియును, దేశీయపారతంత్ర్యకష్టములును, వాంఛితములను సంయుక్తము దెలియనిస్థితిలో నుండిరి. అసహాయోద్యమ మారంభముగ నిప్పటివఱకు మనవారు దేశవిషయములం దెలిసికొను మాత్రమును గలిగియున్నారు. కాని దేశీయోద్యమప్రచారకులు సర్వసాధారణముగఁ బురుషు లగుటవలనను, ప్రత్యేక స్త్రీసమావేశములు లేమింజేసియు గ్రామములలో నడచుచున్న విషయముల నాకర్ణించుటకు సహితము హిందూగృహిణులకవకాశము గలుగుట లేదు.

అందువలన స్త్రీప్రచారక సమితి బయలుదేరి సాంఘికవిషయములను, రాజకీయవిషయములు నుద్బోధించుచుండవలయును. అట్టి యుద్బోధనమువలన మహత్తరమైన లాభములు గలుగును. అధీతియు, బోధయు, నాచరణంబును ప్రచారణంబును విజ్ఞానాభివృద్ధి కుపా

ధులు. ఆస్తియుత మొనరించుట (వదువుట) అధీతి; ఒరులకు బోధించుట బోధ, తా నాచరించు టాచరణము; దేశమునందుఁ బ్రచార మొనరించుట ప్రచారణంబు నాఁ బడు. నీ నాలు గుపాధులకును నాటంకములు గలుగుటం జేసి మన దేశమున ముఖ్యముగ స్త్రీలకు విద్యాశూన్యత గల్గెను. ౧. గృహనిర్వాహక విషయములు; ౨. గృహిణీధర్మములు; ౩. పూర్వపు స్త్రీల యౌన్నత్యము; ౪. వైదిక, పౌరాణిక, చారిత్రిక, స్త్రీల ప్రసిద్ధి; ౫. స్త్రీసంఘమున కావశ్యములగు విషయములను జనపదములం దుండు స్త్రీలకుఁ దెలియున ట్లుపన్యాసముల నొసంగుచుండవలయును.

గ్రామసంఘములు, ఉపమండలసంఘములు, మండలసంఘములను చేర్పరిచి, కనీసము సంవత్సరంబున కొక పర్యాయమైనను మహిళాసభలను సమావేశపరిచి యావశ్యకములగు విషయములం దెల్పుచుండవలయును.

స్త్రీలకు ౧. వివాహవయోనిర్ణయము; ౨. బ్రహ్మచర్యాదికములు; ౩. వితంతువులకు విహితకృత్యములు మున్నగువానిని నిర్ణయించి ప్రభుత్వమువారితో రాయబార మొనరింపఁ దగు సమయములను, నందులకు సామర్థ్యము గలవారి నెన్నుకొని సంఘాభివృద్ధికై పాటుపడవలసియున్నది.

హిందు స్త్రీ సంఘమునందు వ్యభిచారమే వృత్తిగాఁ గల వేశ్యాజాతి యొకట్టి గలదు. ఆజాతి వ్యభిచారము తమ కులాచారమని చెప్పుచు దుర్వృత్తికి లోఁబడి ద్రవ్యోపార్జనమునకై తుచ్ఛమగు శరీర విక్రయ మొనరించుచున్నది.

వారాంగనల దురాచారములను రూపుమాపుటకును, వారిని గూడ గృహిణులుగ నొనరించుటకును స్త్రీ సంఘము పాటుపడవలసియున్నది. ఏతత్కార్యనిర్వహణము నెడల జీవితమును ధారవోయుచున్న కళావంతులు కొందఱు గలరు. అట్టివారిని మహిళాసభలలోఁ బాల్గొనఁ జేసి వేశ్యాసంస్కరణము స్త్రీ సంఘ సంస్కరణములలో నొక దానినిగఁ బరిగణింపవలెను.

రజోదోషము ముఖ్యకారణముగ నెంచి కొందఱు, మన పురుషులు స్త్రీలకు వేదాధ్యయనాధికారము లేదని శాసించిరి. వేదోక్తమైన సంధ్యావందనము స్త్రీలకుపాసనార్హము కాదు గాన మహిళామణు లనుదినము ప్రాతస్సాయంసంధ్యలయం దొనరింపవలసిన సంధ్యావందనమును రచియించి ప్రకటించి, యనుదినమును స్త్రీలు సంధ్యోపాసన మొనరించునట్లు సదుపాయము లొనరింపవలయును.

స్వవృద్ధి స్త్రీ సంఘములు ప్రతిగ్రామమునందును స్థాపింపఁబడుటకు గృషి సలుపవలసియున్నది. స్త్రీసంఘవాంఛితములను, నభిప్రాయములను నిస్సంకోచముగ వెల్లడించుటకుఁగాను ప్రతిభాషలోను స్త్రీ సంఘము నుండి వెలువడు పత్రిక, యొండు బయల్వెడలవలయును.

ఇవ్విధముగఁ గృషిసలుపుటకు స్వార్థత్యాగిను లగు సేవకురాండ్రు పెక్కుఱు మన కావశ్యకము. కార్యదీక్ష గలిగి, విద్యావతులగు, ప్రతియువతియు నీ విషయములను దృష్టియం దుంచుకొని సంఘసేవ యొనరించినచో భారతమహిళామండలి యున్నతదశ కచిరకాలముననే రాఁగలదు.

౮. వైద్యవృత్తి-స్త్రీ వైద్యులయావశ్యకము

స్త్రీ సంఘమునందుఁ బైని చేర్కొనఁబడిన దురాచారములు గారణములుగ ననంతములగు రోగములు స్త్రీ జాతియం దావిర్భవించుచున్నవి. మఱియును, పురుషజాతికంటె స్త్రీ జాతికి పునర్జన్మ సదృశమగు ప్రసూతియను గొప్పగండము గలదు.

గర్భవతులగు స్త్రీలు సుఖప్రసవలైనంతనె 'గండముగడచి పిండము బయటబడె' నను లోకోక్తి ననుసరించి గొప్పగండము తొలఁగె నని భావించుచుందురు.

భారతదేశమున వైద్యవిశారద లగు స్త్రీలు లేమిం జేసి పెక్కురు సోదరీమణులు ప్రసూతిరోగములకుఁ బాల్పడుచున్నారు.

బాల్యవివాహములు నిషేకవయోనిర్ణయము లేకుండ స్త్రీ పురుష సమాగమ మొనరించుట మున్నగు

దుష్కార్యములవలన ననేక విధము లగు స్త్రీ వ్యాధు లంకురించుచున్నవి. స్త్రీలకు సాధారణముగఁ బ్రాణముల కంటెను మానసంరక్షణము మిగులఁ బ్రియమై యుండును. ఆకారణము వలన వ్యాధిగ్రస్తలగు స్త్రీలు పురుషవైద్యులకుఁ దమకుఁగల బాధలను వ్యక్తము చేయక తమలోఁ దామె యనుభవించుచు నకాలమరణములకుఁ బాల్పడుచున్నారు.

ప్రభుత్వము వారి వైద్యనిలయములం దెచ్చటనో కాని వైద్యురాండ్రు లేరు. ఉన్న స్థలములందయినను పాశ్చాత్యస్త్రీలే కాని భారతీయ వైద్యురాండ్రు లేరు.

క్రైస్తవమత ప్రచారక సమితివారు వనితావైద్య నిలయముల నచ్చటచ్చట నెలకొల్పి స్త్రీ సంఘమున కమితోపకార మొనరించుచున్నారు. కాని యందు కూడ పాశ్చాత్యులే వైద్యురాండ్రు. సాధారణముగ పాశ్చాత్యులకు హైందవుల యాహార నియమములు, శీతోష్ణస్థితులు, శరీరతత్త్వములును, భారతదేశమందలి శాకాదులయొక్క వస్తుగుణములును భారతదేశస్థులకు దెలిసినంతగఁ దెలియవు. ఆ కారణములవలన మనశరీర తత్త్వముల ననుసరించి చికిత్స యొనరించుటయందును, పథ్యాపథ్య వస్తునిర్ణయము నందును, ననేక ప్రమాదములు సంభవించుచున్నవి. సంఘముయొక్క ఆచారపు కట్టుబాట్లకు లోనుగావలసియుండుట వలన మతాంతరులయొక్కయు, నన్యజాతియొక్కయు, వైద్యలాభము నందలేక కొందఱు బాధపడుచున్నారు.

పురుషులు వైద్యులుగనుండు వైద్యనిలయము లందుఁ జికిత్స యొనరించుకొనుచుండు స్త్రీల దుఃస్థితి వర్ణనాతీతము. శస్త్రాదిచికిత్సల నొనరించినప్పుడు మత్తుమందు నొసంగి చైతన్యము నడంచినప్పుడు చెప్పఁజాలము గాని, లేచి స్త్రీ యొంటరి పురుషునిచేత రోగపరీక్షం జేయించుకొనుట కిష్టపడకుండా. ప్రాణముపోవుటకైన స్త్రీ సమ్మతించును గాని పురుష వైద్యునితో రోగరహస్యము లం జెప్పుట కిష్టపడదు. కాఁబట్టి హైందవస్త్రీ శరీర తత్త్వ మెఱింగి వైద్య మొనరింపఁజాలు వైద్యురాండ్రావశ్యకము.

హైందవస్త్రీలలో నున్నతవిద్య నభ్యసించినవారును, కళాశాలలందుఁ జదివినవారును, ముఖ్యముగా వైద్యవిద్య నభ్యసింపవలెను.

ఆయుర్వేద వైద్యకళాశాలల స్త్రీలకొఱకుఁ బ్రత్యేకముగ సంస్థాపనలు లేకున్నను, పురుషులనిమిత్తము నిర్దిష్టమైన వానియందే స్త్రీలు విద్య నభ్యసింపఁదగును. అట్టికళాశాలలందు శిక్షణముఁ బడసి వచ్చినతరువాత నుద్యోగముకొఱకే వాంఛింపక తమ వృత్తిని జనులకందఱికి నుపయోగపడునటు లొనరింపఁగలరేని, ఆయుర్వేద వైద్యపరీక్షలకు స్త్రీలు చదివి యందుత్తీర్ణలై వచ్చినపిమ్మటఁ దాము గృహిణీధర్మముల నిర్వహించుచుండియు, వ్యాధిపీడితులకు వైద్యము గావించి పారమార్థికము నార్జింపవచ్చును. అర్థమునుకూడ నార్జింపవచ్చును.

ఇంకను సెల్లవారికిని స్త్రీవైద్య మందుబాటున నుండుటకుఁ గొన్ని మార్గములు గలవు.

ఉపాధ్యాయినీ శిక్షణమున కేర్పడియున్న బోధనాభ్యాస కళాశాలలందు స్త్రీలకొఱకు ముఖ్యపఠనీయములుగా ౧. ప్రథమచికిత్స; ౨. ప్రసవచికిత్స; ౩. శిశుసంరక్షణము (చంటిబిడ్డ) అనుపాఠములను నిర్బంధముగ నుంచి చదివించినచో నందుత్తీర్ణలైనవారు సంఘసేవ యొనరించుట కవకాశము కలుగును.

స్త్రీవైద్యప్రబోధము నొనరింపఁగల మాసపత్రిక కూడ నొకటి యావశ్యకము.

స్త్రీలలో వైద్యవృత్తియం దుండువారు తీరికను చేసికొని సమీపపు గేస్తురాండ్ర నొకచో సమావేశపఱచుచు వైద్యవిషయికోపన్యాసముల నిచ్చుచుండవలెను. ప్రసవసంబంధము లగువ్యాధులు, ప్రదరసంబంధము లగువ్యాధులు, ఋతుకాలము, గర్భధారణవిధులు, గర్భసంరక్షణము, గర్భిణీహితచర్య, గర్భస్రావములు గలుగకుండు మార్గములు మున్నగు విషయములను గూర్చి కరపత్రములను బ్రకటించి వైద్యశాలాధికారులు స్త్రీలకొఱకు పంచిపెట్టించవలెను.

సామాన్యముగ స్త్రీలకు సంభవించుచుండు వ్యాధులు, పిల్లరక్షణములు, వానిచికిత్సలు, గ్రంథములను సులభశైలిని వ్రాసి స్త్రీలకొఱకు ప్రకటింపఁబడవలెను.

పైని తెలిపినరీతులచే స్త్రీలయందు వైద్యవిజ్ఞానమును వ్యాపింపఁజేయవచ్చును.

౯. వైద్యచికిత్సను స్త్రీలకుఁ గావించుటకు ఉపయోగకరము లగు సూచనలు

ప్రాథమిక పాఠశాలోపాధ్యాయిని వైద్యజ్ఞానము గలదై యుండినపక్షమునఁ బ్రతిగ్రామమునందును సర్వసాధారణముగ బాలికాపాఠశాల యుండును. గాన, ప్రథమచికిత్సలనైనను ననుకూలముగఁ జేయుట కవకాశ ముండును.

విద్యావతులగు స్త్రీలు పురుషులవలెనే ఆయుర్వేద వైద్యగ్రంథములం జదువుచు స్త్రీ వైద్య విషయములం దెలిసికొని, అనుభవజ్ఞానము నార్జించుచు గ్రామాదులలో స్త్రీ వైద్య మొనరింపవచ్చును.

స్థానికసంఘములవారు స్త్రీలకొఱకు రూరల్ డిస్పెన్సరీలను నెలకొల్పి యందు వైద్యురాండ్రనే నియమించి స్త్రీవైద్యమును ప్రోత్సాహపఱుపవలెను.

దొరతనమువారి వైద్యనిలయము లందు స్థానము లందు వైద్యురాండ్రనుకూడ నియమించి గ్రామములోని వివిధగృహముల కరిగి ప్రసవవైద్య మొనరించునట్లు చేయవలెను. ఆశ్రమములను స్థాపించి దీన యువతులకు ధనవంతు లగు వా రుచితముగ ప్రసవవైద్య సౌకర్యములను గల్గించు టావశ్యకము. ఈ రీతిగ స్త్రీలకు వైద్యచికిత్స గావింపవచ్చును.

౧౦. ఉపచారిణులు (ధాత్రి)

వైద్యవిజ్ఞానము నార్జించిన ఉపచారిణులు (ఇండియన్ నర్సెస్) స్త్రీల కావశ్యకమై యున్నారు. రోగి యైన స్త్రీ సాధారణముగ డాక్టరుకంటె నుపచారిణి నెక్కువగ విశ్వసించును. తనరోగరహస్యములను డాక్టరుతోకంటె నర్సుతోఁ జెప్పుట కిష్టపడుచుండును. డాక్టరుకంటె నుపచారిణికి (ధాత్రికి) రోగితో నెక్కువ చనవుండును. అందువలన ధాత్రి వైద్యజ్ఞానముగలదై, రహస్యగోపనశక్తిగలదై, సత్యశౌచదయాదిగుణములుగలదై, ముఖ్యముగ నోరిమి, శాంతము గలదై యుండవలెను.

ఉపచారిణీ శిక్షణము నొసంగు విద్యాలయములు కొన్ని గలవు. కాని అం దొసంగఁబడునట్టి శిక్షణము బహుస్వల్పము. ఆంగ్లదేశపు టుపచారిణుల కొసంగఁ బడునట్టి శిక్షణము (తర్ఫీయతు) వంటి శిక్షణమును హిందూధాత్రికిఁ గూడ నొసంగవలెను. ఉపచారిణీ శిక్షణాలయము (నర్సింగు హోమ్) లందు హిందూయువతులు చాలతక్కువగ శిక్షణముఁ బడయుచున్నారు. అయ్యది దేశమునకు గొప్పలోపము. వైద్యాలయములం దుపచారిణీ-ఉద్యోగము నీచమని పెక్కుమంది స్త్రీ లభిప్రాయపడుచున్నారు. అయ్యది పొరఁబాటు. ఆంగ్లేయులలో నిట్టి యూహాభిప్రాయము లేదు. నర్సుయొక్క జీవితము పవిత్రమైనదని ప్రాజ్ఞుల యభిప్రాయము. గొప్పకుటుంబమునందలి స్త్రీ లుపచారముం జేయుట కాంగ్లేయ వైద్యాలయములందు నియుక్తలై యుందురు.

క్రైస్తవమతప్రచారకసంఘములవారు (మిషనరీలు) నర్సులనిమిత్తము శిక్షణాలయముల నేర్పఱచి వారు. ఉపచారిణీపదమును (నర్సు-ఉద్యోగమును) పవిత్రమైనదిగ నెంచి వారు స్వయముగ రోగుల కుపచారములఁ జేయుచుండుదురు. మహాత్మ గాంధిగారు పూనాఖయిదుఖానానుండి సాసూన్ వైద్యాలయమునఁ జికిత్స నందినప్పు డొకమిస్సనకీ యుపచారిణిగ నుండి మహాత్మున కుపచారము సల్పెను. అప్పు డాయన మిస్సనకీ నర్సులయొక్క సత్యశౌచదయాదిగుణములను గూర్చి తెలిపియున్నారు. అట్టి యుపచారిణులు హిందూదేశమున కావశ్యకలై యున్నారు.

కాఁబట్టి యుపచారిణీ శిక్షణాలయములకు హిందూసంఘమునందలి యన్ని కులములలోని స్త్రీలను బోయి శిక్షణముఁ బడసివచ్చి రోగుల కుపచారము సల్పు టావశ్యకము. హిందూవితంతువులు ముఖ్యముగ తరించుటకు నర్సింగుశిక్షణము కారణము కాఁగలదు.

౧౧. జీవితసాఫల్యము

'పరోపకారార్థ మిదం శరీర' మని యార్యోక్తవచనము గలదు. మానవజన్మము సార్థకము గావలయు నన్నచోఁ బరోపకారము సలుపవలయును. అయ్యది మానవునకు స్వధర్మనిరతి. ఇందుల కొకచిన్నకథ గలదు. ఒకచాటప్రక్క నొక్కకాలువ గలదఁట. చాటప్రక్కలనుండు వృక్షము లాకాలువలోనికి వంగి యుండెనఁట. ఆచాటవెంబడి నొకయోగి పయన మొనరింపుచుండ చాటపైనుండు వృక్షమునుండి యొకతేలు జారి నీటఁబడెను. అది నీటియందు విలవిలఁగొట్టుకొనుచు చనిపోవనుండ నాయోగి నీటఁదిగి యావృశ్చికమును దనకరమున నెత్తి తీరమునఁ బడవేయఁబోవ నది కుట్టెను. రెండవచేతిం దీయఁబోవ నాతేలు రెండవచేతిని గూడఁ గుట్టెను. అంతట నాపరివ్రాజకుండు మొదటిచేతితో దానిం దీయఁబోయెనఁట. అది మరలఁ గుట్టెను. చాట వెంబడి నరుగు నొకయువకుఁ డావృత్తాంతముం గాంచి యాయోగితో 'ఓమహాత్మా, ఏమీ కేటివెఱ్ఱి! చేతిని కొట్టుచున్న నావృశ్చికము నేల రక్షింపఁ బూనెదరు?' అన నాపరివ్రాజకుం డిట్లనె. మిత్రమా! వృశ్చికము దన మరణకాలమునఁ గూడఁ దనధర్మమును (కొండెతోఁ బొడ్చుట) విడుచుటలేదు. మానవుఁడు మాత్ర మేల స్వధర్మమును వీడవలెను! మానవునకుఁ బరోపకారము స్వధర్మము. ఈవృశ్చికము నన్నుఁ గుట్టుచున్నకొలఁదిని స్వధర్మాచరణమునందు (పరోపకారాచరణమునందు) దీక్ష యధికమగుచున్నది' అని

కాఁబట్టి జీవితసాఫల్యము నాశించు నారీమణులు పరోపకారము నొనరించు సామర్థ్యమును గడింప వలెను. ధర్మపత్ని యనుపదమునకు భర్తతోఁ గూడి ధర్మము నాచరించునది యని యర్థము.

వైద్యవృత్తియును, ఉపచారిణీవృత్తియు, ఉపాధ్యాయినీవృత్తియుఁ బరోపకారమున కవకాశమిచ్చు వృత్తులు. కాఁబట్టి స్త్రీరత్నములు విద్యాధనము నార్జించి తమజీవితములను సఫలము నొనరించుకొందురు గాత. మనహిందూదేశమునందు దురదృష్టవశమున బాల్యముననే భర్తలం గోల్పోయి, బాలవితంతువులయి, పునర్వివాహమున కిష్టపడక పారమార్థికచింత గల యువతీమణు లనేకులు గలరు. వారందఱును పరోపకారము నొనరించుటకు వలయు జ్ఞానము నార్జించి సోదరీమణులకు సేవలొనర్చి, ధన్యత్వము నొందుదురుగాత.

౧౨. ముగింపు

యువతీమణులు స్వసంఘసేవ యొనర్చుటకుఁ బెక్కుమార్గములు గలవు. ఈచిన్నివ్యాసమునందు ముఖ్యముగ స్త్రీవిద్యావశ్యకత దెలుపఁబడినది. పురుషులు వైద్యులుగ నుండు నొక వైద్యనిలయమున నిటీవల మాప్రాంతమున నొకయద్భుతము జరిగెను.

మాగ్రామమున కనతిదూరమున నొక మిషన్ యువతీవైద్యనిలయము గలదు. అచ్చట దయార్ద్రహృదయ యగు నొకవైద్యవిదుషీమణి యావైద్యాలయమున కధికారిణి. ఆమె తనకొక సహాయవైద్యుఁ డావశ్యక మగుటచే నొకయువకుని (L. M. P.) మాసవేతనమునకు నియమించెను. అతండు సత్ప్రవర్తన గలవాఁడు గాఁడు. అందువలన వైద్యాలయమున నివసించి వైద్యము నొనరించుకొను నొకరోగికి దురుపదేశము గావించి యొకనాఁ డామె నెటకో పంపెను. రోగియొక్క తల్లిదండ్రియు, సోదరులును నామెకొఱకు వెదకివెదకి నిస్పృహం జెందిరి. లేడీడాక్టరు దొరసానమ్మగారు ఈ యద్భుతకృత్యమునకు విచారించి యాసహాయవైద్యుని బనినుండి తొలఁగించెను.

ఇట్టివిపరీతములు వైద్యురాండ్రున్న ప్రదేశములందు జరుగుట కవకాశము లుండవు. కాఁబట్టి స్త్రీలలో పలువురు వైద్యవిజ్ఞానమును బడసి, స్త్రీవైద్యమునందుఁ దమజీవితములను గడిపి, స్త్రీల నకాలమరణములనుండియు, ప్రసవాదిబాధలనుండియుఁ దప్పింతురుగాత.

ఈచిన్నవ్యాసమునందు మహత్తరమైన వైద్యవిషయములను సూచించుట కవకాశము లేదు. మఱియు వ్యాసము కొంతవిషయములలోఁ జదువఁదగియుండు నియమము గలదు.

వ్యాసకర్త్రిని నేను విదుషీమణిని గాను. ఈ వ్యాసము గ్రంథసహాయమున వ్రాయఁబడినది కాదు. స్వకపోలకల్పితముగాని వేరొండుగాదు. నీరక్షీరన్యాయముగ నిందలిగుణములను గ్రహించి పాఠకులు లోపములను క్షమింప వేఁడుచున్నాను.



౫. హొయసలేశ్వర దేవాలయము-హళెబీడు



౯. హొయిసలేశ్వర దేవాలయము, తూర్పువైపు-హళేబీడు
గోడనున్న రంధ్రములు గల రాతి తెరలు, సుందర శిల్పచిత్రములు, నిందు గానవగును

లండన్ పోలీసు విశ్వవిద్యాలయము

ఓగేటి వెంకటసుబ్బయ్యశాస్త్రిగారు, బి.

లండన్ నగరము ఆంగ్ల దేశమునకు రాజధాని. వైశాల్యమునందును, జనసంఖ్యయందును, వైభవమునందును, విజ్ఞానమునందును ఈ మహానగరము ప్రపంచములో రాజధాని నగరములనన్నిటిని తిరస్కరించును. మేరుపర్వతోపమానములగు సౌధములతోడను, విశాలరమణీయ రాజమార్గములతోడను, చిత్రవిచిత్రవస్తుశోభితములగు విపణివీధులతోడను నీనగర మయ్యలకాధినాథు రాజధాని నపహసించుచుండును. కలకత్తానగరమున కేడు రెట్లు జనాభాగల పట్టణమునందు జనసమ్మర్ద మెంతగా నుండునో యూహించుకొనవచ్చును. బొంబాయి, మద్రాస్ పట్టణములయందే యింతేమోసము, యింతదగా యుండగా ప్రపంచమునందలి మహాభాగ్యవంతుల కాకరమై, నానా దేశములనుండి వచ్చిన ప్రజాసమూహములచే కిటకిటలాడు నగరమున జారచోరులయొక్కయు, మోసగాండ్రయొక్కయు బాధ యెంతగా నుండవలెనో యూహించుకొనగలము. కాని యీ మహానగర రాజమార్గములయందలి రాకపోకలను నియమించి, నగరమును దుండగీండ్ర బారినుండియు, మోసగాండ్ర బారినుండియు తప్పించి, నగరవాసులకు శాంతి సౌఖ్యము లొడగూర్చునది లండన్ పోలీసుదళమని దృఢముగా చెప్పవచ్చును. ఇంతగొప్పపట్టణమునందు బాగుగా శిక్షనొందిన సర్వజ్ఞులగు రక్షకభటులు లేనిచో ప్రజ లెంత కష్టపడవలసియుండునో గదా! లండన్ పోలీసువారి యాజ్ఞలు శిలాక్షరములు. రాజాధిరాజైనను వాని నుల్లంఘింప వీలులేదు. లండన్ పోలీసు చేయిసైగతో చక్రవర్తియైనను, చక్రవర్తిసామ్రాజ్ఞియైనను, ప్రధానామాత్యుడైనను ఆగవలసినదే. ఇట్టిమాటవలన పోలీసులు నిరంకుశులనియు, యిష్టమువచ్చినట్లు ప్రవర్తింతురనియు తలంపరాదు. వారు సుశిక్షితులు; విద్యావిజ్ఞాన సంపన్నులు. మర్యాద నిచ్చి పుచ్చుకొనగలవారు. ప్రజల నచ్చినబంట్లు, సంఘశ్రేయమునకే తాము జనకులమని గ్రహించి తమ కర్తవ్యమునం దప్రమత్తులై మెలంగువారు. ప్రపంచమందెల్ల నీ లండన్ పోలీసువారే శ్రేష్ఠులని యందరు ఒప్పుకొనినవిషయమే. కావుననే న్యూయార్కు, పారిస్, బర్లిన్ మొదలగు మహానగరములకంటె లండన్ నగరమందు నేరములు తక్కువ. ప్రమాదములు తక్కువ. లండన్ నగరమును కంటికి రెప్పవలె కాపాడి, పౌరులకు శాంతిసౌఖ్యములను సమకూర్చు పోలీసుదళమునకు ప్రాశస్త్య మెట్లు గలిగినదో వివరించుటయే యీ వ్యాసముయొక్క ఉద్దేశ్యము.

రక్షకభటులు ప్రజాసముదాయములకు సంబంధించిన యన్నివిషయములను తెలిసికొని యుండవలెను. యుద్ధభటుల కవసరమగు శక్తియు వారి కుండవలెను. తుపాకులను పేల్చుటయందును, కత్తి త్రిప్పుటయందును వారు ప్రవీణులై యుండవలెను. రాజ్యతంత్రజ్ఞాన కవసరమగు వాక్చక్యము వారి కుండవలెను. న్యాయవాది కవసరమగు జ్ఞానము, వైద్యుని కవసరములగు నైపుణ్యము, దయ, దాక్షిణ్యాదిగుణములు వారి కుండవలెను. పోలీసు సర్వజ్ఞుడై చేయికన్నులతో మెలగినగాని యతడు తనపను సంఘమునకును మేలు చేయజాలడు. అన్ని స్వతంత్ర దేశములయందును, ముఖ్యముగా ఆంగ్ల దేశమునందును పోలీసులు తాము ప్రజలసేవకులమని గ్రహించుచున్నారు. పోలీసులు ప్రజలపై నధికారమును చలాయించి వారిని హింసించుటకేర్పడి యుండలేదనియు, ప్రజాక్షేమమునకు వారు తోడ్పడవలెననియు వారికి విద్యాధికారులే చక్కగా బోధించెదరు. భారతదేశమునందలి పోలీసులు లండన్ పోలీసులనుండి నేర్చుకొనవలసిన విషయము లనేకములు గలవు.

లండన్ నగరమున విక్టోరియా స్టేషనుకు సమీపమున 'పీల్ హౌస్' అను నొకమందిరము గలదు. అది పోలీసులు నివసించు స్థలముమాత్రమే కాదు. పోలీసుల

విద్యార్థులుగనుండి, కొంచెముగనో గొప్పగనో కవాతు నేర్పినంత పాఠశాలమాత్రమే కాదు. అది యొక విశ్వవిద్యాలయము, కవాతు, శరీరశిక్షణముతో బాటు పోలీసువృత్తికి సంబంధించిన సమస్తవిషయములు అచ్చట నేర్పబడును. పోలీసులకు, మంచి నడవడి, నియమము, సద్భావము, ఓర్పు మొదలగు గుణము లచ్చట నేర్పబడును. అచ్చట ౨౦౦ మంది యుండుటకు వసతి గలదు. ప్రతివానికి ఒకగది, ఆహార పదార్థములను యితరవస్తువులను పెట్టుకొనుట కొకబీరువా, వ్యాయామ మందిరము, పఠనమందిరము, ఆసుపత్రి, భోజనశాలలు, స్నానపుగదులు విద్యాబోధకై ౧౩ గదులు కవాతు కొక విశాలమైన మైదానమును గలవు.

ఈ విద్యాలయమునందు నేర్పువిషయము లేవియో, అవి యెట్లు నేర్పబడుచున్నవో తెలిసికొనుట యవసరము. లండన్ పోలీసుల ఖ్యాతి యంతయు యిచ్చట గరపబడు శిక్షణముమీదనే యాధారపడి యున్నది.

మొదట విద్యార్థులను చేర్చుకొనుపద్ధతి గమనింప దగినది. పోలీసుదళములో చేరదలచిన వారిలో నూటికి ౧౫ మందికంటె హెచ్చుగా నిచ్చట చేర్చుకొనబడరు. యోగ్యత, దేహబలము, మంచి స్వభావములనుబట్టియే విద్యార్థులు చేర్చుకొనబడుదురు. లండన్ పోలీసు కాదలచినవాడు దరఖాస్తును స్థానిక పోలీసుస్టేషనుకే పంపుకొనును. అతనికన్ని యోగ్యతలును ఉన్నయెడల, అనగా ౫ అడుగుల ౯ అంగుళముల యెత్తుగలిగి, ఆరోగ్యవంతుడని వైద్యులవలన యోగ్యతాపత్రమును బడసి, పాఠశాలను వదలినప్పటినుండి అప్పటివరకు మంచి శీలము కలవాడని ప్రమాణపడినచో యాతని పేరు పైకి పంపబడును. ఇట్లు పంపబడినవారు స్కాట్లెండుయార్డులో వారమునకు ౧౦౦ చొప్పున పరీక్షింపబడుదురు. ఇచ్చట జరుగు వైద్యపరీక్ష మిక్కిలి కష్టతరమైనది. క్రిందిపరీక్షలో నంగీకరింపబడిన వారిలో నూటికి ౬౫ యీపరీక్షలో నిరాకరింపబడుదురు. ఎంత స్వల్పలోపమున్నను సరే అభ్యర్థులు నిరాకరింపబడి సర్వోత్తములే గ్రహింపబడుదురు. అంగీకరింపబడిన వారి కింకొక పరీక్ష గలదు. సెలెక్షను కమిటీయను పరీక్షాసంఘమొకటి వీరిని పరీక్షించి నూటికి ౧౫ చొప్పున నిరాకరించును. కావున దరఖాస్తులలో నూటికి ౨౦ మందికంటె హెచ్చుగా పాఠశాల యందు చేర్చుకొనబడుట కవకాశము లేదు.

పాఠశాలలో జేరిన తరువాత విద్యార్థులకు మరియొక సామాన్యవిద్యాపరీక్ష గలదు. దానిలో మొదటి మారు చాలమంది తప్పుటగలరు. కాని తప్పినవారిని వెడలగొట్టక, వారికి ప్రత్యేకగురువులవలన విద్యనేర్పించి పోలీసు శిక్షణకు యోగ్యులనుగా పాఠశాలాధికారులు చేసెదరు. పోలీసుశిక్షణము జొరుటకు పూర్వము ప్రతివాడు నీ సామాన్య విద్యాపరీక్షయందు ఉత్తీర్ణుడు కాక తప్పదు

పోలీసువృత్తిలో ప్రవేశించుట కేమి శిక్షణముగావలెను? మనిషి శాంతికిరై, దృఢకాయుడై యుండి, 'ఏమిటది జల్లి పొండి' అనుమాటలతో గద్దించిన జాలునని సాధారణముగా ప్రజలు తలంచుచుందురు. కాని పోలీసులు నేర్చుకొనవలసిన విషయము లనేకములు గలవు. ఎవడు నిజముగా నిర్దోషియో, ఎవడు దోషియయ్యు నిర్దోషివలె నటించుచున్నాడో పోలీసు గ్రహించవలెను. శరీరబల మతని కుండవలెను, బుద్ధి కుశలత యుండవలెను. కీడులలో సహాయముగు పనులఁజేయుట, విమానములు, వ్రేలిముద్రలు, తప్పానుసంతికములు, వైద్యములు మొదలగు విషయములనుగూర్చి పోలీసు బాగుగా నెరింగి యుండుట యవసరము. ఈ జ్ఞానము 'హెన్ డాన్' విశ్వవిద్యాలయమునం దెంత యాకర్షణీయముగా, యెంతవివరముగా, యెంత సులభముగా నుపదేశింపబడుచున్నదో వినినచో పాఠక మహాశయు లాశ్చర్యమున్నలు కాక మానరు. ౧౬ వారముల శిక్షణమునేరు ౧౬ సంవత్సరములు యనుభవముగలఁగునట్లు పాఠశాలాధికారులు చేయుచున్నారు. ఈ బోధనాపద్ధతులనుగూర్చి, పాఠశాలను దర్శించి, యచటి విద్యాగురువుల యుపన్యాసములనువినిన 'హెన్ స్మిత్' యను నతడు వ్రాయుచుండిన పాఠశాలలోని బోధనాపద్ధతియొక్క ప్రాశస్త్యమునుగూర్చి వివరించియున్నాడు. అతడు పాఠశాలను దర్శించినప్పుడు ఒకతరగతియందు వ్యాకరణపాఠము జరుగుచుండెను.

మరియొకగదిలో చేతిముద్రలనుగురించి యుపన్యాసము జరుగుచుండెను. ఈ యుపన్యాసమువలన మిక్కిలి యాసక్తుండై మెస్ షెల్లీగారు ఉపాధ్యాయుని యాజ్ఞ గైకొని యొక ప్రోట గూర్చుండి వినెను. విద్యార్థులవలె తానును కాగితమును పెన్సలును తీసికొని ఉపాధ్యాయుడు బోధించుచుండిన పద్ధతియొక్క ప్రాశస్త్యమును పరీక్షించెను. మొదట విద్యార్థులకు తెల్లకాగితములనొసంగి ఆకాగితములపై తమవ్రేలిని, గట్టిగా ఒత్తకుండ నుంచవలసినదని యుపన్యాసకుడు చెప్పెను. అందరును అట్లే చేసిరి. ఆ ప్రదేశము ఒక ద్రవములోనుంచి గుర్తుగా వ్రేలిముద్ర స్పష్టముగా నల్లసిరాతో అద్దినట్లు కనబడెను. ఈ విచిత్రము

౧. చేతిముద్రలనుగుఱించిన ఉపన్యాసము.

నకు షెల్లీగా రత్యద్భుత మందిరి. ఈ యుపన్యాసమువలన కేవలము చేతిముద్రలనుతీయు పద్ధతిమాత్రమేగాక అనేకవిషయములను విద్యార్థులు గ్రహించిరి. చార్జిచేయబడిన సమయమందు ఖైదీ తనవ్రేలిముద్ర నివ్వ నిరాకరించినచో పోలీసులు బలవంతముచేయ నక్కరలేదని యుపన్యాసకుడు చెప్పెను. ఖైదీల వ్రేలిముద్రలు స్కాట్లెండు యార్డులో ౫ నిమిషములలో దొరకగలవనియు, ఉదయము ౮ గంటలకు స్కాట్లెండు యార్డులో చెన్ని

ముద్రలు వచ్చినను రికార్డులనుబట్టి యదియెవరిదో కనుగొ[illegible] కోర్టుపెట్టుటకు పూర్వమే టెలిఫోన్ ద్వారాగాని టెం[illegible] ద్వారాగాని ఆసమాచారములను పంపుదురనియు ఉపా[illegible]ధ్యాయుడు చెప్పెను.

ఇంకొక తరగతిలో బందిపోటుతో వచ్చు తగా[illegible]లనుగుఱించి యొక యుపాధ్యాయుడు వివరించుచుండె[illegible] పోలీసులకు న్యాయశాస్త్రపరిజ్ఞానము బాగుగానుం[illegible]వలెను. పొరబడి నేరస్థులు కానివారిని అరెస్టుచేసిన[illegible] చాలప్రమాదము సంభవించును. కుట్రపన్నినవానిని, [illegible]బంది, మోటారుబస్సువానిని మోసముచేసినచో చేం[illegible] దగినదాని నతడు చక్కగా చెప్పుచుండెను. కొన్ని సం[illegible]ర్భములలో అరెస్టుచేయవచ్చును, కొన్నిసందర్భములల[illegible] అరెస్టు చేయరాదు, ఎప్పుడు చేయవచ్చు[illegible] ఎప్పుడు చేయరాదు అనువిషయము నిశ్చ[illegible]చుట సులభసాధ్యముకాదు. ఆ సందర్భము[illegible]లన్నిటిని ఉపాధ్యాయుడు తెల్పుచుండెను.

ఈ తరగతులనుదర్శించి క్రొత్తయనుభ[illegible]ములనుసంపాదించుచు షెల్లీగారు దొంగనో[illegible] నాణెములనుగూర్చి యుపన్యాసము జరుగుచుండిన యొకతరగతికి పోయెను. ఈయుపన్యాస[illegible] చాల చిత్తాకర్షణీయముగానుండెను. ఈయు[illegible]న్యాసమువలెనే పాఠశాలలలో నొసంగు [illegible]న్యాసము లన్నియు మిక్కిలి యాకర్షణీ[illegible]ముగా నుండునట్లు ఉపాధ్యాయులు చేయ[illegible] ఇదియే విద్యాబోధనకు తగిన పద్ధతి. విద్యా[illegible]లకు కుతూహలము పుట్టించి విద్య నేర్పిన[illegible]వారు దానిని సులభముగా గ్రహింతురు[illegible] విద్యార్థి నేర్చుకొనవ కుతూహలముగా [illegible] సమయమున అతని కనేక సంగతులను తెల్పి[illegible] వాని నన్నింటిని విద్యార్థి గ్రహించును[illegible] విద్యార్థుల హృదయములు నాకర్షించనంత వారికి బో[illegible] చేయనిలచుట ఆకలిలేనివారి కన్నము పెట్టుటవంటిది.

ఈ విద్యాలయమునం దుపన్యాసకులుగా ను[illegible] వారు నిపుణులుమాత్రమే గాక మానవస్వభావము[illegible] చక్కగా నెఱింగినవారు. తాము బోధించు విషయము[illegible]న్నింటిని వారు అనుభవపూర్వకముగా గ్రహించినవా[illegible] షెల్లీగారు యీతరగతిలో ప్రవేశించినప్పుడు ఉపన్యా[illegible]సకుడు విద్యార్థులతో నిట్లు చెప్పుచుండెను.

"నేను పోలీసు ఉద్యోగములో ప్రవేశించిన క్రొత్తములో ఒకదుకాణమువాడు నాదగ్గరకువచ్చి ఒక చెల్లని నాణెమును తనకిచ్చినందుకు ఒకనిని అరెస్టుచేయవలసినదని కోరెను. నాణెమునిచ్చినవాడు దాని మంచిదేయని వాదించెను. దుకాణదారు ఆ నాణెమునుతీసి రాతిమీద మోగించెను. నాణెము ఖంగున మ్రోగలేదు. అంతట నేను దానిని పట్టుకొని చూచితిని. అది మంచిదిగానే కనుపడెను. కాని మ్రోగలేదు. ఆస్థితిలో ఎవరు దోషియో, ఎవరు నిర్దోషియో నేను తెలిసికొనలేకపోయితిని. నే నప్పు డేమి చేసియుండవలెను?"

ఒకయువకుడు లేచి 'దుకాణదారు కోరినట్లు వారి అనుమతిని అరెస్టుచేసి అరెస్టుకు బాధ్యత నతని మీదనే పెట్టియుండవలెను' అని జవాబుచెప్పెను.

దానికి ఉపాధ్యాయు డిట్లనెను. "అట్లుగాదు. ఒకరు ఫిర్యాదుచేసినంతమాత్రమున అతడు యిష్టమువచ్చినట్లు ప్రజల నరెస్టు చేయవచ్చునని మీయుద్దేశ్యము గాబోలు. ఆ దురభిప్రాయమును మీరు పోగొట్టుకొనవలెను."

ఇంకొక విద్యార్థి లేచి "ఇద్దరను ఒక నాణెపరీక్షకుని కడకు గొంపోయి నాణెమును పరీక్షింపించవలసినది."

అందుకు ఉపాధ్యాయు డిట్లనెను. "నాణెపరీక్షకుడు అది మంచిదికాదని చెప్పె ననుకొనుము. అప్పుడు నీ వేమి చేసియుండవలెను."

ఈప్రశ్న కెవ్వరును జవాబు చెప్పరైరి. విద్యార్థులందరు అరెస్టుచేయుటయే మంచిదని తలచుచుండిరి. కాని దానిని చెప్పుటకు సందేహించుచుండిరి. అంతట ఉపాధ్యాయు డిట్లనెను:—

"ఇట్టివిషయములయందు మనము సందర్భానుసారముగా ప్రవర్తించవలసి యుండును. తప్పని తెలిసి యిట్టిపని నొకను చేసినట్లు సాక్ష్యమున్నగాని మనము త్వరపడి అరెస్టు చేయుటకు వీలులేదు."

విద్యార్థులకు తెలియవలసిన న్యాయశాస్త్రజ్ఞానమును కచ్చేరునందు మెల్లిగా రింకొకచోటికి గదలిరి.

విశాలమగు మైదానములో నొక సార్జెంటు విద్యార్థులకు కవాతు నేర్పుచుండెను. అచోటుదాటి యతడు రెండు మోటారుబస్సులుఢీకొని, ఒకనికి దెబ్బలుతగిలిన ప్రదేశమునకు వచ్చెను. ఒక బస్సుయొక్క మడ్గార్డు (Mud guard) విరిగిపోయెను. రెండవకారు దీపము పగిలిపోయెను. విద్యార్థులకు ప్రమాదములను గూర్చి బోధించుటకే యామోటారుప్రమాదము కల్పింపబడెను. కాని నిజముగా రెండు మోటారులు ఢీకొనలేదు. ఉపాధ్యాయుడు డ్యూటీలోనున్న పోలీసువానివలె నటించుచు ఆసమయమున జరిగిన దానినంతయును పూసగ్రుచ్చినట్లు తనచేతిపుస్తకమునందు వ్రాసికొనుచుండెను. దూరములను కొల్చుకొనుచుండెను. మోటారుకారులను నడుపువారివాఙ్మూలములను పుచ్చుకొనెను. ఆపుస్తకములో నతడు వ్రాసికొనుచున్న విషయము లంతవివరముగా నుండవలెనా యని మెల్లిగా నడిగిరి. అందుకొక యిన్స్పెక్టరిట్లు చెప్పెను.

"ఔను. చాల వివరముగానే యున్నది. ఒకసాక్ష్యపువిషయమును గూర్చియైనను పోలీసు అందు సంగతులు వ్రాసికొనవలసి యుండును. బజారులో రెండుబస్సులు ఢీకొనుట యను ముఖ్యవిషయమునం దొక వివరమునైనను పోలీసు వదలిపెట్టరాదు. మీ రొక్కనిమిషము నాగినచో యింతకంటె విషమమగు పరిస్థితి కల్పింపబడును. పోలీసు అట్టిసందర్భమునం దేమిచేయదగుదురో ప్రదర్శింపబడును." నేనొక్కనిమిష మాగితిని. ఇంతలో నొక ప్రమాదము తటస్థించిన ట్లొకరంగము కల్పింపబడెను. ఈసారి రెండు మోటారులు ఢీకొనుటగాదు. ఒకమోటారుకారు ఒక గ్రొక్కుడుబండిపై బడి దానిమీద నున్నవానిని గాయపరిచెను. ఆసమయమున పాఠశాలోపాధ్యాయులను యిద్దరుపోలీసులు డ్యూటీకువచ్చిరి. ఒకడు దెబ్బలుతగిలినవానికి ప్రాథమిక చికిత్స జేసెను. రెండవవాడు తనపుస్తకములో సంగతులన్నిటిని వ్రాసికొనుచుండెను. ఆసుపత్రికి గొనిపోవుటకు మోటారుకై టెలిఫోనుద్వారా చెప్పుటకు విద్యార్థి యొకడు నియోగింపబడెను. ఇదియంతయును నిజముగా జరిగినట్లే యుం

డెను గాని కల్పింపబడిన స్థితిగా నగుపడలేదు. అంతట నిజముగా మోటారువచ్చెను. దెబ్బలు తగిలినవానిని దారిలోనుండి ఆసుపత్రికి పంపుటగూడ జరిగెను.

౨. వీథిలో బండ్లప్రమాదము.

మోటారుకారులు వీథిలోనువచ్చునపుడును, ఇంకయిట్టి ప్రమాదములు జరిగినప్పుడును, పోలీసులు చేయదగిన దంతయు పాఠశాలలో అనుభవపూర్వకముగా విద్యార్థులకు నేర్పబడును. విద్యార్థులను ఒకరోడ్డుమీదికి గొనిపోయి యచ్చట బండ్లరాకపోకలను నియమించుపద్ధతిని వారికి ఉపాధ్యాయులు దగ్గరయుండి నేర్పెదరు. ఒక బండినిఆపుట నిమిషమాలస్యమైనను ప్రమాదము జరుగును. లండన్ వంటి మహానగరమున రాకపోకల నియమించుట కెంత సహనమో స్థిరబుద్ధి, యెంత వాక్చక్యమో యుండవలెను. ఇట్లుండగా నొక సంక్లిష్టస్థితి కల్పింపబడి దాని నెదుర్కొనుట రోడ్లో విద్యార్థులకు ప్రత్యక్షముగా చూపబడెను. ఒకవిద్యార్థి బండ్లరాకపోకలను నియమించుటకు నియోగింపబడెను. అపుడు యెదుట రెండు రిక్షాబండ్లు యిరువైపులనుండి వచ్చుచుండెను. వెనుకనుండి ఒక మోటారు వచ్చుచుండెను. ఆబండి పరాకుగ వెళ్లనుంకించెను. దాని వెనుక నొక త్రొక్కుడుబండి ఎదు

౩. బండ్లరాకపోకలను నియమించుట.

రుపైపు తిరుగుమద్దేశ్యము గలిగియుండెను. చాలమంది జనులు వీథిని దాటదలచి మధ్యకువచ్చి పోవుదారిలేక నిలువబడిపోయిరి. ఇన్ని బండ్లు, యింకరు ప్రజలు అచ్చట నుండగా ఏబండిని ముందు పోనీయవలెను, దేనిని పోనీయరాదు అని యాలోచించుచు వీటులో నున్న విద్యార్థి ఒక్కనిమిషము జాగుచేసెను. ఇంతలో మోటారు బండి తనమీదికే వచ్చెను. అతడు చేతి నెత్తెను. బాయిసికిలుపైవాడు బ్రేకువేసి బండి నాపెను. అది ట్లు చేయుచుండగా వెనుకనుండి వచ్చుచున్న త్రొక్కుడుబండి పోలీసుమీదికే వచ్చెను. ఇదంతయు నిజముగానే యగుపడెను. రాకపోకలను నియమించుటయందు గల కష్టములను, మెళకువలను అనుభవపూర్వకముగా విద్యార్థులకు తెలుపుట కీపరిస్థితి కల్పింపబడెను. ఇట్టి సందర్భములయందు తొందరపడినను కష్టమే; ఆలస్యముచేసినను కష్టమే. ఇట్టి ప్రదర్శనముల ద్వారా క్లిష్టపరిస్థితుల నెదుర్కొనుటకు నేర్పినచో విద్యార్థి యెప్పటికైన వానిని మరచునా!

ఇంత మంచిశిక్షణము విద్యార్థులు పొందుదురు గనుకనే లండన్ పోలీసులు జగత్ప్రఖ్యాతి గాంచినారు. ఎట్టిసంక్లిష్టసమయములయందును లండన్ పోలీసు లప్రమత్తులై యుండి తమబుద్ధిసూక్ష్మతచేతను, నైపుణ్యము

చేతను అపాయము జేయుండ జేయుగలుగుదురని లండన్ ప్రజలకు గట్టినమ్మకము. పీల్ భవనమునందు శిక్షితులై యపార శాస్త్రజ్ఞానమును, అనుభవమును గడించిన పోలీసు లీవిద్యాపీఠమునకు పాత్రులై పరంపరానుగతముగ నమ్చుచున్న లండన్ పోలీసుల ఖ్యాతిని నిలువబెట్టుచున్నారనుట జగత్ప్రసిద్ధము. ఈవిద్యాశాలయందు శిక్షణమును బడసినతరువాత వారు సెంట్ జాన్ అంబ్యులెన్సు సంఘమునందు ప్రాథమిక చికిత్సయందు శిక్షణమును బడసి, తత్సంఘాధికారులనుండి యొకయోగ్యతాపత్రమును బడసినగాని వారికి యుద్యోగము ఖాయము చేయబడదు.

అరెస్టుచేయు విధము, అరెస్టయినవారిని పోలీసు స్టేషనుకు గొనిపోయి ఛార్జిచేయువిధము, కోర్టులో సాక్ష్యము చెప్పువిధము విద్యార్థుల కిచ్చుట నేర్పుదురు. మెట్రోగారు పాఠశాలను దర్శించిన సమయమున నీవిషయములను ప్రత్యక్షముగా జూపుటకై మూడంకముల నాటక మొకటి ప్రదర్శింపబడెను.

మొదటి రంగము:

పోలీసు వీథిలో కావలిగాయుచుండగా నతనిముందరగా నొకడుపోవుచుండెను. అతడు ముందు కొంతదూరమేగిన తరువాత ఒకదుకాణమునుండి యొకడువచ్చి ముందుపోవువానిని జూపి కేకలువేయుచుండెను. అంతట పోలీసు ముందుపోవువానివద్దకు బోయి యతనిచేయి బట్టుకొని యాపెను..

'నన్నెందుకు బట్టుకొనెదవు' అని యామనిషి కోపముతో నడిగెను.

'అయ్యా, ఒక్కమాట' అని పోలీసనెను.

ఇంతలో దుకాణదారుడు వచ్చి తన దుకాణమునకా పురుషుడువచ్చి ఒక్క గడియారమును దొంగలించెనని పోలీసునకెరిగించెను. దుకాణములోనికి బోయినమాట సత్యమేగాని గడియారము విషయమై తనకేమియుదెలియదని నేరముమోపబడిన పురుషుడు కోపముతో ననెను. పోలీసు అతనిని మంచిమాటలచే నొడబరచి పోలీసుస్టేషనుకు దీసికొనిపోయెను. ఈవిషయములు ప్రదర్శింపబడుచుండగా నుపాధ్యాయుడు ప్రతివిద్యార్థి తనపుస్తకములో వ్రాసికొనవలసిన వివరములను గురించియు, వారు పోలీసుస్టేషనులో చెప్పవలసిన విషయములను గురించియు హెచ్చరించుచుండెను.

రెండవ రంగము:

పోలీసుస్టేషనులోని అధికారివద్దకు వీరిద్దరును వచ్చిరి. పోలీసు తాను అరెస్టుచేసిన వానిని జూపెను.

'తోమ్సా, ఏమిది' అని స్టేషన్ఆఫీసరు అనెను.

"అయ్యా, నేను రెండున్నరకు హైస్ట్రీటులో గస్తీ దిరుగుచుంటిని. నేను ౨౬ నెంబరు దుకాణమువద్ద నుండగా నీమనిషి నాముందు వెళ్లుచుండెను. ఇంతలో ౨౬ నంబరుగల దుకాణమునుండి యీమనిషివచ్చి కేకలు వేయుచు నాతో నేమో చెప్పెను. అందువలన నేను ముందరికిబోయి యితని నాపితిని. అరెస్టుచేయవలసినదని కోరిన దుకాణదారు యింతలో నావద్దకువచ్చి యిట్లు చెప్పెను. అని తనచేతి పుస్తకమునుదీసి యిట్లు చదివెను. "అరగంటకు పూర్వము ఈమనిషి నాదుకాణములోనికివచ్చి బల్లమీదనున్న గడియారమును దొంగిలించెను. అతనిని అరెస్టు చేయవలసినదని మిమ్ములను కోరుచున్నాను." పోలీసుతరువాత ఈక్రిందివిధముగా చెప్పనారంభించెను. అంతట నేను నేరముమోపబడినవానిపై పు దిరిగి "ఈయన చెప్పుమాటలను మీరు వినుచున్నారుగదా! మిమ్ముల నాచార్జిమీద అరెస్టు చేయబోవుచున్నాను" అని యంటిని. అంతట యతడు 'నేనుకాదు దొంగలించినది,' అని యనెను. అపైని ఇతని స్టేషను వద్దకు దీసికొనివచ్చితిని.

అటుతరువాత స్టేషను ఆఫీసరు ఖైదీయొక్క ఊరు, పేరు, వయస్సు, యిత్యాది విషయములను వివరముగా పుస్తకములో నమోదుచేసికొనెను. ఖైదీ అమాయకునివలె కూర్చుండియుండెను. ఇనంతరము అయిన తరువాత స్టేషనుఆఫీసరు ఖైదీని సోదాచేయుట కాజ్ఞయిచ్చెను. పోలీసు జేబులు వెదుకగా గడియారము కనబడెను.

మూడవ రంగము:

ఈరంగమున కేసంతయు పోలీసుకోర్టులో విచారింపబడెను. కోర్టులో ఎట్లు సాక్ష్యమివ్వవలెనో ప్రతివిద్యా

ర్థిని ప్రత్యేకముగా బోధింపబడెను ఏదైన తప్పుపోయిన నో, "అదియట్లుగాదు, యిట్లు" అని ఉపాధ్యాయుడు చెప్పుచుండెను. ఈసందర్భమున విద్యార్థుల కన్నియేని విషయములు తెలిసెను. అరెస్టుచేయునప్పుడు మెలంగ వలసినవిధము, నేరస్థుడు పోటుగా ప్రవర్తించినప్పో

౮. లొంగని ఖైదీని పట్టుకొనువిధము

చేయవలసినపని కత్తితో పొడవవచ్చినప్పుడు దొంగదిరివానికి దెబ్బతగులకుండ తన్నుతాను రక్షించుకొనవలసిన విధము విద్యార్థులకు బోధింపబడెను. ఎవరైనను తనమీదకలియ బడినచో వానిని కదలమెదల నీయ్యకుండచేయుటకు కొన్ని పట్లుగూడ విద్యార్థులకు నేర్పబడెను. అత్యవసరసమయములయందే తామాచర్య నవలంబింపవలెననియు, సాధారణముగా ఒకరిని కష్టపెట్టక, తాము కష్టపడక సరళముగా మర్యాదగా మెలంగుటయే ఉత్తమమార్గమనియు, వారికి నచ్చునట్లు ఉపాధ్యాయుడు బోధించును. పోలీసులు ప్రజలను శాసించుటకు గాదనియు, గుండగీండ్లు తమపై దిరుగబడినను క్రోధము వహింపక వారిని మేజస్ట్రేటుకొప్పజెప్పి వారిచే శిక్షనిప్పింపవలెనుగాని తామే వారిని శిక్షించుట తమపనిగాదనియు వారికి బాగుగా బోధింపబడును.

విద్యార్థులను చెరసాలలోనికి గొంపోయి ఉపాధ్యాయులు చెరసాలపరిస్థితుల నన్నిటిని వివరించెదరు. పోలీసు ఖైదీసెల్లు చూపవలెను; వారి కొసంగదగిన సౌకర్యము లేవి అనునవిగూడ వారు విద్యార్థులకు చెప్పుదురు. విచారణ జరిగి శిక్షవిధించునవరకు ముద్దాయీలు నిర్దోషులుగా పరిగణింపబడవలెనని ఉపాధ్యాయులు స్పష్టము చేయుదురు. ఖైదీలసౌకర్యములయెడల ఉదాసీనభావము వహించినందుల కనేకులు చీవాట్లు పెట్టబడిరనిగూడ ఉపాధ్యాయుడు వివరముచేయును.

ఇట్టి ప్రశస్తమగు శిక్షణమొందంగబడును గనుకనే లండన్ పోలీసులకు ప్రపంచములో చెప్పటకు లేని గౌరవముగలదు. పీల్ భవనమునందు శిక్షణమునొందిన యువతరము విద్యార్థులు ఆరునెలల పాటు ప్రొబేషనరుగా ప్రత్యేకోద్యోగియుని యజమాయిషీని పనిచేర్చుకొని అనుభవము సంపాదించుకొనవలెను. అటుపిదప వారు రెండు పరీక్షలలోను తీరులై మంచి యోగ్యత గలవారని యుపాధ్యాయులచెల నయోగ్యతాపత్రములను బడసినచో వారి యుద్యోగము ఖాయమగును.

౫. విచారణ.

ఈ విశ్వవిద్యాలయమునందు స్త్రీలుగూడ గలరు. శరీరవ్యాయామమునందును, ప్రాథమిక చికిత్సయందును తప్ప తక్కినవిషయములన్నిటియందును విద్యార్థినులు గూడ విద్యార్థులతో సమానముగానే శిక్షణొందుదురు.

స్త్రీలు పురుషులకన్న విషయములను శీఘ్రముగా గ్రహింపగలరనియు, ౧౨ వారములపాటు అభ్యసింపవలసిన విద్యను వారు ౯ వారములలోనే పూర్తిచేయగలరనియు పాఠశాలా ప్రధానోపాధ్యాయుడు మెస్త్రిగారితో చెప్పెను.

స ఖి

జి. జామున గారు

తూరుపు తెల్లవారినది తోయజబంధుఁడు నీదు చూపుటం
కూరము దొంగిలించు ననుకొందును ముందు పరిగ్రహించు నా
చారము నాది మేల్కొనుము చల్లనిగాడ్పులు నిద్రలేచి సం
చారము చేయుచున్నవి ప్రసన్నములై మనకోస మంగనా!

రెప్పలు వాల్చుకాలమును రేలఘటిల్లెడు నిద్రవేళ నీ
యొప్పున కప్పగించుట కయో! ప్రతిబంధకమయ్యె నంచు నే
నెప్పుడు కుందుచుందును సఖీ! గణియించిన రెప్పపాటులో
యిప్పటి నీ విలాస మొకయించుక లేతగదా? వయస్సునన్.

కాలము ముందుకెక్కెనని కన్నులు మూసి వచించుచుందు మూ
ర్ఖాళి, యెవండు వ్రాసి యిడు నయ్యది యేరికి భుక్తమౌనో? వ్యా
లోలములైన దేహములలో సుఖముండదు ముందు నర్థచం
ద్రాలిక! ప్రక్కలింతు హృదయంబున నీ హృదయంబుఁ జేర్పవే!.

రేపను మాటలో మనశరీరము సంశయ మన్నయర్థముం
గాపురమున్న దీ దినమునం గడచన్న దసంశయంబు చా
నా! పరిపుష్టి నందు ప్రణయంబును దూరము నేసుకొన్నచోఁ
బాపమొ! పుణ్యమో! యెఱుఁగ వచ్చునె? ఖేదము రాజ్యమేలెడిన్.

పాలకు లై ప్రపంచవిభవంబును జుర్రిన గొప్పవారి గో
రీ లవిగో; శ్మశానమునఁ బ్రేయసి! వారి ప్రశంసలెల్ల ని
ర్మూలములయ్యెఁ బొంది విడి పోవకముందు సుఖించు వారి దే
మేలనుకొందుఁ గాలము గమింతము రమ్ము, కవుంగిలింతలన్.

కేవలరత్నకాంతులను గేరెడు, నీజిగి మోవిగిన్నెలో
నీవరకే మరందరస మించుక యంచులు దాటుచుండె, న
య్యో! వనితా, తదీయలవ మొల్కిన నేను సహింపఁజాల, నా
భావము దోసిలొగ్గెడిని పండిన నవ్వున సందఁ జేయవే.

తాళుము తాళుమం చొకవిధంబున నూరటపుచ్చఁ జూతు, వె
న్నాళులు తాళుమందువు? మనంబులు చేరువలైనమీఁద నీ
కాలవిలంబనంబు నరకంబుగదా? సఖి, కీలుగంటులో
పూలు సుగంధముల్ దొరఁగి పోయిన ముద్దునఁ దీపి నిల్చునే.

నీకనుగోనల న్నగవునిగ్గులు మొగ్గలు దీరినంతఁ జీ
కాకుపడున్ జగంబును నొకానొక టక్కరినమ్మకం బెదర్
రేకులు దీరియున్నయది, నీనునుజూపుల ముత్తియాలతో
నా కభిషేకమిమ్ము, తరుణంబికవచ్చునొ రాదొ నెచ్చెలీ!

హృదయము శాంతిలేని బ్రదు కిందుల కూరట కెందుమంచుఁ బ
ల్కుడు రసవర్గవాదులు తలోదరి, లాభము గానరాదు, నీ
పెదవులనుండి చిందిపడు పిన్ననినవ్వును తేనెమాటలో
మెదిపిన భుక్తిపాత్రము సమీపము సేయుము, కోడిగూసెడిన్.

కామిని, కౌతుకంబనెడు గ్రంథము నేటికిపూర్తి యైనదే
మో! మన కల్లి పైకొనఁగ నున్నది దీర్ఘవిచారమో! గృహా
రామము పూచియున్నది కరంబుననున్న పసిండిపీసెత్తోఁ
బ్రేమరహస్యము ల్పలుకవే కడకన్నుల ప్రెంకణ్కలిచ్చుచున్.

విమానమార్గము-భారత దేశమునుండి ఇంగ్లాండునకు

మైసూరు పురాతన శిల్పకళ

బి. సుబ్రహ్మణ్యముగా

చెన్నకేశవదేవాలయ ప్రాంగణము, బేలూరు.

బేలూరు

మైసూరులో హాస్సన్ జిల్లాయందున్న ఒక తాలూకాకు బేలూరు ముఖ్యపట్టణము. బెంగుళూరు-పూనా రైలుదారిపై నున్న దొడ్డ భాణావర్ స్టేషనుకు ౨౦ మైళ్ల దూరమున నీయూరున్నది. మైసూరు-అర్సికెరె రైలుమార్గమున నున్న హాస్సన్ స్టేషనుకు ౨౪ మైళ్లదూరమున నుండును. క్రీ. శ. ౧౧౧౭వ సంవత్సరమున హొయసల విష్ణువర్ధనుడు దానిని తనరాజధానిగ జేసికొనెను. అటుపై ద్వారసముద్రము వీరికి మహమ్మదీయులు దండెత్తివచ్చిన తరువాత బేలూరు హొయసల రాజుల రాజధాని యయ్యెను. ఇది యొక పవిత్రస్థానముగ పేరందినది 'దక్షిణ వారణాసి' యనియు 'అభినవశోణివైకుంఠ' 'త్రిలోక మహాస్థాన' మనియు దీనికి పేరులు గలవు.

విష్ణువర్ధనుడు కట్టించిన చెన్నకేశవాలయము దీ
ప్రసిద్ధికి కారణము. ఆలయము పూర్వముఖముగ నున్న
దానికి నలువైపుల పెద్దపెద్ద గోడలతో ౪౪౩ అడు
లపొడవు, ౩౯౬ అడుగుల వెడల్పుగలిగిన యొక ప్రాకా
రము గలదు. ప్రాకారమునకు తూర్పుదెస మహాద్వా
మనియు, ఆనెబాగిలు (గజద్వారము) అనియు రెండ
పెద్దపెద్ద ద్వారము లున్నవి. మహాద్వారమున గో
పెద్దగోపురము గలదు. మహాద్వారమే ప్రస్తుతము రా
పోకల కుపయోగపడుచున్నది. ఆనెబాగిలు పూర్తి
మూసివేయబడియే యున్న దనవచ్చును.

ప్రాకారములో ప్రధానముగ చెన్నకేశవాలయ
మునకు తోడు మరి నాలుగైదు చిన్నచిన్న యాలయ
ములును, ఇంక నెన్నియో కట్టడములును గలవు. కుడిచేతి

గాక మూల వాసుదేవతీర్థ మను పెద్దగోనే రొకటి యున్నది. దేవాలయకార్యములకు నలయు నీరంతయు నీనుండియే యుపయోగింతురు.

చెన్నకేశవదేవాలయముగోపురము, బేలూరు

చెన్నకేశవాలయము మూడడుగులయెత్తున నున్న యొక యున్నతస్థానముపై నిలిచియున్నది. ఆలయము పొడుగు తూర్పుపడమరలు, ౧౭౮ అడుగులు; వెడల్పు ఉత్తరదక్షిణములు, ౧౫౬ అడుగులు. దేవాలయము మూడు భాగములుగ నున్నది: గర్భగృహము, ప్రధానము, ముఖమంటపము. ముఖమంటపమునకు తూర్పునను, ఉత్తరదక్షిణములను, మూడు ద్వారములు గలవు. వీనిలో గడపటి రెంటికిని వరుసగ శుక్రవారబాగిలు అనియు, స్వర్గదబాగిలు అనియు పేర్లు. తూరుపు ద్వారపు ద్వారబంధన శిలలపై రతీమన్మథులు, దక్షిణపువాటిపై గరుడహనుమంతులు, ఉత్తరపువాటిపై చామరధారిణులును చిత్రింపబడియున్నారు.

మంటప ముఖోపరిభాగముల (Pediments) గరుడవిగ్రహము గల ఉన్నతచిత్రఫలక యొకటి కలదు. ఈగరుడవిగ్రహమునకు పైభాగమున నిరుగడల మకరములు గలిగి హిరణ్యకశిపువధయు, హిరణ్యాక్షవధయు చిత్రింపబడి యున్నవి. ఉత్తరమున కేశవవిగ్రహము గలదు. ఉత్తరదక్షిణముల నున్న మంటపముఖోపరిభాగములు వెనుకవైపున గూడ చిత్రితములై యున్నవి.

పూర్వద్వారమునుండి ప్రధానపు వెలుపలిగోడల వరకు ఆలయముచుట్టును, వరుసగ నొకదానిపై నొకటిగ నున్న చిత్రింపబడిన యెనిమిది బద్దెలు గల పిల్లగోడ యొకటి కలదు. దానికిచుట్టు కటకటాలున్నవి. ఈవరుసలలో (స్తంభాగ్రశిల్పములు) మొదటిదానిపై యేనుగు లున్నవి. దీనికి తరువాత సింహలలాటములచే నలంకృతమైన బోదెపీట ఉన్నది. దానిపై వరుసగ కొన్ని చిన్నచిన్న విగ్రహములు ఉన్నతముగకట్టిన గూళ్లయందు చిత్రింపబడినవి. ఈ బొమ్మలవరుసకు నడుమ నడుమ యక్షవిగ్రహములు కొన్ని కూర్చుండి యున్నట్లు చిత్రితములైనవి. కుడ్య-స్తంభములకు నడుమ గూడ ఉన్నతశిల్పమును వెలిబుచ్చు చెక్కడములు - చాలభాగము స్త్రీవిగ్రహములు-కలవు. వాచూరుపలకలకు ఆచివరనుండి యీచివరవరకు లతలు, సింహములు మున్నగు నలంకరణము లెన్నియో చిత్రింపబడి యున్నవి. కడపటిది ఒక కటకటాలవరుస. ఈకటకటాలలో రెండు వరుసలుగ నున్న నడిమిపలకలపై నెన్నియో బొమ్మలు చిత్రింపబడినవి. ఈబొమ్మలవరుసపై నలంకృతములగు బద్దెలు గలవు. కటకటాలపై రామాయణ మహాభారతములకు సంబంధించిన చిత్రములు విశేషముగ గలవు. ఈపెద్దపెద్ద బొమ్మలకు నడుమ నూరుచుండి జంత్రములపై సంగీతము పాడుచున్నట్లు చిన్నచిన్న విగ్రహము లక్కడక్కడ మిక్కిలి అందముగ చిత్రింపబడి యున్నవి.

పిల్లగోడకు పైన చుట్టునున్న గోడలపై పురాణములకు సంబంధించిన విగ్రహములు ౮౦ చెక్కబడి యున్నవి. కాని యివి యన్నియు సోమనాథపురములో

వలె నొక్కటియును లేవు. ఒక విగ్రహమునకు మరియొక విగ్రహమునకు నడుమ కొంతె ఖాళీస్థల ముండును. ఈ ఖాళీస్థము లన్నిటిలో మరల శిల్పము గలదు.

ఈ చిత్రములనుగూర్చి ఫెర్గూసనుగారి ట్లు వ్రాసి యున్నారు: "ఈకిటికీల యందుగల మున్న శిల్పము హైందవశిల్పకారుని యలంకరణాపూర్తి వెల్లిబుచ్చు సమగ్రసౌష్ఠవముగల యుదాహరణములలో నొకటి. ప్రధానసూత్రము లవిచ్ఛిన్నములుగ చిత్రింపబడినవి. ఈ శిల్పములో గల పలువిధముల పోకడలను, దీని సొగసును గాంచినచో విశేషమైన ప్రతిభాశాలితయు, సహనశక్తియు గల హైందవ శిల్పకారుని కొక్కనికే యిది సాధ్యమని స్పష్టపడును. దీని (ఈదేవాలయము యొక్క) నిర్మాణసౌష్ఠవముతో నలంకరణసంపద సమగ్రముగ మేళవించిపోయినది. దీనిని మించగల మేళవింపులు ప్రపంచమున చాల నరుదు."

కటకటాలకును ముంజూరునకు నడుమ అందమైన యీ యాలయమునకు మనోహరాలంకారము లుగనున్న సచిత్రములైన రాతిపలకల తెరలు గలవు. ఇవి యిరువది యున్నవి. ప్రధానద్వారమున కిరుగడల నటులై పొకపదియు, నిటులై పొకపదియు నమర్చబడినవి. ఈ యిరువదింటిలో సగము పౌరాణిక చిత్రములతో నిండి యుండును. తక్కినవానిపై రేఖాగణితమునకు సంబంధించిన వివిధములగు చిత్రములు గలవు. ఈచిత్రములు గూడ పూర్వద్వారమున కిరుగడల హెచ్చుతగ్గులు లేక సమానముగ నుండునట్లేర్పరుప బడినవి. ముంగలి ద్వారమున కిరుదెసల, కుడిపైపున విష్ణువర్ధనునియొక్కయు, ఎడమపైపున మొదటినరసింహుని యొక్కయు కొలువు కూటములు చిత్రితములై యుండును. ఈరెండు తెరల చిట్టచివరి క్షౌరఫలకముల (Panels) మీదను వరుసగ కేశవ నరసింహుల విగ్రహములు గలవు. కుడిపైపున, విష్ణువర్ధనుని కొలువుకూటమునకు తరువాత తొమ్మిది తెర లున్నవి. వీనిలో మొదటిదానిపై నొక రేఖాగణిత చిత్రము గలదు. తరువాత దానిపై బలిచక్రవర్తి కథ చిత్రింపబడినది. మరల రే. గ. చిత్రములు నాలుగు. ఇవి నాల్గును నాల్గువిధములవి. అటుపై కాళీయమర్దనము. తరువాత నందివాహనారూఢుడగు శివుడు; చివర ప్రహ్లాదచరిత్రము. ఎడమపైపున గూడ నరసింహుని దర్బారు దాటిన తరువాత తొమ్మిది తెర లున్నవి. వీనిలో మొదటి రెంటిపై రేఖాగణితచిత్రములు. మూడవదానిపై క్షీరసాగరమథనము. తరువాత మరల రెండు రే. గ. చిత్రములు; ఆరవదానిపై కంసవధ; అటుపై మరల రే. గ. చిత్రము; ఎనిమిదవదానిమీద రంగనాథస్వామి విగ్రహము; కడపటిదానిపై గరుడగర్వభంగము (గరుడహనుమంతుల యుద్ధము) చిత్రింపబడియున్నవి.

ఈనడిమికూటమునకు జెందిన తెరలు, తలుపులున్న సవానిని విష్ణువర్ధనుని మనుమడగు రెండవబల్లాలుడు (౧౧౭౩-౧౨౨౦) కట్టించెను. ఆలయనిర్మాణమంతయు ముగిసిపోయినపై గొంతకాలమున కప్పుడో యివి యన్నియు నిర్మింపబడుటచేతనే, ఆలయపు వెలుపలి గోడలలోని తెరలును, వాని నడుమనడుమ నున్న స్తంభములును పూర్తికానట్లున్నవి. అవి యతికలు వైచి నట్లు కనబడుచుండును.

స్తంభాగ్రములపై నుండి ముంజూరు నతికిన ౪౦ బొమ్మలు గలవు. 'మదనకైగొంబె' అని వీనికి పేరు. ఇవి యన్నియు నద్భుతౌషహములగు కళానిదర్శనములు. అవియన్నియు స్త్రీలవిగ్రహములు. ప్రస్తుతము వానిలో ౨౦ కనబడుటలేదు. ప్రతివిగ్రహమునకును అడుగున పీఠముపై వానిని చెక్కిన శిల్పకారుని పేరుండును.

గర్భగృహపు వెలుపలిగోడలపై రథాకృతినున్న మూడు పెద్దపెద్దగూండ్లు గలవు. ఇవి రెండంతస్థులుగలిగి యున్నవి. ఈ మూటిలోను మూడు దెసలకును మూడు విష్ణువిగ్రహములు చిత్రింపబడినవి. ప్రతియంతస్తును ఒక కటకటాల పిల్లగోడను గలిగియుండి నడిమికూటపు వెలుపలి గోడల మాదిరిగనే యించు మించుగ నాపద్ధతినే యలంకృతమైయున్నది.

దేవాలయము లోపలిభాగమునకు బోయిన నింతకన్న గొప్ప విచిత్రముల గనవచ్చును. నడిమికూటమున

వివిధముగ చిత్రింపబడిన స్తంభము లనేకములు గలవు. వీనిపై శిల్పమత్యుత్తమము. ఈశిల్పము లన్నియు నొక దానితో మరియొకటి భేదించిన, నడిమి నాల్గవ దప్ప వీనికన్నిటికి నొక విధముగు పొందిక గలదు. అమంటపము గాంభీర్యమునకు, దానియలంకారములకు నవి విశేషముగ వన్నె పెట్టుచున్నవి. ఈ స్తంభము లన్నిటిలో నెక్కువవానికన్న విశేషముగ నాకర్షించునది 'నరసింహ స్తంభ' మను పేరు గలది. బహుశః దానిపైనున్న నరసింహవిగ్రహము మూలమున దానికీ పేరువచ్చియుండును. ఒకప్పుడు ఈ కంబముగ నుండెడిదట (Revolving pillar). తిరుగుచు ఈ స్తంభ మడుగునుండి పైవరకు నిండుగ నెన్నియో సున్నితములైన శిల్పవిగ్రహములతో నలంకరింపబడియున్నది. దక్షిణపువైపున మాత్రము కొంతభాగము వదిలివేయబడినది. ఈ స్తంభమును చెక్కిన శిల్పకారుడు సమర్థులెవరైన నున్నచో క్రమము దప్పక యాభాగమును చిత్రింపవచ్చునని తోడిశిల్పులకు సవాలుగ నాభాగము నట్లు శూన్యముగ నుంచెనని చెప్పుకొందురు. దానిపై 'కడలెబసవ' యను పేరుగల చిన్న వృషభ విగ్రహ మొకటి కలదు. 'కడలె' యనగా సెనగగింజ. ఈవిగ్రహము సెనగగింజంత యుండుటచే దీని కాపేరు వచ్చినది.

మరియొక యందమైన స్తంభము ప్రధానద్వారమునకు కుడివైపున గలదు. దీనిపైగల నగిషీపని యద్భుతమైనది. దానిక్రిందు నొక పెద్ద స్త్రీవిగ్రహ మున్నది. క్రిందినుండి పైకి ఎనిమిది బద్దెలు కలవు. వీని యావర్తములయందు దశావతారములు, అష్టదిక్పాలకులు మొదలగు నెన్నియో బొమ్మలు మిగుల సున్నితముగ చెక్కబడి యున్నవి.

మంటపము పైకప్పు నడిమిభాగము గుమ్మటము వలె నున్నది. దీని యడ్డుకొలత పదియడుగులు, లోతు ఆరడుగులు. "ఇది యలంకరణ సంపదను, శిల్పవిశేషములను వెలిబుచ్చు నొక యద్భుతమగు పనితనము." ఇందలి పైభాగము నానుకొనియున్న పద్మములలో త్రిమూర్తుల విగ్రహములు చిత్రితములైనవి. దాని యడుగుభాగమున రామాయణకథకు చెందిన చిత్రములు విశేషముగ గలవు. ఈ గుమ్మటమున కాధారముగ నున్న నాలుగు స్తంభములును శిల్పముతో నిండిన 'మదనకైగొంచె'లను గలిగియున్నవి. వీనిలో మూటిపై నాయాశిల్పుల పేరు లున్నవి. ఆగ్నేయమూల నున్న స్తంభముపైని విగ్రహము చేతిమీద నొకచిలుక కూర్చుండియున్నది. ఈచేతికంకణమును క్రిందికి, పైకి జరుపవచ్చును. నైరృతిమూల నున్న స్తంభముపై సరస్వతి నాట్యమాడుచున్నట్లున్నది. ఈవిగ్రహము శిరస్సుపైని కిరీటమును కదుపవచ్చును. వాయవ్యమూల స్తంభముపై నాట్యమాడుచున్న విగ్రహ మొకటి కలదు. ఈశాన్యమున నున్నదానిపై తలదువ్వుచున్న ట్లొక విగ్రహము కలదు.

పూర్వ దక్షిణ ఉత్తర ద్వారముల పైకప్పు మీద ఈద్వారముల శిఖరాలంకరణములో గనబడు నరసింహ, వరాహ, కేశవ విగ్రహములే అనరుసనే చిత్రింపబడినవి. ఇవి కాక మిగుల సున్నితమై అందమైన శిల్పముతో నిండినకప్పు లెన్నియో కలవు.

చెన్నకేశవ విగ్రహము (గర్భగృహమున నిది విజయనారాయణ యను పేరు గలిగి యుండెను) చక్కనిది. దీనిపాదము ౬ అడుగులు, 3 అడుగులు రొమ్ముగల పీఠముపై నిది నిలిచియున్నది. విగ్రహము చుట్టును ప్రభామండలము కలదు. కేశవుని కిరువైపుల నతని భార్య లిరువురు గలరు. ప్రభామండలమున దశావతారములకు సంబంధించినవో, మరియేవో, విగ్రహములు కొన్ని చక్కనివి కలవు.

"History of Indian and Eastern Architecture" అను తమగ్రంథమున ఫెర్గూసన్ గారిట్లు వ్రాయుచున్నారు:—

"దీని పరిమాణము గాని, సమూహము గాని ఈదేవాలయపు గొప్పదనమునకు కారణములు కావు. అనిర్మాణ విశేషముల సౌందర్యమే, పొందికయే, దాని యౌన్నత్యమునకు మూలము. చిత్రితములైన యారాతి పలకల తెరలశిల్పము ఎట్లయినను, దాని యడుగున

నున్న శిల్పమునకును, గోడపీటలపై నున్న శిల్పమునకును సరి రాజాలను. ఈ మొగసాల పట్టెల నిర్మాణమునకు బట్టినంత పని దీని పరిమాణమే గల ప్రపంచమునందలి మరి యే యితరనిర్మాణమునకును బట్టియుండదని నా నమ్మకము. కళాదృష్టినిబట్టి చూచిన దీనిర్మాణమంత గొప్పది కాదు. కాని, సౌందర్య సౌష్ఠవములనుబట్టి యున్నతమగు కళాభిరుచి కది వెగటుగమాత్ర ముండదు."

ఈ యావరణలోని తక్కిన యాలయములలో కప్పెచెన్నిగరాయాలయము మంచి శిల్పసౌందర్యముతో నొప్పుచుండును. వీరనారాయణాలయము, సోమనాయకి, ఆండాళ్ మున్నగు నితరదేవతల యాలయములును మరికొన్ని కలవు.

దాసోజు, అతని కుమారుడు చావణుడు, చిక్కహంప, మల్లియున, పడరిమల్లోజ, కెంచమల్లియన్న, మసద, నాగోజ. వీరు బేలూరు దేవాలయనిర్మాణమున తొల్గొన్న కొందరు శిల్పులు.

హాలెబీడ్

ఆరువందలయేండ్లకుపూర్వము హొయసలరాజుల రాజధానియై పెంపందిన హళిబీడ్ నగరము నేడు బేలూరు ప్రక్కనొక చిన్నపల్లెయై యున్నది. ఇది దొడ్డబాణావర్ రైలుస్టేషనునుండి బేలూరుకుపోవురోడ్డుప్రక్క బేలూరునుండి ౧౦ మైళ్లదూరమున నుండును. దొడ్డబాణావర్ రైలుస్టేషనిచ్చటికి ౧౫ మైళ్లదూరములో నుండును. హాస్సన్ నుండికూడ నిచ్చటికి దారి కలదు. ఆదారిని బోయిన బేలూరుగుండ పోవలయును.

హొయసల శిల్పమునకు సంబంధించిన రెండు దేవాలయము లిందు గలవు. ఇవికాక జైనబస్తీ ఒకటి యున్నది. ఆలయములు రెండును—హొయసలేశ్వరాలయము, కేదారేశ్వరాలయము—శివాలయములే.

హొయసలేశ్వరాలయము రెంటిలో నెక్కువ పురాతనమైనది. ఇది కష్టాద్వయపరిమితము. రెండవ హొయసలరాజగు వినయాదిత్యునికాలమున (౧౦౪౩-౧౧౦౦) ఈ యాలయ నిర్మాణము ప్రారంభమైయుండును. ఈకట్టడముపని ౮౬ యేండ్లు సాగింపబడినదనియు, ఐనను అదిపూర్తికాలేదనియు చెప్పికొందురు. కాని యిది నమ్ముటకు వీలులేనిగాథ.

ఇదియు నక్షత్రాకృతిగల కట్టడమే. ఇంచుమించు ఐదడుగుల యెత్తుగల యున్నతప్రదేశముపై నిర్మింపబడియున్నది. దీనిపొడవు ౧౬౦ అడుగులు (ఉ-ద.). వెడల్పు ౧౨౨ అడుగులు (తూ-ప.). గర్భగృహములు రెండును ఒకదానిప్రక్క నొకటిగ నున్నవి. సరిగా నీరెంటికి నెదురుగ, దేవాలయమునకు వెలుపల, రెండు మంటపములు గలవు. రెండు మంటపములలోను రెండు గర్భగృహములలోని దేవతలకు సభిముఖముగనున్న రెండు నందివిగ్రహము లున్నవి.

ఆలయపు వెలుపలిగోడలు, బేలూరు దేవాలయమునవలెనే, అడుగునుండి పైవరకు నపారమగు శిల్పసంపదతో నొప్పారుచుండును. అడుగున ఏనుగులు చిత్రింపబడియున్నవి. ఇవి అసామాన్యమగు సౌందర్యముతో, సున్నితమగు పనితనముతో నొప్పుచుండును. అసలు హొయసలరాజుల చిహ్నము శార్దూలము. కాని యిచ్చటమాత్ర మేనుగులు చిత్రింపబడినవి. అటుపైగుఱ్ఱపురౌతులచిత్రములువచ్చును. వానిపై మరల నొక యలంకరణము; ఇందు ఉబ్బెత్తుపనితో (ఉబ్బెత్తుపని యనగా, శిల్పచిత్రణములలో బొమ్మలను పైకుబికినట్లు తయారుచేయుట.) రామాయణమునుండి కొన్నిదృశ్యములు విచిత్రముగ తయారుచేయబడియున్నవి. వీనికి వెనుక దివ్యములగు మృగపక్షులవరుస యొకటియు, పూర్వముఖమున మానవజీవితమును విశదపరచు వివిధచిత్రములును గలవు. దీనికిపైన రెండు ప్రతిమలుగల గోడపీటయున్నది. తరువాత బేలూరు దేవాలయమున యట్లే చిత్రితములగు రాతిపలకతెర లుండును. కాని యివి బేలూరు తెరలంత యందమైనవి కావు.

ఆలయమధ్యభాగమున, తూర్పువైపున గల రెండు గర్భగృహములకును నడుమ, రాతిపలక-కిటికీలకు మారుగ హిందూపురాణములకు సంబంధించిన విగ్రహముల వరుస

యొకటి కలదు; ఇందలి ప్రతివిగ్రహమును ఇంచుమించుగ ౫౫అడుగుల యెత్తుగలిగియుండును. పశ్చిమభాగమంతయు మరల నిట్లే యొక ౪౦౦ అడుగులదూరము పౌరాణిక ప్రతిమల పఙ్క్తులతో నిండియున్నది. ఈపంక్తిలో చేరని హిందువులముఖ్యదేవత లెవ్వరును లేరు. "వీనిలో కొన్ని అతిసూక్ష్మములగు శిల్పవిశేషములనుగూడ ప్రదర్శించుచుండును. ఇట్టివి శేషములను 'ఫొటోగ్రాఫీ'లో మాత్రమే విశదీకరించుట కవకాశము గలదు. ఓరిమియధికముగ గల ప్రాచ్యదేశమునగూడ మానవుని కార్యకౌశలమును వెలిబుచ్చునద్భుతకృషులగు నిదర్శనములలో నిది (పైన వివరించిన శిల్పము)యొక్కటి యని చెప్పవచ్చును."

'నాలమట్టము' నకు పైభాగమునయున్న ఏనుగుల వరుసలో ౨,౦౦౦ ఏనుగు లున్నవి. ఈపంక్తి ౩౦౦ అడుగుల పొడవుండును. దీనినిబట్టి వీనిలో ప్రతియొక్కటియు సుప్రసిద్ధములగు పౌరాణిక ప్రతిమలకంటె పెద్దదని తెలియును. పౌరాణికవిగ్రహముల పంక్తి ౭౫౦ అడుగుల కన్న నెక్కువపొడవు గలది కాదు.

దేవాలయమునకు నాలుగుద్వారములు గలవు: తూర్పున రెండు, దక్షిణమున నొకటి, ఉత్తరమున నొకటి. ఈద్వారముల యుపరిభాగముల యొక్కయు ద్వారముల ప్రక్కలయొక్కయు శిల్పము గొప్పకళాప్రాచుర్యము గలిగియున్నది. దీనికై వినియోగపరుపబడిన యపరిమితమగు కళానైపుణియొక్క పరిశ్రమయు నిందు విస్పష్టమగుచుండును.

రెండు నంది-మంటపములలోను, పెద్దదానిలోని స్తంభములు తరిమెనబట్టినట్లు గానవచ్చుచు, నపారమగు తమస్స్నిగ్ధతచే చూచువారికి ఒక్కొక్కటి రెండుగ గానవచ్చును. ఇట్లొకవస్తువునే రెండుగగాంచుదృష్టిప్రభావవిశేషమును ద్వయీభావన (Double-reflection) మందురు.

ఈదేవాలయముయొక్క నిర్మాణమున పాల్గొన్న శిల్పులలో కొందరు దేవోజా, కేసిమోజాకుమారుడు మాచన, మాయన, తన సుందరహరిషుడు అనువారు.

ఈదేవాలయమును గూర్చి ఫెర్గూసన్ గారిట్లు వ్రాసియున్నారు: "ఇందగపడు, శృంగారయుక్తమగు పని తనమెంతటిదే యీనిర్మాణము యొక్క గొప్పతనము నకు కారణమని తలపరాదు. ఔన్నత్యము, వెలుతురు నీడలంగలుగునట్లుగ ఆలయపూర్వముఖము నిర్మింపబడిన పద్ధతి 'గోథిక్' శిల్పు లవలంబించిన యుపాయములకన్న మంచిది. దీనినిగూడ మించినది పశ్చిమముఖమున నున్న శిల్పము. అద్భుతి స్వరూపచిత్రణము, ఆస్వరూపముల కాధారములైన ఆయాబద్దిల యేర్పాటు ఆతెరగతికి చెందిన రచనలలో నెల్ల నుత్తమమైనది. దేవతావిగ్రహముల వరుస ఒకసాదా మట్టముపై చేర్పరుపబడెనవో నది తన ప్రభావములో చాలభాగము గోలుపోవును. ఇప్పుడు ఉపరిభాగము నందలి యావర్తములు పంక్తిపరంపర కెట్టి భంగమును గలిగించకయే కట్టడమునకంతకు నౌన్నత్యమును, బలమును గలిగించుచు, క్రింది దరుజాలకు సంబంధించిన అడ్డురేఖల రచనముగూడ అంతటి ప్రభావవంతముగనే యున్నది."

కేదారేశ్వరాలయ మొక చిన్న దేవాలయము. కాని యిది సమగ్రమగు నిర్మాణము. దీనిని నిర్మించినవారు వీరబల్లాలుడు (రెండవబల్లాలుడు), అతని చిన్నరాణియగు అభినవకేతలదేవి. ఇది యతని పరిపాలన కడపటి దినములలో క్రీ. శ. ౧౨౧౯ సంవత్సరమున నిర్మితమైనది. ఇది అత్యద్భుతమగు నొకచిన్న శిల్పనిర్మాణము. దీనిని గట్టినవాడు దేవోజాయని చెప్పికొందురు. ఇదియును నున్నతప్రదేశముపై నిర్మింపబడిన నక్షత్రాకృతి గల కట్టడమే; శిఖరము కిరీటాకృతితో నుండును. మొన్నమొన్నటివరకు నిది మిగుల పాడువడి పోయినదిగనే యుండినది. కాని, మైసూరు సంస్థానముయొక్క యాదరమున నిప్పు డిది మంచిస్థితికి వచ్చినది.

"అడుగునుండి పైవరకు నది భారతీయకళకు చెందిన యుత్తమోత్తమములగు శిల్పచిత్రములతో నిండియున్నది. ఇవి ఆలయబహిఃస్వరూపము నెట్టివిధమునను భంగపరుపకుండ, భారతీయకళ కాదర్శముగ నుండదగిన శిల్పసంపదను దానికమర్చిపెట్టినవి. ఈదేవాలయమునకు సంపూర్ణత్వము కలదని నిరూపింపగలిగినచో భారతీయ

౧౦. హొయిసలేశ్వర దేవాలయము.



౧౧. హొయిసలేశ్వర దేవాలయపు గోడ నడిమిభాగము

సుందర శిల్పనైపుణ్యము కానవగును

శిల్పుల కళాకౌశలమునకు, బహుశః, దీనికన్న గొప్ప నిదర్శనము మరియొకటి యుండబోదు."

హాలెబీడులోని దర్శనీయములగు ప్రదేశములలో పార్శ్వనాథబస్తీ యొకటి. ఈజైనదేవాలయము విష్ణువర్ధనుని కాలములో ౧౧౩౩ సంవత్సరమున నిర్మింపబడినది. ఇచ్చటి 'హొయిసల' నిర్మాణములలో నిది యన్నిటికంటె పురాతనమైనది.

ఈయాలయపు మధ్య మంటపమునొక్క ముందు భాగమున నందిమంటపములోని స్తంభములవంటివే రెండు స్తంభములు గలవు. అతిశ్లాఘ్యములగు నా స్తంభములపై తెంచెము నీరుపోసిన పడి దృష్టి కెన్నిరోతా ప్రతిమలు గల్గించును. ప్రేక్షకునికి ఒకో నూర్యుల కిది యొక విచిత్రమైన తమాషా.

అజంతా చిత్రములు

౧. ఋషిసందర్శనము

ఈ చిత్రము పదునేడవగుహాలయమున వెనుకటి గోడపై కుడివైపున నున్నది. ఒక యువకుడు తన గుఱ్ఱమును వెనుక విడిచివచ్చి ఋషితో సంభాషించుచున్నాడు. పైన నొకఋషి తటాకమునుండి నీరు తెచ్చుకొనుచున్నాడు. తటాకము గట్టున కొన్ని హంస లున్నవి. క్రింద నొక డొక ముసలివానిని చేతులపై నెత్తికొని పోవుచున్నాడు. ఇంకొకడు స్త్రీ పురుషుల నిద్దరిని కావడియం దుంచుకొని మోసికొనిపోవుచున్నాడు. కావడి నున్నవారు ఋషిసందర్శనార్థము పోవుచున్న వికలాంగులు కాబోలును.

(కొ. న.)



౨. బుద్ధపూజ

ఈ చిత్రము పెండటిగుహాలయమున వెనుకటిగోడపై నున్నది. రాజాంతఃపురమంటపమున కొందఱు స్త్రీలు బుద్ధు వాసీనుం జేసి పూజించుచున్నారు. ఒకతె మోకరించి యాతనికి నమస్కరించుచున్నది. ఇంకొకతె యాతనికి భిక్షను గొనితెచ్చియున్నది. వాకిట సేవకుడు కూర్చొనియున్నాడు. (కొ. వ.)

'వెం. ర.' గారి విమర్శనము-ఒక్క మనవి.

'విద్యానగరచరిత్ర' విషయమున గత భారతి (వెం.ర.) విమర్శనము చూచితిని. తత్త్వము బోధపడినది. కొన్ని సందిగ్ధాభిప్రాయములు విద్యాధికులగు మన విమర్శకుల నికను వీడకుండుట విచారకరమగు సంగతి. చరిత్ర రచయితలకును, గ్రాహకులకును శ్రేయముగూర్చు నుద్దేశము గల్గి, విమర్శకుని వ్రాఁత విశాలదృష్టిని ప్రకటించుచు, ఉదారభావ సంకలితమయి వెలయుచుండ వలయుననుట లోకసమ్మతమగు మతము. కాని 'వెం.ర.' గారి విమర్శనమున నట్టిది చాలఁ దక్కువ. శాస్త్రులు, పండితులు, కవులు, అవధానులు చరిత్రరచనమునకుఁ గడఁగుచుండుట యీవిమర్శకు నశాంతము బాధించెను విషయమై కష్టపడితిని.

విమర్శనవ్యాస మూఁడుకాలములకుఁ పైఁబడిన స్థల మాక్రమించినది. అందు విమర్శకుఁడు కనఁబఱచిన దోషములు మొత్తమున మూఁడు. 1. రచయిత శాసనాధారములు చూపలేదనుట. 2. కృష్ణరాయని నిధనకాల మెప్పుడనుట. 3. స్థలవిచారము. ఇందుఁ జివరయంశము ప్రమాద జనితమనుట నామనవి. తక్కిన రెండును తెలిసి చేసినవేను.

పీఠికలో 'నాంగ్ల చరిత్ర గ్రంథములు, ౧౪-౧౫ శతాబ్దములలో విద్యానగరమున వెలసిన సంస్కృతాంధ్ర ప్రబంధ పీఠికలు, చాటువులు, శాసనములుఁ గొల్లలుగ నాకు లభించిన' వనుటలో నాంధ్ర ప్రపంచమునఁగల యాధారసర్వస్వము నని విమర్శకుఁ డర్థము చేయరాదు. నా యెఱిఁగినంతవఱకు, నవసరములని తోఁచిన పట్టుల, నాధారములఁ జూపియే యున్నాఁడను. ప్రతి వా[...]మునకు 'రిఫరెన్సు' నీయఁ దలంచుకోలేదు.

కృష్ణరాయని నిధనకాలమును గూర్చి, యీ[...] వెలువడిన యొకటి రెండు శాసనములు, శాలీవాహనశక[...] ౧౪౫౧ అని వాకొనుచున్నవి. నేను క్రీ.శ. ౧౫౩[...] యని వ్రాసినాను. ఇది ప్రామాణికములని యెంచఁబ[...] బహుగ్రంథముల యభిప్రాయము; పెక్కు శాసన[...] లొక్కవిధమునఁ బల్కిన పల్కుగూడ. కాని కొ[...] శాసనములయందు కృష్ణరాయలు ౧౫౨౯ ప్రాంతమ[...] యందు మరణము నందినట్లున్నదని విమర్శకుఁడు తెల్పె[...] ౧౫౨౯ కాదు. ౧౫౩౦ వ యేఁటనే. ప్రభవనా[...] సంవత్సరాషాఢమాస భారతి సంచిక (౫౩-౫౬ పుట[...]) లో, శ్రీమాన్ పెనుగొండ టి. శివశంకరముగారు ప్ర[...]టించిన, కొండపురి (కొర్దము) శాసనములఁ గనుఁ[...] అందు రెండవదియగు నళియ రామరాయల (పెనుగొం[...]) శాసనము పెద్ద ౧—

ఉ. "ఆరయ శాలివాహన శ
కంబులు నర్వి యుగాబ్ధి మద్యుతుల్
తారణ వత్సరంబున ని
దాఘదినంబున జ్యేష్ఠ శుద్ధ ష
ష్ఠీ రవివాసరంబున నృ
సింహుని కృష్ణుఁడు చేర ద్వారకన్."

అని శాలీవాహన శక ౧౪౫౧ తారణవత్సర జ్యేష్ఠ శుద్ధ షష్ఠీదినము మరణించినట్లు నుడువుచున్నది. [...] కాలము క్రీ. శ. ౧౫౩౦-వ సంవత్సరము జూలై నెల[...] వచ్చును. బలవత్తరములగు నిట్టియాధారము లింక నొక[...] రెండు కాన్పించుచునే వెం చాల పలకియున్నది.

కృష్ణరాయని నిధనకాలము చర్చించుటతో విమర్శకుఁడు సందర్భముగ నా చరిత్రరచనాపద్ధతినిగూర్చి యించుక వర్ణించెను. చరమదశలోఁ దిమ్మరుసు, కృష్ణరాయనికుమారుని నాఁటేండ్ల బాలుని విషప్రయోగమునఁ జంపిన హేతువున, తన కావలసియుండిన గౌరవము గోల్పడి, కారాగారమున బంధితుఁడై, మరణించెనఁట యని వ్రాసినది విమర్శకున కహితముగఁ దోఁచియుండెను. తిమ్మరుసు కనుగ్రుడ్లు పెఱికించి, యాదోషము కృష్ణరాయని కంటఁగట్టవలసి యుండినదికూడ. ఈ రెండును జరుగనే లేదను విచారమునకు మరల వత్తము.

లోపములు పెక్కు గలవని విమర్శకుఁ డొక్కచోఁ జెప్పియుఁ, బై దోషముల మూఁడింటితో వ్యాఖ్యానము చాలించి, 'ఇంతవఱకు ప్రస్తుతము విమర్శింపఁబడు గ్రంథములో మాకు లోపములుగఁ గన్పించిన వానిని వచించితిమి' అనుచు, స్వోక్తి వ్యాఘాతమునకు సుళువై విమర్శనము విరమించుట, యెవరి శ్రేయము కోరియో!

తిరస్కార భావబోధకములు, దురభిమానపూర్వకములు నగు పదజాలముఁ బేర్చి, న్యాయవిరుద్ధమున-దోషసర్వస్వపుఁగలరూపు, వక్రమపథమున-నప్రమాణపద్ధతిని-జూపుచు, రచయితలకును, వాచకప్రపంచమునకును, నుత్తమసాహాయ్య మొనర్చి, వారికృతజ్ఞత కెక్కుడుగఁ బాత్రులగుట లెస్సయని, 'వెం. ర.' గారివంటి విమర్శకులకు మనవిచేయుచున్నాఁడను.

[సిరిపి ఆంజనేయులు]

'విద్యానగర చరిత్రము'

ఈ శ్రీముఖ మాసపు "భారతి" సంచికలో నాలుగవపుటయందు శిరిపి ఆంజనేయులగారిచే రచింపబడిన "విద్యానగరచరిత్రము" విమర్శింపబడియున్నది. కృష్ణదేవరాయల నిధనకాలముగూర్చి యింకను నిశ్చితముకాలేదని యావిమర్శనయందు సూచించియున్నారు. ఈపుణ్యదివసమునుగూర్చినసందేహము ప్రభవ సం॥ ఆషాఢమందే తీరినది. కృష్ణదేవరాయలు శాలివాహనశకము తారణ సం॥ జ్యేష్ఠశుద్ధ షష్ఠి పరమపదించినట్లు మా పెనుగొండతాలూకు రొద్దమందు దొరికిన తామ్రశాసనమువలన స్పష్టమైనది. ఈతామ్రశాసనము ప్రభవ సం॥ ఆషాఢమాసపు సంచిక ౯౫వ పుటయందు చిత్రింపబడియున్నది. రాయల నిర్యాణదినము శాసించియుండు అందలి పద్యము మరియొకసారి ఈక్రింద వ్రాయుచున్నాను:

"శా. ఆరయ శాలివాహనశకంబులు మర్వి యుగాబ్ధి
మత్యశుల్, తారణవత్సరంబున విదాఘదినంబున
జ్యేష్ఠశుద్ధషష్ఠి రవివాసరంబున నృసింహుని కృష్ణుఁడు
చేరె న్స్వర్గమ్."

ఈ పద్యమునుబట్టి చూచినప్పుడు శ్రీరాయలు శాలివాహనశక తారణ సం॥ జ్యేష్ఠ శుద్ధ షష్ఠి దినమును నకు సరియైన ౧౫౨౯ సం॥ సుమారు జూన్, జూలై నెలగా నుండవచ్చునని, నిర్ణయింపదగును.

కీ॥ శే. స్వామి కన్నుపిళ్ళెగారి "ఎఫిమెరిస్" ("Ephimeris") పంచాంగమును శోధించిన యీపుణ్యదినము యథార్థమని తెల్పుటకు కష్టమైయుండదు.

[టి. శివశంకరం]

వినోదశిల్పము—సోఫా, కుర్చీ

కొ. నరసింహాచారిగారు



సోఫా

→: సూచిక :←

1 - - - - - - ఆధారరేఖలు.

2 —·—·—·— సగములోతునకు కోయవలసిన భాగము.

3 ——— అడుగంట కోయవలసిన భాగము.

4 ▨ కోసి తీసివేయవలసిన భాగము.



కుర్చీ

ఎనిమిదంగుళముల పొడవును, వంతేవెడల్పును గల యొకపలుచని చదరపు అట్టను తీసికొనవలసినది. దాని యొక్కొక్క ప్రక్కను నాలుగు సమభాగములుగా జేసి అడ్డముగను, నిలువుగను గీతలుచేసిన యెడల పదునారు చిన్న చదరములు, రేక, గళ్లు ఏర్పడును. (చిత్రము ౧.) పైవరుసయందుగల నాలుగు చదరములను వదలి రెండవ వరుసలో చిత్రమునందు చూపిన రీతిని వంపుగీతను గీయవలసినది, రెండవ వరుసయందలి నడిమి రెండు చదరములను సోఫాకు వీపుగా ఏర్పడును. వీపునకును కుడియెడమలలోని చదరములు చేతులగును. తర్వాత సూచికయందలి 4 వలె గుర్తించియుండు భాగమును కోసి తీసివేయవలసినది. అట్టుకు అడుగు అంచునుండు అర్ధవలయము అందమునకై యేర్పడినది కాబట్టి దానిని

కోసితీసివేసినను లేకున్నను లోపములేదు. కూర్చికయందలి ౪ వరి నుండు రేఖలవెంబడి అడుగంట కోయవలెను. తర్వాత చిత్రమునందు ము, ము, ము, అని గుర్తించియుండు గొలుసు రేఖలవెంబడి అట్ట, పైప్రక్కన సగములోతునకు కోతవేయవలెను. అవగా తునకలుగా విడిరాకుండ సగము అతుకుకొనియుండునట్లు కోయవలెను.

వె, వె, వె, అని గుర్తించియుండు రేఖలవెంబడి అట్ట వెనుక భాగమున సగములోతునకు కోతవేయవలెను. వెనుక భాగమున పదునాఱు చదరములు గుర్తింపబడనందున పైభాగమునందలి రేఖలకు సరిగా వెనుకగూడ రేఖలను వేసికొని పైరీతిగ కోయవలెను. తర్వాత వీపునకును పీటకును మధ్యరేఖవెంబడి అట్టను ముందునకును, పీటకు క్రిందనుండు రేఖవెంబడి అట్టను వెనుకకును వంచవలెను. (చిత్రము ౨.) క, క, అను భాగములను వెనుకకు వంచి వాటిని కప్పునట్లు ప, ప అను భాగములను ముందునకు వంచవలెను. (చిత్రము ౨.) కుడి ఎడమలందు క, ప భాగములను చేర్చి అతికించిగాని చిన్నకుట్టును వేసిగాని గట్టిపఱచవలెను.

సోఫాను కాగితముతో చేయవలెనన్న రేఖలు గీయనక్కరలేదు. ఒక సమచదరపు కాగితమును మొదట సగమునకును తర్వాత ఆసగములను మరల సగమునకును మడువవలెను. పిమ్మట మడతలను విప్పి అడ్డముగా నదే రీతిని మడిచి విప్పిన ఎడల పదునాఱు చిన్న చదరముల గుర్తు యేర్పడును. పిమ్మట చేయవలసినదంతయు అట్టలో చేసినరీతిగనే యుండును. కాగితములో చేయునపుడు సగములోతుకోతలుండజాలవు. వాటికి బదులుగా కాగితములను మడిచి వంచవచ్చును. (కుర్చీ చిత్రము ౪.)

సోఫాను చేసినరీతిని మొక్కయట్టనుగాని కాగితమునుగాని పదునాఱు చదరములుగా భాగించుకొని పైవరుసనుగల నాలుగు చదరములను తీసివేసి కుడిరెట్టగాని, ఎడమరెట్టగాని గల మూడు చదరములనుగూడ తీసివేయవలెను. (చిత్రము ౩). ఇంక తొమ్మిది చదరములుమాత్రము మిగులును. అందు నడిమి చదరము కుర్చీకి పీటయగును. సోఫాలో పీటకు రెండుచదరములును, కుర్చీకి ఒక చదరమును నుండుటయే వీటి రెంటికిని గల భేదము. తక్కిన విషయములందు రెంటిని ఒకే విధముగా చేయబడుచున్నవి.

(శ్రీ. శే.) వేదము వేంకటరాయశాస్త్రిగారు

మహోపాధ్యాయ, కళాప్రపూర్ణ

గురుస్మృతి

త్రైన కీవు కడుఁ గూర్తు వని పొంగు నాత్రేయి కడుపునఁ జీఱనియుడుకు వెట్టి,
తనకొంచి నీవు గూర్చిన కింకిణుల్ మ్రోఁగ, నుప్పొంగు శారదయుబ్బు సణఁచి,
పోటిమై నిన్నోము బోటుల యాంధ్రి యాంగ్లేయి ద్రావిడి దైవి లీలఁ జెఱచి,
తన కేడుగడ యీవె యని నమ్ముకొనిన సత్కవిత నిరాధారగా నొనర్చి,
నేత్రమఖమని దీక్షమై నీవు ప్రోవ-నెగడు నాటకకళ పేర్మి నీటఁ గలిపి,
సరసత, మనీష, దయ, నీతి, చాయ మాయ-మాయమైతివె; వేంకటరాయశాస్త్రి!

నీసుధామధురంపు నెఱివాక్కులను గ్రోలు నోట నీస్మృతిఁ బల్క మాట రాదు;
భారతీ దేవతాపరరూపు నినుఁ గొల్చు కనులు నీస్మృతిఁ గాంచఁ గానఁబడవు;
ప్రత్యహంబును నీదుభవ్యమూర్తికి మ్రొక్కుకరము నీస్మృతి వ్రాయఁ గరము వడఁకు;
నీ కవనోపవనీవాటికలఁ జొక్కు మనము నీస్మృతి నెంచ మ్రానుపడును;
నీవరప్రసాదమున జనించి మించు-బుద్ధి సంస్కారమె యిపు డుస్మాలవహా వి
ధంబుదోఁచెడి;నిఁకనిన్నుఁదలఁప,గొలువఁ-గాంచ,నుతియింపగురువర్య,కనుదునెట్లు

తిక్కన యెత్తిన సోమన - యక్కవిరా జేఁగ, నలము నాడీనతయే
నెక్కొనె సింహాపురీనతి-కిక్కరణిని గవివతంస మీవ వరుగుటచేఁ.

వ్యాకృతి సాహితీవార్ధిఁ గుంభజులీల నాపోశనముఁ గొన్న యరిదిమేధ,
నైషధాముక్తాది నవపయోంబుధిఁ ద్రచ్చి యమృతంబుఁ బంచు మహామనీష,
ప్రతిపక్షకోటి హోరాహోరి నొంటిమై సాధించి యోర్చిన సాహసంబు,
ఏకపుత్త్రుఁ డకాలమృతివాతఁ బడిన యత్తఱిని భారము సెప్పు ధైర్య మహిమ,
ఛాత్రకోటి ప్రచారంబు సాఁగ, నాటకములు వ్రాసి యాడించిన కార్యదీక్ష,
నైన్య మెన్నఁ దేఱుంగని దైవభక్తి-కావలేవయ్యో నకట! నీ గాలునుండి.

కృతి శరజ్జ్యోత్స్న గోపాలకృష్ణుఁ దనిపి-రామలింగేశుఁ డౌదల రమణ మీఱఁ
దాల్పఁ, గల్పపువిరి సౌరుఁ దాల్చి, తొంటి-లాగుఁ దప్పితె యిప్డు కళాప్రపూర్ణ!

నవరస కేళి సీమ యగునాటకరంగమునందు, సంస్కృతాం
ధ్ర వివిధశ్రవ్య దృశ్యకృతి రాజములన్, నవమల్లినాథుఁడ
ప్రవిమలకీర్తి హేతువులు భవ్యవిమర్శనలందు, శిష్యులో
క వినుతగోష్ఠి, నూఱటను గందు, నటన్ గని నీదుఛాయ నేన్.

గుఱ్ఱం వేంకట సుబ్బరామయ్య, యం. ఏ.

* * * * * * * *

నిర్యాణము

ఉ. ద్వారక దేశమంతయును వంత మునుంగఁ గలాప్రపూర్ణము
ద్భ్యోరు పదాంకయుక్తుఁ డభియుక్తుఁడు వేంకటరాయశాస్త్రి తాఁ
జేరె దినంబు శుక్ల సమ, జ్యేష్ఠ సితంబున ద్వాదశీనమే
తార దినాది, వత్సరము లాదట డెబ్బదినైదు నిండఁగాన్.

* * * * * * *

అయ్యో! యెంతటియన్యాయ్యమయ్యె-నాంధ్రవిమల విద్వాంసులకు నెల్లఁ బెద్దవాఁడు
రాజమాన్యుండు, వేంకటరాయ శాస్త్రి-తనువుఁ జాలించె నాప్తబృందంబు కుంద.

చిరవియోగక్లేశభరము తీఱఁగ, నెదు రరుదెంచి, తండ్రి ని న్నాదరింప
'స్వఃపురికిని వెంటఁబడె సీతఁ' డంచుఁ బ్రసన్నరాఘవకర్త జడిసి, చూడ
తమతోడి పండిత తండంబుతో లేచి కవియును, గురువు స్వాగతముఁ బలుక
పండితాదరణమ్ము పాటించి, చయ్యన నాకేశుఁ డర్ఘ్యాన నమ్మొసంగఁ
గుదురుకొంటివె, వేల్పుల కొలువులోన?-మహితగుణగణ్య! మాఱటమల్లినాథ!
అప్రతిమకీర్తి కలిత! కళాప్రపూర్ణ!-ప్రౌఢచారిత్ర! సర్వతంత్ర స్వతంత్ర!

సంతరించితి వాంధ్రసంస్కృత ద్రావిడ భాషాపాండిత్య ముజ్జ్వలముగ,
విరచించితివి చారుతరకల్పనాచమత్కృతు లొప్పఁగ స్వతంత్రకృతులు కొన్ని
తెనిఁగించితివి కష్టమునకోర్చి భా,చా,లు చెడకుండఁ గొన్ని సంస్కృతపుఁగృతులు
వివరించితి వభేద్య విషయసంఘటితమ్ములగు ప్రౌఢకావ్య గూఢార్థములను

కలముఁగొన్నదిసుత, తుదిగడియదాఁక-జీవితంబెల్ల, శారదాసేవకొఱకె
ధారవోసితి, సాటియెవ్వారు నీకు-ప్రాజ్ఞనుతకీర్తి! వేంకటరాయశాస్త్రి.

వితతమతులగు సుకవిపండితులనడుమ- నిన్నుఁ బూజింప, సమకట్టియున్న శిష్య
వరులయత్నమ్ము సర్వమ్ము వమ్ముగాఁగ, తరలిపోయితి వెంత నిర్దయుఁడవయ్య!

పాండిత్యంబున కేమి, సారకవితావ్యాపార సందర్భవాక్
శౌండీర్యంబున కేమిగాని, రసభాస్వత్కావ్య భావార్థపుం
బండారమ్మును విప్పి నీకరణిఁ జెప్పంజాలు, ధీశాలి, యొ
క్కండున్ లేఁడుగదయ్య, మాకు నిఁక వేంకట్రాయవిద్వన్మణీ!

నీ సరసవాక్కు, నీయుపన్యాసశక్తి-నీచమత్కృతి నీతోన నిష్క్రమించెఁ
బృథివి నొక్కనినైన, నీపేరు నిలుపఁ-గల కలాధికు నిలుపకే కదలి తకట.

కడముట్ట శారదకాంచిక సాగసెల్ల చివరకు నాలుగజ్జియలతోన,
సముచితవివరణ సామగ్రి నెనయక కొఱవడిపోయె శాకుంతలంబు
ఎంతెంతొ కాంక్ష నిరీక్షించు మిత్రుల కందకపోయె గీతార్థవివృతి
కాదంబరి రసంబుఁ గనఁగల్గునంచు, నోరూరువారల కోర్కె లాఱిపోయె
నీవు త్రిదశాలయంబున కేఁగుటతోన-నెవ్వరిఁక నీ కృతులు నిర్వహించువారు ?
తెలుఁగుబాసకుఁ గొదువలు తీర్చువారు?-నిపుణమతి నిన్ను మఱిపింప నేర్చువారు?

ఎంతటివెఱ్ఱి! నీస్మృతికి నేఁడ్చెదరంట భవజ్జనం బహో
సంతతిఁగాంచి, సత్కృతులు సల్పి, బహూకృతులంది, పెద్దకొం
డంత ప్రతిష్ఠనాఁచికొని, యారవితారక కీర్తికాయ మి
ట్లెంతయు, మర్త్యముల్ పొగడ, నెన్నదియేండ్లకు నీవు కైకొనన్.

కవికులంబయి తావక గ్రంథపటలి, యవని నెందాఁకవర్తిల్లు, నంత దనుక
భావుకాఖండ దివ్యవైభవముతోడ- స్వర్గసుఖములు తనివోవఁ బడయు మయ్య!

దీపాల పిచ్చయ్య శాస్త్రి

(శ్రీ. శే.) వేదము వేంకటరాయశాస్త్రిగారు

మహోపాధ్యాయ, కళాప్రపూర్ణ

ప్రపంచమున నప్పుడప్పుడు మహానుభావులవతరించుచుందురు. వారు తమ జీవితమునంతయు మానవాభ్యుదయమునకై వినియోగించి కీర్తిమూర్తినిదాల్చి చిరంజీవులయి వెలయుచుందురు. అట్టివారియుగము క్రుంగినను నూతన రూపమున నది కాలముతో పాటు పొంగుచుండును ప్రాచీన చరిత్రములు చాటుచున్నవి.

కళాప్రపూర్ణుడట్టి మహానుభావులలో నొకడు. తనజన్మముచే నాంధ్రావనిని ధన్యను జేసినాడు. తన యఖండపాండిత్యముచే నాంధ్రవాణిని వికసింపజేసినాడు. తనప్రతిభావిశేషముచే నాంధ్రులను నూత్నభావామృతమును గ్రోలి యానందింపజేసినాడు. ఈ మహానుభావుడు ప్రమాదీచనామ సంవత్సర మార్గశీర్ష బహుళ ౬ (౧౨-౧౨-౧౮౫౩) బుధవారము నాడు జన్మించి తనజీవితమునంతయు నాంధ్ర గీర్వాణసాహిత్యములనుద్ధరించుటయందు గడపి శుక్లసంవత్సరజ్యేష్ఠశుద్ధ ౧౧ (౧౮-౬-౨౯) మంగళవారమునా డుదయమున నస్తమించినాడు. ఈకళాప్రపూర్ణుని అస్తమయ మాంధ్రలోకమును శోకాంధకారమున ముంచినది. విధినియమ మవిలంఘ్యమే కాని, యిందువలన నాంధ్రలోకమునకు తీరనికొరత వాటిల్లినది. ఆంధ్రులలో నేడును మంచి పండితు లున్నారు. కాని కళాప్రపూర్ణునిస్థానము నలంకరింపదగిన సర్వంకషసాహితీమండితులు మాత్రము కానరాలేదనుట సాహసముకాజాలదు. ఈమహోపాధ్యాయుడు రచియించి యాంధ్రలోకమునకు ప్రసాదించిన యమూల్యసంస్కృతాంధ్రగ్రంథములే ఇందుకు గొప్పనిదర్శనములు. కృష్ణాపత్రిక

"కవి, వ్యాఖ్యాత, ఉపాధ్యాయుడు:—ఈమూడురూపాలు వేంకట్రాయశాస్త్రిగారిలో సమానంగా ప్రకాశించినవి. ఈత్రైక్యము అపూర్వము కావచ్చును గాని అందు వైపరీత్యమేమీ లేదు. కవి తనరసానుభవాన్ని స్వకీయ రచనలతో వెల్లడిపరుస్తాడు. వ్యాఖ్యాత పరుల రచనలలోని రసమర్మములను వెల్లడిపరుస్తాడు. ఉపాధ్యాయుడు విద్యార్థులలో రసగ్రహణశక్తి నుద్దీపన చేస్తాడు. ఈమూడింటిలో ఉపాధులు వేరుకాని, అంతర్యము మాత్రము ఒక్కటే. తనలో భావనిమగ్నత యుంటే, స్వతంత్రంగా రూపకల్పన చేయగలడు. ఇతరుల భావపరిశీలను గమనిపెట్టగలడు. శిష్యులలో భావాన్ని ఉద్దీపన చేయగలడు. వేంకట్రాయశాస్త్రి యీమూటిని సాధించి ధన్యుడైనాడు."

అనినది. ఇది కళాప్రపూర్ణుని యథార్థ స్వరూపము. పెక్కేల! సంస్కృతాంధ్రాంగ్ల వాఙ్మయములయందు పరినిష్ఠితమైన వీరిపాండిత్యము సర్వథా యాంధ్రులయభ్యుదయమునకే యైనది. ఇట్టి సారస్వతారాధకుని సంపూర్ణ జీవితచారిత్ర ముత్పన్నము కావలసి యున్నది. కళాప్రపూర్ణుని జీవితవిశేషముల యొక్క పరిజ్ఞానముగల సమర్థు లిందుకుపూనుకొనవలెను.

ఈసాహిత్యచక్రవర్తిజీవితము తుదినాళ్లు పెక్కుకష్టములకులోనయినవి. ఏకైకపుత్రుండు నలుగురు చిన్నిపిసుగులనువిడిచి మృతుడయి నాడు; కన్నులు కానరాకపోయినవి; ఆయు తియు తప్పినది; విచారము పైకొనినది; ఆరో గ్యము చెడినది; తుదకు మృత్యువున కివియ న్నియు సాధనములైనవి కళాప్రపూర్ణుని మ్రింగి వేయుటకు. సాధ్వీమణియగు వీరి ధర్మపత్ని వృద్ధురాలు. పతివియోగముచే శోక మూర్తియై దయనీయమయినస్థితియందున్నది.

మహోపాధ్యాయుడు స్వాతంత్ర్య ప్రియుడు. ధనార్జనమునకై నెవరినేని నాశ్ర యించినవాడుకాడు. కాన కుటుంబమున కిపుడు జీవనోపాయము మృగ్యమైనది. హీనస్థితియం దున్నమహోపాధ్యాయునికుటుంబమునుపోషిం చుభారము ఆయనసారస్వతసంపదవలనమహో పకారమును బడిసిన ఆంధ్రలోకముపై గలదు. కేవలము నాత్మశాంతి ప్రార్థనములు సలుపుట చేతను, సానుభూతిసందేశముల నాకుటుంబ మున కందజేయుటచేతను లాభములేదు. ఈ విషయమున 'నీమండలమువారేమిచేయుదురో ఆమండలమువారేమిచేయుదురో' అని వంతులు వేసికొనుటయు నుచితముగాదు. ఏమండలము వారుగాని తమ సర్వశక్తులను ఈమహోపా ధ్యాయుని కుటుంబపోషణమునకయి వినియో గించుటుచితము.

"మేము పదివేలరూప్యముల ప్రోగుచేసి అదుమా వమున నున్న శాస్త్రిలవారి గృహమును విడుదలచేసి తిమి. అదస్తావేజు నావద్ద యున్నది. వేసవివేగము కొంత తగ్గినపిదప, ఇంక కొంతచేర్చి శ్రీశాస్త్రిలవారిని నెల్లూరికిరప్పించి మహాకవిపూజగా సమర్పింపదలచు కొని యున్నందున, ఇంతలోనే దైవము చిన్నచూపు చూచెను. ఇట్టి ప్రతిభావంతులు మరియొకరు పుట్టుట ఎన్ని పురుషాంతరములకో కదా!"

అని తమ హృదయసంతాపమును వెలి పుచ్చిన నెల్లూరుమండలమువారును, రెడ్డికుల జులును, మహోపాధ్యాయుని ప్రియశిష్యులును నగు శ్రీయుతులు గునుపాటి యేనాదిరెడ్డిగారు తాము సమర్పింపదలచిన కానుకను మహోపా ధ్యాయుని కుటుంబమునకు సమర్పించి కృతా ర్థులగుదురని గట్టిగా విశ్వసింపదగును. మఱియు శాస్త్రిలుగారు రచియించిన యముద్రితగ్రంథ ముల నన్నిటిని సేకరించి ముద్రించుటకు శాస్త్రిలుగారికి గల ఋణములను దీరిచి వారి సర్వవ్యవహారములను విచారించుకొనుచుండ రెడ్డిసంసంఘము నిశ్చయించినదనియు, ఆసంఘ మునకు శ్రీయేనాదిరెడ్డిగారే కార్యదర్శుల నియు, శాస్త్రిలుగారి ముద్రితాముద్రిత గ్రంథ ములనుగలవారి శిష్యులు, మిత్రులునున్నగు వారు వానిని రెడ్డిగారికందజేయవలయు ననియు, శాస్త్రిగారి ప్రియశిష్యులలో నొకరగు శ్రీమాన్ నేలటూరి రామదాసుగారు (యం. ఏ.) ప్రకటించినారు. రెడ్డిసంఘముయొక్క యీనిశ్చయ మెంతయు శ్లాఘింపదగినది.

ఇంతియకాక శాస్త్రిలుగారి జ్ఞాపకా ర్థము శాశ్వతచిహ్నము నొకదాని నాంధ్రదేశ మున నెల కొల్పుటావశ్యకము. ఈవిషయమున

గూర్చి కృష్ణాపత్రిక

"శాస్త్రిగారు తమధర్మాన్ని తాము నిర్వహించారు. కృతులు రచించి శాశ్వత కీర్తి నార్జించుకొని నారు. సోదరదేశీయులం వీరియెడల ఋణముదీర్చుకొన వలసిన బాధ్యత మాత్రం మిగిలియున్నది. ఎట్లా తీర్చుకొనేది? శ్మశాన వైరాగ్యంలో రెండు అశ్రుబిందువులు రాల్చటతో తీరుతుందా? లేక వీరికేమైనా శాశ్వతంగా నిలచే జ్ఞాపకచిహ్నం నిలుపడానికి కోరిక కలుగుతున్నదా? అట్టికోరికే కలిగితే, దానికొకరూపం రాకపోదు. దేశంలో ఇప్పుడు పూర్వముకంటె సంస్కృత సాహిత్యం మీద ఎక్కువ అభిరుచి కలుగుతున్నది. చాలచోట్ల సంస్కృత విద్యాలయాలు వెలుస్తున్నాయి. యూనివర్సిటీలవారు పండితపరీక్షలను స్థాపించి సంస్కృతవిద్యావ్యాప్తికి తోడ్పడ నారంభించినారు. ఆంధ్ర యూనివర్సిటీకి నేటికి స్థావరము చిక్కి విద్యాపీఠములను స్థాపింప బోవుచున్నది. ఇట్టితరుణములో దేశమునందలి సంస్కృత విద్యాలయాల కన్నిటికి మకుటాయమానంగా వేంకట్రాయశాస్త్రిగారి పేరున సంస్కృత విద్యాపీఠ మొకదానిని ఆంధ్రయూనివర్సిటీ ప్రతిష్ఠిస్తే ఎంతగౌరవంగా ఉంటుందో, ఆంధ్రమహాజను లాలోచింతురు గాక!"

అనిసూచించినది. అదియెంతయునొప్పియున్నది. ఆ సూచన నాంధ్రవిశ్వవిద్యాలయము మన్నించి కళాప్రపూర్ణునికీర్తి చిరప్రతిష్ఠమగు నట్లొనర్చినచో నాత్మగౌరవమును పెంపొందించుకొనినదగును. ఇందుల కాంధ్ర మహాజనులును పనిపూనితగినసాహాయ్యమును జేయుదురుగాక!

కీ. శే. మద్దిపట్ల వేంకటరమణయ్యకవి

ఆంధ్ర శేషగిరిరావుగారు, బి. ఏ.

భారతి పత్రికామతల్లి మూలమున లోకమునకు ఎఱుకపడిన కవికుమారులలో మిత్రుఁడు మద్దిపట్ల వేంకటరమణయ్య యొకఁడు. అయితే ఇప్పుడా తఁడు లోకమును వీడినాఁడు. దివంగతుఁడైన ఆసారస్వతార్చకుని గూర్చి ఒకటిరెండు వాక్యములు అతనిరచనములకు దివ్యప్రచారమిచ్చిన 'భారతి' యందే వ్రాయుట సముచితమని అట్లు చేయుచున్నాను.

వేంకటరమణయ్యకవి ఆంధ్రకవితకు ఆటపట్టగు గోదావరిమండలమున మొగలితుఱ్ఱుఅను గ్రామము నందు ౧౮౭౭-వ సంవత్సరమున జన్మించెను. తొలుతా గ్రామమునను నరసాపురమున వైలరు హైస్కూలులో చదివి ౧౮౯౪-వ సంవత్సరమున స్కూలుఫైనలు పరీక్షయందుఁ గృతార్థుఁడయ్యెను. అప్పటికే అతనికిఁ దోడి వారికంటె అధికమైన స్వభాషాజ్ఞానమును, కవితారచనమునందు నొక్కింతవ్యాసంగమును ఉండెను.

రాజమహేంద్రవరములోని గవర్నమెంటు ఆర్ట్సు కాలేజిలో ౧౮౯౬-వ సంవత్సరమున శ్రీయుత వడ్డాది సుబ్బారాయుఁడుగారు ఆంధ్రపండితులుగా నియమితులైరి. ఆసంవత్సరమునసే నరసాపురము వీడి వేంకటరమణయ్యకవి రాజమహేంద్రి కళాశాలలో ఇంటరు మీడియటు క్లాసులోఁ జేరెను. కంచుమ్రోఁతను గ్రించుపఱచు శ్రుతిమధురమగు కంఠధ్వని—అర్థానుసంధానముగ నుండు పద్యపఠనక్రమము—వడ్డాది సుబ్బారాయుఁడుగారు పాఠము చెప్పుచుండగ ప్రిన్సిపాలు కూర్చొనెడి తెలుఁగు తెలియని విజాతీయుఁడు గూడ సమ్మోహితుఁడై కార్యములను మఱచి వరండాలో నిలిచి వినుచుండువాఁడు. అట్టితో 'తెలుఁగుతెలివి' దానియందు రుచిగలిగియున్న వేంకటరమణయ్య 'వసురాయ' కవిగారి పాదాంకములవెంటఁ గూర్చుండి ఆంధ్రసారస్వతోద్యానవనములో వికసించిన కావ్యపుష్పసౌరభము

నాస్వాదించిన మధుపములలో వింత లేమియును లేదు. అతని హృదయక్షేత్రమును సమ్మృష్టము చేసి అం దిమిడియున్న కవితాబీజములను తనలో ధామృతవర్షమున మొలకెత్తునట్లు చేసినకీర్తి 'వసురాయ' కవిగారిది.

మొదటినుంచియు వేంకటరమణయ్య ఆరోగ్యవ ద్దేహుఁడు కాఁడు. సర్వదా ఏదో ఒకరోగముతో తూలుచుండు వాఁడు అనుటచే అతని కళాశాలావిద్య బాగుగా ప్రాఁకుపట్టినది కాదు. అతఁడు బియ్యే రెండ వతరగతిలోనికి వచ్చునప్పటికి దేశమంతయు అసహాయోద్య మముతోఁ గల్లోలమగుచుండెను. కళాశాలల బహిష్కా రణము కొనలు సాగినది. దేశాభిమాన పూరితుఁడగు వేంకటరమణయ్య దేశమాతపిలుపు నాలించి వెంటనే కళాశాలను వీడి హూణవిద్యకు స్వస్తిచెప్పెను. ముందు చేయవలసినదేమి? మహాత్ములవారి ఆ దేశానుసారము కళాశాలలను విడిచివచ్చిన విద్యార్థులు ఉద్యమ ప్రచా రకులుగనో, నిర్మాణకార్యక్రమ నిర్వాహకులుగనో దేశమున సంచారము చేయఁదొడగిరి. వేంకటరమణయ్య వాచాలతయందు ఉత్కృష్టుండు కాఁడు; అనుటచే నాతఁడు ఉపన్యాసకుఁడై ఉద్యమప్రచారము చేయలే కపోయెను. అతఁడు జనులను కూడఁ గట్టుకొని వారిని ఏకకార్య ప్రవృత్తులుగఁ జేయఁజాలిన ప్రజ్ఞాశాలియుఁ గాఁడు; అనుటచే నాతఁడు ప్రయోజకుఁడై నిర్మాణకా ర్యక్రమ నిర్వహణమును చేయఁ లేకపోయెను. ఇంతకును అతఁడు ఆరోగ్యవద్దేహుఁడు కూడఁ గాఁడు. అనుటచేఁ నాతఁడు సత్రివృభోజనము, మితమునిద్ర, చేయుచు దేశ సంచారమొనర్చి యేరీతినైనను ఉద్యమమునకు సాయప డలేకపోయెను.

ఇఁక నా దేశాభిమాని చేయఁగల కార్యమేమి? కార్యదక్షుఁడు కాకపోయినను కవితాత్మగలవాఁడు. కావున నాతఁడు దేశవిషయమున నీశ్వరప్రార్థనము చేసినాఁడు. చూడుఁడు :—

చ. అలయక విన్నవించినను
    నాంగలరాజులచే ననాదృతిఁ
  బడయుటఁ జేసి భారత జ
    నమ్ములు కాంచెడు కష్టజాలముం
  దెలిపెద నీకు నీకయినఁ
    దీర్చెదవేమొ యటంచుఁ జక్రవ
  ర్తులకును జక్రవర్తి! దయ
    తో వినవే కడుముట్ట నీశ్వరా!

"భారతమాతృవిలాపము" (గ్రంథము ౨వ సం॥ఉగాదిసంచిక)

దేశస్థితిని వెలువరించు నిట్టి ప్రబోధికలను గాన ము చేయుచు నాతఁ డెంతకాలము వెళ్ళఁబుచ్చఁగలఁడు! కాలముయొక్క విలువయెఱింగిన ఆయువిజ్ఞుఁడు గోష్ఠి గిల్లికొనుచు నిర్వ్యాపారిగ నుండుటకుఁ గంటగిల్లెను. కావున హిందీభాషాభ్యసనమునకు దొరకొనెను. దేశ మాతపిలుపు నాలించి ఆంగ్లపాఠశాలను వీడి బయటికి వచ్చి అప్పటికే హిందీభాషలో సుప్రవేశమును సంపా దించియున్న సునిశితబుద్ధి ఖండవల్లి రాజశేఖరశర్మ వీరికి ఒజ్జ. అయినను మాతృభాషాభిమాని యగు వేంకట రమణయ్య మనస్సునకు హిందీయందు లాంపట్యము కుదు రలేదు. కావుట నది యచిరకాలముననే కొనసాగకపోయినది.

అందుమీఁద నాతఁడు ఆంధ్రభాషాభ్యాసంగ ములో నిమగ్నుఁడైనాఁడు. సారస్వతోపాసకుఁడగు చాగంటి విశ్వపతిశాస్త్రి సబ్రహ్మచారి; వసురాయకవి సార్వభౌముఁడు దేశికుఁడు; ప్రౌఢప్రబంధరాజమగు పాండురంగమాహాత్మ్యము అధ్యయన గ్రంథము. అది అతనికి వెన్నంటి వచ్చినవిద్యయే. కాని పారతంత్ర్య కరమైన దేశము విషయమై ఆందోళితమగుచున్న అతని హృదయమునకు ఆవిద్య శాంతిని చేకూర్పలేకపోయినది.

హృదయమునందు ఉరుకాడుచున్న నిర్వేదము నపనయింప అతఁడు ఆత్మదేశ చరిత్రావలోకనమున నిష్ఠుఁడైనాఁడు. ఉద్యమ ప్రచారమునకు వలయుశక్తి, నిర్మాణకార్యక్రమ నిర్వహణమునకు వలయు ప్రజ్ఞ, హిం దీభాష నభ్యసించుటకు వలయుదీక్ష, అతనికి ప్రసాదింప లేకపోయిన అతని దేశాభిమానవ్యగ్రహృదయము హిందూ దేశచరిత్రగ్రంథావలోకనమునం దాతనికి తృప్తినొల్లని తృష్ణ కల్గించినది. చేతికిలభించిన చారిత్రకగ్రంథములనెల్ల నాతఁడు వ్యగ్రోత్సాహముతోఁ బఠింపుచుండెను.

ఆంధ్రదేశ గ్రంథాలయములందు రాజమహేంద్ర వరములోని గౌతమీగ్రంథాలయము హీరమణి. దానికి

వేంకటరమణయ్య కార్యదర్శిగనో పాలకుఁడుగనో ఉండెడివాఁడు. పుస్తకపఠన వ్యసనాయియగు నాతనికి ఆకారణమున గ్రంథసంపాదనము సుకరమైనది. గ్రంథాలయముతో నాతనికిగల సంబంధము తద్గ్రంథాలయ నిర్వాహకులలో నొకరగు నాళము కృష్ణారావుగారితోఁ బరిచయమును పెంచినది. ఆంగ్ల సారస్వతమందలి పద్యకథానకములను పుంఖానుపుంఖముగ అనువదించిన కృష్ణారావుగారు వేంకటరమణయ్యను అట్టిరచనములకుఁ బురికొల్పిరి.

కవితాత్మగల వేంకటరమణయ్య ఈ ప్రోత్సాహము నందుకొని కొన్ని గీతములను వ్రాసినాఁడు. కాని దేశస్వాతంత్ర్యము కొఱకుఁ గళాశాలవీడిన అతనికి పౌరభమువలనల్ల స్వాతంత్ర్యభావములకుఁ దావులేని అనువాదములకు నట్టిరచనములతోఁ దృప్తి కలుగలేదు. భారతస్వాతంత్ర్య యోధులగు శివాజీ, జస్వంతసింగు, పృథ్వీరాజు, ప్రతాపసింహుఁడు, మొదలగువారిని కీర్తింపవలెనని ఆ దేశాభిమానికిఁ దలంపు గలిగినది. ఫలముగా సింహగడము, ఝాన్సీప్రభువు, ఆరాధనము, శబ్దభేదనము, రసుకీకరణము, మొదలగు చారిత్రకములగు కథలు రసవత్స్వరూపమున నుదయము నొందినవి. సచ్చినదీక్ష పెంపున రచియించినవి. కావుననే వేంకటరమణయ్య కవిత వీనులకు అమృతమధురమై, అద్భుతోపమాకలితమై, 'నోరూరఁగ జవులుపుట్ట' నొప్పుచున్నది.

ఉద్యమప్రచారము చేయలేదన్న చింత, నిర్మాణ కార్యక్రమనిర్వహణము చేయలేదన్న చీకు భారతజాతీయ వీరుల యశోవైభవమును బునశ్చరణము చేయఁగల్గితినిగదా యనుసంతోషమున నాతఁడు పూర్తిగ మఱచిపోయెను.

వేంకటరమణయ్య కవితాగుణములను వివరించుట కిక్కడ తావుచాలదు. కావున ఒక్కసంగతి మాత్రము చెప్పి విరమించెదను. వేంకటరమణయ్య సుగ్రహణపారీణుఁడు. పాండురంగని ప్రబంధరాజమును ఈతఁడు కూలంకషముగఁ జదివినాఁడు; అయినను ఆతనిపద శిల్పమే కాని సమాసార్భటి నీతఁ డలవఱచుకొనలేదు. వసురాయకవికి ఈతఁడు నెయ్యంపు శిష్యుఁడు. అయినను వారి భావగాంభీర్యమే కాని అన్వయకాఠిన్యము నీతఁడు పట్టించుకొనలేదు. ఈవిషయములు వేంకటరమణయ్యకవి చారిత్రకములగు పద్యకథలను బఠించియుండిన భారతీపాఠకులకు అనుభవ పునరుక్తమే.

వేంకటరమణయ్యకవి గ్రంథాలయాభిమానము హెచ్చుఁదగినది. మూడుమాసముల క్రితము తనకు వ్యాధి యంకురించుటకును మహాభిమానముతో నతఁడు గౌతమీ గ్రంథాలయ కార్యనిర్వహణము గావించుచుండెను. ఆతనికి అంకురించినవ్యాధి కాలక్రమమున పాండుక్షయగా మాఱి ౨౧-౮-౩౭ ఆదివారమునాఁడు అపరాహ్ణము మూఁడుగంటలకు అతనిని ప్రమింగివైచి గర్భవతిగా నున్న యతనిభార్యను, నాలుగేండ్ల చిన్నికుమారుని దుఃఖసముద్రమునఁ బడఁద్రోసెను. ఆంధ్రకవితా ప్రపంచమునకుఁ దీరని లోటు కల్గించెను.

సహజముగా నాతనికిఁ గల కవితాభిరుచిని ఉద్దీపనకారియగు వసురాయ కవిగారి అవబోధము పెంచెను. కవితాప్రియుఁడగు నాళము కృష్ణారావుగారి ప్రోత్సాహము దానిని పోషించెను; హైందవచారిత్రక గ్రంథనిక్షేపక భూమియగు గౌతమీ గ్రంథాలయ సంబంధము దానిని నిలిపి తీగ సాగించెను; పవిత్రాంధ్ర మాసపత్రికా రాజమగు 'భారతి' దానిని ఆంధ్రవిశ్వమున కందించి ఉచితోపయోగవ్యాప్తి గల్గించెను.

మరణకాలమునాటికి వేంకటరమణయ్యకు మూఁడుపదులైనను నిండలేదు. ఆంధ్రసారస్వతసుందరి తపోవృక్షమున అరపండఁదగినకాయ అపరిపక్వస్థితియందే పగిలిపోయినది. అగుటచే వెక్కసమగు మన్యువేగమున పాటుందోటుగా నుప్పతిల్లుచున్న బాష్పధారలు దిగమ్రింగుటకుఁ గూడ నైతిగాకున్నది. కావుననే కదా లోకజ్ఞుఁడగు కవి యిట్లు గానము చేయుచున్నాఁడు.

"మృదులమునువల్లి పాదలియుఁ బొదలకుండఁ
దొగరుఁజిగురాకు తోఁచియుఁ దోఁపకుండఁ
దొడఁగుమను మొగ్గ తొడిగియుఁ దొడుగకుండఁ
సురుచిరసుమంబు విరిసియు విరియకుండఁ
బూఁపపిందియు పుట్టియుఁ బుట్టకుండ
మధురమధుమాసమున నె గ్రీష్మంబుదోఁపఁ
దాఁకు వడగాలి చేత నాతపము చేతఁ
గాలవశమున పసివాఁడి తూలుచుండఁ
కన్నుగలవారు హృదయంబుఁ గన్నవారు
కష్టసుఖముల భేదంబుఁ గన్నవారు
కడుపుఁరల్లగ బిడ్డలఁ గన్నవారు
కరుణవెదజల్లు చూపులఁ బరవఁజేసి
వేడిచిట్టూర్పు శోకమైన విడువకుండ
బండతనమున నూరక యుండఁగలరె?"

—వేంకట పార్వతీశ్వర కవులు.

భారతీయమహిళామండలి

సాంగ్లీ రాణీసాహెబ-శ్రీమతి సరస్వతీబాయి గారు

"శ్రీమతి 'సరస్వతీపట్వర్ధ' నను నామమును గల సాంగ్లీ రాణీసాహెబగారు ౧౮౮౧ సం. సెప్టంబరు ౩వ తేదినాడు జననమందెను. ఆమె అమరావతిలో ప్రవేశ పరీక్ష (Matriculation) వఱకును, బొంబాయిలో మధ్యమపరీక్ష (Intermediate)వఱకును చదువుకొనెను. ౧౯౧౦ సం. జూలై ౨౧వ తేదినాడు సాంగ్లీ మహారాజా గారిని వివాహమాడెను. అదిమొదలు రాణీసాహెబ యీసంస్థానము నందలి స్త్రీలయభివృద్ధికై పాటుపడ దొడగెను. సాంగ్లీ స్త్రీవిద్యాసంఘమున కధ్యక్షురాలుగ నుండి సాంగ్లీలో నున్న 'మహిళా విద్యాలయమును' చక్కగా సాగించెను. ఈమహిళావిద్యాలయమున బాలి కలకు మాత్రమేకాక యువతులకును వారిగృహముల యందు విద్యను పరిశ్రమలను నేర్పుటకు తగిన ఏర్పాటు లనురాణీసాహెబ కల్పించెను. ఈవిద్యాలయపర్యవేక్షణ మును స్వయముగ రాణీగారే కావించుచుందురు. స్త్రీలకు విద్యనేర్పుటకు స్త్రీలే సర్వధా తగుదురనుట కీమహిళా విద్యాలయము గొప్పనిదర్శమని యెన్నికగన్నది.

సాంగ్లీలో నిటీవల రెండుమూడేండ్లు జరిగిన శిశు, ఆరోగ్యప్రదర్శనముల యందు శ్రీమతి రాణీసాహెబ గారు అత్యుత్సాహముతో పనిచేసి, సంస్థాన స్త్రీల హృదయముల యందు పిల్లలయు, పిల్లల తల్లు లయు, నారోగ్యావశ్యకతను నాటుకొనజేసిరి. మఱియు నీమె సంస్థానమున నొక ప్రసవాలయమును మొన్న ఏప్రిలునెల ౨వ తేదినాడు నెలకొల్పినది. ఆప్రాంత ములయం దిట్టి ప్రసవాలయ మింకొకటి కాన్పింపదు. సంస్థానప్రజలకోరిక మేరకీప్రసవాలయము రాణీసాహెబ గారి పేర నెలసినది.

ఇంతేకాక శిశురక్షణాలయములను పెక్కిటిని, స్థాపించి పిల్లలకు మంచిపాలను, బట్టలను ఉచితముగా తానే యొసంగుచుండును. ఈనికార్యముల నన్నిటిని తానే స్వయముగ చూచుకొనును. సంస్థానమున నిటీవల నీమె పెక్కుసార్లు పారిశ్రామిక ప్రదర్శనములను జరి పించెను. రాణీసాహెబ కేవలము తమసంస్థానమునందలి స్త్రీల యభివృద్ధినిమాత్రమే చూచుకొనుటతో, యూర కుండలేదు. ౧౯౩౫ వ సంవత్సరమున, పూనా సేవా సదనసంఘమున కధ్యక్షురాలుగానుండిన శ్రీమతిరమా బాయిరానడేగారు కీర్తిశేషులు కాగా నాస్థానమున రాణీసాహెబ కుదురుకొని అపారమైన స్త్రీసంఘసేవను గావించి ప్రభుత్వము యొక్కయు, స్వదేశవిదేశీయుల యందలి పెద్దలయొక్కయు మెప్పును గాంచినది. మఱియు

నీమె స్త్రీవిద్యాలయములకు, స్త్రీసంఘాభివృద్ధి సంఘములకు పెక్కింటికి ధనసాహాయ్యమును గావించెను."

ఏరీ మన ఆంధ్రరాష్ట్రమున నిట్టి రాణులు! సంస్థానములకు కొఱతయా, వాని సంపదకు కొఱతయా; లేదు. కాని విద్య, సంఘాభిమానము స్వార్థత్యాగము కొఱత పడినవి. అవి లేకున్నపుడు కదా, ఈసాంగ్లీ రాణీ సాహెబగారివంటి రాణులు మన రాష్ట్రమునను గాన్పింప గలరు.

జనాబాయి రాక్డేసతిగారు

*జనాబాయిరాక్డేసతిగారు మహారాష్ట్రిలలో వెనుకబడిన జాతులకు సంబంధించిన సంస్కర్త్రి. ఇరువదియైదుసంవత్సరములనుంచి మంత్రసానిగానుండి తన సంపాదనలో ఎక్కువభాగము బీదవిద్యార్థికొరకు ఖర్చుపెట్టుచుండెను. ఇరవై సంవత్సరములనుంచి ఈమె మాండ్వికోలీవాడలో ఒక ప్రాథమికపాఠశాలను నిర్వహించుచుండెను. ఈపాఠశాల ప్రథమమున ఈమె తండ్రిగారగు మాధవరావు రఘోజీరాక్డే గారిచే ౬౦ సంవత్సరముల క్రితము స్థాపింపబడినది. ఆయనఅనంతరము ఈమెపెద్దన్నగారును, సోదరీమణియును జరుపుచు వచ్చిరి. వీరితదనంతరము ఈపాఠశాలాకార్యనిర్వహణభారమంతయును ఈమె వహించెను. ౫ సంవత్సరముల క్రితము ఈమె స్నేహితుల సహాయమున కొంతధనమును ప్రోగుచేసి ఈ పాఠశాలను మాండ్వీలో నూతనభవనమునందుంచి ఉచితముగా జరుపు వీర్పాటుమీద అధనమును బొంబాయి మునిసిపాలిటీవారి కిచ్చివేసెను. ఈ పాఠశాల ఇప్పుడు మాధవరావురాక్డే గారి పేరున వెలసియున్నది. ఈపాఠశాల పంచాశద్వార్షికోత్సవము (Diamond Jubilee) గత వత్సరమునందే జరుపబడెను.

పాఠశాల యాజమాన్యమును వదలుకొనినప్పటినుండియును ఈమె తనసోదరీమణియును అహల్యాబాయి పేర ఒక ప్రసవాలయమును స్థాపించి దాని ఖర్చుల నన్నిటిని ఆమె స్వయముగ భరించుచుండెను. ఇంకను నీమె నాల్గు సంవత్సరములనుండి ఒక ఉచిత పఠనాలయమును స్థాపించి స్వయముగా జరుపుచున్నది.

ఈమె చేయుచున్న ప్రజోపయోగమైన కార్యములను గమనించి ప్రభుత్వమువారు, ఈమెకు రెండవ తరగతి కైజరీహిందీపతకము నిచ్చి గౌరవించిరి."

ఆంధ్రదేశముకూడ సంఘసేవాపరాయణలగు నిట్టిస్త్రీలను ప్రసవింపవలెను.

శ్రీమతి రాధాకృష్ణమ్మ గారు

నెల్లూరుజిల్లా బోర్డు విద్యా సంఘసభ్యురాలుగా నియమింపబడినది.

శ్రీమతి పద్మాబాయి
సంజీవరావు బెనిగలుగారు బి. ఎ.
కాశీలో స్త్రీశిక్షాశాల ప్రధానోపాధ్యాయిని. మంగుళూరు జన్మస్థానము. ఈవిద్యాసేవను మెచ్చి ప్రభుత్వమువారు కైజరి హింద్ పతకము బహుమతిగ నొసంగిరి.

శ్రీమతి కె. పార్వతి అమ్మగారు
(కంగనూరు నివాసి. బి. ఏ. తరగతియందు కెమిస్ట్రీ) మొదటితరగతియందు ఉత్తీర్ణురాలయ్యెను. ఉన్నతవిద్యకై ఇంగ్లాండునకు పోవుచున్నది.

శ్రీమతి ఇంద్రాణి బాలసుబ్రహ్మణ్యంగారు
ఈమె బరంపురము మునిసిపల్ సంఘమునకు ఉపాధ్యక్షురాలుగా నియమింపబడినది.

శ్రీమతి శకుంతల పరంజపేకన్య గారు
ఇండియా కౌన్సిలు సభ్యులగు డా. ఆర్. [illegible] రంజపేగారికుమార్తెయగు నీమె ఈసంవత్సరము కేంబ్రి[illegible] విశ్వవిద్యాలయమున గణితశాస్త్రమున పట్టమును బొందిన[illegible]

శ్రీమాధవనాసతిగారు

తిరువాన్కూరు ప్రభుత్వపు సెక్రెటేరియట్ కార్యాలయమున నియమింపబడిన ప్రథమ యువతి.

శ్రీమతి డి. కమలరత్నంగారు

ఈమె అనంతపురముజిల్లా విద్యాసంఘమునకు సభ్యురాలుగా నున్నది.

శ్రీ ఇ. పైరైరానతిగారు, యం. ఏ.

ఈమె చిత్తూరుజిల్లా విద్యాసంఘసభ్యురాలుగా నియమింపబడినది.

శ్రీమతి వేదాంతం కమలా దేవిగారు(కాకినాడ)

కాకినాడలో కాంగ్రెసు మహాసభలో ఈమె స్త్రీసేవాదళమునకు అధిపత్యము వహించి యుండినది. ఇపు డీమె, శ్రీదువ్వూరి సుబ్బమ్మగారి స్థానమున కాంగ్రెసుసంఘమునకు సభ్యురాలుగా నెన్నుకొనబడినది.

శ్రీ కృష్ణదేవరాయల ఛత్రవారి

ఆంధ్రభోజుడగు శ్రీ కృష్ణదేవరాయల వారికి గొడుగుపట్టువాని పేరు 'పోలుడు' అనియు, వాఁడొకఅగ్రహారము నిలిపెననియు ప్రాచ్య లిఖితపుస్తకభాండాగారమున లోకలురికార్డు వాల్యూము నెం. ౧-కమలాపురం వగైరాకైఫీయత్తువల్ల తెలియుచున్నది. ఈవిషయమును నిర్ధారించువాక్యములు దానినుండి ఎత్తి ఇచ్చట వ్రాయుచున్నాను.

"......విజయనగరం సింహాసనాధీశ్వరుండైన శ్రీ కృష్ణదేవరాయ మహారాయలు విజయనగరమందు వజ్రసింహాసనారూఢుండై పృథ్వీ సామ్రాజ్యము చేయుచుండగా రాయలవారికి గొడుగుపట్టే పోలుడు అనేవాడు దేశంలో కొన్ని అగ్రహారములు రాయలవారి అనతిని బ్రాహ్మణులకు యిచ్చినందున అతనికి గొడుగుభూమానాయుడనే పేరుగలిగివుండెను. ఆభూమానాయుడు యీ గ్రామానికి ఆగ్నేయం అనేవరువుదూరమున యీగ్రామం పొలంలోనె తనపేరుతో భూమానాయునిపల్లె అని కట్టించిన కొన్ని దినములకు తెలికచర్ల గోపాలాచార్యులనే శ్రీవైష్ణవులకు సర్వమాన్యఅగ్రహారంగా యేకభోగంచేసి ఆ భూమానాయునిపల్లెకు ప్రతి నామమైన వేదాంతాచార్యపురం అని నామనిశ్చయంచేసి ఆభూమాయనిపల్లెకు బ. అ. చేసు యిచ్చినానని శ్లోకములు చెప్పుతున్నారు. యిందుకు దాఖలా ఆ భూమానాయునిపల్లె పొలిమేర నాల్గుదిక్కులరాళ్లపైన వక్షప్రతిమె గొడుగున్న ఝూరహస్తములో ధరించి అందున దిగువవ్రాసి వుండే వాటిలో వఖశాసనం దిగువ వ్రాసినాను.

శ్రీమత్ వేదాంతాచార్యపురం, తెలికచర్ల గోపాలాచార్యులకు భోగపురస్సరమాన్యం అగ్రహారమైన భూమానాయని పల్లెకు ప్రతినామమైన వేదాంతాచార్యపురానికి వలయునా నవనుద్రస్తంభం అనివ్రాసియున్నది

పైని వివరించిన 'భూమానాయని పల్లి' అగ్రహారము అన్యాక్రాంతమైన విషయము ఆ కమలాపురం వగైరా కయిఫియ్యతునందె ఈ వొక వో నిట్లు తెలుపఁబడినది.

"తరువాత దేశం మ్లేచ్ఛాక్రాంతమై మీర్ – జుల్ఫకారుఖాను (Mir Julfokkar Khan) పేరుమందికోట దేశంకట్టుకుని యీ దేశము యేలుతూవుండగాను దేవాలయములున్ను కొంత మాన్యాలు ఖాలసా చేసుకుని అల్పస్వల్పం నిలిపియిచ్చిరి. పైవ్రాసిన భూమానాయుని అగ్రహారమున్ను సరకారు ఖాలసా చేసికొనిరి. గనుక అగ్రహారీకులు విదేశగతులైపోయినారు. A. D. ౧౬౭౨ కు పూర్వము."

ఈవిషయము లోకల్ రికార్డు వాల్యూము నెంబరు ౧౫ లో గూడ ప్రస్తావించబడినది.

(ఆం. శే)

డాక్టరు - జె. టి. సండర్లెండు గారు

"The Spark in the Cloud"-"మబ్బులోని నిప్పురవ్వ", "Travel and Life in Palestine"-"పాలస్తీనులో సంచారము జీవితము", "The Origin and Character of the Bible" - "బైబిలుయొక్క మూలము, స్వభావము", "Because Men are not

Stones"-"మనుష్యులు శిలలు కారుకొనుక", "Oh! to be Rich and young"-"ధనమును, యౌవనమును కలిగి యుండుట", "Wealth, Beauty and Youth for All"-"అందరికి సంపద, సౌందర్యము యౌవనము", "What is the Bible"-"బైబిలు అనగా నేమి?", "India, America and World Brotherhood"-"ఇండియా, అమెరికాలయు, ప్రపంచముయొక్కయు సౌందర్యము", "The Cause of Famines in India"-"భారతదేశమున క్షామకారణము", "Rising Japan"-"వృద్ధినొందుచున్న జపాను", "Religion and Evolu-

డాక్టరు జె. టి. సందర్లండుగారు

tion"-"మతము పరిణామము మొదలయిన గ్రంథములను వీరు రచియించియున్నారు. ఇటీవల వీరు "India in Bondage: he Right to Freedom" "బానిసయైయున్న భారతదేశము, స్వాతంత్ర్యమును బడయుటకు దానికిగల హక్కు." అను గ్రంథమును రచియించి ప్రకటించిరి. ఈ పుస్తకమును రచియించిన కారణమున వీరిపై రాజద్రోహవిధిని మోపిరి.

వీరితోపాటు ఈగ్రంథప్రకటనాదులతో సంబంధము కలిగియున్నందునకు శ్రీమాడరన్ రివ్యూపత్రికా సంపాదకులు శ్రీరామానంద చాటర్జీగారును, రజనీకాంతదాసుగారును అరెస్టు కావింపబడిరి.

డాక్టరు సందర్లండుగారు సుప్రసిద్ధ గ్రంథకర్త. ఇతని గ్రంథములు అమెరికా, భారతదేశములందు మిక్కిలి హెచ్చుగా చదువబడుచున్నవి. మతవిషయమందును, యితర విషయములందును యితడు చాలా బాగుగా వ్రాయునని యితనికి మంచిపేరుకలదు. గాన నితడు వ్రాసిన గ్రంథముపైని రాజద్రోహపు కేసువచ్చినందున భారతదేశమునం దధికముగ సంచలనము కలిగినది. ఇది కొంచెమించుమించుగా అంతర్జాతీయ సమస్యయే యగును. కాన భారతదేశీయులనందరినిగూడ నిది యాకర్షింపగలదు. సందర్లండుగారు అమెరికా ప్రభుత్వమువారు కావున బ్రిటిషుఇండియా దేశమునందలి చట్టముల నుల్లంఘించినందున కతనిపైని కేసుచేయబడదనియే తోచుచున్నది. ఈ గ్రంథమును గూర్చి యిప్పుడభియోగము జరుగుచుండుటచే దీనిని గూర్చి వ్రాయుట న్యాయసమ్మతమును సమంజసముకూడ కాదు. కాని యాతనినిగూర్చి ప్రజలు బాగుగా తెలుసుకొనగలుగుటకై యితడు వ్రాసిన యితర గ్రంథములను గూర్చి కొంతవివరింప వచ్చును.

ఇతనికిప్పుడు దాదాపుగా 90 వత్సరముల వయస్సు కలదు. కాని తాను ముసలివాడైతినని యితడు నమ్ముట లేదు. ఇతడు వ్రాసిన ముఖ్యమగు నొక గ్రంథమునందు సర్వజనులకును శాశ్వతయౌవనమును బోధించెను. "కాటో" అను నతడు 80 ఏండ్ల వయసులో గ్రీకుభాష నభ్యసించెను. "థియోఫ్రస్టసు" అను నతడు 90 ఏండ్ల వయసులో "కారెక్టరు ఆఫ్ మెను" (మనుష్యుల స్వభావములు) అను గ్రంథమును వ్రాయనారంభించెను. "గొయ్థే" యను నతడు 80 ఏండ్ల వయసులో "ఫాస్టు" అను గ్రంథమును పూర్తిచేసెను. "మైకెలంజిలో" అను నతడు 89 వ ఏటనుగూడ నధికముగు శక్తి కలిగియుండెను. "మార్టినో", "హామరస్టను", "వినియులన్సి" మున్నగువారు మరిపెక్కుమంది గూడ వార్ధక్యమునందు చాల

ఘనకార్యములను చేసిరి" అని సండర్లండుగారొక గ్రంథమువ్రాసెను. "ఇండియా యిన్ బాండేజీ" అను గ్రంథమును సండర్లండుగారుగూడ 80 వ యేట వ్రాసెను.

భగవంతునియందితనికి నమ్మకముగలదు, నిరాక్షేపారత్వమునందు నమ్మకములేదు.

ఇతడు యూనిటేరియను చర్చికి నాయకుడుగాన నితనికి భగవంతునిపట్ల అధికమగు విశ్వాసము కలదు. కావుననే కేవలము నాస్తికులగువారి మనములను గూడ మార్చగలిగినంత పటుత్వముతో నితడు కొన్ని గ్రంథములలో భగవంతునిగూర్చి వ్రాసెను.

ప్రార్థనయందు నమ్మకముగలవారందరును సామాన్యముగా తమకు సకలమును భగవంతుడే సమకూర్చవలెనని కోరుచుందురుగాని సండర్లండుగారి అభిప్రాయమీవిషయమున భిన్నముగానేయున్నది. "మనుష్యులు శిలలు కారు కాబట్టి" అను గ్రంథమున సండర్లండుగారీదిగువ వృత్తాంతమును వ్రాసెను.

"ఒకసారి మహమదు సపరివారముగా ఎడారిలో ప్రయాణముచేయుచుండెను. ఒకనాడు రాత్రి వారొకచో విశ్రమించిరి. "నేను నా ఒంటెను భగవంతుని అధీనముచేసెదను, గాని కట్టిపెట్టను" అని అనుచరులలో నొకడు మహమ్మదుతో చెప్పెను. "మొదట ఒంటెను కట్టిపెట్టుము, పిమ్మట దానిని భగవదధీనము చేయుము" అని మహమ్మదు ప్రత్యుత్తరమొసగెను."

"ఇది యే ప్రార్థనయొక్క సరియగుభావము. ఏలననగా భగవంతుండు మన నవుకరి కాడు. మనము సోమరులముగా నుండినను గూడ కార్యసిద్ధిని బడయగలుగుటకు ప్రార్థనమునకు శక్తి నొసంగదు. మనము చేసుకొనగలిగిన పనినిగూడ చేసుకొనకుండ భగవంతుడే అన్ని పనులను చేయవలెనని కోరుట భగవంతుని అవమానించుటయే యగునుగాని గౌరవించుట కాజాలదు." అని సండర్లండు గారు వ్రాసిరి.

భారతదేశీయులలో మతమునందు నమ్మకముగలవారందరును ఈ యుపదేశమును గ్రహింతురుగాక.

ఇతడు ఆస్తికుడగు యూనిటేరియను క్రైస్తవుడైయున్నను, బైబిలులో వ్రాయబడినదంతయు యథార్థమనువిషయము నితడు విశ్వసింపడు. "బైబిలుయొక్క మూలము స్వభావము" అను గ్రంథమునందితడు బైబిలులోని పెక్కువిషయములను విమర్శించెను. సృష్టిచరిత్ర "జోనా" అను నతడు చాలకాలము మొసలిలో నివసించుట, "సెలూవ దెంజరు" అను నతడు పెక్కు రేండ్లపాటు ఎద్దువలె గడ్డితినుట మున్నగు విషయముల నితడాక్షేపించెను.

బైబిలునందున్న చారిత్రక, శాస్త్రీయ (సయింటిఫిక్) దోషములను, అతిశయోక్తులను భగవంతుని శిశువుగాను, దుర్నీతిపరునిగాను చిత్రించుట అక్రమములగు వానిని చేయుట మున్నగువానిని గూడ నితడు నిరసించెను. అసత్యము, అన్యాయము, నీతిబాహ్యము, నీచము అని తోచినచో సండర్లండుగారు సహింపజాలరు.

ఇతని స్వభావమునందు భూతదయయును ప్రపంచమునందంతటను న్యాయమును శాంతిని నెలకొల్పవలెనను సంకల్పములు ముఖ్యతమములు.

విశ్వసోదరాశయము సిద్ధించుటకు నిరోధకములుగానున్న సంస్థలెచటనుండినను వానినన్నిటిని నాశమొనర్చుటకు నితడు నిరసించును. తన స్వదేశమునయిన మిరెడు విమర్శించును.

"కొన్నియేండ్లక్రితము మేము ఒకజాతిగా తాత్కాలికముగా మా ప్రాచీనచరిత్రను" "న్యాయముగా పరిపాలించెడు ప్రభుత్వముల కన్నిటికిని పాలితులసమ్మతియె ఆధారము" అనునట్టియు ప్రజాధికార ప్రభుత్వమునకు మూలాధారమైనట్టియు ప్రధాన సూత్రమును గూడ మరచిపోయి, విరోధపాఖండమునందలి జాతులవలంబించుచున్న చెడుపద్ధతినే అనుసరించి ప్రాచ్యదేశములలో నొక అధినివేశమును బడయగలిగిన విషయమును చాల లజ్జతో నిపుడు స్మరణకుతెచ్చుచున్నాను. ఫిలిపైను దీవులలోని ప్రజలు కాఠిన్యముతో గూడిన విదేశీయ పరిపాలనమునుండి తప్పించుకొనుటకు చాలదీక్షతో

పని చేయుచుండగా వారికి మేము తోడ్పడుటకు బదులుగా వారి దేశమును బలపరచుకొనుటకు వారిని లొంగదీయుటకు క్రూరత్వముతో పోరుసలుపుటయును నపరాధమును గూడ చేసితిమి. మితవాదగా వారిని మా అధీనమునందే యుంచుకొంటిమి. వారు మాకంటె చిన్నజాతి వారనుటచే యిటులు చేయుటకు మాకు స్వేచ్ఛగలదని మేము నిస్సంశయముగ భావించుచుంటిమి." అని అమెరికాను గూర్చి యితడు వ్రాసెను.

భారతదేశమునందు నివసించుచున్న కోట్లకొలది ప్రజల పౌరుషమును అతిసామాన్యములును, అతిముఖ్యములునగు హక్కులను గూడ ముద్రింప బడుచుండు నంతకాలము దేశమునందు జాతీయమగు నైకమత్యమెటులు చేకూరగలదు. "ప్రజల కొరకు ప్రజలు పాలించుట" యను సిద్ధాంతము గల ప్రజాధికారయుత ప్రభుత్వము ఆ దేశమునం దెటుల నేర్పడగలదు. ఆ దేశమున వారి మధ్య నివసించు చున్నంత మాత్రముననే సకల దేశములలోని వ్యాపారపక్షపాతులగువారి సానుభూతియును గౌరవమును తొలగిపోవుచున్నవి. భారతదేశము స్వాతంత్ర్యమును బడయగలిగినచో లేక స్వాతంత్ర్యమున కర్హమైనచో ఈ దురదృష్టవంతుల (అస్పృశ్యుల) హక్కులను మరల వారి కొసగవలెను. ఈ విషయమును భారతీయులే యిప్పుడు గ్రహింప గలుగుచున్నారు గాన దాని ననుసరించి వారు పనిచేయ నారంభించుచున్నారు" అని భారతదేశమును గూర్చి యితడు వ్రాసెను.

"చీనా దేశమువారు నల్లమందు వ్యాపారమును చేయునట్లు వారిని నిర్బంధించుటకు గ్రేటుబ్రిటను దేశమువారు రెండుసారులు చీనాపై యుద్ధమునకు గడగుటయును, ఆరీతిగా వారిని నీచస్థితికి వినాశమునకు పాలుపరచి అందువలన తాము ధనమును బడయగోరుటయును నవీన చరిత్రయందలి మలీమస ఘట్టములలో నొకటియై యున్నది" అని గ్రేటుబ్రిటనును గూర్చి యితడు వ్రాసెను.

డాక్టరు సండర్లండు కేవలము విమర్శకొరకై విమర్శించునట్టి విమర్శకుడు కాడు. నవీనమానవపరిస్థితులలోని అక్రమములను శుద్ధిపొందించుటయే అతని సంకల్పము. ఆరీతిగా పనిచేసినచో విశ్వమానవ సోదరత్వమను మహాసిద్ధాంతము సఫలముకాగలదని అతడు విశ్వసించుచున్నాడు.

"ఇది కేవలము స్వప్నమాత్రము కాదు. ఇది భగవంతుడొసంగిన దృశ్యము. ఏది సిద్ధింపదగినదో, ఏది సిద్ధించునో దానిని భగవంతుడు ఈరీతిగా మానవులకు చూపించుచున్నాడు. ఏలననగా భగవంతుని కరములే మానవుల ఆశయములు. భగవంతుడు కలడనుట యెంతసిద్ధమో అసత్యముకంటె సత్యము ఘనమనుట యెంతసిద్ధమో, అన్యాయముకంటె న్యాయము బలయుతమనుట యెంత సిద్ధమో, ద్వేషముకంటె ప్రేమ సమర్థమనుట యెంతసిద్ధమో విశ్వమానవ సోదరత్వ మేర్పడుటయు నంత సిద్ధమే యగును." అని సండర్లండుగారు వ్రాసిరి.

"రమ్ము అటులైన మార్గమును శుభ్రపరచుము."

"నిరాధారములగు నమ్మకములకును రాజులకునుగల అధికారమిప్పుడు తొలగిపోయినది."

"కీరుడగు మానవునిపైననే మేము మాకెపెట్టుకొని యున్నాము."

"నక్షత్ర ప్రచోదితుడై అతిద్రుపంచమును మరల నిర్మింపవలెను."

"దీనికొరకు గతకాలము వెళ్ళిపోయినది."

"మానవ సోదరత్వమునకు దారినొసగుడు. మానవులకు దారినొసగుడు." (మాడరను రివ్యూ)

బ్రిటీషు కార్మిక ప్రభుత్వవర్గము

జె. హెచ్. తామస్‌గారు
లార్డు ప్రివీసీలు, నిరుద్యోగసమస్యా
పరిష్కారమంత్రి

రాంసే మక్డనాల్డుగారు
(ప్రధానమంత్రి)

కెప్టెను వెడ్జివుడు బెన్‌గారు
ఇండియా మంత్రి

మార్గరెటు బాండుఫీల్డు కన్య
కార్మికశాఖమంత్రి (కాబినెటునందు ప్రథమస్త్రీసభ్యురాలు)

జార్జి లాంసుబరీగారు
వర్క్సుకమీషనరు

సర్ సి. పి. ట్రెవిలినుగారు

జె. ఆర్. క్లైన్సుగారు

ఆర్థరు హెండర్సనుగారు

థామ్సను ప్రభువుగారు
విమానశాఖా మంత్రి

ఆస్వాల్డు మోస్లేగారు
లాంకాస్టరు మంత్రి

డబ్ల్యు. ఆడర్సనుగారు
స్కాట్లాండు మంత్రి

పార్మూరు ప్రభువు
కౌన్సిలు అధ్యక్షుడు

టామ్ షాగారు
యుద్ధశాఖా మంత్రి

సిడ్నీ వెబ్ గారు
అధినివేశరాజ్యముల మంత్రి

నియోయెలు బక్స్టనుగారు
వ్యవసాయశాఖా మంత్రి

ఫిలిపు స్నోడనుగారు
కోశాధికారి

మతదర్పణము

డెమ్మీ౹౬, ౩౫ పుటలు. వెల ౧-౮-౦. బ్రహ్మశ్రీ పెమ్మరాజు సీతారామయ్య దీక్షితులవారిచేత రచింపఁబడినది.

ఇందు మతముయొక్క యోత్పత్త్యాదులు, తద్ద్వారా మోక్షప్రాప్తి మొదలగునవి వ్రాయఁబడినవి మఱియు జైన పాశుపతాది మత వివరణమును, ద్వైతాద్వైత విశిష్టాద్వైత మతాభిప్రాయములను సుబోధకముగ వ్రాయఁబడినవి. "బ్రహ్మ సత్యం, జగన్మిథ్యా" యనుదానిలో బ్రహ్మయొక్క సత్తనుగూర్చి వివరముగా, సహేతుకముగాఁ జర్చింపఁబడినది. వేదాంతవిచారణ చేయువారి కిది యెంతయు నుపయోగమైనది.

వలయువారు మానేజరు, స్వధర్మప్రకాశిని, కీలుపాకు, మదరాసు అని వ్రాయవలయును.

సూరిగుచ్చి కృష్ణమూర్తి.

బిల్వ

కర్త: డాక్టరు కే. యన్. కేసరిగారు. క్రౌను ౪౬ పుటలు. వెల రు. ౦-౮-౦. విలాసము: గృహలక్ష్మి కార్యాలయము, పోష్టుబాక్సు నెం. ౭౫౩; ఎగ్మూరు, మదరాసు.

ఈ గ్రంథము 'గృహలక్ష్మి గ్రంథమాల'లో రెండవదిగా వెలువడినది. 'బిల్వ' (మారేడుచెట్టు) యొక్క ప్రభావమును తెలుపు నొక పౌరాణికగాథ యిందు కలదు. మఱియు దాని గుణములు, ఔషధములయందు వివిధోపయోగములు, ఆ యౌషధములవలన తీరు రోగములు మొదలయిన విషయములను ప్రాచీనవైద్యగ్రంథములనుండి యెత్తి గ్రంథకర్తయిందు వివరించినారు. కాని ఔషధములను చేయుటకును, వానిని ప్రయోగించుటకును అనుభవ మెక్కువ కావలయును గనుక విషయమునుమాత్రము చేతగ్రంథపాఠకులు మరవ జనదు.

ఈ ౪౬ పుటల చిన్నపుస్తకమున 'శాస్త్రవిషయసంగ్రహ' మను శీర్షిక క్రింద బిల్వమాహాత్మ్యాదులను తెలుపు లేఖక ముద్రణ ప్రమాదాదిదోషజుష్టములయిన శ్లోకములు—సంస్కృత పురాణాదులనుండి యుద్ధృతములైనవి—ఎనిమిదిపుటలు నిండియున్నవి. 'విశేష విద్యాగంధము లేని స్త్రీలకు, బాలబాలికలకు...బోధించుటకు అనువైన గ్రంథములను' వెలయింప నెంచిన యీ గ్రంథమాల ఇట్లు తెలుఁగుతాత్పర్యము లేని సంస్కృతమూలమును మాత్రము ప్రకటించుటచే కృతకృత్యత గాంచినట్లు తలపరాకున్నయది.

కల్యాణి

గ్రంథకర్తలు: శ్రీ కే. యామునాచార్యులుగారు [శ్రీవైష్ణవాగ్రహారము, పోష్టు గద్వాల (సంస్థానము)]; వి. నరసింహాచార్యులు గారు, [రాజానగరము, పోష్టు వనపర్తి (సంస్థానము)]. క్రౌను ౫౦ పుటలు, వెల ౦-౬-౦.

ఇది మూఁడు ప్రకరణముల పద్యకావ్యము. 'అనుకృతము' అట. ఇతివృత్తము పౌరాణికము. బృహద్రథపుత్రుఁడగు కువలాశ్వుఁడు 'విశాల' దేశాధీశుఁడగు వీరసేనుని బట్టి చెరనుంచిన 'ధుంధు'వను రాక్షసుని జంపి యావీరసేనుని విడిపించి పిన్నవాటనుండి తాను ప్రేమించినలచియున్న యాతనికూతురు కల్యాణి యనునామెను పెండ్లాడు కథ. ఇతివృత్తమువలెనే వర్ణనవిధానమును పురాతనమార్గమునందే యున్నది స్వభావమున కంతగా

6. 7- 21 ౧౩3

దూరము గాకున్నది. కవిత సంస్కృతపదబహుళమయ్యు ధారాశుద్ధిగలిగి సరసముగ నున్నది. కథలో యోగిని ఉదంకునితో తొలుత వీరసేనకువలాశ్వుల వృత్తాంత మంతయును చెప్పి మరల శ్రోతగా చెప్పినట్లు 'సాకేతాభిధాన పత్తనం బెసంగు' అంచు 'కువలాశ్వుఁడను రాజు గలడు. వారికిఁ బుట్టెంబు' అని చెప్పవలసిన యావశ్యకము కానరాదు. అచ్చుతప్పులు హెచ్చుగ నుంటుట ఈ రసవత్కావ్యమున కొక మచ్చ అయినది. మచ్చునకుః—

ఉ. మనమునఁ గోర్కు లుప్పతిల
మాటికి మానిని తన్ముఖంబుఁ గ
న్గొను నతఁ డట్టె తన్గనిఁ
గొంగు పవర్చుచు పోవువాంఛి పెం
ల్లన నమునిన్గ నూల్కొన రఘు
కంధుకితో జ్వలపాంసకంబుగా
జవఁ గదఁగుఁ విలాసము లె
పంగ నెపం బిడి విల్చుఁ గన్మొరన్.

సీ. ఉదయాచలాటవి మదితమా శోణభా
స్వత్కింశుకద్రుమస్తబక మనఁగ
అభినవకృతకుంకుమాలేప పముసంచి
తం బగు నైంద్రీకుచంబు వాఁగ
పమువహన్మభిన్నమయి రక్తార్ఘ్యమా
ఘోరతమఃకుంభికుంభ మనఁగ
భుజన సంస్తుతిఁ గావింప నిల డెను
నారాయణాం మదర్పణంబనంగ
కనులికిచిటుఁ దంచయించి క్రమముగాను
గగనభిత్తికిఁ బ్రాకనుకాలమంధుఁ
బరిచరాగ్రణి యిందుతో బలసి కొలువ
వకుర సేకోలగంబుండె వనమరీతి.

ఉ. కమనీయ త్తెంబాలీన వి
కాసికలై దను శ్రితు పెన్న మా
నవము ప్రసన్నతం గదుర
వన్యసుధాంబుధి నోలలాడు న
జనతతి యందుచే నతఁడు
క్రేతవవేదవిధిజ్ఞ భుజంగభూ
షణుఁడు దయన్ భుజంగపతి
కాయు యుటుంధు నదింతు దెల్లరన్.

తే. గీ. పిండి యారంగతో పినవిధ్యమకోప
సాలగచ్చు నొనర్చునట్లంగిఁ దనర
నమృతవర్షం బులుకరిపిన యుండ మెలంగ
మెల్ల మెల్లన వెన్నెల ల్మింనఁ బొడఁగె.

ఆహ్నికకాండః

గ్రంథకర్త: బ్ర. శ్రీ. ముదిగొండ నాగలింగ శాస్త్రిగారు. డెమ్మీ సైజు, ౧౫౧ పుటలు, వెల ౧-౪-౦.

ఇది కేవలము శైవమతాభిమానులభినందింపఁదగిన పుస్తకము. ఇందు శివుఁడే మోక్షప్రదాత యనియును, వాఁడే దేవదేవుఁడనియు, శివకేశవులకు భేదమే కాని యభేదము లేదనియు నిర్ధారింపఁబడినది. "శివతత్వసుధానిధౌ: ద్విజ ద్విజ సదా స్త్రీణాం మోహతో వ్యర్థమాధమ......పీఠస్థలింగార్చనం పరమేశ్వరావమన్యాత్ దారుకావనస్థాత్ బుద్ధ్యా మద్దిశ్య విహితం" అను మొదలగు సూక్తులచే శివలింగమాహాత్మ్యము వివరింపఁబడినది. శివారాధనము సర్వులకు నిత్యము గాన "స్త్రీణాం మనుజనీతానాం శూద్రాణాంచ జనేశ్వర, స్పర్శనే నాధికారోఽస్తి విష్ణోర్వా శంకరస్యచ, ఇతి స్త్రీశూద్రాణాం లింగస్పర్శనే నాధికార ఇతి యదుక్త తత్స్వవాధికృత లింగవిషయం" అని స్త్రీశూద్రులకును, అనుచితవృత్తి వివిష్టశ్యేతులకు నైతము లింగార్చనయం దధికారము గలదని వివరింపఁబడినది.

గ్రంథమునందు ముద్రణస్ఖాలిత్యములున్నవి. విశేషించి ముద్రణ మధ్యేతృలకంతగా సులభపఠనము గాలేదు. రచయితలు సంస్కృతమునందు నిరుపమాన సాహితీసంపన్నులగుటయే గాక యితఃపూర్వ మనేకము లుద్గ్రంథములు రచించి ప్రఖ్యాతిగన్నవారును, విశేషించి మహోపాధ్యాయ బిరుదము నందినవారును. తాదృశ విద్వద్రచిత గ్రంథముల నెల్లరు చదివి యానందింపవలెను. విశేషించి యభిమానులు గ్రంథకర్తగారికిని, ప్రకాశకులకును దగిన యుత్సాహము నొసంగి తోడ్పడుదురుగాక!

వలయువారు:—శైవప్రచారిణి, వరంగల్ అని వ్రాయవలెను.

సూ. కృ.

శ్రీమద్వాల్మీకిరామాయణము

(బాలసంపుటము)

బ్ర. శ్రీ. ఘండికోట సుబ్రహ్మణ్యశాస్త్రిగారిచే తెనిఁగింపఁబడినది. క్రౌను సైజు, ౪౮౦ పుటలు. వెల రు. ౧-౪-౦

ఇది వాల్మీకిచే సంస్కృతమున వ్రాయఁబడిన శ్లోకములకు 'సులోధినీ' యను పేరుగల వ్యాఖ్యానము, టీకా తాత్పర్యములను వ్రాయఁబడినవి. వాల్మీకిరామాయణ మభ్యసించు బాలుర కియ్యది యెంతయు నుపయోగకరము. కొన్నియెడల విశేషార్థములును, ఇతరవ్యాఖ్యాతల యభిప్రాయములును వివరింపఁబడినవి. అవసరమగుచోట్ల మితముగ సంస్కృతవ్యాకరణప్రక్రియాదులును వ్రాయఁబడినవి. అచటచట నిఘంటుప్రమాణములు నియ్యఁబడుటచే మిగుల శ్రమంపడి యాదినుండి తుదివఱకును సమముగా వ్రాయఁబడినట్లు తోఁచెడిని. ముద్రణస్ఖాలిత్యములు పక్కృత్తుగ మున్నది. ౩౫వ సర్గములో ౮వ శ్లోకమునందు "అయంశోణ శ్శుభజలో గాధః" యనుచోట వ్యాఖ్యానాంతరమున "అగాధః" యను పదవిభాగము చేసినట్లును, వీరి యభిప్రాయమున మాత్రము "గాధః" యనియే యని వ్రాసినారు. కాని లోతులేనియెడ నేమార్గమునఁబోవుట యను ప్రశ్నకే యవకాశముండదు గాన "అగాధః" యనియే పదవిభాగము చేయవలయును. 'అగాధ శ్చైవ శీతలమండితత్వ' మెట్లను శంకయు నుండదు. శోణన దమత్యధిక వైశాల్యము గలది గాన మధ్యభాగము నందగాధత్వమును, తీరప్రాంతముల బాలినముండుత్వము నని కవి యభిప్రాయమైనట్లు తోచెడిని. వివిధవ్యాఖ్యలఁ బరిశీలించి యర్థసారస్యముల నేర్చి కూర్చిన యీ టీకాతాత్పర్య మెంతయు నాంధ్రబాలకుల కుపయోగకరమైనది.

సూ. కృ.

శ్రీధర్మవ్యవస్థావ్రజదర్పణము (సంస్కృతము)

గ్రంథకర్త పుల్య ఉమామహేశ్వరశాస్త్రిగారు. డెమ్మీసైజు, ౮౩ పుటలు.

ఇది రజస్వలావివాహములు, విధవావివాహములు నశాస్త్రీయములని శాస్త్రదృష్ట్యావిమర్శించి వ్రాయఁబడినది. అచ్చటచ్చట స్మృత్యర్థములను వివేచించి విస్తరింపఁబడినవి.

"హన్త, హన్త, సనాతన ధర్మదేవతానయాయన పరా ఇవ పురాలక్ష్యమాణాః...మహామహోపాధ్యాయబిరుదాంకితాశ్చ లోక మాకులీకుర్వంతి" యని శాస్త్రిగారు రజస్వలావివాహములందుఁ దమకుండు విశేషనిరసనభావమును సూచించినారు. "ప్రాప్తేతు ద్వాదశేవర్షే యః కన్యాం న ప్రయచ్ఛతి మాసిమాసి రజస్తస్యాః పిబంతి పితరో౽నిశం..." ఇత్యాది ప్రామాణికశ్లోకములచేఁ దమ యభిప్రాయమును సిద్ధాంతీకరించిరి. మహామహోపాధ్యాయేత్యాది బిరుదాంకితపండితప్రకాండు లర్వాచీనులు ఈసూక్తుల కర్థముల విభిన్నముగ నిచ్చి ప్రకృతిపండితులు రజస్వలావివాహములు శాస్త్రీయములే యని వచించుచున్నారు. కేవల ధర్మశాస్త్రముమీఁదనే యాధారపడి తత్తద్వాక్యముల యర్థమునే వివదించు విషయము ధర్మశాస్త్రపండితుల బాధ్యతయై యున్నది.

వలయువారు:—'శ్రీ హాటకరాజసంద్రమౌళీశ్వర శర్మగారు, మారుతిముద్రాలయము, అమలాపురం' అని వ్రాయవలెను.

సూ. కృ.

శ్రీ విద్యారత్నసూత్రములు

శ్రీమద్గౌడపాదాచార్య విరచితములు, శ్రీ శంకరారణ్య, శ్రీ వాసుదేవపరబ్రహ్మ యను పండితులచే రచింపఁబడిన వ్యాఖ్యాద్వయముతోఁ గూడినవి. శ్రీ క. మార్కండేయశర్మగారిచే ప్రకటింపఁబడినవి. డెమ్మీసైజు, పుటలు ౮౪, వెల ౦-౮-౦.

ఇందు శ్రీబీజమునకు నామములు, శ్రీ విద్యో పాసకుల కవసరములైన నియమములు మొదలగునవి

చెప్పఁబడినది. పూర్వపక్షసిద్ధాంతములతోఁ గూడిన యీ సంస్కృతగ్రంథమ్ము కేవల సంస్కృతపండితులకే తత్రాపి తద్వ్యాఖ్యాతృత్వాభిమానులకే యవగాహ్యముగ నున్నది. దీని కాంధ్రవివరణము విపులముగ వ్రాసియుండినచో సంస్కృతభాషాపరిచయము లేనివారలకు సైతము నీ విద్యావిషయము తెలియుట కనుకూలముగ నుండెడిది.

వలయువారు:— మేనేజరు, స్వధర్మప్రకాశిని, పూనమల్లి హైరోడ్, కీల్పాకు, మద్రాసు అని వ్రాయవలయును.

సూ. కృ.

సూతపురాణము

త్రిపురనేని రామస్వామి చౌదరిగారు రచించినది. డెమ్మిసైజు. పుటలు ౨౪౪.

పురాణములయందుండు విషయములు కల్పితములు, విపరీతములు నని యెంచిన గ్రంథకర్తగారు కేవల ప్రతీపకారార్థమై సత్యమును ప్రపంచమున విస్తరించుటకై కార్యస్వతంత్రులైన శ్రీమద్యమలోక సూతముని యొద్దకుఁ జనుటయుఁ దత్పూర్తిమహామునియు స్వర్గము దేవతలు, మొదలగు విషయములను గ్రంథకర్తగారి యొక్క నిర్వ్యాజమగు దయతోఁ జెప్పుటయు, ననువిషయములు గల నీ సూతపురాణము విశ్వామిత్రసృష్టిని స్మృతికిఁ దెచ్చుచుఁ బఠనీయముగనే యున్నది. వీరు తెనుఁగుసభాషయందే యుత్సాహము గలవారు. వీరైనంతవఱకుఁ దెలుఁగుపదములచే కవిత్వమును నుపయోగించుచు వచ్చిరి. ధారాళమైన కవితాధార. విచ్ఛేకముగను పదప్రయోగములకు వెనుదీయనివారు (బాంగేము, తోరాపథగామునకు, ఒకేలు బవరు అను మొదలగునవి.), విషయనిర్ణాణమున విశేషప్రశంసార్హులే యైనను, "సూతుండను నొకడు మహామునీంద్రులకుం జెప్పె" నన్నది యసత్యమును, నప్రసిద్ధమును నని గ్రంథకర్తగారు తలంచితిరి, సూతుండను రామస్వామి చౌదరిగారికిం జెప్పినదియుఁ నైదాని సమగ్రముపించుటలం జేసి యీ పురాణము నెందును సత్యత్వబుద్ధి లేక మఱియొకరు మఱియొక పురాణమును వ్రాయఁ బ్రారంభింపవచ్చును. ఇట్టి ప్రయోజనమువాలిన మతకలహములచే దేశమున కట్టి ప్రయోజనము గలదు అనువిషయమును ముందు చర్చించి తరువాత నీదృశపుస్తకరచనలకుం దొరకొన ధీశాలురఁగూర్చి యొకర్పు ప్రార్థన.

పక్షపాతైకదృష్టియే గగిన నిట్టివి వేనవేలు పురాణములు పుట్టుట కవకాశము విశేషమున్నది. గాన సర్వవిధముల వెనుకటిపురాణములచే యనుకరించు నీసూతపురాణమంత ప్రయోజనకారి కావట్లు తోఁచెడిని.

వెల రూ. ౧-౦-౦. వలయువారు త్రిపురనేని రామస్వామి చౌదరిగారు, శతావధాని, బారిష్టరు, మునిసిపల్ చైర్మన్, తెనాలి అని వ్రాయవలెను.

సూ. కృ.

శ్రీరామకృష్ణ వచనామృతము

ప్రథమసంపుటము. రామకృష్ణమఠము వారిచేఁ బ్రకటింపఁబడినది. క్రౌన్ సైజు. ౩౧౧ పుటలు.

వెల రు ౧-౮-౦.

ఇది శ్రీ గురువుగారి (శ్రీరామకృష్ణ పరమహంసను గురువని పిలుచుట యీ గ్రంథమునం దలవాటు) ప్రియశిష్యులలో నొకఁడగు "ఎమ్" అను వానిచే వంగభాషలో రచింపఁబడినది. శ్రీగురువుగారు లోకమునకాదర్శపురుషులగుటఁ దద్వాక్యములెంతయు నమూల్యములు గాన, ముముక్షువుల కెంతయుఁ బఠనీయములగుటం జేసి, మద్రాసు రామకృష్ణమఠమువారు "ఎమ్" అనతిచే నాంధ్రమున సులభశైలిరూపమున బరివర్తించి యెంతయు వంద్యులైరి.

లౌకికవ్యాపారములం దగిలి కేవల బాహ్యకృత్రిమవేషమే జీవితమునకుఁ బరమావధియని యెంచు ప్రకృతకాలమునందు దైవభక్తి సన్నగిల్లి వదనుటలో సందియము లేదు. విశేషించి యొకానొకండు దేవాలయాదుల కరుగ వానిఁజూచి పరిహాసము నొనర్చుటయుఁ గనుచున్నాము. ఇట్టి యీ పరిస్థితులలో నున్న యాంధ్రలోకమునకు, విశేషించి యువకులకట్టి పుస్తకములు పత్యముగ జ్ఞానదాయకములని యొప్పుకోవలసి యున్నది. రామాయణము చదివిన బుద్ధిమంతులకు "రామాదివత్ప్ర

వ్యక్తిత్వం, వరావణాదివత్" అని తోచి చెప్పిన ర్తన గలిగియుండ యత్నించు వనుపువ, నీపుస్తకము చదివిన వారలును శ్రీరామకృష్ణుని చర్యలును, అతని యమూల్యోపదేశములును, శిష్యులందలి నిరతిశయప్రేమయు, శిష్యులకును శ్రీగురువుగారియెడ భక్తియు, నరేంద్రుని, (వివేకానందుని) కేశవుని, ప్రవర్తనలును జూచి, తము మను వట్టి గురువువు, ఆశ్రమమును నుండిన శాసుండునని యనుకొందురు. తాము మను వారివలె వపత్యాదులఁ జెప్పక వినయశ్రాశీల్యములతో మెలంగిన దైహికాముష్మిక ములు గలుగును గదా యని యనుకొందురు.

శ్రీరామకృష్ణుని వేదాంతమంత్రము "విశ్వాసము" అను పదమే. విశ్వసించిన వారికే దేవుఁడుతన దివ్యదర్శన మొసంగును. విశ్వాసమునుగూర్చి యాతఁడు తన శిష్యుల కెన్నియో కథలనుదాహరణముగ నిచ్చెను. ప్రపంచము సర్వము భగవదధీనమనియుఁ జౌరుష మున శక్తి లేదనియు నాతని మతము. చండాలుఁడైనను శివస్మరణమొనర్చిన బవిత్రుఁ డగునమను.

చండాలుఁడు పవిత్రుఁడు కానీ, పౌరుషమున శక్తి లేకపోనీ, ప్రతివ్యక్తియుఁ బరమేశ్వరునియందు విశ్వాసము గలిగి "దేవా, నీవే నాకు గతి, నా దోషము లన్నియు క్షమింపు"మని హృదయపూర్వకముగ ధ్యానించెనేని యాతఁడు తప్పక శుభముల నందఁగలఁడు, విముక్తినందఁగలఁడని శ్రీరామకృష్ణుని యుద్దేశమే కాక యాత్మానుభవము చేతను దెలిసికొనఁగలము.

శ్రీగురువుగారి వచనామృతమును సేవ మానవుల కెంతయు నీతిదాయకమును, భక్తిని గలిగించునదియు నైన నీపుస్తకమును నాంధ్రులెల్లరును జదివి భగవంతుని యందు విశ్వాసముంచి జీవితసాఫల్యము నందుదురు గాక.

ఆంధ్రలోక మీ మఠమువారికిఁ దగు ప్రోత్సాహ మొసఁగుఁ గాక. శ్రీ మఠమువారును నీతిదాయకములగు నిట్టివి పెక్కులు ప్రకటించి లోకమున కుపకార మొనర్చి యితోధికముగు యశస్సునందుదురు గాక.

దొరకుచోటు:—రామకృష్ణమఠము, మద్రాసు. అని వ్రాయుచలేము.

సూ. కృ.

వాల్మీకి

కాళ్లకూరి గోపాలరాయ ప్రణీతము. ప్రకాశకులు: విశాల్యాడిపోవారు, ౪, ఆచారప్పన్ సందు, జార్జిటవున్, మదరాసు. క్రౌనుసైజు ౧౦౪ పుటలు.

వెల రు ౧-౦-౦.

ఆదికవి వాల్మీకి జీవితకథ వస్తువుగ నవలంబించి రచించిన అంకములుగు రూపక మిది. ఇందు జటిలములు వస్తుకల్పనము లేకున్నను అట్టి మహాచ్చరిత్రమును పరిణమింపజేసిన మన స్తత్త్వము నిరూపింప యత్నించి యీ చిన్నివస్తువునకు జీవము పోయఁగల్గినాడు కవి.

చౌర్యమును త్యజించి ప్రాచేతసుడు 'సమానసంపత్సామ్రాజ్య' స్థాపనాసంకల్పమున నాటవికుల కూడ గట్టుకొని పరిసర రాజ్యముల దనరోలఁబడిలోనికి లాగఁ దీసికొను యత్నములు నడుపుచుండ, నారదప్రేరితులగు వసిష్ఠ విశ్వామిత్రు లాత్మస్వత్వపరిశీలన ముద్బోధించుటతో వివేకమురేకెత్తిన యాతని మానసిక జీవనము అతడు వాల్మీకియై, ఆదికవియై, నిర్వహణమున సరస్వతీప్రసాదము చూఱకొనుపర్యంతము చక్కని యితివృత్తమున సమంజసముగ చిత్రణము గాంచినది. గర్భసంధియందలి ప్రాచేతసుని భావవిక్షోభము కడు తగియున్నది. ప్రాచేతసుడు మృతప్రాయుడై నారకయాతన లనుభవించి ఆఉపాధియందే పునరుజ్జీవితుడయిన దృశ్యము, వసిష్ఠ విశ్వామిత్రుల వ్యాఖ్యానములతో ప్రభావమినుమడించి, కవి నాటకకళానిర్మాణశక్తికి నిదర్శనముగ నున్నది. అచేతన దశయందు మహర్షి ప్రతిష్ఠమైన రామమంత్ర స్ఫురణ మొకవంక విరక్తిశిఖరమున కాకర్షించుచుండ, కామిత లేచిపోవుటచేతను, భర్త విరాగి యయిపోవుటచేతను పరిభిన్నరై దీనదశయందు ప్రత్యక్షమగు తల్లి యనీ పరికర్త కానుండుట వేఱొకవంక పిఱుతీయ మాఱ్పుచు ప్రాచేతసుని కడుబాధించి వెట్టును. ఇట్టిపట్టుల నటకుల సామర్థ్యమును పరీక్షించును.

మన స్తత్త్వప్రవాహమున మనలను సూక్ష్మమార్గముల నంతగ నడిపింపక రేఖచు బాహ్యపరివర్తనములనే చూపినను, ప్రధాన పరిణామసూత్రములను కవి రేపుట లేదు. ప్రతిపాత్రయు సార్థకతను, మంచి పరిణతిని పొందినది. తత్తరపడక స్వతంత్రకల్పనతో కవి సహజ సాధ్యగతుల నవలంబించి రూపకమును ప్రశంసాపాత్రముగ నిర్వహించినాడు.

శైలి కడుంహృద్యము; శోభాన్వితము. ఇంపైన భావసంపదతో కవిత లలితముగ నున్నది.

పద్యరచన కుదాహరణము:—

ధరణీశ వాఙ్మయ పీఠ మెక్కి బహుభా
 ధర్మంబు శాసించి, త
త్పరణీశ దూషణ భూషణంబులను శి
 క్షారక్షలుద్దించుచున్,
పరపాపోద్ధతముగాఁగ మానవమున
 స్సామ్రాజ్య మక్రాంతమున్
పరిపాలించు కవీశువైభవము వి
 శ్వశ్రేయమున్ గూర్చుతన్.

కుసుమోద్యానముల నందనోప రచనల్
 జొబ్బిల్ల నల్లారు జోం
పముచే నొడ్డులఁ గోకిలోత్తముల పమా
 హ్వానించి, పూఁదేనె న
ర్ఘ్యమ్ముఁ బాద్యంబు నొసంగి, సత్రమయి సం
 తర్పించి సేవించి, ని
త్యము నిసర్గశ్రీ సులక్ష్మి పాంథులకు బ్ర
 హ్మానందమున్ గూర్చెడిన్.

ఆనందమయ శైశవావ్యాజసరవోస
 రోచిర్విభూతి దూబాడియాడి,
క్రీడావతీనిభూతి ప్రేమదూత్రులకుఁ దాల్చు
 క్రీడాపు మెయిపులఁ గ్రేమ్ల కాంక్ష,
పొదరిండ్ల విహరించు పుణ్యదంపతుల లీ
 లాలల దమృతాబ్ధి నోలలాడి,
విరహార్తి నోత్పన్న విభ్రమభ్రమణాత
 రంగ రంగములఁ దుఱుంగలించి,
భండనోద్దండకాండప్రకాండకాండ
 చండకోదండటంక్రియాఁ దాండవించి,
పరమపురుషార్థసిద్ధులఁ బ్రజ్వలించు
 నల రసస్వరూపిణి వాణి నభినుతింతు.

ఇందలి గ్రామ్యభాషా గేయముల శైలిలో తూగు తక్కువగా నున్నది. ఈరూపకమున గుణములు మెండు. ఇది ఆంధ్రవాఙ్మయమున మంచిస్థాన మలంకరింప గలిగి యున్నది.

కొం. జ.

వైదికనిలయము

(ఆర్యుల ఉత్తరధ్రువ నివాసము.) 'భగవాన్ తిలకాచార్యకృతము.' అనువాదకులు: మానికొండ సత్యనారాయణశాస్త్రి గారు. విజ్ఞానచంద్రికా గ్రంథమాల, కే౫. విజ్ఞానచంద్రికామండలి, బెజవాడ. క్రౌను సైజు; ౫౪౫ పుటలు. వెల రు ౩-౮-౦.

నెపోలియన్ బోనోపార్టి జీవితము

ప్రథమభాగము. గ్రంథకర్త: జయంతి వెంకటజగన్నాథరావుగారు, బి. ఎ., యల్. టి., ధర్మపురము (గంజాం). క్రౌను సైజు ౯౩ పుటలు. వెల తెలియదు.

శ్రీసోమశైలేశ్వరీయము

ఇది యొక పంచాశ్వాస ప్రబంధము. ఉప్పల వరసింహశర్మ విరచితము. క్రౌన్ 1/8 సైజు ౩౩౦ పుటలు గలది. వెల రు ౧-౮-౦. చెన్నపురి ఆంధ్రపత్రికా కార్యాలయమున ముద్రితము.

సాభిప్రాయ విశేషములు

ప్రపంచపరిస్థితులు వర్తమాన యుగమునం దన్యోన్యాశ్రయములై సామాన్యవిషయములను ప్రపంచమునం దంతటను ప్రతిధ్వనిల్లుచు భావసంచలనమును గలుగజేయుచున్నవి. దూరశ్రవణము, దూరదృష్టి, టెలిగ్రాము, విమానములు, పొగరోడలు, పొగబండ్లు, మోటారులు, వార్తాపత్రికలు దేశకాల పాత్రావరణములను ఛేదించుచు విశ్వమునకు గల సన్నిహిత సంబంధమును అనంతముఖముల ననవరతము ప్రత్యక్షము చేయుచున్నవి. సుఖదుఃఖములు, జయాపజయములు, ఆపదలు విశ్వసమానత్వమును ప్రతిపాదించుచున్నవి. అస్సాముపరదలు, వెల్లింగ్టను భూకంపము, ఆఫ్గను విప్లవము, మద్యపాన నిషేధము, జర్మనునష్టపరిహారములు, జార్జిచక్రవర్తి ఆరోగ్యము, సోవియటుపరివర్తనము, ముసోలినీ ప్రగల్భములు, బ్రిటీషు ఎన్నికలు, స్త్రీస్వాతంత్ర్యము, మేయోపుస్తకము, భారతీయ స్వాతంత్ర్యము ప్రపంచదృష్టి నాకర్షించుచున్నవి. ప్రపంచవ్యవహారములందు బలముగల శ్వేతరాజ్యముల వ్యవహారములు ప్రపంచలక్ష్యము నాకర్షించుచున్న విధమున బలములేని శ్వేతేతర వ్యవహారములు ప్రపంచలక్ష్యము నాకర్షించుటలేదు. శ్వేతప్రజలు దేవతలు; శ్వేతజనుల వాక్యములు వేదవాక్యములు; శ్వేతక్షేమము ప్రపంచక్షేమము. శ్వేతప్రయోజనములు విశ్వప్రయోజనములు; శ్వేతప్రజాధర్మము మానవధర్మము. శ్వేతప్రజాప్రయోజనములను సమర్థించుటకు, ఘోషించుటకు, రక్షించుటకును శ్వేతపత్రికలు మహాఘోషను జేయుచుండును; శ్వేతసైన్యములు, శ్వేతజాతుల ఆయుధములు మహాఘోషను సమర్థించుచుండును. లండను టైమ్సుపత్రిక, టైమ్సుఆఫ్ ఇండియాపత్రిక, మార్నింగుపోస్టు, న్యూయార్కు-హెరాల్డు వ్రాసెడి వ్రాతలు వేదవాక్యములుగ నుండును. ఆత్మవిశ్వాసము లేని శ్వేతేతరజాతులవారు లండను టైమ్సుపత్రికాభిప్రాయములను శిరసావహించుచు నిరుత్సాహులై కృశించుచున్నారు. బ్రిటీషు పార్లమెంటు ఎన్నికలు భారతీయవ్యవహారములందు గలుగజేసిన సంచలనము భారతీయుల దుర్దశను విశదము చేయుచున్నది.

బ్రిటీషు సామ్రాజ్యము

బ్రిటీషువ్యవహారము లితరవిషయముల వలెనే ప్రపంచదృష్టి నాకర్షించినవి. ప్రపంచవ్యాప్తమైన సామ్రాజ్యమును, ప్రపంచవ్యాప్తమైన వ్యవహారములును గల బ్రిటీషు వ్యవహారములు ప్రపంచలక్ష్యము నాకర్షించుటయందు విచిత్రము గనుపడదు. పదేండ్లకు పూర్వము ప్రపంచవ్యవహారములకు కేంద్రస్థానముగా నుండిన బ్రిటీషువ్యవహారములు ప్రపంచలక్ష్యము నాక్రమించుటయును, ప్రపంచ శాంతికిని

ప్రపంచ క్షేమమునకును వినియోగపడుటయును ధర్మము. ప్రపంచ క్షేమమునకు వినియోగపడని బలసంపదలు నిరర్థకములు. ప్రపంచ శాంతికి సాధనభూతములైన బలసంప దధికారములను బ్రిటీషు రాజ్యము స్వప్రయోజనములకై విని యోగించుకొనుచు ధర్మబలమును గోల్పోవుచు క్షీణించుట కుపక్రమించినది. స్వప్రయోజన పరాయణము లైన బలసంపదలు రాక్షస సంపదలై ఆత్మనాశనమునకు గారణంబు లగు చున్నవి. రావణరాజ్యము, రోమక రాజ్యము విలయమును బొందిన విధము ప్రపంచేతిహాస ములందు గుణపాఠమును నేర్పుటకు దగి యున్నది. అయినను స్వప్రయోజనపరాయ ణత్వము సమస్తమును విస్మరింపజేయుచున్నది. బ్రిటీషు ప్రభుత్వము మహాసంగ్రామసమయము నందు జేసిన ప్రతిజ్ఞలను మరచిపోయినది. మహాదుఃఖమునకు మూలమైన పరపీడనమును పూర్వమువలెనే చేయుటకు బూనుకొను చున్నది. ఆత్మవంచనము ఆత్మవిజయ మని భ్రమపడుచున్నది. పరపీడనమును పరోపకార మని విశ్వసించి యానందించుచున్నది. తెలి యనివానికి తెలుపుట సుకరము. తెలిసియును తెలియనటులనటించెడివానికి తెలుపుట దుష్క రము. శ్వేతేతరులను పీడించుచు శ్వేతేతరు లను రక్షించుచున్నటులు చాటుట కేవల మాత్మవంచనము. భరతవర్షము మూలమున బలియుచు భరతవర్షమును రక్షించు చున్నటులు ప్రకటించుట యనుచితము. బ్రిటీషు ప్రభుత్వ మవలంబించిన యధర్మము ప్రపంచమునందంతటను నసహ్యమును గలుగ జేసినది. అమెరికా సంయుక్తరాష్ట్రములందు బ్రిటీషు రాజ్యముపట్ల విశ్వాసము పోయినది. చీనాయందు బ్రిటీషు రాజ్యమునకు పరాభ వము గలిగినది. రుష్యారాజ్యము బ్రిటీషు రాజ్యమునకు ప్రతిఘటనమును బూనినది. భరతవర్షము బ్రిటీషు రాజ్యముపట్ల విముఖ త్వమును బూనుచున్నది. స్వతంత్రప్రియులు సంపూర్ణస్వాతంత్ర్యము భారతజాతి యాశయ మని ప్రకటించుచున్నారు. బ్రిటీషు ప్రజలే వర్త మాన రాజ్యాంగ విధానమును నిరసించు చున్నారు. ప్రపంచమునం దంతటను బ్రిటీషు సామ్రాజ్యముపట్ల వైమనస్యము వృద్ధిని బొందుచున్నది. స్వార్థపరాయణులైన కన్స ర్వేటివు పక్షమువారికి పరాజయము గలిగినను బ్రిటీషు ప్రజాహృదయమునందు ధర్మవికాసము గలుగదు. బ్రిటీషుపార్లమెంటు ఎన్నికలు కన్స ర్వేటివు పక్షమునకు గుణపాఠము నేర్పుటకు దగియున్నను బ్రిటీషు ప్రజాహృదయము నందు మార్పును గలుగజేయలేదని లేబరుపక్ష ప్రవర్త నము విశదము చేయుచున్నది.

బ్రిటీషు ఎన్నికలు

బ్రిటీషు ఎన్నికలందు లేబరుపక్షమునకు సంపూర్ణవిజయము గలిగినను స్వపక్ష నిర్వాహ ణమున కవసరమైన బలము గలుగలేదు. ఎన్ని కలందు లేబరుపక్షాభ్యర్థులు 259, కన్సర్వే టివు పక్షాభ్యర్థులు 260, లిబరలు పక్షాభ్య ర్థులు 58, ఇతరులు 8గురు విజయమును బడసిరి,

కన్సర్వేటివులు పరాజయమును పొందినను ప్రతిపక్షులైన రెండుపక్షములుగలసి లేబరుపక్షము నోడించుటకు బలము గలదు. లేబరుపక్షము తగినంతబలమును గలిగియుండకపోయినను రాజ్యభారమును వహించుట రాజ్యాంగముల కనురూపముగ నున్నది. రాజాదేశానుసారముగ లేబరుపక్షము రాజ్యభారమును వహించుచున్నది. రామ్సేమేక్డొనాల్డు గారు మంత్రిత్వమును స్వీకరించిరి. వెడ్జివుడ్ బెన్‌గారు భారత రాజ్యాంగ మంత్రిగాను, డ్రమండుషీల్సుగారు సహాయమంత్రిగను నియమింపబడిరి.

జె. హెచ్. థామస్‌గారు, లార్డు ప్రీవీసీ, నిరుద్యోగసమస్యా పరిష్కారమంత్రి; జార్జి లాంసుబరీగారు, పబ్లిక్ వర్క్సు; సర్ సి. పి. ట్రెవిలిను గారు, విద్యాశాఖాధ్యక్షులు; జె. ఆర్. క్లైన్సుగారు, దేశీయాంగ మంత్రి (హోమ్ సెక్రటరీ); ఆర్థరు హెండర్సనుగారు, విదేశాంగ మంత్రి; థామ్సను ప్రభువుగారు, విమానశాఖా మంత్రి; ఆల్బర్టు మాస్లేగారు, వాంకాష్టరుమంత్రి; పార్మూరు ప్రభువు, కౌన్సిలు అధ్యక్షుడు; టామ్‌షా గారు, యుద్ధశాఖామంత్రి; సిడ్నీ వెబ్ గారు, అధినివేశ రాజ్యముల మంత్రి; నిరోలు బక్‌స్టను గారు, వ్యవసాయశాఖా మంత్రి; ఫిలిప్ స్నోడను గారు, కోశాధికారి.

ఈ మంత్రివర్గమునందు యువతీరత్నము మార్గరెటు బాండ్ ఫీల్డ్ కన్య కార్మికమంత్రిగ నియమింపబడినది. మంత్రుల నియామకము విచక్షణతో జేయబడినను స్వదేశమునకును, విదేశములకును, భరతవర్షమునకును గలుగ గల ప్రయోజన మతి స్వల్పమని విశదమగుచున్నది. లేబరుపక్షము నిర్ణయింపవలసిన సమస్యలందు 1. నిరుద్యోగము, 2. రుష్యామిత్రత్వము, 3. ఆయుధనియమనము, 4. జర్మను రిపరేషనులు, 5. మద్యపాన నిర్ణయములు, 6. కెల్లాగు సంధిషరతులు ప్రధానములని రాజసందేశము విశదము చేయుచున్నది. ఈ సమస్యలేరీతిని లేబరుపక్షము సాధించునదియు కాలము విశదము చేయగలదు. భారతీయులకు ప్రాణప్రదమైన భారత రాజ్యాంగ సమస్య విషయమై రాజసందేశమునందు సూచనలు లేకుండుట బ్రిటీషు ప్రభుత్వమునకు భారత రాజ్యాంగము పట్లగల గౌరవాభిమానములను వెల్లడి చేయుచున్నది. భారతీయులు బ్రిటీషు ప్రజాప్రయోజనముల లాభమునకై వినియోగపడునటులు స్వీయప్రయోజనములకు వినియోగపడజాలరని భారతీయుల స్థితిగతుల వలెనే రాజసందేశమును విశదము చేసినది.

రాజసందేశమునందు భారత రాజ్యాంగ సమస్యను రామ్సెమాక్డొనాల్డుగారు విడిచిపెట్టియు చర్చయందు చేసిన ప్రసంగ మసంబద్ధముగ నున్నది. అన్ని పక్షముల వారును కలిసి సైమనుకమిషను నియమించిన విధముననే అన్నిపక్షముల వారును చేరి భారతరాజ్యాంగ సమస్యను సయితము నిరాకరించుచున్నారు. ప్రతీకార సహకారములు నిరాకరించిన వారి ద్వారా రావలయును కాని సంబంధము లేని వారిద్వారా రాజాలవు. చావుబ్రతుకులమీద నున్న భారతీయుల మనస్సు ఆత్మరక్షణమును జేసికొనుట కెప్పుడును సిద్ధముగానే యున్నది.

పిలిచిన పలుకనివారితో సమాధానమును జేసికొనుట బ్రహ్మకైనను సాధ్యముగాదు. భారతీయులను ప్రతిషేధించిన బ్రిటీషుపార్లమెంటు భారతీయుల సాహచర్యమార్గమును నిర్ణయింపవలసియున్నది. భారతీయులు సైమను కమిషనును బహిష్కరించిన విషయము జగద్విఖ్యాతము. బహిష్కరణ విధానము విజయమును పొందినవిషయమును రామ్సేమాక్డొనాల్డుగారికి తెలిసియున్నది. సంధిమార్గమును నిర్ణయించుటకు రామ్సేమేక్డొనాల్డుగారు పూనుకొనవలసియుందురు. సైమనుకమిషనును నియమించిన ప్రభుత్వము మారినది; మంత్రులు మారిరి; పరిస్థితులు మారినవి; ప్రభుత్వము మారినది. అయినను రామ్సేమాక్డొనాల్డుగారుమాత్రము పూర్వపద్ధతినె సమర్థించుచున్నారు. ప్రభుత్వపదవియందు లేని లేబరుపక్షమునకును మాక్డొనాల్డుగారికిని, ప్రభుత్వపదవియందున్న లేబరుపక్షమునకును మాక్డొనాల్డుగారికిని భేదము గనుపించుచున్నది. మానవ స్వాతంత్ర్యమును, డొమినియను స్టేటసును బోధించిన రామ్సే మాక్డొనాల్డుగారిపుడు బ్రిటీషుప్రభుత్వప్రయోజనములనే బాల్డువినుగారివలెనే సమర్థించుచున్నారు. బాల్డువినుగారు మాక్డొనాల్డుగారికి సూచించిన లక్ష్యము మాక్డొనాల్డుగారి కాశో ద్వేగమును గలిగించి యుండును. భారత రాజ్యాంగముల విషయమై లేబరుపక్ష మవలంబించెడి పద్ధతిమీద కన్సర్వేటివు పక్షము వారిప్రవర్తన ఆధారపడియుండునని బాల్డువినుగారు విశదము చేసియుండిరి. ఈ విషయనిర్ధారణమునకు బాల్డువినుగారి సిద్ధాంతములే యవసరము లేదు. వారి చిత్తవృత్తి తెలిసిన తరువాత లేబరుపక్ష చిత్తవృత్తిని విమర్శింపవలసిన యవసరము గనుపడదు. లేబరుపక్షము ప్రారంభమునందు భారతరాజ్యాంగము పట్ల జూపిన చిత్తవృత్తిని వారి ప్రభుత్వకాలము నందును జూపునని ఆరంభోదంతము విశదము చేయుచున్నది. మానవజీవితమునం దాశకు హద్దులులేవు. రామ్సేమాక్డొనాల్డుగారి మీద గల యాశ పోయినను ఇర్విన్ప్రభువుగారిమీద గల యాశ బాధించుచున్నది.

ఇర్వినుప్రభువు

ఇర్విన్ప్రభువు భారతరాజ్యాంగవిషయములను సంప్రతించుటకు గ్రేటుబ్రిటనుకు వెడలిపోయిరి. ఇర్విన్ప్రభువు సిమ్లాయందు చేసిన ప్రసంగము భారతహృదయమునందు నిరాశను గలుగజేసినది. మానవులకు వారి పాపపుణ్యముల కనురూపమగు ఫలము గలుగుట లేదని ఇర్విన్ప్రభువు చేసిన యుపదేశము ధర్మవిరుద్ధముగ నున్నది. ఫలము పాపపుణ్యముల కనురూపముగ గలుగనపుడు పాపపుణ్యములతో ప్రపంచమునకు నిమిత్తమేయుండదు. మీరటు కుట్రకేసువిషయమై రాజప్రతినిధియును నితరులును తెలిపిన యభిప్రాయములు న్యాయ విరుద్ధములని డెయిలీహెరాల్డు చేసిన యుపదేశమును నిరంకుశవర్గాభిమాను లందరును గ్రహింపవలసి యుందురు. దోషారోపణచేసి రుజువుచేయకయె దోషమును నిర్ణయించుట యన్యాయమని బాలిశులు నయితే మంగీకరిం

తురు. కేంద్రసంఘమునకు సైమనుసంఘము చూపుచున్న విశ్వాసగౌరవములను సర్ శంకరన్ నాయరుగారు శ్రీప్రెస్సు ప్రతినిధికి విశదముచేసిరి. వారికి చేసిన పర్దావిందువిషయమై సభ్యుడు తెలిపిన 'నేనునిన్ను కొనియాడెదను. నీవు నన్ను శ్లాఘింపుము.' అను భావమునకు తగినటు లున్నది. కేంద్రసంఘమునకును భారతీయులకును వారి నిస్సహాయస్థితియందు గలుగగల గౌరవప్రతిపత్తులను సైమను సంఘ వ్యవహారములు పార్లమెంటు వ్యవహారములు విశదము చేయుచున్నవి. అయినను భారతీయ నాయకుల లక్ష్యము లేబరుపక్షము మీదను రామ్సెమాక్డొనాల్డు గారి మీదను ప్రసరించుట యనుచితముగ నున్నది. ఈ సందర్భములందు బర్నార్డు షాటనుగారి హితోపదేశము గమనార్హముగ నున్నది.

స్వయంసహాయము

వెడ్జివుడ్ బెన్నుగారు వారి యధికారదశయందు కష్టముల ననుభవింపవలసి యుందురని మేక్డొనాల్డుగారు చెప్పియుండిరి. ఆలివియరు ప్రభువునకు సంప్రాప్తమైన కష్టస్థితియె బెన్నుగారికిని గలుగ నున్నది. సోవియటు ప్రచారనేరారోపణమునకై హిందూదేశమునందు నిర్బంధ ప్రస్థానము సాగుచున్నది. యూరపునందు సోవియటు సంధికై ప్రయత్నములు జరుగుచున్నవి. ఈ రెండు ప్రయత్నములందును భారతీయుల నిర్బంధములు సాగుటకవకాశములు గలవు. కన్సర్వేటివు పక్ష మీ ప్రస్థానమున కాశీర్వాదము నొసంగగలదు. ఎప్పటివలెనె దేశమునందు ప్రారంభమైన నిర్బంధ విజయయాత్ర నిరభ్యంతరముగ సాగగలదు. దీనికి ప్రతీకారము భారతీయుల వలన రాగలదు కాని బ్రిటీషు పక్షముల వలన రాజాలదు. భారతీయులు త్యాగమును, సాహసధైర్యములను, కార్యనీతిను బూని ఆత్మబలమును ప్రకటించి స్వరాజ్య ప్రస్థానమును జేయువలయునని గాంధీమహాత్ముడు చేయుచున్న యుపదేశమునె షాటనుగారును చేయుచున్నారు. ఈ కార్యవిధానమును నిర్ణయించుటకె నిర్మాణకార్య విధాన మేర్పడినది. నిర్మాణకార్యప్రస్థానము జయప్రదమగుటకు, ప్రజాలక్ష్యము శాసనసభలనుండి దేశము మీదకు లగ్నము గావలసియున్నది. నిర్మాణ కార్యవిధానమునందు ప్రధానవిషయము విదేశవస్త్రబహిష్కరణము, ఖద్దరు వ్యాపనమును.

శాసనసభలు : నిర్మాణకార్యవిధానము

శాసనసభల బహిష్కరణమునుగూర్చి దేశమునందంతటను ప్రతిఘటనము బయలుదేరినది. అన్ని రాష్ట్రములందును సభాప్రవేశమునకనుమతులు గావలసివచ్చినవి. అన్ని రాష్ట్రములకును సామాన్యముగ ననుమతు లొసంగబడినవి. ఢిల్లీయందు 5 వ తేదీని గూడనున్న కార్యనిర్వాహకసభయును అనుమతినొసంగుట సహజము. జడమయములైన శాసనసభలవలన సామాన్యవిషయములందే ప్రయోజనము

గలుగనపుడు స్వరాజ్యప్రస్థానమునకు ప్రయోజనము గలుగుట యసంభవము. వర్తమాన నిస్సహాయస్థితియందు ఖద్దరువలన విదేశ వస్త్ర బహిష్కరణమువలన ప్రజలకు బలము, విశ్వాసముగలుగుట కవకాశములు గలుగగలవు. ప్రజాశక్తిని వృద్ధిచేయుటకు సాధనమైన ఖద్దరువ్యాపనము విదేశవస్త్రబహిష్కరణమును జేయుట సకలార్థసిద్ధికిని సాధన మని ప్రజానాయకులు గ్రహించి తదనుగుణముగ ప్రవర్తించి పరమేశ్వరానుగ్రహమునకు పాత్రు లగుదురు గాత! భారతస్వాతంత్ర్యసంపాదనము భారతీయుల హస్తములందున్నది గాని విదేశీయులహస్తములందు లేదని గ్రహించుట వివేకము. సంస్థానాధీశులు వారి లక్ష్యమును స్వప్రయోజనములనుండియును రాజప్రతినిధి నుండియును బ్రిటిషుప్రభుత్వమునుండియును మరల్చి చిరకాలమునుండియు సంస్థానములను, ప్రజలను, భారతధర్మమును పోషించుచున్న జన్మభూమి పట్లకు మరల్చి కృతార్థు లగుదురుగాత! కలకత్తా కాంగ్రెసు, బొంబయి కార్యనిర్వాహక సభ నిర్ణయించిన కార్యవిధానము సఫలమగుటకు వ్యవధి చాలకున్నది. శాసనోల్లంఘన ప్రస్థానము నుపక్రమించుటకు సమయ మాసన్న మగుచున్నది. ఈ మహాసందిగ్ధావస్థయందు రాగల లాహోరు కాంగ్రెసునకు లోకోత్తర పురుషుడైన గాంధీమహాత్ముని సభ్యక్షునిగ నెన్నుకొనుట కాంగ్రెసువిజయమునకు సాధనముగ నుండగలదు.

Printed and Published by K. Nageswara Rao, at the Andhra Patrika Press, No.7, Thambu Chetty St., Madras